తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-2-2018 శుక్రవారం సంపుటి : 24 సంచిక : 16 పేజీలు :16 వెల : 5.00



రేప్ బాధితులకు రూ.6,500
పరిహారమా?
మధ్యప్రదేశ్ సర్కారుకు సుప్రీం చీవాట్లు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: అత్యాచారాలకు గురైన బాధితులకు చెల్లించిన పరిహారంపై సుప్రీంకోర్టు గురువారం మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి ఛీవాట్లు పెట్టింది. అత్యాచార బాధితురాలికి కేవలం రూ.6500 చెల్లించడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం నిర్భయనిధి కింద రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వాలకు సాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పరిహారం చెల్లింపు కేవలం ఉదారతతో చాటుకున్నవా అన్నది స్పష్టంచేయాలని, మహిళా సంక్షేమంపైమీరాష్ట్రానికి ఉన్న శ్రద్ధ ఇదేనా అంటూ మండిపడింది. 2013లో కేంద్రం నిర్భయ నిధిని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌లో మొత్తం 1951 అత్యాచార బాధితులకు ఒక్కొక్కరికి రూ.6వేలు, రూ.6500 ≫2

వెనుకబడిన జిల్లాలకు
నిధులివ్వండి

ఎయిమ్స్, ఐఐఎమ్‌లు మంజూరు చేయండి
3.5% ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితిని కొనసాగించండి
ఢిల్లీలో అరుణ్‌జైట్లీని కలిసిన సిఎం కెసిఆర్
నేడు తిరిగి హైదరాబాద్‌కు రానున్న ముఖ్యమంత్రి



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీతో భేటీ అయిన ముఖ్యమంత్రి కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 15: గతంలో ఇచ్చిన హామీల మేరకు తెలంగాణ రాష్ట్రానికి ఎయిమ్స్,ఐఐఎమ్‌లు(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్) మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ఆరుణ్‌జైట్లీని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కోరారు. ఢిల్లీలో గురువారం రాత్రి ఆరుణ్‌జైట్లీని కలిసి పలు ఆర్థిక అంశాలపై చర్చించారు. గతంలో తెలంగాణ రాష్ట్రానికి ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని సిఎం గుర్తు చేశారు. కేంద్ర ఎయిమ్ ్స మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన స్థలం ఇవ్వడంతో పాటు మిగతా మౌలిక వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నట్లు సిఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐఐఎమ్) మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలకు విభజన చట్టంలో ఉన్నట్లు కేంద్రం సహాయం చేయాలన్నారు. తెలంగాణ లోని పాత 10 జిల్లాలోని 9 జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా గుర్తించి నందుకు ఆరుణ్ జైట్లీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు వెనుకబడిన జిల్లాలకు ప్రతి ఏటా రూ.450 కోట్ల చొప్పున మొత్తం రూ.1350 కోట్ల సహాయ అందించినందుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన మూడు సంవత్సరాల మాదిరిగానే 2017-18ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంతవరకు నిధులు రాలేదని, ఈ ఏడాది కూడా రూ.450 కోట్లను విడుదల చేయాలని కోరారు. ఈమేరకు ఆయనకు వినతి పత్రాన్ని అందించారు. 3.5శాతం ఫిసికల్ రెస్పాన్సిబులిటీ అండ్ బడ్జెట్ మేనేజమెంట్(ఎఫ్ఆర్‌బిఎం) పరిమితిని కొనసా గించాలని కోరారు. సిఎం కెసిఆర్‌తో పాటు ఎంపీ జితేందర్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, ముఖ్యకార్యదర్శులు నర్సింగ్‌రావు, రామకృష్ణారావు ఉన్నారు. ఇదిలా ఉండగా, పంటి చికిత్స కోసం నాలుగు రోజుల క్రితం ఢిల్లీకి వచ్చిన సిఎం కెసిఆర్ గురువారంనాడు సాయంత్రం కేంద్ర ఆర్థిక ≫2



గురువారం హైదరాబాద్ వచ్చిన ఇరాన్ అధ్యక్షుడు హసన్ రోహానీకి విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రి ఆర్‌పి సింగ్, గవర్నర్ నరసింహన్, డిప్యూటీ సిఎం మహమూద్ అలీ

హైదరాబాద్‌లో ఇరాన్ అధినేత
నేడు మక్కా మసీదు, కుతుబ్‌షాహీ టూంబ్స్ సందర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: ఇస్లామిక్ రిపబ్లిక్ ఇరాన్ అధ్యక్షుడు డా.హసన్ రోహానీ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి చేరుకున్నారు. రెండు రోజుల పాటు పర్యటన నిమిత్తం గురువారం నగరానికి చేరుకున్న ఆయనకు బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర విద్యుత్, రెన్యూవబుల్ ఎనర్జీ మంత్రి ఆర్పీ సింగ్ స్వాగతం పలికారు. ఇరాన్ అధ్యక్షుడు రోహానీ శుక్రవారం చార్మినార్ వద్ద ఉన్న మక్కా ≫2

మా రాష్ట్రం మా వాటా
సాగునీటిలో అన్యాయం సహించబోమన్న తెలంగాణ
నీటి వాటాలపై ఎడతెగని రగడ.. ఢిల్లీలో జరిగిన చర్చలు విఫలం




గురువారం న్యూఢిల్లీలో జరిగిన జలవనరుల సమావేశంలో మంత్రి హరీష్ రావు తదితరులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి15: గోదావరిలో నీటి లభ్యత, వాడకంపై ఆంధ్రప్రదేశ్ గందరగోళం, అయోమయం సృష్టించే ప్రయత్నాలను తెలంగాణ భగ్నం చేసింది. ఢిల్లీలో గురువారంనాడు ఈ సన్నివేశం చోటు చేసుకున్నదని రాష్ట్ర నీటిపారుదల అధికారులు తెలిపారు. కావేరి మళ్లింపు పథకంపై చర్చ సందర్భంలో గోదావరి నదిలో నీటిలభ్యత ఉందన్న ఆంధ్రప్రదేశ్ కాళేశ్వరం ప్రాజెక్టు విషయానికొస్తే నీటి లభ్యత లేదంటూ తొండి వాదన చేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వంఆక్షేపించింది. కృష్ణా, గోదావరి నదులలో తెలంగాణ వాటా తేల్చవలసిందేనని తెలంగాణ ప్రభుత్వం గట్టిగా వాదించింది. 60 ఏళ్లుగా నీళ్ల విష యంలో జరుగుతున్న అన్యాయాన్ని ఇక ఎంతమాత్రం సహించేది లేదని తెలంగాణరాష్ట్రం ప్రకటించింది. ఢిల్లీలో గురువారం ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల జల వివాదాలపై కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. కృష్ణాలో ఆంధ్ర ప్రదేశ్ 512,తెలంగాణ 299 టిఎంసీలను వాడుకునేందుకుగాను ఒక ఏడాది కోసం వర్కింగ్ ఆరేంజ్‌మెంట్ జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. జోషి చెప్పారు.కానీ నాలుగేళ్లయినా నీటి కేటాయింపులు తేలడం లేదన్నారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన వాటాను తేల్చిన తర్వాతే కృష్ణా,గోదావరి బోర్డుల పరిధిని నిర్ణయించాలని తెలంగాణ పట్టుబట్టింది. ఈ ప్రక్రియను త్వరితగతిన ముగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ డిమాండ్ చేసింది. బోర్డుల పరిధిని ఖరారు చేయడానికి తమకు అభ్యంతరం లేనప్పటికీ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకటన ఇచ్చాకే బోర్డుల పరిధిలోని ప్రాజెక్టులను నిర్ణయించాలని టిఎస్ ≫2

ఫ్లోరిడా స్కూల్లో
కాల్పులు
17 మంది మృతి
నిందితుడు మానసిక ఒత్తిడితో దారుణ కాండ



ఫ్లోరిడా(అమెరికా),ఫిబ్రవరి 15: ఫ్లోరిడాలోని మర్జోరీ స్టోన్‌మాన్ డగ్లస్ స్కూలులో జరిగిన భీకర కాల్పుల్లో 17 మంది చనిపోయారు. అదేస్కూలులో చదువుతున్న నికోలస్ క్రజ్ అనే విద్యార్థి ఈకాల్పులకు తెగబడ్డాడు. స్కూలునుంచి తనను అకారణంగా సస్పెండ్‌చేశారన్న కోపంతో 17 మందిని బలతిగొన్నట్లు పోలీసులకు వెల్లడించాడు. నికొలస్ ప్రవర్తన



నిందితుడు

సక్రమంగా లేదని, క్రమశిక్షణ తప్పాడని గత విద్యాసంవత్సరం నుంచి ఆతణ్ణి సస్పెండ్ చేసినట్లు పాఠశాల యాజమాన్యం వెల్లడించింది. తోటి విద్యార్థులతో కూడా ఇలాగే ఆతని ప్రవర్తన ఉండేదని, మిమమల్ని కాల్చేస్తా అంటూ గతంలోనూ పలుసార్లు పిచ్చిజోకులు వేసినట్లు తెలిపారు. నికోలస్ ప్రవర్తన వింతగా ఉండేదని, ఆతని ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను చూసిన పోలీసులు విస్తుపోయారు. నికోలస్‌కు తుపాకీలంటే చాలాఇష్టమని, ఎప్పుడూ తుపాకీలతో ఫోటోలు దిగేవాడని పరిశీలించారు. నికోలస్ ఓదరి కొద్దిరోజులక్రితమేమరణించింది. తర్వాత నుంచి తీవ్ర ఉద్వేగానికి, మానసిక ఒత్తిడికి లోనయిన నికొలస్ ఇలా ప్రవర్తించినట్లు పోలీసుల దర్యాపలో తేలింది. అయితే పాఠశాల విద్యార్థులపై 17సార్లు కాల్పులు జరిపిన యువకుడు మానసిక స్థితి సరిగ్గాలేని 19 ఏళ్ల అనాథ ≫2



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న సిపి మహేష్‌భగవత్

ఆ చిన్నారి హంతకులు
భార్యాభర్తలే
పసిబిడ్డను చిదిమేసిన మూఢనమ్మకం
వీడిన నరబలి కేసు మిస్టరీ

హైదరాబాద్ (మన్సూరాబాద్), ఫిబ్రవరి15, ప్రభాతవార్త: ఉప్పల్ చిలుకానగర్‌లో ఇటీవల జరిగిన నరబలి కేసును ఎట్టకేలకు ఉప్పల్ పోలీసులు చేధించారు. ఈకేసువివరాలను రాచకొండకమీషనర్ మహేష్ భగవత్ ఎల్‌బినగర్‌లోని క్యాంపు కార్యలయంలో గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పౌర్ణమి రోజున జరిగిన ఈ నరబలిలో చివరకు నిందితులిద్దరు భార్యభర్తలు కావడం విశేషం. ఉప్పల్ చిలకనగర్‌లో కెరుకొండ రాజశేఖర్‌గౌడ్ (40), కెరుకొండ శ్రీలత (35)లు భార్యభర్తలు. రాజశేఖర్ కారు డ్రైవర్‌గా వృత్తి కొనసాగిస్తుండగా, శ్రీలత గృహిణి. కాగాగత నాలుగుసంవత్సరాలుగా శ్రీలత తీవ్ర అనారోగ్యానికి గురవుతుంది. కాగా 2 సంవత్సరాల క్రితం వీరిద్దరూ వరంగల్‌లోని మేడారం సమ్మక్క సారలమ్మజాతరకు వెళ్లగా అక్కడ ఒక కోయదొర ఒక చిన్నారిని నరబలి ఇస్తేమీకు అన్ని శక్తులు వస్తాయని, దీంతో మీ అరోగ్యం బాగుపడుతుందని క్షుద్రపూజలు చేయాలని చెప్పాడు. ఈవిషయంపై మొదటగా నమ్మకంలేని ఈభార్యభర్తలు ఇటీవల నగరంలోని పాతబస్తీలోని ఘాన్సీ బజారు వద్ద ఓదర్గాలో పనిచేస్తున్న సయ్యద్ షా మహ్మద్ కైసర్‌పాషాతో పాటు బోడుప్పల్ ప్రాంతానికి చెందిన శ్రీలత, ఆమె సోదరి సరితా, కీసర ప్రాంతానికి చెందిన ≫2

నీరవ్ ఆస్తులు స్వాధీనం
పిఎన్‌బి కుంభకోణంలో కొత్తమలుపు
5100 కోట్ల విలువైన వజ్రాభరణాలు ఇడి జప్తు



ముంబయి / న్యూఢిల్లీ,ఫిబ్రవరి 15: పంజాబ్‌నేషనల్ బ్యాంకును మోసగించిన ఆభరణాల వ్యాపారి నిరవ్‌మోడీ ఆస్తులను తనిఖీచేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రూ.5100 కోట్ల విలువైన వజ్రాలను ఇతర ఆభరణాలను స్వాధీనంచేసుకున్నట్లు తేలింది. గీతాంజలి జెమ్స్‌నుంచి కూడా కొన్ని విలువైన రాళ్లను స్వాధీనంచేసుకున్నారు. ముంబై, ఢిల్లీ, గుజరాత్ నగరాల్లో వీటిని స్వాధీనంచేసుకున్నారు. సిబిఐ 280 కోట్ల అవినీతి లావాదేవీల కేసును నమోదుచేసిన తర్వాత ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కూడా మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో కేసు నమోదుచేసారు. ఆతని భార్య అమి, సోదరుడు నిశాల్, బిజినెస్ భాగస్వామి మెహుల్ చోక్సి ఇళ్లనుసైతం తనిఖీచేసిన ఇడి అధికారులకు 5100 కోట్ల విలువైన ఆభరణాలు, బంగారం, వజ్రాలులభించాయి. మోడీకి సంబంధించిన ఐదుస్థిరాస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఇడి అధికారులు వెల్లడించారు. విదేశాంగశాఖద్వారా మోడీ పాస్‌పోర్టును రద్దుచేయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఇడి వెల్లడించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మొత్తం 17 ఆవరణాలపై తనిఖీలు చేసారు. నిరవ్‌మోడీ, గీతాంజలి జెమ్స్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా దాడులుచేసారు. కాలాఘోడా ఏరియాలోని మోడీ ఆభరణాల షాపుతోపాటు కుర్లాలో ఉన్న నివాసం, మూడు కంపెనీ కార్యాలయాలు సూరత్‌లోని మూడు నివాసాలు, ఢిల్లీలోని చాణక్యపురిలో ఉన్న మూడు మోడీ షోరూంలను కూడా తనిఖీలుచేసారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో ఇడి కేసులు నమోదుచేసింది. మోడీ ఇతరులకు వ్యతిరేకంగా పంజాబ్‌నేషనల్ బ్యాంకు దాఖలు చేసిన ఫిర్యాదును కూడా ఇడి అధికారులు సేకరించారు. బ్యాంకును మోసం చేసి నిధులు లాగేసిన మోడీ ఈ సొమ్ముతో ≫2

'మద్దతు' కోసం రోడ్డెక్కిన రైతన్న
ఆర్మూర్‌లో అన్నదాతల భారీ ఆందోళన

ఆర్మూర్ ఫిబ్రవరి,15, ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ సాధించుకున్నప్పటికి రైతుల కన్నీళ్లు కడతేరడం లేదని, రైతేడ్చిన రాజ్యం ఎద్దేడ్చిన వ్యావసాయం ఎన్నటికి బాగుపడదనే నానుడి ఉంది. సొంతపాలనాలో కూడ మదన పడడమెందుకు? పనులు, ప్రాణాలర్పించి సాధించుకున్నదిందుకా? ఉద్యమ నాయకుడే ఇలా వ్యవహరిస్తే ఇక ఎవరిని నమ్మాలి, ఎవరికి ఓట్లు వేయాలి, ఎందుకు మా బ్రతుకులతో చలగాటం ఆడుతున్నారని వేలాది మంది రైతులు రోడ్డెక్కి రోదించారు. గురువారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని తహశీలు కార్యాలయం ముందు వివిధ గ్రామాలకు చెందిన వేలాది మంది రైతులు ఎర్రజొన్న క్వింటాలుకు రూ.4500, పసుపు క్వింటాలుకు రూ. 15000ల మద్దతు ధరతో ≫2



ఆర్మూర్‌లో గురువారం రోడ్డుపై బైఠాయించిన రైతులు

హైదరాబాద్‌లో ఇరాన్ అధినేత

మసీదులో నిర్వహించనున్న ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. ఆ తరువాత అక్కడ మతపెద్దలతో సమావేశం నిర్వహిస్తారు. గోల్కొండ కోట దగ్గర ఉన్న కులీ కుతుబ్‌షాహీ టూంబ్స్‌తో పాటు సాలార్‌జంగ్ మ్యూజియంను కూడా సందర్శిస్తారు. హైదరాబాద్‌లో రెండు రోజుల పర్యటన ముగించుకుని ఈనెల 17న ఢిల్లీకి బయలుదేరి వెళ్తున్నారు. మరోవైపు, ఇరాన్ అధ్యక్షుని పర్యటనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేసింది. ఇరాన్ ప్రధానికి తగిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రోటోకాల్, స్వాగత ఏర్పాట్లు ఘనంగా చేసింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కె జోషి వివిధ శాఖల అధికారులతో ప్రత్యేకంగా నిర్వహించారు. బేగంపేట విమానాశ్రయంలో కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్‌కు సంబంధించిన అధికారులు అప్రమత్తంగా చేయడంతో పాటు, ఇరాన్ సంబంధించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులను సూచించారు.

వారం - వర్జ్యం

16-2-2018 శుక్రవారం
హేవళంబినామ సంవత్సరం,
ఉత్తరాయణం, పాల్గుణమాసం, శుక్లపక్షం
పాడ్యమి తె. 3.56
ధనిష్ఠ ఉ. 9.42
రా. ఉ. 10.30-12.00
యమ. మ. 3.00-4.30
వ. సా. 5.26-7.09వ

వార్తాఫలం

మేషం: వ్యాపారం స్థంభించును, రవాణాలు తగ్గును. రుణాలు తీర్చక ఇబ్బందులకు అవకాశం.

వృషభం: ఉమ్మడి కుటుంబ వ్యవహారాల సమస్యలు పరిష్కారం అవుతాయి. శత్రువులచే కార్యహానికి అవకాశం.

మిథునం: ఆర్థిక సమస్యలకు అవకాశం. వృత్తివ్యాపారంలో లాభాలను పొందుతారు. దూర దేశ ప్రయాణాలు చేసే అవకాశం.

కర్కాటకం: వృథాకాలక్షేపములు, కుటుంబ సౌఖ్యాలను పొందుతారు. సామాన్య ధనలాభాలను పొందుతారు.

సింహం: సుఖాలను అనుభవిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. రోజంతా ఆనందంగా గడుపుతారు.

కన్య: బంధుమిత్రులను కలుస్తారు. విందువినోదాల్లో పాల్గొంటారు. ఆనందారోగ్యములు. బిడ్డల ఉన్నత చదువుపై చర్చలు చేస్తారు.

తుల: వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. మనోల్లాసంతో రోజంగా గడుపుతారు. ఉమ్మడి వ్యాపారస్తులకు లాభాలుంటాయి.

వృశ్చికం: తొందరపాటు చర్యలకు పూనుకుంటారు. సామాన్య లాభాలను పొందుతారు. చోరాగ్ని భయాలు.

ధనుస్సు: సోమరితనంతో ఉంటారు. కుటుంబ మనోవివాదాలకు అవకాశం. అధికారుల ఒత్తిడికి గురయ్యే అవకాశం. శత్రువుపై విజయాన్ని పొందుతారు.

మకరం: బంధుమిత్రుల ద్వేషానికి గురయ్యేఅవకాశం. స్థానచలనం, వ్యతిరేకతలకు అవకాశం. ధనవృద్ధి, కార్యసిద్ధి.

కుంభం: వ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. అధికారుల ఒత్తిడికి గురయ్యే అవకాశం. సమస్యలకు అవకాశం.

మీనం: వ్యాపారంలో ధనలాభాలకు అవకాశం. ధార్మిక చింతన. తలపెట్టిన పనులు పూర్తిచేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

మా రాష్ట్రం మా వాటా

డిమాండ్ చేసింది.తెలంగాణ ప్రాంతానికి సాగునీటితో జరుగుతున్న అన్యాయాలను,వాటిని ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన సరిదిద్దవలసిన అవసరాన్ని జోషి వివరించారు. తెలంగాణ ప్రాజెక్టులకు డిపిఆర్‌లకు సంబంధించిన చర్చ వచ్చినప్పుడు రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ పాత వేనని,ఆన్ గోయింగ్ ప్రాజెక్టులని స్పష్టం చేశారు.కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు మాత్రమే అపెక్స్ బాడీ ఆమోదం అవసర మనే విషయాన్ని సిఎస్ గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజనవాదం చేస్తోందని,ఆ రాష్ట్ర వాదనల్లో హేతుబద్ధత లేదన్నారు. కెఆర్ఎంబి, జిఆర్ ఎంబిల అనుమతి లేకుండానే అక్రమంగా ఏపీ ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు జోషీ ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా ఆయన ఏకరువు పెట్టారు.పట్టిసీమ ప్రాజెక్టుకు ఎవరు అనుమతించారని ప్రశ్నించారు. పట్టిసీమకు ఎలాంటి అనుమతి లేదని, అయినా ఆ ప్రాజెక్టులో తెలంగాణకు వాటా 45 టిఎంసీలు రావాల్సి ఉందన్నారు. పోలవరంలో తెలంగాణకు 45 టిఎంసీలను కేటాయించాలని బజాజ్ కమిటీ చేసిన సూచనలను ఖాతరు చేయడం లేదని తెలంగాణ ప్రభుత్వం విమర్శించింది. మైనర్ ఇరిగేషన్ వ్యవహారంలోనూ ఆంధ్రప్రదేశ్ కిరికిరి పెట్టేందుకు ఈ సమావేశంలో ప్రయత్నించింది. తెలంగాణలో చిన్న నీటి వనరుల కింద 30 టిఎంసీల వాడకం ఉన్నట్లు చాలా కాలంగా తెలంగాణ ప్రభుత్వం చెబుతూనే ఉన్నదని చీఫ్ సెక్రటరి జోషి గుర్తు చేశారు. ఏపీలో కూడా 60వేల పై చిలుకు మైనర్ ఇరిగేషన్ వనరులున్నట్లు పేర్కొన్నారు. మైనర్ ఇరిగేషన్ కింద ఏపీలో జరుగుతున్న సాగు వివరాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మైనర్ ఇరిగేషన్ కింద వ్యవసాయాన్ని ప్రస్తావించడం తగదన్నారు. బచావత్ ట్రిబ్యునల్ తీర్పులోనూ ఎక్కడా మైనర్ ఇరిగేషన్‌ను పేర్కొనలేదని జోషి గుర్తు చేశారు.

కృష్ణా నీటి వాడకంపై గరంగరంగా చర్చ సాగింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు నీటిని అడ్డగోలుగా తరలించుకుపోతున్నారని, జల దోపిడి జరుగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల్లో టెలిమెట్రీ స్టేషన్లను ఏర్పాటు చేస్తామని కృష్ణా బోర్డు హామీ ఇచ్చినా రెండేళ్ళ గడిచినా ఇంతవరకు వాటికి గతి లేదని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా ప్రాజెక్టుకు దిగువ ప్రాంతంలో ఏ ప్రాజెక్టుకు ఎంత కేటాయించారో తేలకపోతే ఆపరేషన్ ప్రోటోకాల్ ఆన్ కామన్ రిజర్వాయర్స్‌లో ఎలా అమలు చేస్తారని ఆయన కేంద్రాన్ని ప్రశ్నిస్తూ లేవనెత్తారు. సాగునీటి ప్రాజెక్టుల్లో విద్యుత్ ఉత్పత్తిపై కూడా ఈ సమావేశంలో చర్చ సాగింది. గోదావరి నీటి మళ్ళింపుకు సంబంధించి తమ టర్మ్స్ అండ్ రిఫరెన్స్‌లో బజాజ్ కమిటీ పెట్టినప్పుడు ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం తెలిపిందని ఆయన ప్రస్తావించారు.పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురయ్యే తెలంగాణ ప్రాంతాలను పరిరక్షించాలని ఆయన కోరారు. ముంపు తీవ్రతను తగ్గించాలని కోరింది. ఆర్‌డిఎస్ ఆధునీకరణకు ఏపీ అడ్డుగుతుగునా అడ్డు తగులుతున్నదని పేర్కొంది. తుంగభద్ర ప్రాజెక్టు కూడా అంతర్రాష్ట్ర ప్రాజెక్టు కనుక దానిని కూడా కృష్ణా బోర్డు పరిధిలోకి తీసుకురావాలని తెలంగాణ కేంద్రాన్ని అడిగింది. ఈ సమావేశంలో కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి యూపీసింగ్, జాయింట్ సెక్రటరి సంజయ్ కుందు, కెఆర్ఎంబి కార్యదర్శి చైర్మన్ వై.కె.శర్మ,జిఆర్ఎంబి చైర్మన్ శ్రీవాత్సవ, రెండు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి,ఏపీ సిఎస్ దినేశ్ కుమార్, నీటిపారుదల శాఖ కార్యదర్శి శశిభూషణ్‌రావు, టిఎస్ ఈఎన్సీ మురళీధర్‌రావు,టిఎస్ అంతర్రాష్ట్ర జలవనరుల సిఇ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఎటువంటి నిర్ణయాలు తీసుకోకుండానేనే ముగిసిన సమావేశం

గురువారంనాడు ఢిల్లీలో కేంద్ర జలవనరుల శాఖ సమక్షంలో నీటి వాటాపై జరిగిన ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారుల సమావేశం ఎటువంటి నిర్ణయాలు తీసుకోకుండానే ముగిసింది. రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు జరిపి లోతైన చర్చలు జరిపి సమస్యలపై, వివాదాలపై ఒక అవగాహనకు రావాలని, వివాదాలను సామరస్యంగా చర్చల ద్వారా పరిష్కరించుకుందామని సమావేశం తీర్మానించింది.

జిల్లాలకు నిధులివ్వండి

మంత్రి అరుణ్‌జైట్లీని కలిశారు.ఇదే రోజు ప్రధాని నరేంద్రమోదీని కలిసేందుకు ఆయన మధ్యాహ్నం తర్వాత యత్నించారు. అయితే ప్రధాని అప్పటికే ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా త్రిపురకు వెళుతున్నట్లు సమాచారం రావడంతో అరుణ్‌జైట్లీని కలిసేందుకే పరిమితమయ్యారు. ఈనెల 17న తన జన్మదినం ఉండటంతో 16న సాయంత్రం హైదరాబాద్‌కు కెసిఆర్ రానున్నారు. ఒకవేళ ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారంనాడు ఢిల్లీకి చేరుకుంటే అప్పాయింట్‌మెంట్ కుదురితే కలుస్తారు. సిఎం కెసిఆర్ తన జన్మదినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ ఘనంగా నిర్వహించేందుకు మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, మేయర్లు ఏర్పాట్లు చేస్తున్నారు. అధికార టీవీ ఛానెళ్ళు, మిత్ర టీవీ ఛానెళ్ళు పోటీపడి కెసిఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పాటలను రూపొందించి విడుదల చేయడంలో మునిగిపోయాయి. సోషల్ మీడియాలో గత మూడున్నర ఏళ్లుగా తెలంగాణలో చేసిన అభివృద్ధి పనులపై వీడియోలు వస్తున్నాయి.

రైతు పెట్టుబడి పథకంపై కెసిఆర్‌ను అభినందించిన కేంద్ర ఆర్థిక సలహాదారు

రైతు పెట్టుబడి పథకం పేరుతో ప్రతి ఏటా రూ.8వేల చొప్పున రైతులకు ఉచితంగా అందించే విషయంపై సిఎం కెసిఆర్‌ను కేంద్ర ఆర్థిక సలహాదారు సుబ్రమణ్యం అభినందించారు. ఇది మంచి పథకమని, దీనిపై అధ్యయనం చేస్తామని చెప్పారు. దీనికి స్పందించిన సిఎం కెసిఆర్ వచ్చే సోమవారంనాడు హైదరాబాద్‌కు రమ్మని ఆహ్వానించారు.

నీరవ్ ఆస్తులు స్వాధీనం

నల్లధనం, మనీలాండరింగ్ వ్యవహారాలకు పాల్పడిందీ లేనిదీ దర్యాప్తుచేస్తున్నారు. బ్యాంకు మంగళవారం మరో రెండు పిర్యాదులు సిబిఐకి పంపించి ఈ కుంభకోనం రూ.11,400 కోట్లకుపైబడిందని ఫిర్యాదుచేసింది. దీనితో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా మొత్తం దర్యాప్తును 11,400 కోట్లపై నిర్వహిస్తోంది. మోడీ ఆయన సోదరుడు,భార్య, చోక్సి నివాసాలపై కూడా సిబిఐ దాడులుచేసింది. వీరందరూ కూడా డైమండ్ ఆర్ యుఎస్, సోలార్‌ఎక్స్‌పోర్ట్స్, స్టెల్లార్ డైమండ్స్‌లో తనిఖీలుచేసారు. మరో ఇద్దరు బ్యాంకు అధికారులు గోకుల్‌నాథ్ షెట్టి, మనోజ్ కారత్‌ల ఇళ్లపై కూడా దాడులుచేసారు. వీరిపేర్లనుసైతం ఎఫ్ఐఆర్‌లో నమోదుచేసింది. ఈ ఇద్దరు అధికారులు తమ అధికార హోదాను దుర్వినియోగంచేసారని, ఈ సంస్థలకు అనుచిత లబ్దిని చేకూర్చి బ్యాంకుకు రూ.280 కోట్ల నష్టం కలిగించారని సిబిఐ ఆరోపించింది. 2017లో కూడా 70 కోట్ల రూపాయల కుంభకోణంజరిగిందని సిబిఐ ఆరోపించింది. బ్యాంకు అధికారులు మోసపూరితవిధానాల్లో లెటర్‌ఆఫ్ అండర్‌స్టాండింగ్‌లు జారీచేసారని, 2018 జనవరి 16వ తేదీ ఈనిందితులపేరిట ఎల్‌ఒయులు జారీచేసారని, కొన్ని దిగుమతి దస్త్రాలను చూపించి ఎల్‌ఒయులు సాధించారని వారి విదేశీ సరఫరాదారులకు చెల్లింపులు చేయడంకోసం ఈనిధులు వినియోగించినట్లు సిబిఐ వెల్లడించింది. నిందితుడు భారతీయుడే అయినప్పటికీ ఆయనసోదరుడు నిషాల్ బెల్జియం వాసి, భార్యకూడా భారతీయపౌరసత్వ వనిత కానేకాదని సిబిఐ నిర్ధారించింది.

పాస్‌పోర్టు రద్దుచేశాం: కేంద్ర మంత్రి రవిశంకర్‌ప్రసాద్

పంజాబ్‌నేషనల్‌బ్యాంకులో రూ.11వేల 500 కోట్ల అవినీతి లావాదేవీలకు పాల్పడిన వజ్రాలవ్యాపారి నిరవ్‌మోడీ పాస్‌పోర్టు రద్దుచేసామని, ఆయన ఆస్తులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులుచేసి స్వాధీనంచేసుకున్నారని ఆయనపై లుక్‌ఔట్ సర్క్యులర్ కూడా జారీచేసినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్‌ప్రసాద్ వెల్లడించారు. అలాగేప్రధాని మంత్రి నరేంద్రమోడీ దావోస్‌కు వెళ్లినసందర్భంగా ఉన్న ప్రతినిధి బృందంలో నిరవ్‌మోడీ లేరని రవిశంకర్ స్పష్టంచేసారు. అయితే నిరవ్‌మోడీ సిఐఐ ప్రతినిధిబృందంలో ఉన్నట్లు ఆయన వివరించారు. మోడీకి దేశంలో ఉన్న 1300 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనంచేసుకున్నామన్నారు. కాంగ్రెస్ ఆరోపణలపై బిజెపి స్పందిస్తూ ఏ ఒక్కరినీ ఉపేక్షించేదిలేదని, పంజాబ్‌నేషనల్ బ్యాంకు కుంభకోణంలో ఎంతటివారినైనా విచారిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం దర్యాప్తు శరవేగంగా జరుగుతున్నదని అన్నారు. ప్రధాని ప్రతినిధి బృందంతో నిరవ్‌మోడీ రాలేదని, ఆయనకై ఆయన సొంతంగా దావోస్‌కు వచ్చారని కేంద్రమంత్రి వెల్లడించారు. దావోస్‌కు నిరవ్‌మోడీ రాకపై క్రభుత్వం స్పందిస్తూ వ్యాపారవేత్తలు ప్రధాని ప్రతినిధిబృందంలో లేరని, కేవలం అధికారుల బృందం మాత్రమే ఉంటుందని, అలాగే మీడియా ప్రతినిధులు సైతం కొందరుంటారని అన్నారు. దావోస్‌కు ఎక్కువమంది వచ్చారని అందరికీ తాము వసతి కల్పించలేదన్నారు. పదిసెన్లపాటు ఫోటోషూట్ ఉందని, ఇందుకోసంప్రధాన మంత్రి వచ్చారని, తదనంతరం నేరుగా క్కడినుంచి వెళ్లిపోయారన్నారు. డిఐపిపి ఇన్వెస్ట్ ఇండియా ఈ ఫోటోషూఇట్‌ను ఏర్పాటుచేసిందన్నారు. అంతేకానీ ప్రధాన మంత్రి నేరుగా ఎవ్వరినీ కలుసుకోలేదని భ్రుత్వ వర్గాలు వెల్లడించాయి. అలాగే పంజాబ్‌నేషనల్ బ్యాంకు ఎండి సిఇఒ సునీల్‌మెహతా మాట్లాడుతూ నిరవ్‌మోడీ నిష్ప్రయోజనమైన ఆఫర్లు ఇస్తూ తీసుకున్న మొత్తం తిరిగి చెల్లిస్తామని చెపుతున్నారని ఆరోపించారు. బ్యాంకును రూ.11,400 కోట్లకు ముంచేసారని, అంతేకాకుండా తిరిగి చెల్లిస్తా మని అవాస్తవ ఆఫర్లు ఇస్తున్నారని వెల్లడించారు. జ్యూయలర్ డిజైనర్ ఆస్తులపై ఇడి దాడులుచేసి స్వాధీనంచేసుకుందని అన్నారు.దేశంలని రెండో అతిపెద్ద బ్యాంకు అయిన పిఎన్‌బి 11,400 కోట్ల కుంభకోణం వెలికితీసింది. ఆభరణాల వ్యాపారి నిరవ్‌మోడీ ఎల్‌ఒయులను సాధించి విదేశీ రుణాలను ఇతర భారతీయ బ్యాంకుల విదేశీ శాఖలనుంచి పొందారని అన్నారు.దేశాన్ని ఎలా లూటీ చేయవచ్చో నిరవ్‌మోడీ చెపుతారని, మోడీని హత్తుకోవాలని, దావోస్‌లాంటి సదస్సుల్లో ఆయనతో ఉన్నట్లు ఫోటోలు రావాలని, తదనంతరం 12వేల కోట్లు తస్కరించవచ్చని, మాల్యాలాగే విదేశాలకు పరారైపోవచ్చని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తన ట్విట్టర్‌లో ఎద్దేవాచేసారు. ఇదిలా ఉండగా పంజాబ్‌నేషనల్ బ్యాంకు షేర్లు రెండోరోజు కూడా దిగజారాయి. బిఎస్ఇలో బ్యాంకుషేర్లు ఇంట్రాడేలోనే 8.5% దిగజారాయి. 133.45 రూపాయలవద్దట్రేడ్ అయ్యాయి. ఇదిలా ఉండగా ఎన్‌ఫోర్స్‌మెర్ డైరెక్టరేట్ గురువారం నిరవ్‌మోడీ కి మూడు రాష్ట్రాల్లో ఉన్న ఆస్తులపై దాడులు నిర్వహించింది. ముంబయి, సూరత్‌లోని మోడీ ఆఫీస్, షోరూం కాలా ఘోడాత్రీ, న్యూఢిల్లీలో రెండు చోట్లా దాడులు నిర్వహించి విస్తృత సోదాలు నిర్వహించినట్లు ఇడి అధికారులు వెల్లడించారు. ఒక సీనియర్ బ్యాంకు అధికారి నివాసాన్ని కూడా తనిఖీచేసారు.

ఫ్లోరిడా స్కూల్లో కాల్పులు

యువకుడని తేలింది. ఈకాల్పుల్లో 14 మంది తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో కోలుకుంటున్నారు. కాల్పులు మార్జోరి స్టోన్‌మాన్ డగ్లస్ హైస్కూలులో చోటుచేసుకున్నాయి. కాల్పులు జరిగిన వెనువెంటనే అదుపులోనికి తీసుకున్న ఈ యువకుడు తన పేరు నికోలస్‌క్రజ్‌గా వివరించారు. సుదీర్ఘ విచారణలో ఫెడరల్ అధికారులకు ఈ యువకుని మానసిక స్థితి సక్రమంగా లేదని తేలింది. ఇప్పటికీ నికోలస్ క్రజ్ ఆసుపత్రిగౌన్‌లోనే ఉన్నాడు. 5.7 అడుగుల ఎత్తు 131 పౌండ్ల బరువు ఉన్నఇతణ్ణి జైలుకు పంపించారు. గ్యాస్‌మాస్క్, సో మ్క్‌గ్రెనేడ్లు, ఎక్కుసంఖ్యలో ఆయుధసామగ్రి మ్యాగజైన్లు, సెమీ ఆటోమేటిక్ ఆయుధంకలిగి ఉన్నాడని, మొత్తం 17 మందిని చంపివేసాడని, వందలాదిమంది విద్యార్థులు భయంతో వీధుల్లోనికి పరుగులుతీసారని పోలీస్ అధికారులు వెల్లడించారు. ఐదేళ్లక్రితం కనెక్టికట్‌లోని న్యూటన్ స్కూలులో ఇదేతరహా కాల్పులుజరిగాయి.

మొత్తం అమెరికాలో 2013లో 290 స్కూళ్లలో కాల్పులుజరిగాయని, ఈ ఏడాది ఇప్పటివరకూ 180సార్లు కాల్పులు జరిగినట్లు అమెరికా పోలీసులు చెపుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మాట్లాడుతూ క్రజ్ మానసిక స్థితి సక్రమంగా లేదని అనుమానం వ్యక్తంచేసారు. పాఠశాలనుంచి బహిష్కరించారని, ఆతని చెడు ప్రవర్తన కారణంగానే తన సహచర విద్యార్థులు ఆతనితో స్నేహానికి దూరంగా ఉన్నారని, ఇలాంటి ఫిర్యాదులే అధికారులకు తరచూ అందాయని ట్రంప్ గురువారం తన ట్విట్టర్‌లో వెల్లడించారు. కాల్పులు జరిపిన పాఠశాలలో మూడువేల మందివరకూ విద్యార్థులు చదువుకుంటు న్నారు. కాల్పుల అనంతరం నలుగురు విద్యార్థులు, ఒక టీచర్ చనిపోయారని తాను చైసినట్లు ఛార్లెస్ వెల్లడించాడు. ఎక్కువ మంది పాఠశాలలోనే చనిపోయారని, మరికొందరిని బయటనే ఘోరంగా కాల్చివేసినట్లు తెలుస్తోందని కొందరు విద్యార్థులు చెప్పారు. ముందుగా క్రజ్ ఫైర్ అలారమ్‌ను మోగించాడని దీనివల్ల విద్యార్థులు అందరూ బైటికి వచ్చారని, దీనితో వారిపై కాల్పులకు తెగబడినట్లు తెలిపాడు. ఐదేళ్ల క్రితం న్యూటన్‌లో జరిగిన దాడితరహాలోనే ఈ కాల్పులున్నాయన్నారు. ఈ కాల్పుల సంఘటనతో డగ్లస్‌స్కూలును ఈ వారం మొత్తంమూసివేసినట్లు ప్రకటించారు.



గురువారం బెంగళూరులోని బెల్లందూర్‌లో నిర్మాణంలో ఉన్న పలు అంతస్తుల భవనం కూలిపోయిన దృశ్యం. ఈ దుర్ఘటనలో ముగ్గురు మరణించారు.

రేప్ బాధితులకు రూ.6,500 పరిహారమా?

చొప్పున చెల్లించడాన్ని సుప్రీంకోర్టు చురకలువేసింది. జస్టిస్ మదన్ బి లోకూర్, దీపక్‌గుప్తాలతో కూడిన సుప్రీం బెంచ్ మధ్యప్రదేశ్‌ప్రభుత్వం దాఖలుచేసిన అఫిడవిట్‌ను చూసి ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇదేమైనా మంచి పనేనా, గణాంకాలు ఆశ్చర్యంగా ఉన్నాయి. మహిళా సంక్షేమంపై మీరాష్ట్రానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అనిప్రశ్నించింది. హర్యానా ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టు ఆగ్రహానికిగురైంది.

నిర్భయనిధి ఖర్చువిషయంలో ఖర్చువివరాలు వెల్లడించే అఫిడవిట్‌దాఖలు చేయడకపోవడంపై ఆంగ్రహంవ్యక్తంచేసింది. దేశంలోని అన్నిరాస్ట్రాలు కంఏంద్రపాలితప్రాంతాలు నిర్భయ నిధి వివరాలువెల్లడించాలని, ఎంతమంది బాధితులు దాడులకు గురైంది, వారికి పరిహారం చెల్లింపు వివరాలను వెల్లడించాలని కోర్టు ఆదేశిస్తే ఇప్పటికీ 24 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలు అఫిడవిట్లు దాఖలుచేయలేదు. హర్యానా ప్రభుత్వ కౌన్సెల్ వాదనను సుప్రీం తోసిపుచ్చింది. మీరు అఫిడవిట్‌దాఖలుచేయకపోతే మీరాష్ట్రంలో మహిళా సంక్షేమంపట్ల మీకున్న ప్రాధాన్యతతెలియజేస్తుందని వ్యాఖ్యానించింది. మీరు మీకిష్టమైనంతకాలం తీసుకోండి. దీన్నిబట్టి మహిళలపట్ల చిత్తశుద్ధిలేదని తేటతెల్లం అవుతున్నదన్నారు.

పిటిషనర్లలో ఒకరు కేవలం సిక్కింనుంచి మాత్రమే అఫిడవిట్ అందిందని చెప్పడంతో న్యామూర్తులు వారికిసైతం చురకలు అంటించారు. ముందు ఆఫీస్ కాపీని చూడండి తెలుస్తుందని మందలించారు. మేఘాలయ ప్రభుత్వం 48 మంది బాధితులకు రూ.30.55లక్షలు ఖర్చుచేసినట్లు వెల్లడించింది. ఇప్పటి వరకూ దాఖలుచేయని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మహిళాసంక్షేమంపై శ్రద్ధ ఉన్నట్లయితే నాలుగువారాల్లోపు దాఖలుచేయాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తన వాదనను వినిపిస్తూ రాష్ట్రాలనుంచి నివేదికలు రప్పించుకోవడం కష్టం అవుతున్నట్లు తెలియజేసింది. మొత్తం సుప్రీంకోర్టులో ఆరు పిటిషన్లు దాఖలయ్యాయి.

ఢిల్లీలో 2012 డిసెంబరు 16వ తేదీ జరిగిన గ్యాంగ్‌రేప్‌తర్వాత మహిళల రక్షణ, భద్రతపై ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను జాబితాచేసిన సుప్రీం కోర్టు ఎప్పటికప్పుడు రాష్ట్రాలు,కేంద్రానికి సూచనలు జారీచేస్తూనే ఉంది.

'మద్దతు' కోసం రోడ్డెక్కిన రైతన్న

ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎర్రజొన్నలు, పసుపు చక్కగా శుద్ధి చేసి మార్కెట్‌కు తరలిస్తే దళారులంత ఏకమై ప్రతి క్వింటాలుకు 10కిలోల తరుగుతీస్తు గిట్టుబాటు దర రాకుండ చేసి రైతులను పట్టపగలు నిట్టనిలువున దోపిడికి గురిచేస్తున్నారని, గల్లీ స్థాయి అధికారులు మొదలుకొని జిల్లా కలెక్టర్ నుండి రాష్ట్ర స్థాయి అధికారులకు విన్న వించుకున్నప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకొరకే రోడ్డుపైకి రావాల్సి వచ్చిందని దుయ్యబట్టారు. ఎర్రజొన్న పంట ఎకరానికి 40వేలు, పసుపు పంట ఎకరానికి 1లక్ష 20వేల రూపాయలు పెట్టుబడి అగుచున్నదని అందులో సగం కూడా రాబడి రావడం లేదని మండిపడ్డారు. రైతులను ఆదుకునేందుకు తక్షణమే 5వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించాలని, పసుపు బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం ఉద్యమించాలని దీనికి తాము కూడ మద్దతు తెలుపుతామన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా పసుపు ఎక్కువగా ఆర్మూర్ సబ్‌డివిజన్‌లోనే పండుతుందని, మహారాష్ట్రాలోని సాంగ్లీలో పంట ఎక్కువగా పండనప్పటికి, అక్కడ పసుపు శుద్ధి కర్మాగారాలు ఎక్కవ ఉండడంతో అక్కడ ధర ఎక్కువ పలుకుతందని, ఎకు క్కవగా ఏ రకరం పంటలు ఎక్కడ పండుతాయో అక్కడ ఆయా వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. మద్దతు ధర సాధించేంత వరకు తమ ఉద్యమాన్ని విరమించేది లేదని రైతులు ఖారాఖండిగా భీష్మించుకు నడీ రోడ్డుపై కూర్చున్నారు. దీక్ష చేసేందుకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో రోడ్డుపైనే గాంధేయా మార్గంలో శాంతియుతంగా దీక్ష చేస్తామని ఎలాంటి అవాంచనీయ సంఘటానాలకు తావివ్వమని పోలీసులతో ప్రదేయ పడ్డారు. మీరు దీక్షకు అనుమతి ఇవ్వకుంటే వేలాది మందిని ఎక్కడికి తీసుకెల్తే అక్కడికి వస్తామని చెప్పడంతో తహాశీలు కార్యాలయం ముందే దీక్ష చేసేందుకు పోలీసులు ఒప్పుకోవడంతో రోడ్డుపై రాకపోకలకు అంతరాయం తొలిగించినట్లయింది.



అరుణాచల్‌లోని ఇటానగర్‌లో గురువారం దోర్జీ ఖండూ కన్వెన్షన్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ

ఆ చిన్నారి హంతకులు భార్యాభర్తలే

మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్‌లను కలిసి తమ ఆరోగ్యం బాగుండడానికి పలురకాల పూజలు చేయించారు. అయినప్పటికి వారికి ఎలాంటిఫలితం లేకపోవడంతో బార్యభర్తలు కలిసి ఎలాగైనా క్షుద్రపూజలు చేసి నరబలి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో పౌర్ణమిరోజున నరబలి కోసం చిన్నారిని తీసుకరావడానికి రాజశేఖర్ ప్రయత్నాలు ముమ్మురం చేయసాగాడు. దీంతో జనవరి31 వతేదిన సాయంత్రం 7 గంటల సమయంలో బోయగూడ వద్ద 3 నుండి 6 నెలల అమ్మాయి రోడ్ ప్రక్కనే ఉంటుందని కనుగొన్నాడు.. దీంతో ఫిబ్రవరి1 వతేది నిండు పౌర్ణమి ఉందనే విషయం తెలిసి ఎలాగైనా ఆ చిన్నారిని కిడ్నాపుచేసి నరబలి ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. అదేరోజు అర్ధరాత్రి 12 గంటల 45 నిమిషాలకు ఒక కత్తి, పాలిథిన్ బ్యాగ్‌ను తీసుకుని తన కారులో బోయగూడ ప్రాంతానికి వెళ్లి తెల్లవారుఝమున 1.30 నిమిషాలకు ఆ చిన్నారిని కిడ్నాప్ చేశాడు. మార్గమధ్యలో ఆపాప ఏడుస్తేపాలుపట్టడానికి ఒక పాలసీసాను కూడతనవెంట ఉంచుకున్నాడు. చిన్నారితో సహా రాజశేఖర్ తనకారులో నగర శివారులో ఉన్న ప్రతాపసింగారం వద్ద మూసి నది ఒడ్డుకు 2 గంటల సమయంలో చేరుకున్నాడు. అనంతరం తాను తెచ్చుకున్న కత్తితో మూసి ఒడ్డున ఆ చిన్నారి తలను నిర్ధాక్ష్యణ్యంగా నరికాడు. అనంతరం శరీరాన్ని, కత్తిని మూసిలో పడవేసి అర్థగంటతర్వాత చిన్నారి తలను ఓ బ్యాగులో వేసుకుని ఉప్పల్‌లోని చిలుకానగర్‌కు వేకువఝూమున 3 గంటల సమయంలో వెళ్లాడు. ఈవిషయంలో పాలుపంచుకున్న అతని భార్య శ్రీలత అప్పటికే క్షుద్రపూజలు చేయడానికి అన్ని సిద్ధంచేసి ఇద్దరు కలిసి చిన్నారి తలను ఒక గద్దె మీదవేసి ఇరువురునగ్నంగా పూజలు చేశారు. అనంతరం వేకువఝూమున 4 గంటలకు రాజశేఖర్ తన ఇంటి మేడ మీద క్షుద్రపూజలు చేసిన చిన్నారితలను ఉంచితే చంద్రుడి కిరణాలతో పాటు సూర్యుడి కిరణాలు కూడ పడితే వారి అనార్యోగం మాయమవుతందన్న నమ్మకంతో పూజ అనంతరం చిన్నారితలను తన ఇంటిమేడపై పెట్టాడు. అనంతరం యదావిధిగాఎవ్వరికి అనుమానంరాకుండా రాజశేఖర్ తన కారుతో మాదపూర్‌కు వెళ్ళిపోతూ చిన్నారితలను ఉంచిన క్యారీబ్యాగ్‌ను నాచారం ప్రాంతంలో పడవేశాడు. తిరిగి ఉదయం 10. 20 నిమిషాలను ఇంటికి వచ్చాడు. కాగా రాజశేఖర్ అత్త వెరకొండ బాల లక్ష్మీ మేడపైబట్టలు తీయడానికివెళ్లగా చిన్నారి తల కనపడడంతో వెంటనే అరుస్తూ కేకలువేసింది. దీంతో దీనినిగమనించిన సమీపంలోని ఓ కిరాణషాపు యజమాని 100 నెంబరుకు ఫోన్‌చేసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో రంగంలోకి దిగిన ఉప్పల్ పోలీసులతోపాటు క్లూస్‌టీం చిన్నారి తలను స్వాదీనం చేసుకుని గాంధీఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఐతే ఈ కేసును అత్యంతప్రతి ష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు పలుమార్లు రక్తం శాంపిల్స్‌తో పాటు డిఎన్ఏ రిపోర్టు ఆధారంగా చిన్నారి బాలిక అనితేలింది. ఈకేసులో గత 14 రోజుల నుండి ఇప్పటివరకు 122మొబైల్స్‌నెంబర్లవివరాలతో పాటు54 సెల్‌ఫోన్ టవర్ప వివరాలు, సుమారు40 మంది సాక్షులను విచారించడంతో పాటు 100 సిసి కెమారాల ఫుటేజ్‌లను పరిశీలించడం జరుగిందని సిపి తెలిపారు. కాగా ఈ కేసు ఇంకా విచారణలో ఉందని, నిందితులను ఇంకావిచారిస్తామని ఆయన తెలిపారు. ఈకేసును చేధించిన పోలీసులను ఆయనఅభినందించారు. ఈకార్యక్రమంలో మల్కాజ్‌గిరి డిసిపి ఉమామహేశ్వరశర్మ, అడిషనల్ డిసిపి సయ్యద్ రఫిక్, ఏసిపి సందీప్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు,నవీన్‌కుమార్, ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
Draw No:140 DrawDate on:15/02/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 713523
2nd Prize Rs.7000/- 03733
3rd Prize Rs.3500/-
17606 32822 37913 46572 49181
58384 59516 62839 63386 88361
4th Prize Rs.200/-
2269 2443 2535 3181 4428 4773 5332
6937 8021 9276
5th Prize Rs.100/-
0048 2066 3562 3660 3949 6084 6843
7385 9386 9822
6th Prize Rs.50/-
0256 1260 2579 3903 5206 7121 8701
0369 1267 2600 3963 5396 7259 8856
0455 1275 2669 4151 5942 7306 8870
0482 1688 2699 4177 5966 7315 8888
0499 1707 2712 4340 6047 7403 8910
0513 1720 2731 4364 6142 7408 9047
0523 1770 2902 4376 6251 7442 9187
0689 1930 3084 4515 6553 7529 9241
0829 2211 3235 4557 6697 7636 9890
0976 2217 3441 4600 6748 7639 9940
0982 2317 3579 4607 6800 8033
1005 2424 3700 4644 6826 8083
1037 2426 3718 4733 6976 8121
1079 2429 3728 4826 6978 8132
1125 2489 3758 4949 6998 8270

KUIL SERIES
1st Prize Rs.50000/- 633775
2nd Prize Rs.7000/- 01164
3rd Prize Rs.3500/-
05521 06944 19909 28265 34819
36504 52845 53100 56204 83295
4th Prize Rs.200/-
0524 0566 0983 1884 3570 3577 5034
5253 7798 8034
5th Prize Rs.100/-
1033 2262 2636 3194 3487 3936 4449
7164 8771 9981
6th Prize Rs.50/-
0047 1308 2643 4440 5816 8108 8923
0071 1464 2700 4569 5934 8128 9087
0113 1597 2744 4706 6064 8170 9127
0212 1795 2803 4909 6152 8250 9270
0267 1927 3060 5008 6242 8272 9301
0329 2072 3086 5303 6912 8285 9346
0364 2222 3405 5310 6981 8325 9558
0484 2272 3535 5451 7049 8526 9568
0542 2304 3592 5496 7274 8549 9583
0822 2334 3824 5540 7664 8588 9881
0833 2341 3990 5621 7678 8611
0875 2342 4097 5642 7684 8735
1045 2375 4296 5726 8001 8777
1053 2491 4359 5751 8018 8852
1069 2516 4390 5789 8095 8885

ROSA DEER PLATINUM THURSDAY
Draw No:140 DrawDate on:15/02/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 499532
2nd Prize Rs.7000/- 37531
3rd Prize Rs.3500/-
04365 14103 32011 45568 51780
56338 57054 82885 83170 87018
4th Prize Rs.200/-
0430 0879 1177 2309 2378 2568 3795
5674 7136 9430
5th Prize Rs.100/-
0967 1061 2174 3185 4060 4382 6741
7797 8661 9417
6th Prize Rs.50/-
0014 1594 3122 4391 5998 7662 9204
0029 1910 3220 4474 6038 7704 9245
0038 1922 3344 4647 6090 7890 9275
0125 1940 3357 4784 6147 7904 9413
0262 1969 3396 4878 6197 7930 9527
0323 2188 3500 4922 6199 7979 9771
0343 2203 3581 5042 6456 8185 9785
0479 2282 3604 5043 6559 8228 9867
0562 2405 3671 5163 6560 8555 9927
0605 2464 3804 5268 6673 8636 9956
1136 2597 3982 5300 7199 8680
1185 2726 4081 5341 7270 8806
1189 2961 4148 5353 7271 8828
1272 3067 4193 5401 7347 9128
1415 3083 4375 5641 7510 9203

DEER SERIES
1st Prize Rs.50000/- 747982
2nd Prize Rs.7000/- 59532
3rd Prize Rs.3500/-
02205 12099 12445 19259 39415
42958 62369 65752 78549 97880
4th Prize Rs.200/-
0604 0726 1742 2414 5011 5355 5489
5680 6831 9216
5th Prize Rs.100/-
0472 2330 3399 3702 3732 4780 7600
7663 7947 8805
6th Prize Rs.50/-
0084 1252 2716 4619 6134 7364 9272
0229 1488 2792 4726 6183 7413 9344
0265 1666 2804 4828 6218 7659 9484
0500 1668 2807 5075 6310 7715 9540
0525 1766 2943 5259 6575 7733 9605
0623 1800 3224 5382 6629 7743 9654
0732 1961 3340 5420 6659 8156 9707
0733 2083 3574 5471 6918 8515 9929
0781 2095 3908 5615 6921 8578 9990
0949 2209 3993 5652 6936 8640 9995
1009 2223 3994 5800 6945 8660
1109 2345 4457 5892 7124 8982
1118 2474 4476 5985 7185 9013
1126 2536 4486 6002 7246 9115
1129 2581 4533 6118 7348 9228

THANGAM NALLANERAM GAME THURSDAY
Draw No:140 DrawDate on:15/02/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 456743
2nd Prize Rs.7000/- 37863
3rd Prize Rs.3500/-
00325 15254 16326 29619 47439
56921 73201 84188 90163 92376
4th Prize Rs.200/-
1856 2365 3518 4055 5109 6061 6973
8844 9193 9331
5th Prize Rs.100/-
2137 2847 4356 4464 4816 7296 7973
8107 8861 8998
6th Prize Rs.50/-
0079 0964 2732 4092 4927 6429 8470
0105 1205 3222 4221 4929 6608 8556
0123 1253 3229 4268 4981 6828 8718
0196 1310 3286 4299 5115 6971 8846
0234 1353 3339 4489 5160 7066 9027
0348 1421 3360 4545 5170 7156 9148
0439 1438 3499 4579 5188 7213 9728
0454 1524 3532 4687 5245 7371 9801
0699 1529 3855 4710 5350 7393 9842
0721 2037 3868 4711 5644 7458 9853
0740 2247 3881 4739 5717 7780
0787 2263 3942 4868 6075 7851
0796 2348 4010 4890 6076 8238
0849 2645 4033 4896 6141 8399
0921 2659 4075 4912 6233 8445

NALLANERAM SERIES
1st prize Rs.50.000/- 926454
2nd Prize Rs.7000/- 93624
3rd Prize Rs.3500/-
08579 09896 16967 19485 32030
56680 76155 95729 95994 97628
4th Prize Rs.200/-
0215 0891 1024 1473 3996 4427 5672
6158 6209 6876
5th Prize Rs.100/-
0469 1320 1595 2590 3524 4336 5212
6124 6760 9066
6th Prize Rs.50/-
0200 1697 3485 5208 6882 7697 9046
0211 1815 3797 5255 6924 8048 9201
0285 2268 3931 5424 6962 8055 9248
0397 2283 4006 5525 7004 8072 9336
0646 2539 4210 5538 7030 8073 9375
0708 2604 4422 5541 7092 8093 9486
1082 2806 4478 5598 7291 8145 9767
1231 2871 4499 5698 7368 8147 9898
1239 2877 4753 5959 7402 8174 9912
1251 2934 4803 5973 7414 8281 9994
1417 2963 4980 6729 7484 8288
1436 3048 4990 6774 7489 8421
1506 3260 4998 6784 7521 8505
1522 3346 5079 6814 7573 8784
1654 3478 5099 6833 7576 8854

KUMARAN VISHNU FIRE THURSDAY
Draw No:140 DrawDate on:15/02/18

KUMARAN SERIES
1st prize Rs.50.000/- 354191
2nd Prize Rs.7000/- 68206
3rd Prize Rs.3500/-
06297 17249 36037 42243 60266
66649 77089 78190 82819 99185
4th Prize Rs.200/-
2301 3291 3368 3481 3711 4341 5295
7366 7397 9218
5th Prize Rs.100/-
0905 1939 2428 3024 4601 6920 7153
7965 8381 9459
6th Prize Rs.50/-
0148 1869 3556 5145 6708 8106 9284
0181 2032 3727 5447 6719 8356 9399
0244 2086 3823 5491 7077 8386 9420
0293 2165 4064 5542 7229 8469 9442
0350 2339 4242 5639 7302 8750 9490
0415 2497 4363 5699 7337 8755 9513
0420 2631 4383 5702 7353 8840 9602
0667 3173 4606 5740 7425 8857 9716
0683 3219 4675 6014 7588 8932 9824
0756 3225 4728 6164 7801 9064 9915
0778 3287 4794 6180 7864 9182
1040 3367 4831 6201 7928 9213
1198 3403 4886 6277 7946 9217
1238 3516 4918 6280 7950 9223
1339 3554 4996 6583 8025 9243

VISHNU SERIES
1st prize Rs.50.000/- 289983
2nd Prize Rs.7000/- 41447
3rd Prize Rs.3500/-
12266 22149 48020 64589 74861
77022 78031 81471 84668 93931
4th Prize Rs.200/-
1332 1479 2707 5941 6568 7338 8598
8814 9446 9947
5th Prize Rs.100/-
0353 2814 3117 3321 4467 4488 6036
6413 7287 8995
6th Prize Rs.50/-
0092 1545 3422 4685 5659 7079 8829
0097 1556 3506 4814 5746 7138 8869
0102 1747 3588 4871 5752 7429 8878
0174 1796 3630 4936 5828 7560 9337
0694 1810 3923 5082 5895 7623 9378
0702 1928 4073 5126 5922 7751 9406
0795 2118 4130 5138 6380 7817 9437
0939 2136 4139 5203 6450 7929 9693
1036 2308 4300 5211 6500 7939 9809
1041 2606 4500 5433 6612 8117 9966
1105 2666 4518 5501 6615 8210
1135 2896 4595 5517 6747 8246
1244 2938 4648 5545 6792 8257
1282 3167 4653 5562 6827 8454
1298 3414 4667 5626 6975 8698

మొన్న ఓర్లాండో, నిన్న లాస్‌వెగాస్, నేడు ఫ్లోరిడా

అగ్రరాజ్యంలో గన్ కల్చర్ ధాటికి పిట్టల్లారాలుతున్న అమాయకులు

ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం

అమెరికాలో తుపాకీ సంస్కృతికి చరమగీతం పాడేదెవరు?

గన్ మాఫియా ముందు ఓడిపోతున్న అమెరికా నాయకులు

(డి.మురళీధర్ అమర్‌నాథ్/హైదరాబాద్)

హైదరాబాద్, ఫిబ్రవరి 15: అగ్ర రాజ్యం అమెరికా అంటే ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు ఎంతో మక్కువ. సంపన్న దేశంగా పేరున్న అమెరికాలో జీవన ప్రమాణా లు ఉన్నత స్థాయిలో వుండడం, ఉద్యోగులకు భారీ వేతనాలు లభిస్తుండడం, ఇతరత్రా సౌకర్యాలు దండిగా వుండడంతో అనేక దేశాలకు చెందిన వారు అమెరికాలో స్థి రపడేందుకు మక్కువ చూపుతారు. ఇదే సమయంలో ప్రజాసామ్య విలువలకు అమెరికాలో పెద్ద పీట వుండడం కూడా ఆ దేశాన్ని అగ్ర రాజ్యంగా నిలిపింది. అయితే ఇ ంతటి ఘనత సాధించిన అమెరికాలో గన్ కల్చర్ కారణంగా ఏటా వందలాది అమాయకులు అకారణంగా బలవుతుండడం ఆ దేశానికి చెడ్డపేరు తెచ్చిపెట్టింది. అమెరి కాలో గన్ కల్చర్‌కు చరమగీతం పాడేందుకు ఇప్పటి వరకు జరిగిన అన్ని ప్రయత్నాలు అక్కడి గన్ మాఫియా కారణంగా విఫలమయ్యాయి. తుపాకి సంస్కృతిని నిలు వరించేందుకు అక్కడి పార్లమెంట్‌లో జరిగిన్న చర్చలు, బిల్లులు ఆయుధ డీలర్ల లాబీయింగ్ ముందు ఎందుకు కొరకాకుండా పోయాయి. ఈ నేపథ్యంలోనే ఆ దేశంలో మరోసారి కాల్పులతో హోరెత్తి పోయింది. ఫ్లోరిడాలోని పార్క్ ల్యాండ్‌లో గల మర్జోరీ స్టోన్‌మన్ డగ్లస్ పాఠ శాలలో నికోలస్ క్రూజ్ అనే 19 ఏళ్ల విద్యార్థి తనను పాఠశాల నుంచి సస్పెండ్ చేసినందుకు భారత కాలమానం ప్రకారం బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత (అమెరికా కాలమానం గురువారం పట్టపగలు) ఆటోమెటిక్ తుపాకితో సహచర విద్యార్థులపై విచక్షణా రహితంగా కాల్పులు జరపగా 17 మంది మృత్యువాత పడడం సంచలనం రేపింది. ఈ ఘటనలో మరో 20 మంది గాయపడగా ఇందులో పది మంది పరిస్థితి తీవ్రంగా వుందని అక్కడి పోలీసులు చెబుతున్నారు. అమెరికాలో గడచిన ఏడాదిన్నర కాలంలో తుపాకి సంస్కృతి కారణంగా మూడవ అతిపెద్ద కాల్పుల ఘటన ఇది. ఇంతకు ముందు ఓర్లాండో నగరంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో తుపాకి ధరించిన ఓ దుండగులు ఇష్టం వచ్చినట్లు కాల్పులు జరపగా 49 మంది చనిపోయారు. దీని తరువాత గత నవంబర్ నెలలో లాస్‌వెగాస్ నగరంలో ఓ సంగీత కచ్చేరి జరుగుతున్న చోట మరో దుండగుడు ఏకంగా మిషిన్ గన్ ధరించి విచక్షణా రహితంగా కాల్పులు జరపగా 50 మంది బలయ్యారు. ఈ రెండు ఘటనలను మరువక ముందే ఫ్లోరిడాలో మరో ఘాతుకం చోటుచేసుకుంది. ఇక అమెరికాలో ఒక్క ఏడాదిలోనే పాఠశాలల్లో 19 సార్లు కాల్పుల ఘటనలు చోటుచేసుకోగా ఈ సందర్భంగా 50 మందికి పైగా విద్యార్థులు మరణించారు.

ఇతరులకు శకునం చెప్పే బల్లి తాను కుడితిలో పడ్డట్లుగా ప్రపంచ దేశాలకు నీతులు బోధించే అమెరికా తన దేశంలో గన్ కల్చర్‌ను నిలువరించలేక పోవడం ఇప్పు డు ప్రపంచమంతటా హాట్ టాఫిక్‌గా మారింది. ప్రపంచంలోని అనేక దేశాలు ఉగ్రవాద దాడులు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా తరచూ సతమతమవుతుంటూ అమె రికాలో దీనికి భిన్నంగా తుపాకి సంస్కృతి కారణంగా స్వీయ హననం జరుగుతుండడం యావత్ ప్రపంచ దేశాలను కలవర పరుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అ న్ని దేశాల్లో తుపాకి కొనాలన్నా, లైసెన్స సంపాదించాలన్నా సవాలక్ష



ఆంక్షలు, అంతకు మించిన నియమాలు వుంటాయి. ఆఖరుకు పిట్టలను కాల్చేందుకు వాడే నాటు తుపాకులు, పిల్లలు ఆడుకునే టాయ్ పిస్టల్ విషయంలో కూడా ఎన్నో నిబంధనలు వుంటాయి. కానీ ఒక్క అమెరికా దేశంలోనే ఎవరు కావాలిస్తే వారు ఎంతటి శక్తి వంతమైన తుపాకినైనా ఇట్టే కొనేందుకు వీలుంది. చిన్నపాటి రివాల్వర్ నుంచి యుద్ధంలో సైనికులు వాడే మిషిన్ గన్స్, ఎకె 47, ఎకె 57, ఆటోమెటిక్ తుపాకుల వ రకు అమెరికాలో అంగడి సరుకుగా లభిస్తుండడంతో దుందుడుగు స్వభావంతో వున్న వ్యక్తులు క్షణికావేశంతో తుపాకులను ధరించి తమ కోపాన్ని అమాయకులపై చూ పుతున్నారు. ఈ కారణంగా అమెరికాలో ఏ పాపం చేయని వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఏడాదిన్నర క్రితం ఓర్లాండో నగరంలో ఓ కార్యక్రమంలో తుపాకులు ధరించిన దుండగులు అమాయకులపై కాల్పులు జరిపిన ఘటనలో 49 మంది చనిపోయిన విషాదకర సంఘటన యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది. ఓర్లాండో నగరం అమెరికాలో పేరున్న నగరాలలో ఒకటిగా నిలిచింది. ఈ నగరంలో జరిగిన కాల్పుల ఘటనలో చనిపోయిన వారందరు అమాయకులే కావడం గమనార్హం. ఇక కాల్పులు జరిపిన వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా ఈ దారుణానికి ఒడిగట్టాడని తేలింది. ఈ ఘటన మరువక ముందే గత నవంబర్ నెల లో అమెరికాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం లాస్ వెగాస్ నగరంలో మిషిన్ గన్ ధరించిన దుండగుడు సంగీత కచ్చేరిని వినేందుకు వచ్చిన ప్రజలను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపి 30 మందిని పొట్టన పెట్టుకున్నాడు. లాస్ వెగాస్ నగరంలోని మాండలే బే కాసినో హోటల్‌లో సంగీత కచ్చేరి జరుగుతున్న సమయంలో దుండగుడు పక్కా పథకంతో కాల్పులకు దిగాడు. కాసినో హోటల్‌లోని 31వ అంతస్తులో ఈ కాల్పుల ఘటన జరిగింది. లాస్‌వెగాస్ నగరం గాంబ్లింగ్, షాపింగ్, వినోద కార్యక్రమాలకు పేరు గాంచింది. ప్రతీయేటా సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఇక్కడ సంగీత కచ్చేరీలు జరుగుతుంటాయి. ఈ కచ్చేరీలను ప్రముఖ సంగీత విధ్వాంసులు నిర్వహిస్తుంటారు. ఈ కచ్చేరీలను తిలకించేందుకు అమెరికాతో పాటు పలు యూరప్ దేశాలకు చెందిన వేలాది మంది వస్తుంటారు. దీంతో లాస్‌వెగాస్ నగరంలోని అన్ని హోటళ్ల క్రిక్కిరిసి వుంటాయి. ఇటువం టి కార్యక్రమమే రౌట్ 91 హార్వెస్ట్ కంట్రీ మ్యూజిక్ ఫెస్టివల్ పేరిట మాండలే బే హోటల్‌లో జరుగుతోంది. ఈ హోటల్‌లోని 15 ఎకరాల పచ్చిక మైదానంలో సంగీత కచ్చేరి కొనసాగుతోంది. కార్యక్రమానికి వేలాది మంది హాజరవుతున్నారు. సరిగ్గా ఇదే సమయంలోనే స్థానికుడైన స్టీఫెన్ పడాక్ సంగీత కచ్చేరిని టార్గెట్ చేసుకున్నాడు. మొదట ఎవరికి అనుమానం రాకుండా మిషిన్ గన్ ధరించి 32వ అంతస్తులోకి ప్రవేశించి అక్కడ వున్న భద్రతా సిబ్బందిని కాల్చి చంపాడు. అనంతరం సంగీత కార్యక్రమం జరుగుతున్న 31వ అంతస్తు మైదానం ప్రాంతానికి ప్రవేశించి ఒక్కసారిగా ప్రజలపై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో 25 మంది ఘటనా స్థలంలోనే మరణించగా మరో 25 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ చనిపోయారు. కాగా కాల్పులకు తెగబడ్డ సీఫెన్ పడాక్‌ను పోలీసులు కాల్చి చంపారు. ఈ రెండు ఘటనలను మరచిపోక ముందే తాజాగా ఫ్లోరిడాలోని పార్క్ ల్యాండ్‌లో గల మర్జోరీ స్టోన్‌మన్ డగ్లస్ పాఠ శాలలో నికోలస్ క్రూజ్ అనే 19 ఏళ్ల విద్యార్థి తనను పాఠశాల నుంచి సస్పెండ్ చేసినందుకు ఆటోమెటిక్ తుపాకితో సహచర విద్యార్థులపై విచక్షణా రహితంగా కాల్పులు జరపగా 17 మంది మృత్యువాత పడడం సంచలనం రేపింది. ఈ ఘటనలో మరో 20 మంది గాయపడగా ఇందులో పది మంది పరిస్థితి తీవ్రంగా వుందని అక్కడి పోలీసులు చెబుతున్నారు. కా ల్పులకు తెగబడ్డ నికోలస్‌ను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకుని మరింత మంది బలికాకుండా నిలువరించారు. కాగా కాల్పులకు పాల్పడ్డ నికోలస్ తాను కావాల నే సరదగా కాల్పులు జరిపానని చెప్పడం పోలీసులను షాక్‌కు గురిచేసింది. మొదటి నుంచి విపరీత స్వభావం కలిగిన ఈ విద్యార్థి తోటి విద్యార్థులతో తరచూ గొడవ పడుతుండడంతో ఏడాది క్రితం సస్పెండ్ చేశారు. అనంతరం అతను ఉన్మాదిగా మారిపోయి సహచరులను బలిగొన్నాడు.

ఏడాదిలో పాఠశాలల్లో 19 కాల్పుల ఘటనలు

ఇదిలావుండగా అమెరికాలో గడచిన ఏడాది వ్యవధిలో పాఠశాలల్లో 19 సార్లు కాల్పుల ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. అమెరికాలో పాఠశాల విద్యార్థులు తుపాకులు ధరించి రావడాన్ని అక్కడి పాలకులు నిషేధించలేక పోవడంతో అనేకసార్లు విద్యార్థులు చిన్నపాటి తగాదాలకు కూడా కాల్పులకు బరితెగిస్తూ తోటివారిని బ లిగొంటున్నారు. 19సార్లు జరిగిన కాల్పుల ఘటనలో 50 మందికి పైగా విద్యార్థులు మరణించడం గమనార్హం.

ఆయుధ డీలర్ల లాబీయింగ్ ముందు నిలువలేక పోతున్న అమెరికా నాయకులు

ఇక అమెరికాలో గన్ కల్చర్‌ను నివారించేందుకు అనేకసార్లు ప్రయత్నాలు జరిగినా ఆయుధ డీలర్ల లాబీయింగ్ ముందు అక్కడి నాయకులు నిలువలేక పోతున్నారు. అ మెరికాలో డెమోక్రాట్లు, రిపబ్లికన్లకు మధ్య వైరుధ్యం వుండడం తెలిసిందే. ఒక పార్టీ అంటే మరో పార్టీకి అసలు గిట్టదనే విషయం కూడా విదితమే. అయితే తుపాకి సంస్కృతికి చరమగీతం పాడేందుకు ఎన్నోసార్లు అక్కడి ఎగువ, దిగువ సభల్లో ఓటింగ్ జరిగినా రిపబ్లికన్లు, డెమోక్రాట్లు అనే తేడా లేకుండా మెజారిటీ సభ్యులు ఆయుధ డీలర్లకు మద్దతుగా ఓటు వేయడం ప్రపంచ దేశాలను నివ్వెర పరిచింది. అమెరికాలో తుపాకి సంస్కృతిని నివారించేందుకు అక్కడి పార్లమెంట్‌లో ఎప్పుడు ఓటింగ్ జరి గినా 80 శాతం పార్లమెంట్ సభ్యులు పార్టీలకు అతీతంగా ఆయుధ డీలర్లకు అనుకూలంగా ఓటు వేస్తుండడం గమనార్హం. ఒక అంచనా ప్రకారం అమెరికా జనాభా కంటే అక్కడ వున్న తుపాకుల సంఖ్యే అధికంగా వున్నాయి. చివరగా మూడేళ్ల క్రితం అమెరికా దేశాధ్యక్షుడుగా వున్న ఒబామా నిజాయితీగా చేసిన ప్రయత్నం కూ డా ఆయుధ డీలర్ల లాబీయింగ్, గన్ మాఫియా ముందు చిత్తుగా ఓడిపోయింది. దీనిపై ఒబామా చేసిన వ్యాఖ్యలు ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపాయి. అగ్ర రా జ్యంగా వున ్న అమెరికాలో ముందు గన్ కల్చర్ నివారించాల్సి వుంది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే అమెరికాలోనే విచ్చలవిడిగా తుపాకులు లభిస్తుండడం వల్ల ఏటా వందలాది మంది బలవతున్నారు. దీనిని నివారించడం అందరి కర్తవ్యం అని ఆయన అన్నారు. తాను నిజాయితీతో చేసిన కృషి ఆయుధ డీలర్ల లాబీయిం గ్ ముందు నిలువ లేక పోయింది. ఒక ప్రజాస్వామ్య వాదిగా దీనికి నేను సిగ్గుతో తలవంచుకుంటూ అందరికి క్షమాపణలు చెబుతున్నాను అని ఒబామా అనడం అమెరికాలో నెలకొన్న గన్ కల్చర్‌కు అద్దం పడుతుందని చెప్పాలి.

టివివిపిలో స్పెషాలిటీ వైద్యుల విలీనానికి ప్రభుత్వ ఆమోదం

గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులోకి స్పెషలిస్టు వైద్య సేవలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : తెలంగాణ కుటుంబ వైద్య, ఆరోగ్య సం చాలకుల పరిధిలో నియామకమై వైద్య విధానపరిషత్‌లో ఫారిన్ సర్వీసెస్ ప్రాతి పదికన సేవలు అందిస్తున్న పదేళ్లపైబడి సర్వీసు ఉన్న స్పెషలిస్టు వైద్యులను విలీ నం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో 2008లో ఆర్డినెన్స్ ద్వారా విలీనం జరిగింది. ఆ తరువాత పదే ళ్లుగా నిరాశా నిస్పృహాలకులోనై ఫారిన్ సర్వీస్ కింద డిప్యూటేషన్‌పై పనిచేస్తూ పదోన్నతులకు దూరమై గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు సేవలందిస్తున్న స్పెష లిస్టు వైద్యులకు ఊరట లభించింది. గ్రామీణ ప్రాంతాల్లోనూ స్పెషలిస్టు సేవలు అం దాలనే సంకల్పంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంవల్ల ఆయా వైద్యులకు పదో న్నతుల అవకాశాలు పెరుగుతాయి. పేదలకు స్పెషలిస్టు వైద్యం కూడా అందుబాటు లోకి వస్తుంది. ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుంది. అప్పటి ప్రభుత్వ హాయాం లో వైద్య విధాన పరిషత్ 2000లో స్పెషలిస్టు వైద్యుల విలీనానికి జీవో 48 జారీ చేసింది. కానీ సూపర్ స్పెషాలిటీ సేవలు అలాగే మిగిలిపోయాయి. ప్రభుత్వం తీస ుకున్న ఈ నిర్ణయంద్వారా కార్డియాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, మెడికల్ ఆంకాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, న్యూరోసర్జరీ, ప్లాస్టిక్‌సర్జరీవంటి ఇతర సేవలు ఈ విలీనం పరిధిలోకివస్తాయి. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ప్రభుత్వం తీసు కున్న ఈ విలీనం నిర్ణయంవల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలంగాణ ప్రభుత్వవైద్యుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు నరహరి, కోశాధికారి లాలూప్రసాద్ తెలిపారు. ఈమేరకు నిర్ణయం తీసుకున్న కెసిఆర్, లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మిషన్ కాకతీయ చెరువులకు రూ.32 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: మిషన్ కాకతీయ నాల్గో దశలో ఇవ్వాలన్న మొత్తం 13 జిఓలు జారీ అయ్యాయి. ఆదిలాబాద్, నిర్మల్, నిజా మాబాద్, వరంగల్ అర్బన్, రూరల్, భూపాలపల్లి, జనగామ సిద్దిపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించిన 111 చెరువులకు రూ.32.13 కోట్లకు పరి పాలనా అనుమతులు జారీ అయినాయి. ఇప్పటిదాకా మిషన్ కాకతీయ నాల్గవ దశలో 31 జిల్లాలో మొత్తం 3020 చెరువుల పునరుద్ధరణకు పరిపాలనా అనుమతులు ప్రభు త్వం జారీ చేసింది. వీటిల్లో 2695 చెరువుల పునరుద్ధరణకు టెండర్లు పిలవడం జరిగింది. 1569 చెరువు పనులకు కాంట్రాక్టర్లతో అగ్రిమెంట్లు కుదుర్చుకొని పనులు ప్రారంభించినట్లు మినార్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు సురేష్ కుమార్, శ్యాంసుందర్‌లు తెలిపారు. నాల్గవ దశలో మొత్తం 6000 చెరువులను పునరుద్ధరించాలని లక్ష్యం, వీటిద్వారా సుమారు 4లక్షల ఎకరాలను స్థిరీకరించాలని లక్ష్యం, పరిపాలనా అను మతులు వచ్చిన చెరువు పనులకు టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి గ్రౌండ్ చేయాలని మంత్రి హరీష్‌రావు ఇంజనీర్లను ఆదేశించారు. వీటితో పాటు 147 ఆర్‌ఆర్‌ఆర్ పనులకు కూడా ప్రభుత్వం రూ.2,890 లక్షలకు పరిపాలనా అనుమతులు జారీ చేసింది.

GOVERNMENT OF INDIA
MINISTRY OF FINANCE
DEBTS RECOVERY TRIBUNAL
HYDERABAD
I.A.No.1137 of 2017 IN
O.A.No. 3059 of 2017 (Old O.A. No. 289 of 2006)

BETWEEN
M/S. ASSET RECONSTRUCTION COMPANY (INDIA) LTD. (ARCIL)
....PETITIONERS/ APPLICANTS
AND
M/S. AKELLA EFFICIENT ENERGY SERVICES PVT. LTD. AND OTHERS.
...RESPONDENTS

NOTICE ISSUED AS PER ORDERS IN I.A.NO. 1137 of 2017 in O.A.No.3059/2017 (Old O.A.No.289/2006) OF THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-2 , HYDERABAD

TO,
2. Sri . Akella S.R. Murthy, S/o. Late Shrei. A.V.Narasimhan, Aged : About 62 Years, R/O.No. 2-2-18/47, Sai Krupa Residency, D.D.Colony, Hyderabad-500013.
... RESPONDENTS No. 2

Please take Notice that Asset Reconstruction Company (India) Ltd. has filed I.A.No.1137/2017 in O.A.No.3059/2017 (Old O.A.No. 289/2006) before the Hon'ble Debts Recovery Tribunal- 2 to substitute itself in the place of Indian Bank the Original Applicant No.3.
Please take Notice that the above case is posted to 05/03/2018 for counter and hearing.

ASST. REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-2,
Ist FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD.

వార్త

నిలబడి గడగడ మాట్లాడేందుకే కాదు.. కూర్చొని వినేందుకూ ధైర్యం కావాలి.

-క్వింటన్

దారితప్పుతున్న పథకాలు

వ్యవసాయ సంక్షోభంపై సమగ్రంగా చర్చించేందుకు ఈనెల మూడోవారంలో జాతీయ సదస్సు నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు ఇవ్వడం ఆహ్వానించదగ్గపరిణామం. సాగు రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు స్వల్పకాలిక,దీర్ఘకాలిక పరిష్కారాలపై చర్చించి 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి ఈ సదస్సులో ప్రధానంగా ప్రస్తావించనున్నట్లు ఉన్నతస్థాయి వర్గాలు చెపుతున్నాయి. ది నేషనల్ కాన్ఫరెన్స్ 2022 పేరిట ఈ సదస్సు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యవసాయ రంగ నిపుణులు, రైతులు, వ్యవసాయ అనుబంధ రంగాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సదస్సులో మేధోమధనం జరపబోతున్నారు. వ్యవసాయ అనుబంధరంగాలను మరింత ప్రోత్సహించి రైతులకు అదనపు ఆదాయం వనగూరేలా తీర్చిదిద్దే విషయం కూడా ఈ సదస్సులో చర్చించబోతున్నారు. మొత్తానికి వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న క్లిష్టపరిస్థితులను చర్చించి పరిష్కారంవైపు అడుగులు వేసేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందని కూడా చెప్తున్నారు. దేశంలో వ్యవసాయరంగంపై ఇది మొదటి సదస్సుకాదు. చివరిది కాదు. స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి కొన్ని వేలసదస్సులు, సమీక్షలు, చర్చోపచర్చలు జరిగాయి. జరుగుతూనే ఉన్నాయి. కానీ ఆశించిన ఫలితాలు రావడం లేదు. వ్యవసాయరంగమేకాదు గ్రామాల్లోని నిరుపేదలకు చేయూతనందించి వారిని దారిద్య్రరేఖ దిగువ నుండి గట్టెక్కించేందుకు గత ఏడు దశాబ్దాలుగా అనేక పథకాల పేరుతో ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు, అటు కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్లు గుమ్మరిస్తున్నారు. బలహీన నిరుపేద సంక్షేమాల కోసం ఎన్ని లక్షలకోట్లు వెచ్చించినా, ఎన్ని పథకాలు చేపడుతున్నా ఆశించిన లక్ష్యాలను చేరుకోవడం లేదు. అందవలసిన వారికి ఆ ఫలాలు ఇంకా చేరడం లేదు. వెచ్చిస్తున్న ఈ కోట్లాది రూపాయల ధనం ఏమైపోతున్నదో? లోపం ఎక్కడ ఉన్నదో? ఎవరిలో ఉన్నదో?సామాన్యులకు అర్థంకావడం లేదు. దేశ జనాభాలో నిరక్షరాస్యులు ఇంకా ఎక్కువ మొత్తంలో ఉన్నారు. కోట్లాది మంది ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారు. సొంత ఇల్లు, విద్యుత్, రక్షిత మంచినీరు, పరిశుభ్రమైన పరిసరాలు, విద్యా ఉద్యోగ అవకాశాలు ఇంకా వారి చెంతకుచేరడం లేదు. ఒకపక్క సంపన్నులు మరింత సంపన్నులు అవుతున్నారు. మరో పక్క నిరుపేదలు పేదరికం నుంచి విముక్తి పొందలేకపోతున్నారు. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు. పాలకులు కూడా పదేపదే ఇదే మాటలు వల్లిస్తుంటారు. అలాని ఏమి చేయడం లేదని చెప్పడంలేదు.ఇప్పటి పాలకులే కాదు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పేదలకు అంతో ఇంతో చేస్తున్నారు. పార్టీలకే కాకుండా ముఖ్యమంత్రిస్థాయిలో ఉన్నవారు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నవారు వారివారి ప్రాధాన్యతలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటి వరకు వీరిపై వెచ్చించిన మొత్తాన్ని లెక్కపెడితే లక్షలాది కోట్ల రూపాయలు ఉంటుంది. వడ్డీకి అప్పులు తెచ్చి మరీ వెచ్చిస్తున్నారు. అంతోఇంతో అభివృద్ధి సాధించినట్లు అంకెలతో సహా చెప్పుకుంటున్నారు. దారిద్య్రరేఖకు దిగువ ఉన్న వారిసంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని గ్రామీణాభివృద్ధిశాఖ చెప్పుకుంటుంటే నిరుపేదలకు ఇచ్చే తెల్లకార్డుల సంఖ్య పరిశీలిస్తే పేదరికం ఏడాదికెడాదికి పెరుగుతున్నట్లు స్పష్టమవుతున్నది. రెండూ ప్రభుత్వ విభాగాలే. లెక్కల్లో ఎన్నో తేడాలున్నాయి. వృద్ధిరేటు, బిపిఎల్ వంటి పదాలు సామాన్యులకు అర్థంకావు. ఇది తమకు సంబంధించిన విషయంకాదనే భావనలో వారు ఉన్నారు. దళారులు, దోపిడీదారులు విచ్చలవిడిగా పెరిగిపోతున్నారు. పథకాలే కాదు కరవులు వచ్చినా, వరదలు వచ్చినా ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అందులో సంపాదన మార్గాన్ని నిత్యం అన్వేషించడంలోనే నిమగ్నమైపోతున్నారు. కొందరు అవినీతిపరులైన అధికారులు వీరితో చేతులు కలపడంతో దోపిడీకి అదుపులేకుండా పోతున్నది. పాలకులు కూడా రాజకీయ అవసరాల కోసం ప్రాధాన్యం ఇచ్చినట్లు వీరిపట్ల కఠినంగా వ్యవహరించలేకపోతున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఎవరు ముఖ్యమంత్రి అయినా ఏదో మార్గంలో ఏదో ఒక రూపంలో దళారులు, దోపిడీదారులు అధికారానికి దగ్గరవుతున్నారు. ఉభయరాష్ట్రాల్లో డెబ్భై శాతం పైగా ప్రజలు ఆధారపడుతున్న వ్యవసాయ రంగం అన్నిటికంటే ఎక్కువగా కోలుకోలేని దెబ్బతింటున్నది. సేద్యం తప్ప మరో పనిచేతకాని రైతుల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. ప్రభుత్వం చేపట్టే పథకాలు, క్షేత్రస్థాయిలో ఉన్న లబ్ధిదారులకు చేరే లోగా అధికశాతం దళారుల పాలైపోతున్నాయి. ఒకపక్క వ్యవసాయం విత్తినప్పటి నుంచి విక్రయించే దాకా ప్రతిస్థాయిలోనూ రైతులు దగాకు గురవుతున్నారు. ఇంకొక పక్క వ్యవసాయ విస్తరణరంగం దాదాపు కాడికిందపెట్టిందనే చెప్పొచ్చు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను వివిధ ఏజెన్సీల ద్వారా సేకరించాలి. రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పథకాలు చేపడితే పరిస్థితులు కొంత చక్కబడే అవకాశంఉంది. ఫలితంగా గ్రామీణరంగంలో నిరాశానిస్పృహలు నెలకొంటున్నాయి. ఇది దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. పథకాలు ప్రకటించడం,వేలకోట్లు విడుదల చేయడంకాదు. అవి ఏమేరకు అమలవుతున్నాయి? దళారుల పాలుకాకుండా తీసుకుంటున్న చర్యలు ఏమిటి? తదితర అంశాలన్నీ పరిగణనలోకి తీసుకొని ఖర్చుపెట్టగలిగితే కొంతలోకొంత ఆశించిన లక్ష్యంనెరవేరే అవకాశం ఉంది.

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దశ,దిశా లేని విధానాల వల్లే ఉగ్రవాదం పెరుగుతోంది. కాల్పుల విరమణ ఉల్లంఘన జరుగుతోంది.



అభిషేక్ మనుసింఘ్వీ

కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి

ప్రపంచదేశాలతో కలిసి మెలిసి సాగడం వల్ల అమెరికా సహా అందరికీ లాభం. వైదొలిగితే ప్రయోజనం శూన్యం.



బిల్ గేట్స్

మైక్రోసాఫ్ట్ అధినేత

ప్రజావాక్కు

విద్యాలయాలకు గుర్తింపు తప్పనిసరి

దేశంలో విశ్వవిద్యాలయాలలో విద్యా ప్రమాణాలు క్రమంగా తగ్గిపోతున్న నేపథ్యంలో విద్యాలయాలకు గుర్తింపు తప్పనిసరి చేస్తూ యుజిసి నిబంధనలు సవరించడం హర్షణీయం. మౌలిక సదుపాయాలు,నాణ్యమైన బోధన,పరిశోధనలు, మెరుగుపరచనంత వరకు ఈ గుర్తింపు కష్టసాధ్యం అయ్యే విధంగా నిబంధనలను సవరించడం మంచి చర్య. ప్రస్తుత సమాజ అవసరాలు, పారిశ్రామికీకరణ, శాస్త్ర సాంకేతికరంగాలకు అనుగుణంగా పాఠ్యాంశాల తయారీబోధన విషయంలో విశ్వవిద్యాలయాలు మెరుగైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. నైపుణ్యం కొరవడి, లక్షలాది విద్యార్థులు చదువు పూర్తయ్యాక ఉద్యోగాలు సంపాదించలేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్న వైనాన్ని సవరించేందుకు విద్యాలయాలు కృషి చేయాలి.

-ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

అవగాహన కార్యక్రమాలు అవసరం

ప్రయాణీకులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణం అందించడమే ఆర్టీసీలక్ష్యం అనేనినాదంతో రోడ్డురవాణా సంస్థ ప్రతి ఏటా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నది. ఈ మేరకు జనవరి 19 నుంచి 25వరకు ఆర్టీసీ డిపోల్లో వారోత్సవాలు కొనసాగాయి. ఇందులో భాగంగా డ్రైవర్లకు అవగాహన, శిక్షణ, కౌన్సిలింగ్ లాంటివి నిర్వహించారు. డ్రైవర్లకు వైద్యపరీక్షలు, బస్సుల ఫిట్‌నెస్ లాంటివి చేపట్టారు. అయితే ఇలాంటి కార్యక్రమాలను కేవలం వారం రోజులే కాకుండా నిరంతరం జరగాలి. ఎక్కువ ప్రమాదాలకు ఆస్కారమున్న ఆటో డ్రైవర్లకు కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి రవాణాశాఖ అధికారులు ఈ సందర్భంగా కృషి చేయాలి. వారం రోజులు మమ అనిపించారు.

-జి.అశోక్,గోదూర్, జగిత్యాలజిల్లా

కొరవడిన ప్రభుత్వ దృష్టి

నల్గొండ జిల్లా మిర్యాలగూడ ప్రాంతంలో పట్టణం నుండి చెత్తను సేకరించి,సేంద్రియఎరువును తయారు చేసేందుకు రెండు సంవత్సరాల పూర్వం మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన దంపింగ్‌యార్డు నిరుపయోగంగా ఉంది. శిథిలావస్థకు చేరుకుంది. దాదాపుగా పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ప్లాంట్‌లో 50టన్నుల వ్యర్థాలను ప్రక్షాళన చేసే సామర్థ్యంగలయంత్రాలను ఏర్పాటు చేసారు. ఇప్పుడు నిరుపయోగంగా మారాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

సైలెంట్ కిల్లర్ క్షయవ్యాధి

ప్రపంచంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న అంటువ్యాధుల్లో సైలెంట్ కిల్లర్‌గా పేరు పొందిన క్షయవ్యాధిదే అగ్రస్థానం అని యునెస్కోవార్షిక నివేదిక తెలియచేస్తోంది. భారత్, చైనా,దక్షిణాఫ్రికా,నైజీరియా వంటిముప్పై దేశాలలో క్షయవ్యాధి తీవ్రత అధికంగా ఉండగా ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న కేసులలో 27శాతం భారతదేశంలోనే నమోదవుతుండడం క్షేత్రస్థాయిలో క్షయవ్యాధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి ప్రస్ఫుటమవుతోంది. రూ.వేలకోట్లు ఖర్చుఅవుతున్నా క్షయ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతుండడం ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనం.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఔషధ ప్రయోగ పరీక్షలు

తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో యువకులపై ఔషధ ప్రయోగాల ఉదంతం ఇటీవలకాలంలో సంచలనం సృష్టిస్తుంది. కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట,హుజురాబాద్ మండలాలలోని గ్రామాలలో అనేకమంది యువకులపై హైదరాబాద్‌లో ఔషధ ప్రయోగాల పరీక్షలు జరుగుతున్నట్టు నిర్ధారణ అయింది. ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దళారులు గ్రామాలలో సంచరిస్తూ లక్షలాది రూపాయల ఆశ చూపిస్తూ వారిపై ఔషధ ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. దీనిని అరికట్టాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, భూపాలపల్లిజిల్లా

ప్రమాదాలను నివారించాలి

హైదరాబాద్‌తో సహా పలు మహానగరాలలో హైవేల వద్ద పాఠశాలల,కళాశాల పిల్లలురోడ్లు దాటడం నరకప్రాయమవుతుంది. నిత్యం వాళ్ళ ప్రమాదాల బారినపడటమో లేదా వాళ్ళ రోడ్డు దాటుతూ అకస్మాత్తుగా వాహనాల ముందుకు అడ్డురాగా ముందున్నవాహనం ఒకేసారి బ్రేక్‌వేసి ఆగిపోగా, వెనుకనున్న వాహనాలు వాటిని ఢీకొట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యమైనప్రాంతాల్లోఫుట్‌ఓవర్‌బ్రిడ్జ్‌లు,అండర్‌పాస్‌లు నిర్మించాలి.

-ఎస్. కె. శ్రీనివాస్, హైదరాబాద్

ధూమపానంపై ప్రచారం

ఈ మధ్య సినిమాలలో సినిమా ప్రారంభమయ్యే ముందు ఇంటర్‌వెల్ తరువాతముందు ధూమపానం,పొగాకువల్ల నష్టాలను వివరిస్తున్నారు. చాలామంది వీటిని బోర్‌గా భావించి బయటికివెళ్తున్నారు.కనుక పొగాకు, ధూమపానం వల్లకలిగే నష్టాలను సినిమా మధ్యమధ్యలో బిట్లుగా చూపించాలి.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

సమస్యల కారుకులెవరైనా పరిష్కరించగలిగేది మహిళే!

ప్రా॥ కె. విద్యాసాగర్ రెడ్డి

పితృస్వామిక వ్యవస్థ వారసత్వంగా కొన్ని మహిళా సమస్యలు దీర్ఘకాలికంగా ఉన్నట్లు గుర్తించాలి. కుటుంబంలో, కులంలో, మతంలో, ఆచార వ్యవహారాల్లో మహిళ పాత్ర స్వేచ్ఛగా ఉండదు. పురుషులతోసమానంగా ఆమె చూడబడదు. సహజ హక్కులైనా, ప్రాథమిక హక్కులైనా ఆమెకు అంతంత మాత్రమే. పురుషాంగీకారంతో, కులమత పెద్దల ఆశీస్సులతో మాత్రమే మహిళ స్వేచ్ఛ హక్కులు కలిగి ఉంటుంది. సహజంగా, అనేక కట్టుబాట్లతో, నియమ నిర్బంధాలతో మహిళ బతుకు ముడిపడి ఉంటుంది. ఆమె తిండి నుండి మొదలు చదువు సంధ్యలు,కట్టుబట్టలు, మాట, పాట,నడవడి, నిర్ణయాధికారం తదితర అంశాల్లో అతిజాగ్రత్తగా ఉండాలి. తనకు నచ్చినట్లు కాకుండా ఇతరులకు నచ్చిన విధంగా మహిళ బతకాల్సి వుంటుంది. 21వ శతాబ్దంలో మనుగడసాగిస్తున్న మనిషొకరు మహిళ కావచ్చు. మరో ద్వితీయ శ్రేణి పౌరుడు కావచ్చు. ఇలాంటి బతుకు బతకాల్సిన అవసరమేమో అర్థంకాదు. అయినా ఆ మహిళ మౌనంగా ఉండాలి. ఆమె సన్నిహితులు, కుటుంబ సభ్యులు స్పందించరు. ప్రభుత్వాలు మతసంస్థలు, సభ్య సమాజాలు ప్రేక్షకపాత్ర పోషిస్తాయి. మరొకవైపు అశ్లీల సాహిత్యం, సినిమాలు, ఛానళ్లు, పోకిరీలు, రేపిస్టులు, మృగమహారాజులు మహిళలపై నిరంతరం దాడులు చేస్తుంటారు. ఆమెను అవమానిస్తారు. బిక్కుబిక్కుమంటూ పట్టపగలే మహిళ ఈ బతుకు బతకడం సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుంది.

ప్రశ్నించడం పక్కనబెడితే కనీసం తన కిష్టమైన బట్టలు వేసుకోలేదామె. నచ్చిన ఆహారం తీసుకోలేదు. ఇష్టమైన వారితో కలిసి ప్రయాణించలేదు. తన పక్కన పురుషుడుంటే ఏ వరుసవారైనా ఆమె వంక వంకర చూపులు, అనుమానపు మాటలు, వెక్కిరింపులు తప్పవు. ప్రేమిస్తున్నానని ఒకడు, పెళ్లి చేసుకో అని మరొకడు మహిళ బతుకును రోడ్డుకీడుస్తున్నారు. ఆమెను బజారు పాలు చేస్తున్నా రు. మౌనంగా అంగీకరిస్తే సరే కాదంటే అన్ని రకాల దాడులు జరుగుతాయి. సభ్యసమాజం చూస్తున్నా, పోలీసు వ్యవస్థలు పనిచేస్తున్నా మహిళపై జరిగే దాడులను అరికట్టలేకపోతున్నాం. అంతా జరిగిన తర్వాత ఆమె దేహాన్ని పోస్ట్‌మార్టం చేయించి పోలీసులు ఫారెన్సిక్‌లాబ్‌లు, కోర్టులు, జైళ్లు అంటారు. నిందితులను, నేరస్థులను శిక్షించాలంటూ కొన్ని ధర్నాలు మరికొన్ని పత్రికా ప్రకటనలు, ఏవో కొన్ని మహిళా సంఘాలు, మరికొన్ని విద్యార్థి సంఘాలు తెరపైకి వస్తాయి.రాజకీయ పెద్దలు, నేతలు పరామర్శించడానికి పేపర్ ఫొటోలకు దర్శనమిస్తుంటారు. కాలక్షేపం అయిన పిదప గాని నేరస్తులు శిక్షింపబడరు. లేదా జైళ్ల నుండి విడుదలవుతారు. ఇంకే ముంది మరొకరు అలాంటి నేరాలకు ఉపక్రమిస్తారు. నేరం శిక్ష అనే చట్రం నుండే చూస్తారు. కాని సామాజిక బాధ్యత గురించి ఆలోచించరు. మరో ఘటన జరుగకుండా చర్యలుండవు. ఒక వీధిలో జరిగే నేరం మరో వీధిలో మరోఇంటిలో జరుగుతుంది. మరో ఆడపిల్ల బలికావడం నిత్యకృత్యం. మహిళపై జరిగే దురాగాతాలు ఏపాటివైనా,ఎవరు చేసినా అందరి దృష్టి ప్రభుత్వం కాని, అనేక వ్యవస్థలపైనే ఉంటుంది. రాజ్యం ఆవిర్భవించడానికి ప్రధాన కారణం వ్యక్తి స్వేచ్ఛ, సమాజపు హక్కులను ఆస్తులను కాపాడటం కోసమైనా, రానురాను రాజ్యం పోకడలు అందుకు విపరీతంగా తయారైనాయి.ఆ వ్యక్తులు బలమైనవారో ఆ సమాజం అగ్రకులమో, ఆధిపత్యకులమో అయినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు జోక్యంచేసుకుంటున్నాయి.అదే దురాగాతం సగటు మనుషులకు జరిగినప్పుడు,ఆ ప్రభుత్వాలు మిన్నకుండిపోతాయి.తప్పుదోవ పట్టిస్తాయి. కొన్నిసార్లు దోషిని వదిలిపెట్టి, బాధితున్నే శిక్షించే ప్రయత్నాలు జరుగుతాయి.బూటకపు ఎన్‌కౌంటర్ లాంటి కట్టుకథలనేకం. కాబట్టి ఆ పరిస్థితి తెలుస్తుంది. ఇంతెందుకు ప్రసారమాధ్యమాల్లో ప్రజాకోర్టుల ద్వారా నిరూపించడిన దోషులు కూడా, న్యాయస్థానాల్లో సరియైన ఆధారాలు లేని నిందితులుగా తప్పించుకుంటారు. అందువల్ల కేవలం ప్రభుత్వాలను ఆశ్రయిస్తేనో, నిందిస్తేనే ఫలితం ఉండదు. అటువంటి సందర్భాల్లో తోటి పౌరులుగా, సభ్యసమాజంగా నోరు విప్పాలి. గొంతుకలపాలి. అవసరమైతే చేయి చేయి కలిపి తక్షణమే శిక్షించాలి. అటువంటి సామాజిక బాధ్యత నిర్వహించినప్పుడే దోషులు భయపడవచ్చు. మహిళలంటే భక్తిఅయినా పెరగవచ్చు. దేవుడంటే భయంలేనివాళ్లు కూడా సభ్యసమాజమంటే భయపడగలరని గుర్తించాలి. మరొక కోణంలో చూస్తే ఈ విధమైన మహిళా నేరాలు పెరగడానికి ప్రపంచీకరణ మూలంగా ఆవిర్భవించిన ఆర్థికసంబంధాలు,మానవ సంబంధాల బదులు,కన్స్యూమర్ కల్చర్ అంటూ మనిషిని ఒక వినియోగదారుడుగా మార్చి స్త్రీని ఒక విలాస వస్తువుగా మార్చారు.అశ్లీల సాహిత్యం, సినిమాలు,ఛానళ్ల తదితర సాధనాల ద్వారా అమ్మాయిని బొమ్మగా, ఆటవస్తువుగా చూసే పరిస్థితులు దాపురించాయి.అమ్మాయిలను పెంచేతల్లిదండ్రులు ఎంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ అబ్బాయిల పెడధోరణుల వల్ల ఈ దుర్ఘటనలు ఇంకా జరుగుతున్నాయి. అందులో అబ్బాయిల పాత్ర ప్రధానమైనప్పటికీ వారిని పెంచే తల్లిదండ్రులది కూడా అంతే అని గుర్తించాలి.

మగ పిల్లలను పెంచే తల్లిదండ్రులే మరింత జాగ్రత్తగా ఉండాలి. సామాజిక దురలవాట్లు తమ పిల్లల మీద పడకుండా జాగ్రత్త పడాలి. నిరంతరం తమ పిల్లల అలవాట్లను,స్నేహితులను, వారి కాలేజీలను పరిశీలిస్తూ ఆరంభంలోనే తప్పుడు సంకేతాలను పసిగట్టాలి. అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. మగపిల్లాడులే అని నిర్లిప్తంగా వుంటే ఆ చెడు మొక్కే మానై రేపటి నేరస్తులుగా కావడం సహజం. బాధిత అమ్మాయిలు ఏ మేరకు బలైనా సంబంధిత అబ్బాయిలు కూడా జీవితాంతం జైలు పాలుకావడం తథ్యం. వారి తల్లిదండ్రులకు అదొక నరకం.ప్రత్యేకించి సినిమాలు మాత్రం యువతను అత్యంత వేగంగా ప్రభావితం చేస్తున్నాయి. మెజారిటీ సినిమాల్లో ప్రేమించడానికి హీరోలు పడే పాట్లు, వేసే వేశాలు, చేసే దుర్మార్గాలు కొందర్ని అమితంగా ఆకర్షిస్తాయి.మొదలు ప్రేమించడం కాదంటే ద్వేషించడం, పిదప అమ్మాయిని వేధించడం. చివరికి బలిగొనడం జరుగుతుంది.కొన్నిసార్లు ఇరువురూ ఆత్మహత్యలకు పాల్పడటం కూడా నేటి యువతలో పెడధోరణికి కారణాలు. సామాజిక రుగ్మతలను సొమ్ము చేసుకోడానికి కొందరు నిర్మాతలు, డైరెక్టర్లు ప్రేమద్వేషం అంశాన్ని వాడుకుంటారు. జనం చూస్తున్నారని వారు అలాంటి సినిమాలు తీస్తున్నామంటే ఆ సినిమాలొస్తున్నాయి కాబట్టి చూస్తున్నామనే యువత కూడా ఉంది. ఏదేమైనా సెన్సార్‌బోర్డు రాజకీయ నేతృత్వం కూడా ఇటువంటి సామాజిక బాధ్యత నుండి తప్పుకుని యువకులపైనే భారం వేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు చక్కదిద్దకుంటే నేటి యువతే రేపటినేరస్తులుగా తయారయ్యే ప్రమాదముంది. ఆ దిశలో అన్నివర్గాల వారు, సినిమా వాళ్లు, మీడియా, సాహిత్యం, సెన్సార్ బోర్డు తదితరలు ఆలోచించాలి. అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. లేదంటే ఆలస్యం, అమృతం విషమవుతుంది. అందుకవసరమైన ఒత్తిడి, తల్లిదండ్రులు సభ్యసమాజం నుండిరావాలి.అప్పుడే ప్రభుత్వాలు స్పందించగలవు.చివరగా మహిళపై దాడులనేదొక సామాజిక సమస్యగా చూడాలి. ఈ సమస్యకు పాత్రదారులెందరో సూత్రదారులూ చాలా మంది. అందుకే సమిష్టి బాధ్యతగా భావించి ఎవరికి వారు జాగ్రత్తపడాలి. వివిధ సామాజిక వ్యవస్థలు, సంస్థలు, కుటుంబాలు, తల్లిదండ్రులు, విద్యాలయాలు, సినిమా పరిశ్రమ, మీడియా ఛానళ్లు, అడ్వర్టయిజ్‌మెంట్ సంస్థలు తమవంతు బాధ్యత తీసుకుంటే సగటు విద్యార్థులు సక్రమ పద్ధతిలో నడుచుకుంటారు.తోటి మనుషులైన కుటుంబ సభ్యులైన మహిళలపై అత్యాచారాలు,హింసాత్మక పనులు చేయకుండా ఉండవచ్చు. మరొకవైపు, రాజ్యం,దాని అనేక ప్రభుత్వ సంస్థలు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి. పటిష్టమైన పోలీసు న్యాయవ్యవస్థలతో పాటు నిరంతరపు నిఘా సంస్థలు కూడా అనుమానిత పురుషుల కార్యక్రమాలను పనిపట్టాలి.దుర్ఘటన జరిగిన తరువాత చేపట్టే కార్యక్రమాల కంటే అవి జరుగక ముందే అనేక జాగ్రత్తలు చేపట్టవచ్చు. అలాగే చట్టమంటే భయం కలిగేలా శిక్షలుండాలి. సత్వరమే అమలవ్వాలి. భయంతోపాటు సమాజమంటే గౌరవం, భక్తి భావం నెలకొల్పడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. అలాగే దేవుడు, దేవత అంటే భయం భక్తి కలిగేలా చూడాలి. దొంగబాబాల మూలంగా పోతున్న విశ్వాసభావాన్ని తిరిగి పునరుద్ధరించి అటువంటి పరిస్థితులు కల్పించాలి. మహిళ లంటే చులకన భావం పోవాలంటే రాజ్యాధికారంలో సగభాగం కలిగి ఉండే రాజకీయాలకు తెరతీయాలి.

'హరిత విప్లవం' మాటున అన్నదాత కష్టాలు

రవికుమార్

హరిత విప్లవం కారణంగా దేశ వ్యవసాయ ముఖచిత్రమే మారిపోయింది. సంప్రదాయ సేద్యం ఒక్కసారిగా ఆధునిక రూపు సంతరించుకుంది. ముఖ్యంగా వరి, గోధుమ పంటల్లో హరిత విప్లవం పెను మార్పులనే తెచ్చింది. పంటల సరళీ అనూహ్యంగా మారింది. ఉత్పత్తి ఉత్పాదకతల్లో కదలిక మొదలైంది. యాంత్రీకరణ విస్తరించడంతో సేద్యపనుల్లో వేగం పెరిగింది. ఆధునిక వ్యవసాయానికి అంకురార్పణ జరిగింది. వరి, గోధుమ పంటల్లో సంప్రదాయ కంగా రైతులు ఊహించని విధంగా రెట్టింపు దిగుబడులు సాధ్యపడ్డాయి. హరిత విప్లవం వచ్చాక అధిక దిగుబడుల కోసం సంప్రదాయకంగా వాడే పశువుల పేడస్థానే రసాయన, క్రిమిసంహారకాల వాడకం పెరిగింది. ఇది దిగుబడుల్ని ప్రభావితం చేస్తుండటం రైతుల్ని ఆకర్షించింది. సంప్రదాయ పద్ధతులకు తిలోదకాలివ్వడం అప్పుడే మొదలైంది.

అయితే హరిత విప్లవం కొన్ని పంటలకే ముఖ్యంగా వరి, గోధుమ వంటి పంటలకే పరిమితమైందనే ఆరోపణలు ఎక్కువగా రైతుల నుంచి వస్తున్నాయి.ఏదేమైనా సంప్రదాయ పంటలైన జొన్న, సజ్జ, కొర్ర రాగులతోపాటు పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలకు ఆదరణ తగ్గింది. ఈ పంటల విస్తీర్ణం క్షీణించడంతో పాటు ప్రజల్లో వాటి వినియోగం సైతం తగ్గడంతో మన ఆహారంలో పోషకాహార స్థాయి పడిపోయింది. అనారోగ్యసమస్యలు రానురాను పెరుగుతున్నాయి. ఇది ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీసింది. హరిత విప్లవంతో సాధించిన ప్రగతి కొన్ని రంగాలకే పరిమితం కాగా, అది తెచ్చిన అనర్థాలు విస్తృతస్థాయిలో నష్టాలు కలిగిస్తున్నాయి. హరిత విప్లవం తరవాత దేశం ఆహారోత్పత్తుల్లో స్వావలంబన సాధించిన మాట నిజమే కానీ అదే సమయంలో రైతుల ఆదాయాలూ మరింత క్షీణించాయి.దేశానికి ఆహార ధాన్యాలు అందించే రైతులు ఒకపూట తిండికి నోచుకోలేని పరిస్థితులు దాపురించాయి. ఆహారభద్రత చట్టం తీసుకొచ్చినా, లక్ష్యాలసాధనకు కీలకమైన అంశాలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయం. ఎంతసేపూ ఉత్పత్తి, పంపిణీ గురించే తప్ప ఆ ఉత్పత్తి సాధనకు అనుసరించాల్సిన వ్యూహాలపై శ్రద్ధ పెట్టడం లేదు. గ్రామస్థాయిలో విస్తరణ యంత్రాంగం అందుబాటులో లేకపోవడం పెద్దలోపం. మన అవసరాలెంత, ఎంత పండించాలి, ఏ మేరకు పండిస్తే ఎంతెంత ధరలొస్తాయని చెప్పేవారే లేరు. గ్రామీణ రైతుస్థాయికి సాగు సలహాలందడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలూ రైతుకు దక్కడం లేదు.పంట నూర్చినప్పుడు ధరలు పడిపోతాయి.కొద్ది నెలల తరువాత మళ్లీ పెరుగుతాయి. తెచ్చిన అప్పులు తీర్చేందుకు 80 శాతం రైతులు కల్లాంలోనే పంటను తెగనమ్ముకుంటున్నారు. లాభమంతా వాటిని కనిపెట్టుకున్న వ్యాపారులకు చేరుతోంది.ఇలాఅన్నింటా దోపిడీ పర్వంతో దేశంలో అత్యధిక శాతం రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని జాతీ య సర్వేలు తేల్చి చెప్పాయి.

ఏడేళ్ల క్రితం 2009-10లో క్వింటా వడ్లు ఉత్పత్తి చేయాలంటే రూ.645 ఖర్చయ్యేది.2015-16 నాటికది రూ. 1,324కు పెరిగింది. నేటికి క్వింటా వడ్లకు మద్దతు ధర రూ. 1,410కి మాత్రమే చేరింది. ఇదంతా ప్రభుత్వ లెక్క. వాస్తవ ఖర్చులు పరిశీలిస్తే ఇంకెంతో ఎక్కువగా ఉంటాయి. ఏ విధంగా చూసినా ఖర్చుకు, ఆదాయానికి పెద్ద వ్యత్యాసం లేదన్న సంగతి సుస్పష్టం. కొన్ని పంటల సాగులో ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న భా రత్, అవేపంట ఉత్పత్తుల్ని సొంత అవసరాల కోసం చిన్న చిన్న దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

కాకిలెక్కలతో ప్రజలను మభ్యపెట్ట లేరు..!



అన్నవరపు బ్రహ్మయ్య

సామాజిక విశ్లేషకులు

విభజననిధులకు సంబంధించి ఒకవైపు ప్రభుత్వం అధికారికంగా వచ్చిన నిధులు గురించి చెబుతుంటే మరోవైపు రాష్ట్రానికి చెందిన బిజెపి నేతలు కాకి లెక్కలతోప్రజలు తప్పుదోవ పట్టించ దానికి చూడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. తాజాగా రాష్ట్రానికి చెందిన బిజెపి నేత రెవెన్యూ లోటు 16వేలకోట్ల రూపాయలు కాదు కేవలం 4,600 కోట్ల రూపాయలు మాత్రమేనని ప్రకటించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇంకా దారుణం ఏమిటంటే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తి ఖర్చు కేంద్రం భరించాల్సిన మాట నిజమేనని, కాని కాలపరిమితి లేనందున తమ చిత్తం వచ్చినప్పుడు నిధులు కేటాయిస్తామని, దుగ్గరాజుపట్నం పోర్టు, విశాఖపట్నం రైల్వేజోన్ ఏర్పాటు విభజన చట్టంలో లేదని అందువల్ల వాటిని ఆచరించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించడం వింతగా ఉంది. ఒకవైపు బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి రాష్ట్రానికి విభజన నేపథ్యంలో కేటాయించిన నిధులు కేవలం20వేలకోట్ల రూపాయలు మాత్రమేనని చెబుతుండగా, రాష్ట్రానికి చెందిన బిజెపి నేతలు మాత్రం ఎవరికి తోచిన లెక్కలు వారు చెబుతున్నారు. మొకాలికి బోడిగుండుకు ముడిపెట్టిన చందంగా బడ్జెట్ కేటాయింపుల గురించి మాట్లాడమంటేఅసెంబ్లీలో తమపార్టీకి అష్టవంకర గదినికేటాయించారని, బిజెపి,టిడిపిల వివాదానికి కారణంఇదేనని వ్యాఖ్యానించడం బిజెపి రాష్ట్రంఅభివృద్ధిపట్ల బాధ్యత ఏపాటిదో అర్థం అవుతోంది.

ప్రస్తుతం ప్రత్యేక హోదా అనే పదం రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నేతలకు ఒక ఆయుధంగా మారింది. ప్రత్యేక హోదా లేదా హోదాకి ప్రత్యామ్నాయంగా కేంద్రం చెబుతున్న ప్రత్యేక ప్యాకేజీ సాధించడంలో ఎవరికీ ఆసక్తి ఉన్నట్టు కనిపించడం లేదు. వారికి కావలసింది ప్రత్యేక హోదాకంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడానికి ఏదో ఒకఅంశం కావాలి.అది ప్రత్యేక హోదా కావచ్చు లేదా పోలవరం కావచ్చు. వివిధ పార్టీల నేతల వ్యవహారశైలి అందుకు నిదర్శనం. రాష్ట్ర విభజనలో కాని, విభజన సందర్భంగా రాష్ట్రానికి చేసినవాగ్దానాల విషయంలోకాని తెలుగుదేశంపార్టీకి కాని, ఆ పార్టీ నాయకులకు కాని ఎటువంటి సంబంధం లేదు.రాష్ట్ర విభజన అనివార్యమైన పక్షంలో విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని నిర్మాణం, ఇతరత్రా అభివృద్ధి పనులకు నాలుగు లక్షల కోట్ల రూపాయలు మంజూరు చేయాలని నాడు ప్రతిపక్ష నాయకునిగా ఉన్న చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు.ఆయన చేసిన నాలుగులక్షల రూపాయలు డిమాండ్ గురించి నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ నేతలు కనీసం పట్టించుకోపోవడమే కాకుండా కొంత మంది నాయకులు హేళన కూడా చేశారు. రాష్ట్ర విభజనపై ప్రజల అభిప్రాయం పట్టించుకోకుండానే నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షంలో ఉన్న బిజెపి పార్టీనేతలు కుమ్మక్కై పార్లమెంటు తలుపులు మూసి విభజన చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అంతా పెద్దమ్మ (సోనియా గాంధీ) దయ అని కాంగ్రెస్‌నేతలు చెప్పుకోగా, పెద్దమ్మతోపాటు ఈ చిన్నమ్మను కూడా గుర్తుంచుకోవాలని నాడు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకురాలిగా ఉన్న సుష్మాస్వరాజ్ ప్రకటించారు. ఇక విభజన బిల్లు రాజ్యసభలో ప్రవేశపెట్టే సమయంలో కాంగ్రెస్, బిజెపి నేతలు చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. ప్రత్యేక హోదా అయిదు సంవత్సరాల పాటు ఉంటుందని నాటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ రాజ్యసభలో ప్రకటించినప్పుడు నాడు రాజ్యసభ సభ్యునిగా ఉన్న బిజెపి సీనియర్ నాయకులు వెంకయ్యనాయుడు ఐదేళ్లు చాలా తక్కువ సమయమని, కనీసం పది సంవత్సరాలు కొనసా గాలని అనడంతోపాటు రానున్న రోజులలో అధికారంలోకి వచ్చేది తమ భారతీయ జనతాపార్టీనే అని అందువల్ల పది సంవత్సరాలు ప్రత్యేక హోదా తథ్యమని పలికారు. ఇక విభజన సందర్భంగా చేసిన వాగ్దానాలకు అంతేలేదు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని వెనుకబడిన జిల్లాలకు 100 కోట్ల రూపాయల వంతున ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చును కేంద్రం భరిస్తుందని, రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చంతా కేంద్రమే భరిస్తుందని, హైదరాబాద్ కోల్పోవడం వల్ల ఏర్పడే బడ్జెట్‌లోను భరిస్తామని, కేంద్రప్రభుత్వానికి చెందిన కార్యాలయాలు, విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తామనే తరహాలో కొన్ని విభజన బిల్లు ద్వారా, మరికొన్ని నోటి మాటగా నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ, ప్రతిపక్షంలో ఉన్న బిజెపి పార్టీనేతలు వాగ్దానాలు చేశారు. ఈ వాగ్దానాలు చేయడంలో తెలుగుదేశం పార్టీ ప్రమేయం ఏదీ లేదు. నాడు అధికారంలో వుండి నేడు ప్రతిపక్షంలో కాంగ్రెస్ నేతలు కాని, నాడు ప్రతిపక్షంలో వుండి నేడు అధికారంలో ఉన్న బిజెపి నేతలు విభజన సమయంలో నాటకం ఆడినట్టుగానే ఇప్పుడు కూడా నాటకం ఆడుతున్నారు. ప్రత్యేక హోదా ప్రకటించకుండా తప్పించుకోవడానికి బిజెపి అబద్ధాలు ఆడుతోంది. మొదట ప్రణాళిక సంఘం రద్దయి, నీతి ఆయోగ్ ఏర్పడటం వల్ల ప్రత్యేక హోదా కదురదని చెప్పారు. రెండోసారి నీతి ఆయోగ్ కారణంగా ఇక రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఉండదని చెప్పారు. ఇటీవల 11 రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కొనసాగిస్తూ పార్లమెంటులో తీర్మానం చేయడాన్ని బట్టి బిజెపి నేతలు అబద్ధాలు చెప్పినట్లు అర్థం అయింది. ప్రత్యేక హోదా స్థానంలో ప్రత్యేక ప్యాకేజి అని ఊరించారు. ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీ నీటిమీద మూటలు కాకుండా చట్టబద్ధత కల్పించాలంటే మరల ముఖం చాటేశారు. ఇటువంటి అంశాలు రాష్ట్రంలోని బిజెపి నేతలకు గుర్తుకురావడం లేదు. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జిడిపి రేటు పెరుగుదల శాతం ఎక్కువ ఉన్నందున ఇంకా ప్రత్యేక హోదా ఎందుకు? అంటు బిజెపి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నిధులు, జిల్లాల అభివృద్ధి నిధులు, లోటు బడ్జెట్ నిధులు, రాజధాని నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం నానా యాగీ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, రైల్వే జోన్ కార్యాలయం ఏర్పాటు వంటి విషయాలపై కేంద్రం కనీసం సమాధానం కూడా చెప్పడం లేదు. ఉత్తరాధినాయకులకు దక్షిణాది రాష్ట్రాలపై ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న చిన్నచూపు, ప్రాంతీయ పార్టీలను బలహీనంగా చేయాలనే ఆలోచనతోనే కేంద్రంలోని నేతలు సహకారం అందించడం లేదు.అందుకోసం ఎటువంటి ఎత్తుగడలు వేయడానికి అయినా వెనుకాడదని తమిళనాడు, బీహార్ రాష్ట్రాలలోని పరిణామాలు, బిజెపి నేతలు వ్యవహరించిన తీరు అందుకు నిదర్శనం. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి ఇంత అన్యాయం చేస్తున్నా రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేతలు, కాంగ్రెస్ పార్టీనేతలు, కమ్యూనిస్టు పార్టీల నేతలు బిజెపిని పల్లెత్తుమాట అనడం లేదు. రాష్ట్రంపై అపరిమిత ప్రేమను కురిపిస్తున్న ఈ పార్టీలనేతలు ప్రత్యేక హోదా కోసం పట్టుమని పది రోజులు కూడా ఉద్యమాలు చేయడం లేదు. ప్రజలను ఉద్యమం వైపు చైతన్యపర్చడం లేదు. ప్రత్యేక హోదా రాకపోతే తమ పార్టీ ఎంపిలతో రాజీనామా చేయిస్తామని ప్రకటించిన వైఎస్ ఆర్‌నేత మూడు సంవత్సరాలు మౌనంగా ఉన్నారు.మరల ఇప్పుడు ప్రజలలో చెలరేగుతున్న అసంతృప్తిని చూసి బడ్జెట్ చివరి రోజున మా ఎంపిలతో రాజీనామా చేయిస్తానని చెబుతున్నారు. ఒకవైపు ఎన్నికలు సమీపిస్తున్నాయి. పైగా ముందస్తు ఎన్నికలు జరిగే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో వీరి రాజీనామాల వల్ల ఒరిగేది ఏముంటుంది?రాష్ట్రం మీద నిజంగా ప్రేమ వుంటే విమర్శలు చేసే నేతలు అన్నిపార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేయలేదు? రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాకపోవడానికి నిజంగా చంద్రబాబు నాయుడు కారణమా? అయితే ఆ విషయాలను ప్రజకు వివరించాలి కదా? నిధులు మంజూరు విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకపోతే రాలేదంటున్నారు.కేంద్రంపై ఒత్తిడి తీసుకు వచ్చే విధంగా అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళతామని ప్రకటిస్తే హేళన చేయడం ప్రతిపక్షాల ద్వంద్వ వైఖరి స్పష్టమవుతోంది. కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ఉద్దేశ్యపూర్వకంగా సహకారం అందించడం లేదు. రాష్ట్రంలో తన ఉనికిని పూర్తిగా నష్టపోయిన కాంగ్రెస్‌పార్టీ నేతలు నేడు తన ఉనికిని పునరుద్ధించుకొనే ప్రయత్నంలోఉన్నారు.అంతకుమించి వారు చేయగలిగిందికూడా ఏమీలేదు.

రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా, విభజన వాగ్దానాలను అమలు చేయకుండా అన్యాయం చేస్తున్న కేంద్రంలో అధికారంలో ఉన్నబిజెపి నాయకులను విమర్శించకుండా ఒక సాధారణ ఉద్యోగి మాదిరిగా స్వయం ఫైల్స్ మోసుకొంటూ కేంద్రం చుట్టూ తిరుగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడం చూస్తుంటే 'పెట్టనమ్మ ఎప్పుడూ పెట్టదు..పెట్టే తల్లికేమొచ్చింది' అనే సామెత గుర్తుకువస్తోంది. ప్రధానమంత్రి చుట్టూ 40సార్లుతిరిగినా కేంద్రం నుంచి వందరూపాయలు కూడా పొందలే దని వినడానికి ముఖ్యమంత్రిని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నట్లు అనిపించినా పరోక్షంగా ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధికి ఏ మేరకు కృషి చేస్తున్నారో తెలియచేస్తున్నట్లు అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబుపై వస్తున్న ఆరోపణలను లేదా వైఫల్యాలను ఎత్తిచూపడంలో తప్పులేదు. ఎత్తిచూపాల్సిన బాధ్యత కూడా ప్రతిపక్ష పార్టీలపై ఉంది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రయోజనాల విషయానికి వస్తే పార్టీలకు అతీతంగా కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడానికి ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాలి. తక్షణం ప్రజాసంఘాలు, మేధావులతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయాలి. ప్రత్యేక హోదా సాధన ఉద్యమ శ్రీకారానికి ఇదే సరైన సమయం.

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ సూర్యాపేట జిల్లా
ఫారం-సి
నోటిఫికేషన్

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు 2013(కేంద్ర చట్టం 30/2013), సెక్షన్ 11(1) మరియు 10A మినహాయింపు అనుసరించి రూల్ 6/12 చూడుము)

కలెక్టర్ ఫైల్ నెం: **G/382/18** తేదీ: **14-02-2018**

సి.ఎ.యల్.ఎ/ఆర్.డి.ఒ ఫైల్ నెం.సి/**1351/2017** తేదీ: **10-02-2018**

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ సూర్యాపేట గారు దిగువ నిర్దిష్ట పరిచిన, సూర్యాపేట జిల్లాలోని మోతె మండలంలోని మోతె గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం య.42.13 3/4 గుంటలు భూమిని 365 బిబి సూర్యాపేట నుండి ఖమ్మం వరకు జాతీయ రహదారి విస్తరణ కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము ఉన్నదని భావించనైనది.

కావున సూర్యాపేట జిల్లాలోని మోతె మండలంలోని మోతె గ్రామములో ఉన్న భూమిని సుమారు విస్తీర్ణం య. 42.13 3/4 గుంటలు భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

షెడ్యూలు

గ్రామము: మోతె మండలం: మోతె జిల్లా: సూర్యాపేట

క్ర. నం.	సర్వేనెం ఎస్.డి రికార్డు	టైటిల్ రకము	భూమి రకము	భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం॥ మరియు చ.గు॥	భూమి పట్టాదారు అనుభవదారు, ఆసక్తిదారుడు /తండ్రిపేరు లేదా భర్త పేరు	హద్దులు	ప్రదేశముపై ఉన్న చెట్లు, కట్టడములు మరియు ఇతరములు
1	2	3	4	5	6	7	8
1	137	పట్టా	తరి	0.11	మేద వెంకటరెడ్డి, తండ్రి: రాజిరెడ్డి (ప/అ)	ఉ - ద -137 తూ-138 ప -136	తాటి చెట్లు-2
2	136	పట్టా	తరి	0.19	మేద వెంకటరెడ్డి, తండ్రి: రాజిరెడ్డి (ప/అ)	ఉ -136 ద -136 తూ-137 ప -114	లేవు
3	114	పట్టా	ఖుష్కి	1.01	సామ ఉమ, భర్త: వెంకటరెడ్డి (ప), ఉప్పునూరు విజయపాల్‌రెడ్డి, తండ్రి: సీతారామరెడ్డి (ప), మేద వెంకటరెడ్డి, తండ్రి: రాజిరెడ్డి (ప), సామ వీరారెడ్డి తండ్రి: ధర్మయ్య (అ)	ఉ -114 ద -114 తూ-136 ప -114	రైస్ మిల్ తాటి చెట్లు-2
4				1.37	సామ ఉమ, భర్త: వెంకట్ రెడ్డి (ప/అ)	ఉ -114 ద -114 తూ-114 ప -115	టేకు చెట్లు -7 తాటి చెట్లు-1 వేప చెట్లు -7 పైప్ లైన్
5				0.01	సామ నారాయణరెడ్డి తండ్రి: ధర్మారెడ్డి (ప/అ)	ఉ -115 ద -115 తూ-114 ప -115	నిమ్మ చెట్లు -1 వేప చెట్లు -7
6	115	పట్టా	ఖుష్కి	1.34	పగడాల వెంకటరెడ్డి, తండ్రి: పాపయ్య (ప), ముద్దం లక్ష్మి, భర్త: మల్లారెడ్డి (ప), శ్రీరాంరైస్ మిల్ (ప), మిదకంటి అరుణశ్రీ, భర్త: వెంకటరెడ్డి (ప), నిమ్మనగోటి లింగయ్య, తండ్రి: నారాయణ (ప) గుంటి సుకన్య, భర్త: వెంకన్న (ప), సామ నారాయణరెడ్డి, తండ్రి: ధర్మయ్య (ప), నిమ్మనగోటి జానయ్య, తండ్రి: కోటయ్య (అ) (ఎ.1.06 గుం॥లు),నిమ్మనగోటి సతీష్, తండ్రి: కోటయ్య (అ-0.28 గుం॥లు)	ఉ -115 ద -115 తూ -115 ప -115	(నిమ్మనగోటి సతీష్) తాటి చెట్లు-2 వేపచెట్లు -1
7				0.28	నిమ్మనగోటి లింగయ్య తండ్రి: నారాయణ (ప/అ)	ఉ -115 ద -115 తూ-115 ప -115	లేవు
8				0.27	మిది కంటి అరుణశ్రీ భర్త: వెంకటరెడ్డి (ప/అ)	ఉ -115 ద -114 తూ-114 ప -116	వేప చెట్లు-3 తాటి చెట్లు-1
9	116	పట్టా	ఖుష్కి	0.03	గుంటి సుకన్య, భర్త: వెంకన్న (ప/అ)	ఉ -116 ద -116 తూ-115 ప -116	లేవు
10				2.00	ముద్దం లక్ష్మి, భర్త: మల్లారెడ్డి (ప/అ)	ఉ -116 ద -116 తూ - 116 ప -డొంక	నిమ్మచెట్లు-89 టేకు చెట్లు-7 ఉసిరి చెట్లు-3 వేప చెట్లు-5 పివిసి పైప్‌లైన్
11	167	పట్టా	ఖుష్కి	0.19	కారింగుల కాశయ్య తండ్రి: సైదులు (ప/అ)	ఉ -167 ద -167 తూ-డొంక ప -167	లేవు
12				1.25 1/2	నిమ్మనగోటి కోటయ్య, తండ్రి: నారాయణ (ప), నిమ్మనగోటి గణిత, భర్త: జానయ్య (అ) నిమ్మనగోటి మమత, భర్త: సతీష్ (అ)	ఉ -167 ద -167 తూ-167 ప -167	లేవు
13				1.13 1/2	అన్నారి గీతాంజలి, తండ్రి: సత్యనారాయణ రెడ్డి (ప), తిప్పని యశోద, భర్త: సైదిరెడ్డి (ప) కారింగుల కాశయ్య, తండ్రి: సైదయ్య (ప), గన్నోజు నల్లెంద్ర, భర్త: ప్రద్యుమ్నారెడ్డి (ప), నిమ్మనగోటి గణిత, భర్త జానయ్య (ప), చేటకూరి హరినాథ్‌బాబు, తండ్రి: శేషగిరి (ప), నిమ్మనగోటి మమత, భర్త: సతీష్ (ప), సామ సుగుణమ్మ, భర్త: నారాయణరెడ్డి (అ-1.07), షేక్ అలీమా భర్త: అబ్బాస్ అలీ (అ-0.06 1/2)	ఉ -167 ద -167 తూ-167 ప -167	లేవు
14				0.29	అన్నారి గీతాంజలి, భర్త: సత్యన్నారాయణ రెడ్డి (ప/అ)	ఉ -173 ద -167 తూ-167 ప -167	వేపచెట్లు-3 తుమ్మ చెట్లు-1
15				0.20	పగడాల నాగమ్మ, భర్త: క్రిష్ణ రెడ్డి (ప/అ)	ఉ -178 ద -167 తూ-167 ప -166	లేవు
16	166	పట్టా	తరి	0.22	గున్నాల రామిరెడ్డి, తండ్రి: గోపయ్య (ప), మామిళ్ళ మౌనిక, భర్త: అశోక్‌రెడ్డి (ప), మామిళ్ళ కార్తీక్, తండ్రి: అశోక్‌రెడ్డి (ప), గుండాల ప్రద్యుమ్నారెడ్డి తండ్రి: గోపయ్య (ప), తిప్పనేని యశోద, తండ్రి: సైదిరెడ్డి (ప), గున్నాల నరేష్ రెడ్డి, తండ్రి: ప్రద్యుమ్నారెడ్డి (ప), గున్నాల వెంకటరెడ్డి (ప), గున్నాల అలివేలు, తండ్రి: వెంకటరెడ్డి (ప), సామ సుగుణమ్మ, భర్త: నారాయణరెడ్డి (ప) షేక్ అలీమా, భర్త: అబ్బాస్ అలీ (అ-0.17), పగడాల నాగమ్మ, భర్త: క్రిష్ణ రెడ్డి (అ-0.05)	ఉ -101 ద -166 తూ-167 ప -166	లేవు
17				0.11	గున్నాల ప్రద్యుమ్నారెడ్డి తండ్రి: గోపాల్ రెడ్డి (ప/అ)	ఉ -181 ద -166 తూ-166 ప -205	తాటి చెట్లు-4
18	178	పట్టా	తరి	0.01 1/2	పగడాల నాగమ్మ, భర్త: క్రిష్ణరెడ్డి (ప/అ)	ఉ -178 ద -167 తూ-167 ప -167	లేవు
19	182	పట్టా	తరి	0.01 1/2	పగడాల మల్సూరయ్య, తండ్రి: క్రిష్ణయ్య (ప), పగడాల సత్యన్నారాయణ రెడ్డి, తండ్రి: క్రిష్టారెడ్డి (అ)	ఉ -181 ద -183 తూ-181 ప -205	లేవు
20	183	పట్టా	తరి	0.01	గున్నాల రాంరెడ్డి, తండ్రి: గోపాల్ రెడ్డి (ప), పగడాల సత్యన్నారాయణ రెడ్డి, తండ్రి: క్రిష్టారెడ్డి (అ)	ఉ -182 ద -166 తూ-166 ప -205	లేవు
21	205	పట్టా	తరి	0.25	సరాల సత్తిరెడ్డి, తండ్రి: పెద్ద మధుసూదన్ రెడ్డి (ప/అ)	ఉ -208 ద -205 తూ-181 ప -205	బావి
22				0.02	కందిబండ వెంకటేశ్వరరావు తండ్రి లక్ష్మాది (ప/అ)	ఉ -206 ద -203 తూ-205 ప -215	
23	204	పట్టా	తరి	0.08	సరాల సత్తిరెడ్డి, తండ్రి: పెద్ద మధుసూదన్ రెడ్డి (ప/అ)	ఉ -205 ద -203 తూ-203 ప -206	లేవు
24				0.13	సరాల సత్తిరెడ్డి, తండ్రి: పెద్ద మధుసూదన్‌రెడ్డి (ప), కందిబండ చంద్రశేఖర్, తండ్రి: లక్ష్మాది (ప), కందిబండ వెంకటేశ్వరరావు, తండ్రి: లక్ష్మాది (ప/అ)	ఉ -205 ద -203 తూ-205 ప -215	లేవు
25	206	పట్టా	తరి	0.08	కందిబండ వెంకటేశ్వరరావు, తండ్రి: లక్ష్మాది (ప/అ)	ఉ -206 ద -205 తూ-205 ప -215	లేవు
26	195	పట్టా	ఖుష్కి	1.18	సామా పెద వెంకటరెడ్డి, తండ్రి: నారాయణ రెడ్డి (ప/అ)	ఉ -195 ద -195 తూ-215 ప -194	జమాయిల్ తోట వేప చెట్లు-1 తాటి చెట్లు-3
27	194	పట్టా	తరి	0.17	సామా పెద వెంకటరెడ్డి, తండ్రి: నారాయణరెడ్డి (ప/అ)	ఉ -222 ద -194 తూ-195 ప -193	లేవు
28				0.07 1/2	బొడ్డు శ్రీనివాస్, తండ్రి: గుర్వయ్య (ప/అ)	ఉ -222 ద -194 తూ-195 ప -193	టేకు చెట్లు-29 పైప్ లైన్
29	193	ఇనాం పట్టా	ఖుష్కి	0.11	దోసపాటి లచ్చయ్య, తండ్రి: కోటయ్య (ప), దోసపాటి గోపయ్య, తండ్రి: పాపయ్య (అ)	ఉ -222 ద -193,194 తూ-194 ప -223	లేవు
30	223	ఇనాం పట్టా	ఖుష్కి	0.10	గురిజాల ఎల్లయ్య, తండ్రి: లచ్చయ్య (ప), ఎల్లంకి సైదులు, తండ్రి: సాయిలు (ప), చల్లా నారాయణ, తండ్రి: రాములు (ప), గురిజాల రమేష్, తండ్రి: వెంకయ్య (అ)	ఉ -222 ద -193 తూ-194 ప -223	లేవు
31				0.30	చల్లా నారాయణ, తండ్రి: రాములు (ప/అ)	ఉ -222 ద -193 తూ-194 ప -223	నిమ్మచెట్లు-64 టేకుచెట్లు-9 బోరు బావి పివిసి పైప్‌లైన్లు
32				0.01 3/4	గురజాల ఎల్లయ్య, తండ్రి: లచ్చయ్య (ప/అ)	ఉ -223 ద -223 తూ-193 ప -223	తాటి చెట్లు-1
33				1.26 1/4	గురిజాల ఎల్లయ్య, తండ్రి: లచ్చయ్య (ప) ఎల్లంకి సైదులు,తండ్రి:సాయిలు (ప)చల్లా నారాయణ,తండ్రి: రామయ్య (ప), గురిజాల వీరయ్య,తండ్రి: లచ్చయ్య (అ-0.11 1/2),గురిజాల వెంకన్న, తండ్రి: లచ్చయ్య (అ-0.12 1/4) గురిజాల మైసయ్య తండ్రి లచ్చయ్య (అ-0.13 1/4) దోసపాటి పాపయ్య, తండ్రి: గోపయ్య (అ-0.29 1/4)	ఉ -223 ద -223 తూ-223 ప -223	(గురిజాల వీరయ్య-తాటి చెట్లు-2) (గురిజాల వెంకన్న-తాటిచెట్లు-2) (గురిజాల మైసయ్య-తాటిచెట్లు-9 వేప చెట్లు-4 తుమ్మచెట్లు-1)
34				0.15 1/2	చల్లా నారాయణ, తండ్రి: రాములు (ప/అ)	ఉ -223 ద -223 తూ-223 ప -223	లేవు
35				0.00 1/2	గురిజాల ఎల్లయ్య, తండ్రి: లచ్చయ్య (ప), దోసపాటి ఎల్లయ్య, తండ్రి: వెంకయ్య (అ)	ఉ -223 ద -223 తూ-223 ప -225	లేవు
36	225	పట్టా	ఖుష్కి	0.28	గురిజాల ఎల్లయ్య, తండ్రి లచ్చయ్య (ప), చల్లా రోశయ్య, తండ్రి: రుద్రయ్య (ప), గుంటి లక్ష్మయ్య, తండ్రి: రామయ్య(ప) గురిజాల వెంకన్న, తండ్రి: లచ్చయ్య (అ-0.03) చల్లా నారాయణ, తండ్రి:రాములు (అ-0.05), దోసపాటి ఎల్లయ్య, తండ్రి: వెంకయ్య (అ-0.01), వెగ్గలం సత్యనారాయణ, తండ్రి: చంద్రయ్య (అ-0.04) గుంటి సత్యన్నారాయణ, తండ్రి: రామయ్య (అ-0.15)	ఉ -225 ద -225 తూ-223 ప -238	లేవు
37	238	పట్టా	ఖుష్కి	0.25	వెగ్గలం సత్యన్నారాయణ, తండ్రి: చంద్రయ్య (ప/అ)	ఉ -238 ద -238 తూ-225 ప -238	బోర్ బావి-1 తాటిచెట్లు-14
38				1.16	గుంటి రామకోటయ్య, తండ్రి: రామయ్య (ప/అ)	ఉ -238 ద -238 తూ-238 ప -238	బోర్‌బావి-1 తాటిచెట్లు-52 వేపచెట్లు-2 ఉసరి చెట్లు-1 పైప్‌లైన్
39				1.21	కొత్త సుదర్శన్ రెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి (ప/అ)	ఉ -238 ద -238 తూ-238 ప -238	తాటిచెట్లు-6 బావి
40				0.01	వెగ్గలం బ్రహ్మాచారి, తండ్రి: చంద్రయ్య (ప/అ)	ఉ -238 ద -238 తూ-238 ప -237	లేవు
41	237	పట్టా	ఖుష్కి	0.36	పగడాల నిఖిల్ రెడ్డి, తండ్రి: జానకి రాంరెడ్డి (ప) పగడాల అఖిల్ రెడ్డి, తండ్రి: జానకీరాంరెడ్డి (ప) బోదవట్ల రాజేంద్రప్రసాద్, తండ్రి: పిచ్చయ్య (అ)	ఉ -237 ద -237 తూ-238 ప -237	ఫెన్సింగ్
42				2.28 1/2	పగడాల అఖిల రెడ్డి, తండ్రి: జానకి రాంరెడ్డి (ప/అ)	ఉ -237 ద -333 తూ-237 ప -249	నిమ్మచెట్లు-41
43					పగడాల నిఖిల్ రెడ్డి, తండ్రి: జానకి రాంరెడ్డి (ప/అ)		
44	248	పట్టా	తరి	0.03	పగడాల జనార్ధన్‌రెడ్డి, తండ్రి: అమరయ్య (ప), పగడాల సుశీలమ్మ, భర్త: నర్సి రెడ్డి (ప) దోసపాటి ఈదయ్య, తండ్రి: వెంకయ్య (అ)	ఉ -257 ద -248 తూ-249 ప -264	లేవు
45	249	పట్టా	తరి	0.19	పగడాల సుశీలమ్మ, భర్త: నర్సిరెడ్డి (ప) పగడాల అఖిలరెడ్డి, తండ్రి: జానకి రాంరెడ్డి (అ), పగడాల నిఖిల్‌రెడ్డి, తండ్రి: జానకి రాంరెడ్డి (అ)	ఉ -251 ద -249 తూ-237 ప -248	లేవు
46	257	పట్టా	తరి	0.05	మద్ది శ్రీలతరెడ్డి, భర్త: శ్రీనివాస్ రెడ్డి (ప) పగడాల నర్సింహారెడ్డి, తండ్రి: ధర్మయ్య (ప), పగడాల చంద్రయ్య, తండ్రి: అమరయ్య (ప) రావర్తి బిక్షమమ్మ, భర్త: వెంకటరత్నం (ప), అప్పల మల్లయ్య,తండ్రి సీతయ్య(ప) అప్పల సైదులు, తండ్రి: లక్ష్మయ్య (ప), పగడాల రామచంద్రారెడ్డి, తండ్రి: గోపయ్య (ప) గురిజాల లచ్చయ్య, తండ్రి: మంగయ్య (అ-0.02), పగడాల సుశీలమ్మ, భర్త: నర్సింహారెడ్డి (ప/అ) (0.03)	ఉ -257 ద -248 తూ-248 ప -258	లేవు
47				0.08	మద్ది శ్రీలత, భర్త: శ్రీనివాస్‌రెడ్డి (ప/అ)	ఉ -257 ద -248 తూ-248 ప -258	లేవు
48				0.09	మద్ది శ్రీలత, భర్త: శ్రీనివాస్‌రెడ్డి (ప/అ)	ఉ -257 ద -260 తూ-258 ప -259	లేవు
49	258	పట్టా	తరి	0.11	మద్ది శ్రీలత రెడ్డి, భర్త శ్రీనివాస్ రెడ్డి (ప) పగడాల సుశీలమ్మ, భర్త:నర్సింహారెడ్డి (ప), పగడాల నర్సింహారెడ్డి, తండ్రి: అమరయ్య (ప), పగడాల చంద్రారెడ్డి, తండ్రి: అమరయ్య (ప), పగడాల జనార్దన్ రెడ్డి, తండ్రి: అమరయ్య (ప) రావర్తి బిక్షమమ్మ, భర్త: వెంకటరత్నం (ప), కొత్త ధర్మారెడ్డి, తండ్రి:వెంకటరెడ్డి (అ-0.09), అప్పల రామచంద్రు, తండ్రి: సీతయ్య (అ-0.02)	ఉ -256 ద -260 తూ -257 ప -259	లేవు
50				0.21	పగడాల సుశీలమ్మ, భర్త: నర్సింహారెడ్డి (ప/అ)	ఉ -256 ద -260 తూ-257 ప -259	లేవు
51	259	పట్టా	తరి	0.12 1/2	పగడాల సుశీలమ్మ, భర్త: నర్సింహారెడ్డి (ప/అ)	ఉ -236 ద -259 తూ-260 ప -236	లేవు
52				0.12	అప్పల సైదులు, తండ్రి: లింగయ్య (ప), అప్పల మల్లయ్య, తండ్రి: సీతయ్య (ప/అ), అప్పల లింగయ్య తండ్రి: సీతయ్య (అ), అప్పల రాంచంద్రు, తండ్రి సీతయ్య (అ), అప్పల లక్ష్మయ్య తండ్రి: సీతయ్య(అ)	ఉ -236 ద -259 తూ-260 ప -236	లేవు
53				0.14 1/2	రావర్తి బిక్షమమ్మ, భర్త: వెంకటరమణ (ప/అ)	ఉ -236 ద -259 తూ-260 ప -236	తాటిచెట్లు-8 వేపచెట్లు-1
54	260	పట్టా	తరి	0.06 1//4	పగడాల సుశీలమ్మ, భర్త: నర్సింహారెడ్డి (ప/అ)	ఉ -256 ద -260 తూ-248 ప -259	లేవు
55				0.00 3/4	కొత్త సుదర్శన్‌రెడ్డి, తండ్రి: ధర్మయ్య (ప) మద్ది శ్రీలత, భర్త: శ్రీనివాస్‌రెడ్డి (అ)	ఉ -256 ద -260 తూ-248 ప -259	లేవు
56				0.05	కొత్త సుదర్శన్‌రెడ్డి, తండ్రి: వెంకట్ రెడ్డి (ప), కొత్త ధర్మారెడ్డి తండ్రి: వెంకటరెడ్డి (అ)	ఉ -256 ద -260 తూ-248 ప -259	లేవు
57	290	పట్టా	ఖుష్కి	0.06	బొమ్మ లింగరాజు, తండ్రి: మంగయ్య (ప), దోసపాటి మల్లయ్య, తండ్రి: వీరయ్య (ప), అప్పల భద్రయ్య, తండ్రి: అచ్చయ్య (ప), దోసపాటి రంగయ్య, తండ్రి: వీరయ్య (ప) దోసపాటి పుల్లయ్య, తండ్రి: వీరయ్య(ప),దోసపాటి రామయ్య తండ్రి: రంగయ్య (ప) దోసపాటి రామచంద్రయ్య తండ్రి: రంగయ్య (ప) దోసపాటి రామయ్య, తండ్రి: గురువయ్య (ప), దోసపాటి వెంకన్న, తండ్రి: నారాయణ(ప) అప్పల మల్లయ్య, తండ్రి: సీతయ్య (అ), అప్పల లింగయ్య, తండ్రి: సీతయ్య (అ), అప్పల రామచంద్రు తండ్రి: సీతయ్య (అ), అప్పల లక్ష్మయ్య, తండ్రి: సీతయ్య (అ), కమ్మ ధనమ్మ, భర్త: నాగేశ్వరరావు (అ-0.02 1/2)	ఉ -236 ద -240 తూ-259 ప -296	లేవు
58				0.12 1/4	బొమ్మ లింగరాజు, తండ్రి: మంగయ్య (ప/అ)	ఉ -236 ద -290 తూ-259 ప -291	లేవు
59	291	పట్టా	ఖుష్కి	0.17	బొమ్మ మల్సూరు, తండ్రి: మంగయ్య (ప), బొమ్మ మంగయ్య తండ్రి: ముత్తయ్య (అ)	ఉ -236 ద -290 తూ-236 ప -292	బావి కుంకుడుచెట్లు -1, తాటి చెట్లు-17, టేకుచెట్లు-1 వేపచెట్లు-1 పైప్‌లైన్
60	293	పట్టా	ఖుష్కి	0.05	బొమ్మ మంగయ్య, తండ్రి: ముత్తయ్య (ప/అ)	ఉ -రోడ్డు ద -243 తూ-292 ప -293	లేవు
61				1.33	బొమ్మ మంగయ్య, తండ్రి: ముత్తయ్య (ప),దోసపాటి రామయ్య, తండ్రి: రంగయ్య (ప), దోసపాటి నర్సయ్య, తండ్రి: గురువయ్య (ప), దోసపాటి నారాయణ, తండ్రి: రంగయ్య (ప), కమ్మ ధనమ్మ, భర్త: నాగేశ్వరరావు (అ), కోటేశ్వరరావు (అ), చందా అప్పారావు (అ)	ఉ -రోడ్డు ద -293 తూ-293 ప -293	బావి (కమ్మ ధనమ్మ) బావి (చంద అప్పారావు)
62				1.12	బొమ్మ మంగయ్య, తండ్రి: ముత్తయ్య (ప/అ)	ఉ -రోడ్డు ద -293 తూ-293 ప -294	తాటిచెట్లు-8 వేప చెట్లు-1
63	294	పట్టా	ఖుష్కి	0.22	కుమ్మరికుంట్ల గురవయ్య, తండ్రి: రామయ్య (ప), ఆత్మకూర్ నాగయ్య, తండ్రి: రుద్రయ్య (అ)	ఉ -రోడ్డు ద -294 తూ-293 ప -294	లేవు
64				0.04	కుమ్మరికుంట్ల గురువయ్య, తండ్రి: రామయ్య (ప), బొమ్మ లింగయ్య తండ్రి: మంగయ్య (అ)	ఉ -రోడ్డు ద -294 తూ-293 ప -295	నిమ్మచెట్లు-8
65	295	పట్టా	ఖుష్కి	0.16 3/4	మదూరి పూర్ణచందర్‌రావు, తండ్రి: రామయ్య (ప), మదూరి విజయలక్ష్మి, భర్త: వీరప్రకాష్‌రావు (ప), అప్పల వెంకటయ్య, తండ్రి: సీతయ్య (ప), అప్పల వెంకటమ్మ, భర్త: సీతయ్య(ప) కుమ్మరికుంట్ల గురువయ్య, తండ్రి: రామయ్య (ప), కందిబండ	ఉ -రోడ్డు ద -295 తూ-295 ప -295	నిమ్మచెట్లు-57 పైప్‌లైన్

(మిగతా 6వ పేజీలో)

ఇంధన పొదుపులో ఆర్టీసీదే అగ్రస్థానం



గురువారం హైదరాబాద్‌లో ఇంధన పొదపు డ్రైవర్లకు పురస్కారాలను ప్రదానం చేస్తున్న ఆర్టీసీ ఎండి రమణరావు తదితరులు

సంస్థకు రూ.270కోట్ల ఆదాయం: ఎండి జి.వి.రమణరావు

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: ఇంధన పొదుపులో టిఎస్ఆర్‌టిసి మెరుగైన స్థానంలో ఉండటం డ్రైవర్ల కృషి ఫలితమేనని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి.వి.రమణరావు అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళ్యాణమంటపంలో ఇంధన పొదుపు అవర్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎండి రమణరావు పురస్కారాలను అందుకున్న డ్రైవర్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పోలిస్తే రూ.270కోట్లు ఆదాయం పెరిగిందని, ప్రస్తుతం లక్ష్యం 2016-17 సంవత్సరంలో 5.13కి పెరగడం చెప్పుకోదగ్గ విషయమని అన్నారు. ఇంధన పొదపు డ్రైవర్లను ప్రోత్సహించేందుకు అన్ని డిపోలు, రీజియన్‌లలో ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అవార్డులు స్వీకరించిన డ్రైవర్లను స్ఫూర్తిగా 29 డిపోలు లాభాలబాటలో నడుస్తున్నాయని, 36డిపోలు నష్టాల నుంచి గట్టెక్కుతున్నాయని, సంకల్పంతో దేనికైనా జయించవచ్చన్నారు. పెట్రోలియం కన్సర్వేషన్‌రీసర్చ్ అసోసియేషన్ నుంచి 26సార్లు, ఎఎస్ఆర్‌టియు నుంచి 37సార్లు జాతీయస్థాయిలో అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో ప్రత్యామ్నాయ ఇంధన వినియోగంపై ప్రత్యేక దృష్టిని సారించబోతున్నట్లు వివరించారు. ఇంధన పొదపు సంస్థ ప్రగతికి మలుపు అని అన్నారు. 1980-81లో కేవలం 4.09 ఉన్న కెఎంపిఎల్ తీసుకుని ఇంధన ఆధా చేసేందుకు తోటి డ్రైవర్ల కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఇ) ఎం.రవీందర్, సిఎంఈ వెంకటేశ్వర్లు, ఉన్నతాధికారులు, హెచ్‌పిసిఎల్ జిఎం శివేంద్ర గుప్త, డీజీఎం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.


న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి హన్స్ రాజ్ గంగారామ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న అరవింద్ ధర్మపురి

ఎర్ర జొన్న, పసుపు రైతులను

కేంద్రం ఆదుకోవాలి

కేంద్ర మంత్రి హన్స్‌రాజ్‌కు విన్నవించిన అరవింద్ ధర్మపురి

మెట్‌పల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఇటీవల బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన పథకం వల్ల రైతులు పెట్టిన పెట్టుబడికి ఒకటిన్నర రెట్లు కనీసం మద్దతు ధరను పొందే అవకాశం లభించిందని, ఇట్టి పథకంలో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో అధికంగా పండే ఎర్రజొన్న, పసుపు పంటలను కూడా ఎంఎస్‌పి జాబితాలో చేర్చి ఇక్కడి రైతుల కష్టా లకు శాశ్వత పరిష్కారం చూపించాలని కేంద్ర మంత్రి హన్స్ రాజ్ గంగారామ్ అహిర్‌కు గురు వారం ఢిల్లీలో వినతి పత్రం సమర్పించినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధర్మపురి అరవింద్ 'ప్రభాతవార్త'తో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడు తూ...నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆర్మూర్, బాల్కొండలో అధికంగా ఎర్రజొన్నలను రైతులు పండిస్తున్నార ని, అట్టి ఎర్రజొన్నలకు మద్దతు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రజొన్న రైతుల కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించేందుకు కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి హన్స్ రాజ్ గంగారామ్ అహిర్‌కు విన్నవించి నట్లు పేర్కొన్నారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో, జగిత్యాల జిల్లాలో అకాల వర్షం కారణంగా నష్టపోయిన పంటలకు తగిన నష్టపరిహారం రైతులకు ఇప్పించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు అదనపు అర్హతలు

ఆఖరు తేదీ 25కు పొడిగింపు: మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: తెలంగాణ వైద్యఆరోగ్య శాఖలో భర్తీ చేయనున్న 10 వేల ఉద్యోగాల కల్పనలో భాగంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 200 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. జీవో నం.67 ద్వారా టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన నోటిఫికేషన్‌లో దరఖాస్తు గడువును ఈనెల 24గా నిర్ణయించింది. ఇంటర్, డీఎంఎల్‌టి, లేదా బీఎస్సీ తప్పనిసరిగా తెలంగాణ, ఏపీ పారామెడికల్ బోర్డులో రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థుల అర్హతలను ప్రకటించింది. అందుకే ఈలోగా ఈ అర్హతల వల్ల కొందరికే అవకాశం లభిస్తున్నదని దీంతో మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి చొరవ తీసుకుని మరిన్ని అర్హతలను కూడా ఆ నోటిఫికేషన్‌లో చేర్పించేందుకు అధికారులతో చర్చించారు. సర్టిఫికెట్ ఇన్ ల్యాబరేటరీ టెక్నీషియన్ కోర్సు, కనీసం ఏడాది పాటు క్లినికల్ శిక్షణ లేదా అప్రెంటిసిషిప్, డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, బీఎస్సీ, డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నికల్ కోర్సు, బ్యాచిలర్ ఇన్ మెడికల్ ల్యాబరేటరీ టెక్నాలజీ, పీజీ డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ, బీఎస్సీ మైక్రో బయాలజీ, ఎమ్మెస్సీ ఇన్ మెడికల్ బయో కెమిస్ట్రీ, ఎంఎస్సీ ఇన్ క్లినికల్ బయాలజీ, ఎమ్మెస్సీ ఇన్ బయో కెమిస్ట్రీ. ఇక డీహెచ్ పరిధిలో 103, డీఎంఈ పరిధిలో 88, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో 09 కలిపి మొత్తం 200 పోస్టులకు టీఎస్‌పీఎస్సీ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరగనుంది. ఈ అవకాశాన్ని నిరుద్యోగ ల్యాబ్ టెక్నీషియన్ అభ్యర్థులు సది ్వనియోగం చేసుకోవాలన్నారు.

రాష్ట్రంలో అత్యంత ఆధునాతన టెక్నాలజీలో

గిరిజన వర్సిటీ త్వరలో ఏర్పాటు

దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ..జీడిపిలో మొదటిస స్థానం

హైదరాబాద్‌నగరం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా హ్యాపెనింగ్ నగరంగా ఆకర్షిస్తోంది

మధ్యప్రదేశ్‌లో ట్రైబల్ యూనివర్సిటీని సందర్శించిన డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి


మధ్యప్రదేశ్‌లోని అమర్‌కంతక్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి

అమర్‌కంతక్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: రాష్ట్రంలో త్వరలో ఏర్పాటు చేయనున్న ట్రైబల్ యూనివర్సిటీని అత్యంత ఆధునాతన వసతులు, ఆధునిన సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పాలన్న ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం ఉందని డిప్యూటీ సిఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ సహ కారం కూడా తమకు కావాలని, గత పదేళ్లుగా ఈ యూనివర్సిటీని చాలా గొప్పగా తీర్చిదిద్దారని, ఇక్కడి వనరులను ఉపయోగించుకుని విద్యార్థులు గొప్ప స్థాయికి వెల్లాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు, అభివృద్ధిలో సహకరించాలని కడియం కోరారు. మధ్యప్రదేశ్‌లోని అమర్ కాంతక్‌లో ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీని సందర్శించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీహరి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గొప్ప హ్యాపెనింగ్ సిటీగా పేరొందిందని డిప్యూటీ సిఎం పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పారిశ్రామిక విధానం టిఎస్ఐపాస్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తున్నారని చెప్పారు. పెద్ద పెద్ద కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, చేపడుతున్న కార్యక్రమాలు పెట్టుబడి దారులను ఆకర్షిస్తోందన్నారు. అదేవిధంగా సంక్షేమంలో కూడా తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. దాదాపు 40 వేల కోట్ల రూపాయలతో సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు. అత్యంత వినూత్నమైన పథకాలు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, టి.హబ్ వంటివి దేశవ్యాప్తంగా చర్చనీయాంశ అంశాలుగా అందరి మన్ననలు పొందుతుందన్నారు. నీతిఆయోగ్ కూడా తెలంగాణ చేపడుతున్న పథకాలు మిగిలిన రాష్ట్రాలు ఆచరిస్తే మంచిదని సూచించే విధంగా ఉన్నాయన్నారు. విద్యారంగంల కూడా విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొస్తున్నామని శ్రీహరి ఈసమావేశంలో తెలిపారు. పేద, మధ్యతరగతి వర్గాలకు ఉచిత విద్యతోపాటు నాణ్యమైన విద్యనందించేందుకు దేశంలో ఎక్కడా లేనన్ని గురుకులాలు తెలంగాణలో ఏర్పాటు చేశామన్నారు. గత మూడేళ్లలో 540 గురుకులాలు ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ అనే తెలిపారు. అదేవిధంగా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, కాలేజీలను కూడా పూర్తిస్థాయిలో పటిష్టం చేశామన్నారు. ఇంజనీరింగ్ విద్యలో నిబంధనలు కఠినతరం చేయడంతో నాణ్యత పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. యూనివర్సిటీలన బలోపేదం చేసేందుకు 1551 పోస్టులను భర్తీ చేసేందుకు సిఎం కేసిఆర్ అనుమతినిచ్చారని, త్వరలోనే పోస్టులు భర్తీ అవుతున్నాయన్నారు. అలాగే 420 కోట్లతో యూనివర్సిటీల్లో మౌలిక వసతుల కల్పన కోసం మంజూరు చేశావని డిప్యూటీ సిఎం శ్రీహరి వివరించారు. ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ విసి టివి. కట్టమణి..కడియంను, ఎంపీ సీతారాంనాయక్‌ను సాధరంగా ఆహ్వానించి యూనివర్సిటీలో కల్పించిన వసతులన్నింటిని వివరించారు. అలాగే డిప్యూటి సిఎం కడియం శ్రీహరి, ఎంపీ సీతారానాయ్ యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులలో అక్కడి విద్య, వసతులపై చర్చించారు.

హిందూ ధర్మం ఎంతో గొప్పది.. పుణ్యమూర్తులు జన్మించిన భూమి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం

సంత్ సేవాలాల్ జీవితాన్ని పాఠ్యాంశంగా చేయాలి: డా.కె. లక్ష్మణ్


గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: హిందూ ధర్మం ఎంతో గొప్పదని..భారతదేశం సంతులు, సన్యాసులు జన్మించిన పుణ్యభూమి అని, ఛత్రపతి శివాజీ, సంత్ సేవాలాల్ వంటి పుణ్యమూర్తులు జన్మించి ఈ సమాజానికి ఎంతో సేవా చేశారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి హన్స్ రాజ్ గంగారం అహిర్ తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన శ్రీసంత్ సేవాలాలత్ మహారాజ్ 279వ జయంతి వేడుకల్లో పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్‌తోపాటు ఆయన పాల్గొని ప్రసంగించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ హిందూధర్మం కోసం ఎంతో కృషి చేశారని, ఆయన చూపిన సేవామార్గం అందరికి ఆదర్శనీయమన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో సేవాలాలాల్ చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదని ఆయన కొనియాడారు. హిందూధర్మం ఎంతో గొప్పదని, హిందూధర్మం కోసం సంత్ సేవాలాల్ చేసిన అనేక కార్యక్రమాలు ఈనాటి యువతకు ముఖ్య ంగా బంజారాలకు మార్గదర్శకమని హన్స్ రాజ్ పేర్కొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్ మాట్లాడుతూ బంజారాలు, లంబాడీలు, గిరిజనులు పేరేదైనా వారందరి సంస్కృ, సంప్రదాయాలు విభిన్నమైనవని, కొండకోనల్లో పుట్టి పెరిగిన వారి జీవన నేపథ్యం ఇప్పటి అధునాతన గిరిజనుల్లో సైతం కొట్టొచ్చినట్లు కనపడుతుందని, అంతటి గిరిజన జాతి కోసం అలుపెరగని శ్రమ చేసిన కారణజన్ముడు సంత్ సేవాలాలత్ మహారాజ్ అని కొనియాడారు. ఆయన జీవితమంతా తాను నమ్మిన అహింసా సిద్ధాంతం కోసం పాటుపడ్డారన్నారు. ఉపాధి కోసం దేశమంతా పర్యటిస్తూ సంచార జీవనాన్ని కొనసాగించిన లంబాడీలు సేవాలాల్ మహారాజ్‌ను దేవుడిగా భావించి కొలుస్తారన్నారు. లంబాడీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని లక్ష్మణ్ శ్లాఘించారు. అమాయక మూగజీవాలను బలిస్తుంటే చూడలేక, ఒకవేళ అమ్మవారికి బలే ఇష్టమనుకుంటే తానై బలైపోతానంటూ నిర్ణయించుకుని, ప్రజల సమక్షంలో తన తలను ఖండించుకుని అమ్మవారి కాళ్ల దగ్గర పడిపోయిన ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కోసం చేసిన ఉద్యమాల్లో ధర్మప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మాత మార్పిడిలు అరికట్టడం వంటివి ఉన్నాయన్నారు. సంచార జీవనులుగా ఉన్న లంబాడీలు ఇప్పటికి కడు పేదరిక జీవనాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రత్యేక వేషభాషలు, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అరుదైన జీవన విధానాన్ని పాటిస్తున్నందువల్ల ఈదేశంలో గిరిజనులు తమకంటూ విశిష్టమైన ప్రత్యేకతను చాటుకుంటున్నారన్నారు. లంబాడీలు రజాకార్లతోనూ పోరాడి, నవాబుల నుంచి గ్రామాల భూములన ఇనాములుగా పొందారని లక్ష్మణ్ గుర్తుచేశారు. తరతరాలుగా జాతివివక్షకు గురవుతూ అర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిలో వెనుకబడి ఉన్న గిరిజనుల మధ్య అంతరాలను దూరం చేయాల్సిన అవసరం ఉందని, గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సంరక్షిస్తూ వారి అభివృద్ధికి కార్యాచరణను రూపొందించి అమలు చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. దళితులు, గిరిజనుల సంక్షేమం కోసం ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసిన దానికి విధి విధానాలు రూపకల్పన చేయడం లేదని లక్ష్మణ్ విమర్శించారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా చూడాల్సిన ప్రభుత్వం అందుకు కావాల్సిన చర్యలను చేపట్టకపోవడం దారుణమని దుయ్యబట్టారు.

బంజరాల పేరుమీదనే హైదరాబాద్‌లో బంజారాహిల్స్‌కు ఆపేరు వచ్చిందని, ఇవాళ అక్కడ బంజరాలకు స్థానమే లేదని లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాలకు భూమి ఇస్తామని చెప్పిన సిఎం కేసిఆర్ చివరికి వివాదస్పదమైన భూమిని ఇవ్వడం శోచనీయమనా న్నరు. తెలంగాణ వస్తే నిమ్న కులాలకు గుర్తింపు వస్తుందని చె ప్పిన కేసిఆర్ ఎస్టీలకు విద్య, ఉద్యోగాల్లో జనాభా ప్రాతిపాదికన 10% రిజర్వేషన్లు కల్పిస్తామని, తండాలను పంచాయతీలుగా మారుస్తామని వాగ్దానాలు చేసి చివరికి గిరిజనులను వంచించారని లక్ష్మణ్ దుయ్యబట్టారు. లక్షా యాభైవేల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనుల అభ్యున్నతి కోసం కనీసం 15 వేల కోట్లు కూడా కేటాయించకపోవడం దారుణమని, ఎస్సీ, ఎస్టీల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించేందుకు బిజెపి రాష్ట్రవ్యాప ంగా గిరిజన గర్జనలు నిర్వహిస్తుందని ప్రకటించారు. గిరిజనుల హక్కుల కోసం బిజెపి బాసటగా నిలుస్తుందని తెలిపారు. సంత్ సేవాలాల్ దేశం కోసం త్యాగాలను నేటి యువతకు బోధించాల్సిన అవసరముందని, సేవాలాల్ జీవితాన్ని రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశంగా చేసి నేటితరానికి ఆయన ప్రబోధనలను అందించాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

రెండురోజుల క్రితమే ఎర్రజొన్న కొనుగోలు నిర్ణయం తీసుకున్నాం

- కాంగ్రెస్ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు: ఎంపి కవిత

- మార్కెట్‌లో యార్డ్‌ల్లో ఆఖరిబస్తా వరకు ఎర్రజొన్నను ప్రభుత్వమే సోమవారం నుండి కొంటుంది: మంత్రి పోచారం

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: రెండు రోజుల క్రితమే ఎర్రజొన్న కొనుగోలుకు నిర్ణయం తీసుకున్నామని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కా ంగ్రెస్ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారనీ ఆమె మండిపడ్డారు. గురువారం సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడి , ఆశాఖ ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో తొలుత కవిత మాట్లాడుతూ మార్కెట్ యార్డుల్లో అః బస్తా వరకు ఎర్రజొన్న కొనగోళ్లు జరుపుతామని ప్రకటించారు. గతంలో కనీసం మద్దతు ధరల కోసం ఆందోళన చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కాల్పులు జరిపిందని ఆమె గుర్తు చేశారు. ఎర్రజొన్న రైతులందరినీ అదుకుంటామని, ముఖ్యమంత్రికి ధన్యవాదాలని కవిత వెల్లడించారు. మంత్రి పోచారం మాట్లాడుతూ ఎర్రజొన్నలను ఇకపై ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఎర్రజొన్న కొనుగోళ్లకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతో ఈనిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. కొనుగోళ్ల విషయాన్ని ఢిల్లీ పర యటనలో ఉన్న సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్తామని..ఆయన సానుకూలంగా ఉన్నారన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సోమవారం నుండి కొనుగోలు ప్రారంభం అవుతాయని..కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారన్నారు. క్వింటాల్‌లకు రూ.2300 చొప్పున ఎర్రజొన్న కొనుగోళ్లు చేస్తామని పోచారం ప్రకటించారు. 12 కోట్ల గత ప్రభుత్వాల బకాయిలను తమ ప్రభుత్వమే చెల్లించిందని మంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు అనవసర విమర్శలు చేస్తున్నారని శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. కాగా ఎర్రజొన్నకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా అర్మూర్‌లో దీక్ష చేపట్టేందుకు భారీసంఖ్యలో రైతులు తరలిరావడంతో తీవ్ర ఉద్రికత్త నెలకొంది. పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఈనేపథ్యంలో నిజామాబాద్ ఎంపి కవిత కేసిఆర్‌కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. అనంతరం సాయంత్రం తెలంగాణ సచివాలయంలో ఏర్పాటు మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల జల్లాల్లో గింజ కూడా మిగలకుండా ఎర్రజొన్నలను కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈపంటకు కనీస మద్దతు ధరను ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. ఈసందర భంగా కా ంగ్రెస్ నేతలపై పోచారం విరుచుకుపడ్డారు. వాళ్లు చేయరు..చేసినవాళ్లను సమర్థించరన్నారు. రైరైతులను కాంగ్రెస్ తప్పుదోవపట్టిస్తోందన్నారు. ధర్నాలు, రాస్తారోకోలకు రెచ్చగొడుతుందని విమర్శించారు. పదేళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎందుకు మద్దతు ధర ఇవ్వలేదో చెప్పాలని నిలదీశారు. రైతులకు ఎలాంటి న్యాయం చేయలేని కాంగ్రెస్ నాయకులు తమపై విమర్శలు చేయడం హేయమన్నారు.

(5వ పేజీ తరువాయి)

					నాగయ్య, తండ్రి: కోటయ్య (వ), అప్పల ఎల్లయ్య, తండ్రి: సీతయ్య (వ), బొమ్మ లింగయ్య, తండ్రి: మంగయ్య (అ)		
66				0.17 3/4	కందిబండ నాగయ్య, తండ్రి: కోటయ్య (వ), అప్పల లింగయ్య, తండ్రి: సీతయ్య(అ)	ఉ -రోడ్డు ద -295 తూ-295 ప -295	లేవు
67	295	పట్టా	ఖుష్కి	0.11 3/4	అప్పల మల్లయ్య, తండ్రి: సీతయ్య (వ/అ),	ఉ -రోడ్డు ద -295 తూ-295 ప -295	లేవు
68				0.09	కందిబండ నాగయ్య, తండ్రి: కోటయ్య (వ), అప్పల రామచంద్రయ్య, తండ్రి: సీతయ్య (అ)	ఉ -రోడ్డు ద -295 తూ-295 ప -296	లేవు
69				0.01 3/4	మదూరి పూర్ణచందర్‌రావు తండ్రి: రామయ్య (వ/అ) మదూరి విజయలక్ష్మి, భర్త: వీరప్రకాష్‌రావు (వ/అ)	ఉ -రోడ్డు ద -295 తూ-295 ప -297	లేవు
70	296	పట్టా	ఖుష్కి	0.28 1/2	అప్పల సైదులు, తండ్రి: లక్ష్మయ్య (వ), అప్పల ఎల్లయ్య, తండ్రి: సీతయ్య (అ) అప్పల రామచంద్రయ్య, తండ్రి: సీతయ్య (అ), మదూరి పూర్ణచందర్‌రావు, తండ్రి: రామయ్య (వ/అ), మదూరి విజయలక్ష్మి, భర్త: వీరప్రకాష్‌రావు (అ)	ఉ -రోడ్డు ద -297 తూ-296 ప -రాఘవాపురం గ్రామ శివారు	లేవు
71	297	పట్టా	ఖుష్కి	1.05	అప్పల సైదులు, తండ్రి: లక్ష్మయ్య (వ/అ), దోసపాటి నర్సయ్య, తండ్రి: దుర్గయ్య (వ/అ), పజ్జూరి ఆదయ్య, తండ్రి: వీరయ్య (వ/అ), దోసపాటి రామయ్య, తండ్రి: నర్సయ్య (వ/అ), పజ్జూరి లక్ష్మమ్మ, భర్త: నర్సయ్య (వ/అ) మేకల చిన్న ముత్తయ్య, తండ్రి: పాపయ్య (అ)	ఉ -రోడ్డు ద -297 తూ-296 ప -రాఘవాపురం గ్రామ శివారు	లేవు
72	298	పట్టా	ఖుష్కి	0.00 1/2	బోయిన వాను, తండ్రి: (వ/అ)	ఉ -295 ద -రోడ్డు తూ-298 ప -రాఘవాపురం గ్రామ శివారు	లేవు
73				0.08	వంకాయలపాటి ప్రవీణ్ బాబు తండ్రి: సత్యన్నారాయణ (వ/అ)	ఉ -298 ద -రోడ్డు తూ-299 ప -296	లేవు
74	299	పట్టా	ఖుష్కి	0.03	చిన్నం శాంతి కుమార్ తండ్రి: వెంకటస్వామి (వ/అ)	ఉ -299 ద -రోడ్డు తూ-301 ప -248	లేవు
75	300	పట్టా	ఖుష్కి	0.01 1/2	కుమ్మరికుంట్ల గురవయ్య, తండ్రి: వెంకయ్య (వ/అ)	ఉ -301 ద -రోడ్డు తూ-301 ప -301	లేవు
76	301	పట్టా	ఖుష్కి	0.08 1/2	గండ్ర మల్లికార్జున్‌రెడ్డి తండ్రి: గోపి రెడ్డి (వ/అ)	ఉ -301 ద -రోడ్డు తూ-302 ప -299	లేవు
77	302	పట్టా	ఖుష్కి	0.06 1/2	సిలోరి రాజ్యలక్ష్మి, భర్త: కిరణ్ కుమార్ (వ/అ)	ఉ -302 ద -రోడ్డు తూ-327 ప -301	లేవు
78				0.04 3/4	దగ్గుల లక్ష్మమ్మ, భర్త: కోటయ్య (వ/అ)	ఉ -302 ద -రోడ్డు తూ-327 ప -302	లేవు
79				0.08 1/4	బొమ్మ లక్ష్మమ్మ, భర్త: మంగయ్య (వ/అ)	ఉ -327 ద -రోడ్డు తూ-327 ప -327	లేవు
80	327	పట్టా	ఖుష్కి	0.00 1/2	బొమ్మ లక్ష్మమ్మ, భర్త: మంగయ్య (వ), జటంగి విజయ, భర్త: శ్రీనివాసులు (అ)	ఉ -327 ద -రోడ్డు తూ-327 ప -327	లేవు
81				0.13 1/2	దిర్శాల చిన్న వెంకటేశ్వర్లు తండ్రి: సత్యమయ్య (వ/అ)	ఉ -327 ద -రోడ్డు తూ-రోడ్డు ప -327	ఫెన్సింగ్ జమాయిల్ తోట
మొత్తం విస్తీర్ణం				ఎ.42.13 3/4 గుం॥			

ఇట్టి ప్రకటన భూసేకరణ, పునరుపాధి పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ, పునరుపాధి పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2013 (కేంద్ర చట్టం 30/2013 సెక్షన్ 11 (1) ప్రకారము, సంబంధిత భూ యజమానులకు నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సూర్యాపేట భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యాపేట వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ పనివేళలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/జిల్లా కలెక్టర్ సూర్యాపేట వారు భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యాపేట వారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారము పైన తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములలో ప్రవేశించి సర్వే భూమి కొలతలు చేసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారము భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్ సూర్యాపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులు ఏదైనా అభ్యంతరములు ఉన్న యెడల చట్టంలోని సెక్షన్ (15) ప్రకారము జిల్లా కలెక్టర్ సూర్యాపేట/భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యాపేట గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏదైనా అభ్యంతరములున్న యెడల తమ అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియచేయవలసి ఉన్నది.

సం/-	సం/-	సం/-
సమర్థ అధికారి (భూ.సే) మరియు రెవెన్యూ మండల అధికారి సూర్యాపేట	జాయింట్ కలెక్టర్ సూర్యాపేట	జిల్లా కలెక్టర్ సూర్యాపేట



ఫ్యాన్సీ చీరలకు అందరూ అభిమానులే

పెళ్లి అనగానే పట్టు, ఇతర ఖరీదైన చీరల్ని కొనేందుకు మహిళలు షాపింగ్ చేస్తుంటారు. ఒకప్పుడు పెళ్లి కూతురు పట్టుచీరలనే కట్టుకునేది. ఇప్పుడు ఫ్యాన్సీ చీరలకే ఎక్కువగా ప్రాధ్యానత ఇస్తున్నది. ఖరీదు తక్కువైనా రిచ్ లుక్ కనిపించడం, ఆకట్టుకునే సామార్థ్యం అధికంగా ఉండడం వల్ల పెళ్లికూతురు వీటిని ధరించేందుకు ఆసక్తి చూపిస్తున్నది. పైగా ఇవి లేటెస్ట్‌ట్రెండ్ కాబట్టి, కాలానికి అనుగుణమైన వస్త్రాలను ధరించడంలో మనదేశ మహిళలు ఎప్పుడూ పోటీపడుతుంటారు. మీరు పెళ్లికూతురిగా పెళ్లిపీటల్ని ఎక్కబోతుంటే మీకోసం కొన్ని చీరల్ని ఇస్తున్నాం. ఓ లుక్ వేసి, నచ్చినవాటిని ఎంపిక చేసు కోండి.



ఫ్యాషన్ ఫ్యాషన్










కొత్త ఉద్యోగంలో భయం లేకుండా పని

ప్రస్తుత పోటీ వాతావరణంలో ఉద్యోగ మార్పు అనేది సర్వసాధారణమే అనుకోవాలి. ఏ ప్రదేశానికి వెళ్లినా అక్కడి వాతావరణంలో ఇట్టే ఇమిడిపోవడం, మనుషులతో కలిసిపోవడం అలవాటున్నవారు ఎలాంటి మార్పునైనా ఆనందిస్తారు. కానీ కొంతమందికి కొత్తవాతావరణంలో గడపడం అంటేనే పెద్ద సమస్యగా ఉంటుంది. మీరు ఉద్యోగమార్పుతో కొత్త ప్రదేశానికి వెళ్లారా? అక్కడ మీకు మహాబోర్‌గా ఉందా? అక్కడి మనుషులతో, ఆఫీసు వాతావరణంతో ఇమడలేక బాధపడుతున్నారా? అంతా కొత్త కొత్తగా ఉందా? ఈ సమస్యలన్నింటికీ మిమ్మల్ని దూరంగా ఉంచుతూ, ఎక్కడైనా సరే మీ ఉనికిని ఉన్నతంగా ఉంచేందుకు సహకరించే కొన్ని పద్ధతులు మీకోసం...

మీకు లభించిన కొత్త అవకాశం మిమ్మల్ని మీరు నిరూపించుకునేందుకు, మీలో ఉన్న ప్రతిభను బయట పెట్టేందుకు ఒక ఆయుధంగా భావించండి. మారిన వాతావరణం మీలో కొత్తకోణాన్ని ఆవిష్కరించుకోవడానికి, సృజనాత్మకతను బయట పెట్టుకోవడానికి ఉపకరిస్తుందేమో మిమ్మల్ని మీరే ఒక్కసారి ప్రశ్నించుకోండి. అలాంటి పరిస్థితులు ఉంటే దానిపైనా దృష్టిపెట్టి ఆ వాతావరణాన్ని చక్కగా వినియోగించుకోండి. ఈ కోణంలో ఆలో చిస్తే ఇక మీకు కొత్తప్రదేశం, కొత్త వాతావరణం మరింత ఉత్సాహాన్నిస్తుంది. మీ ఉద్యోగంతోపాటు జీవితమూ కొత్తకొత్తగా సాగిపోతుంది.



◆ నవ్వుతూ, హుషారుగా ఉండండి. పనిచేస్తున్నా మొహంలో చిరునవ్వు ఛాయలు చెరగనీయకండి. ఇది ఎవరికోసమో కాదు, మీ కోసమే. ఎందుకంటే ఆ నవ్వు మీకు పనిచేసుకు పోయే శక్తినీ ఇస్తుంది. తోటి ఉద్యోగస్థులతో స్నేహపూర్వకంగా మెలగండి. మీతో పనిచేసే మీ సహోద్యోగుల గురించి, వారి అభిరుచుల గురించి తెలుసుకోండి. మధ్యాహ్న భోజన సమయంలో అందరితో కలిసి కూర్చుని మాట కలపండి. మీ మనస్తత్వానికి తగిన స్నేహితులెవరో మీరిట్టే పసిగట్టవచ్చు. ఆ తరువాత మీకు అందరితోనూ మాట కలిసాక ఇక కొత్త ఏముంటుంది?

◆ నిజానికి మీకు పనిచెప్పాల్సిన బాస్ ఎవరో, కావాలని మిమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి, పరీక్షించడానికి అనవసరపెత్తనం చేస్తూ పనిచెప్పే వారు ఎవరో కచ్చితంగా తెలుసుకోండి. అప్పుడే మీపై ఎలాంటి ఒత్తిడి లేకుండా జాగ్రత్త పడగలు గుతారు. మీరు చేయవలసిన పనులు, నిర్వర్తించ వలసిన విధులు సకాలంలో పూర్తి చేయగలు గుతారు. మీరు ఎవరికి సమాధానం చెప్పాలో, ఏ పని ఎప్పుడు పూర్తిచేయాలో అనే విషయాలపై కచ్చితంగా ప్రణాళిక వేసుకోవడమూ సులువవుతుంది.

◆ చాడీలు చెపుతూ, ఇక్కడి విషయాలు అక్కడికి, అక్కడి విషయాలు ఇక్కడికి చేరవేస్తూ పబ్బంగడిపే వాళ్లను ముందుగానే గ్రహించండి. వాళ్లతో ఎక్కువగా మీ అభిప్రాయాలను పంచు కోకుండా జాగ్రత్తపడండి. అంతేకాదు కనిపించిన ప్రతిఒక్కరితోనూ ఏదో ఒక విషయంలో గంటలు గంటలు కబుర్లు చెపుతూ "సొల్లు కబుర్లు" చెప్పే వారిగా ముద్రపడిపోకండి. అవసరమైనంత మేరకు ఎవరిదగ్గర మాట్లాడాలో అక్కడే మాట్లాడుతూ, నచ్చిన మీరు మెచ్చిన వారితో మీ ఫీలింగ్స్‌ను షేర్ చేసుకుంటూ హాయిగా పనిచేసుకుపోతుంటే కొత్త ప్రదేశం అనే భావన పోయి నిత్యనూతనం అనిపిస్తుంది. మీ బాస్ గురించి మీ సహోద్యోగుల దగ్గర, మీ ఆఫీసు వర్కర్స్ దగ్గర ఫిర్యాదు చేస్తూ మాట్లాడవద్దు. గతంలో మీరు ఉద్యోగం చేసిన చోట బాస్ గురించి కూడా ప్రస్తుతమున్న ఆఫీసులో ఎవరితోనూ వ్యతిరేక ధోరణిలో మాట్లాడవద్దు. నిజానికి అవి మీకు ఎలాంటి మేలూ చేయవు. రిజర్వ్‌డ్‌గా ఉన్నపుడే మీకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని గుర్తుంచుకోండి. మీ పనులు త్వరగా ముగించుకొని సమ యానికి ఇంటికి వెళ్లిపోవాలనుకోవటం మంచిదే. అలా పనిచేసుకు పోవటం మీకు చురుకైన వ్యక్తిగా మంచిపేరునూ తెచ్చిపెడు తుంది. అయితే ఇంటికి వెళ్లడానికి ఉన్న రెండు నిమిషాలు ఎప్పుడవుతుందా...అని గేటుదగ్గర వేచిచూడటం మాత్రం అలవాటు చేసుకోకండి. అది మీకు ఆఫీసు పనిమీద ఆసక్తి లేదనే సందేశాన్ని అవతలివారికి పంపిస్తుంది. మీకు మీరు గా సమర్థంగా నిర్వహించగల రనుకున్న పనుల గురించి మీ బాస్‌తో మాట్లాడ వచ్చు. అది మీలో సామర్థ్యాన్ని పెంచుకునేందుకు కూడా ఉపకరిస్తుంది. అలాగని మీకు అప్పగించిన పనిచేయడంలో మాత్రం ఎలాంటి ఆలస్యం ప్రదర్శించకండి. అలాగే ఓపెన్‌మైండ్‌తో ఉండటం వల్ల ఎవరినుంచి ఎలాంటి చికాకులూ ఎదురు కావు. కొత్త ఉద్యోగం అనేది మీరు అనుకుంటున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి లభించిన ఒక కొత్త అవకాశంగానూ, మరొక కొత్త కోణాన్ని ఆవిష్కరించ డానికి అనుకూల వాతావరణంగానూ భావించండి. ❒

కానుక

- కిస్‌మిస్ పండ్లను తరచుగా తినటం వలన శరీరములోని పులుపును స్వీక రించే శక్తిగల ఆమ్లాలను సమానం చేసి జ్వరము రానీయకుండా కాపాడు తుంది.
- పుదీనా ఆకులను మెత్తగా నూరి ప్రతి రోజు రాత్రిపూట ముఖానికి రాసి (పొద్దుట గోరువెచ్చని నీటితో కడిగి వేయాలి. ఈ విధముగా చేయడం వలన మొటిమలు మచ్చలు పోతాయి.
- చందనం పొడి కర్పూరం పొడి నీటిలో కలిపి పేస్టులా చేసి రాత్రిపూట రాసుకుని ఉదయమే కడుక్కుంటే మొటిమలు పోతాయి.
- పట్టుబట్టకి తుమ్మజిగురు గంజి మాదిరిగా పెడితే అవి మరికొంత క్రొత్తదనంగా బిరుసుగా ఉంటాయి. ❒

మహిళ చైతన్యానికి, సమస్యలకు, ఉన్నతికి సంబంధించిన ప్రత్యేక వ్యాసాలను, రచనలను పంపవలసిన మా చిరునామా:

ఎడిటర్, చెలి, వార్త దినపత్రిక,
396, లోయర్ ట్యాంక్‌బండ్
హైదరాబాద్-500080.
ఇ మెయిల్:
cheli@vaartha.com

జిమ్‌తో అందమైన ఆకృతి

వాకింగ్‌కి శరీరాన్ని లూజ్ చేసే గుణం ఉంది. జిమ్ శరీరాన్ని స్టిఫ్‌గా చేస్తుంది. టైట్ చేస్తుంది. అందానికి ఆ రెండూ అవసరం. జిమ్ అంటే బరువులు ఎత్తాలి? కండలు వస్తాయి? ఆడవాళ్లకి ఏమి బావుంటాయి అని తెలిసీ, తెలియకుండా మాట్లాడేవాళ్ల మాటలు విని మీరు జిమ్‌కి దూరంగా ఉండకండి. జిమ్ వల్ల కలిగే ప్రయోజనాలేమిటో తెలుసుకుందాం.



జిమ్‌లో ఓ గొప్ప రహస్య ఉంది. స్త్రీ శరీరతత్వాన్ని బట్టి జిమ్ కెళ్లినా కండలు రావడం జరగవు. అందమైన రూపం, ఆకృతి మాత్రమే వస్తాయి. కేవలం మగవాడి శరీరతత్వాన్ని బట్టి కండలొస్తాయని తెలుసు కోండి. మనిషి అందాన్ని హరించేది పొట్ట. ఇది తగ్గితేనే అందం బైటపడేది. పెంచుకున్న పొట్ట మొత్తం అందాన్ని హారతి కర్పూరంలా హరించివేస్తుంది. తిండి మానేసి, క్రొవ్వు తగ్గిం చుకుని క్లినిక్స్ వెళ్లి, తగ్గి మళ్లీ పెరగడం నిత్య సమస్య. ఇది అనంతం. కొన్నాళ్లకు ఇంతేలే అని వదిలేయటం, అందంగా ఉండటం ఒకప్పటి విషయం అనుకునేలా మీ ఆలోచనలు మనసులోకి రానీయకండి. మారిన బిజీ జీవితం వల్ల శరీరంలో మార్పులు తప్పవు. ఎన్నిఉన్నా టివి చూడటం మానేస్తున్నారా? దానికి టైమ్ దానికి కేటాయిస్తున్నారు కదా. మీకోసం, మీ ఆనందం కోసం, మీ ఆత్మవిశ్వాసం కోసం రోజూ ఒక గంట కేటాయించలేరా! ఆలోచించండి? కేవలం ఆ గంట జిమ్‌లో గడిపితే అందానికి అందం, ఆరోగ్యానికి ఆరోగ్యం కూడా. జిమ్‌లో ముందు చివర వార్మప్ ఎక్సర్‌సైజలు తప్పకుండా చేయాలి. ఉదాహరణకు మీ షోల్డర్స్ వంగినట్టు ఉంటే జిమ్ చేయటం ద్వారా షోల్డర్స్ షేప్‌గా పెరుగుతాయి. విశాలమవుతాయి.

పొట్ట : ఎలాంటి పొట్టనయినా జిమ్ కరిగించి వేస్తుంది. ఉదయాన్నే పది ఇడ్లీ తిన్నా ఆకలిపోదు. భయ పడకుండా జిమ్‌కెళ్లండి.

మీ ఇష్టమొచ్చినంత తినండి. బాగా తిందాం. పనిచేద్దాం. జిమ్‌లో మీకు పనికొచ్చే ఎన్నో పరికరాలుంటాయి. మీ ప్రతి ప్రాబ్లెమ్ మల్టీజిమ్ ద్వారా క్యూర్ అవుతుంది. బాడీ తగ్గటానికి, ఫ్యాట్ కరగటానికి, షోల్డర్స్ ఇంకా చెస్ట్‌కి బాగా వర్క్ అవటానికి థైస్, నడుం ఇలా ఏ భాగాన్నయినా యాక్టివ్‌గా అందంగా జిమ్‌కెళ్లి స్టిఫ్‌గా చేసుకోవచ్చు. ❒

టైమ్ లేదనకండి

కాలం ఒక జీవనది లాంటిది. అది నిరంతరం అలా సాగిపోతూనే ఉంటుంది. సమయం చూసుకుంటూ అందుకు తగ్గట్టుగా మనమే మన పనులు చేసుకుపోతూ ఉండాలి. అది ఎవరికోసమో ఆగదు. అందువలన ఎప్పుడు చేయాల్సిన పనిని అప్పుడే చేయాలి. వాయిదా వేయకూడదు. వృధా అయిన సమయం తిరిగిరాదు. కాబట్టి అనుకున్న పనులు అనుకున్నట్లుగా సకాలంలో పూర్తిచేయాలి.



లైఫ్‌లో టైమ్ విలువ అమూల్యం. ప్రతిక్షణం సద్వినియోగం చేసుకోగలిగినవారే విజయాన్ని సొంతం చేసుకోగలరు. కాలం విలువను గుర్తించి దాన్ని సద్వినియోగం చేసుకోగలిగితే జీవితంలో ఉన్నతస్థితికి చేరడానికి మార్గం సులభంగా లభించినట్లు కొంతమందికి ప్రతి విషయాన్ని కాలయాపన చేసే అలవాటు ఉంటుంది. అంటే టైమ్ వేస్ట్ చేయడం అన్నమాట. చేద్దాం చేద్దాం అనుకుంటూనే ఎంతో సమయం వృధా చేస్తుంటారు. టైమ్ వృధా చేయడానికి ఎన్నో కారణా లుంటాయి. అందులో ఎన్నో కారణాలు స్వయంలోపంతో కూడకున్నవే అయి ఉంటాయి.

మీరు అనుకున్న పనులు సకాలంలో నిర్విఘ్నంగా జరిగి పోవాలంటే మీకు మీ పనులపై చక్కటి అవగాహన కార్యదీక్ష, శ్రద్ధ ఉండడం చాలా అవసరం. మీకేదయినా పని వెంటనే జరగాలనుకుంటే చాలా బిజీగా ఉన్న వ్యక్తికి ఆ పనిని అప్ప చెప్పండి. మీ పని తొందరగా సక్రమంగా జరుగుతుంది.ప్రతి పనికి ఒక బాధ్యతంటూ ఉంటుంది. అది ముందుగా తెలుసుకోవాలి. అసలు మీరు చేయాల్సిన పని ఏమిటి? ప్రస్తుతం మీరు చేస్తున్న పని ఏమిటి? రెండింటికీ ఉన్న సంబంధమే బాధ్యత అంటారు. మీరు చేయాల్సిన పని విషయంలో మీకో అవగాహన లేకపోతే మీరు తప్పనిసరిగా ఒక అవగాహనను ఏర్పరుచుకోవాలి. మీరు చేసే పని సంపూర్ణ స్వరూపం మీకు తెలిసి ఉండాలి. అప్పుడే మీ లక్ష్యం ఏమిటో మీకు అర్థం అవుతుంది. మీరేం చేయదలచుకున్నారో ఇతరులకు కూడా తెలియ చేయండి. మీరు చేసే పనులలో ఎంత సమయం అనవసర వ్యవహారాలలో వృధా అవుతుందో గమ నించండి. మీరు ఏ పనిచేసినా అర్థవంతంగా, సమర్థవంతంగా చేయండి. మీరు చేసే పనిలో ప్లానింగ్, కంట్రోలింగ్ ఉండాలి. ❒

దైవానికి కృతజ్ఞతలు తెలపాలి

ఆధ్యాత్మికం

దాసుల అవసరాలను తీర్చటం కేవలం అల్లాహ్ విధి. అంతేకాని దాసులది కాదు. అవసరాన్ని కల్పించటం అతడే చేస్తాడు, దాన్ని నెరవేర్చడం కూడా ఆయనే చేస్తాడు. ఈ మధ్యలో దాసునికి పరీక్ష ఉంటుంది. మానవ సమాజంలోని ప్రతి వ్యక్తిలోనూ కృతజ్ఞతాభావం తప్పనిసరిగా ఉండవలసిందే. కాని అంతకంతకూ చెడిపోతున్న నేటి సమాజంలో కనీసం ధర్మసంస్థాపన కొరకు నడుం కట్టిన వారిలో ఈ దీపిక అనునిత్యం ఆలోచిస్తాడు: 'అల్లాహ్ నా ఎడల ఎన్ని ఉపకారాలు చేశాడు. నేను ఈ లోకంలోకి రాకముందు మాతృగర్భంలో నా పోషణకు ఎంతో విచిత్రంగా ఎన్నో ఏర్పాట్లు చేశాడు. ప్రపంచంలోకి వచ్చిన తర్వాత శైశవంలో కాళ్లూ చేతులు ఆడని కాలంలో అపురూపంగా చేసుకునే ప్రేమమయిన, మాతృమూర్తిని నా పోషణ, రక్షణలకు నియమించాడు. క్రమక్రమంగా మాట్లాడడానికి, కాళ్లూచేతులు ఆడించడానికి శక్తిసామర్థ్యాల నిచ్చాడు. నేను ఎవరికీ ఏమీ కానికాలం నుండి పుట్టి, పెరిగి, గిట్టేవరకు ఈ భూమ్యాకాశాల కార్ఖానా అంతటినీ నాకోసమే అన్నట్లు నిరంతరం నడిపించాడు. నా శారీరక, మానసిక, వైజ్ఞానిక అవసరాలకు వనరులు పుట్టించాడు 'అంటూ దైవం చేసిన ఒక్కొక్క ఉపకారాన్ని, అనుగ్రహించిన ఒక్కొక్క వరప్రసాదాన్ని మననం చేసుకుంటూ, ఒకవైపు ఎనలేని తన బలహీనతల్ని, మరోవైపు అంతులేని ఆయన అనుగ్రహాల్ని చూసుకుంటాడు. అతని ఆంతర్యంలో తన ఉపకారి, దాత ఎడల ప్రేమభావం మేలుకుంటుంది. అతని నోరు ఆ ప్రభువు గొప్పతనాన్ని గానం చేస్తుంది.



శరీరంలోని సమస్త అవయవాలు, సర్వశక్తులు ఆ స్వామిని ప్రసన్నం చేయడానికి, ఆ మార్గంలో పరుగులు తీయడానికి అంకితమయిపోతాయి. ఈ భావననే 'దైవం పట్ల కృతజ్ఞతాభావం' అంటాం. ఇది సర్వసత్కార్యాలకు ఊపిరి లాంటిది. ఈ భావాన్ని మేల్కొలపడానికీ, పెంపొందించడానికీ దైవగ్రంథాలు అవతరించాయి. దైవప్రవక్తలు ప్రభవించారు. ఈ భావాల్ని మనిషి మనసు నుండి రూపుమాపడమే షైతాన్, ఇబ్లీస్ అసలు కార్యక్రమం. ఈ భావం ఎంత సజీవంగా ఉంటే అంతగా మనిషి దైవవిధేయతా చరణంలో ముందుంటాడు. ఈ భావం మనిషిలో అణగారిపోయినపుడే మనిషి పాపం వైపునకు, అపరాధల వైపునకు అడుగిడగలుగుతాడు. కృతజ్ఞతాభావం మనిషిలో జాగృతమయినపుడు అతని జీవితం దైవదాస్యమార్గంలో ఉజ్వలమానమవుతుంది. మనిషి ఆంతర్యంలో పరలోక చింతన స్థానమేర్పరుచుకున్నపుడు, అతనికి దైవనామస్మరణే దినచర్యగా మారుతుంది. పడుకునేటప్పుడు, మే నామమే తనకు తోడూ నీడ కావాలని కోరుకుంటాడు.

- షేఖ్ అబ్దుల్‌వాఖ్



అష్టాచమ్మాతో తెలుగు తెరకు పరిచయమైన హీరో నాని,, హీరోగా వరుస హిట్లు అందుకుంటున్నారు.. తాజాగా ఆ తో ఆయన మరో బాధ్యతనుభుజాలకు ఎత్తుకున్నారు. నిర్మాతగా మారారు.. ఈసినిమా గురించి,నిర్మాతగా తన అనుభవాల గురించి గురువారం ఆయన మీడియాతో ముచ్చటించారు.

అవసరం అన్పించింది కాబట్టే...

నాకు నా సినిమా చూసేటపుడు ఎలాంటి నెర్వస్ ఉందో. సేమ్ ఫీలింగ్ ..రిలీజ్ అన్నది అలవాటు మాత్రం కాదు. ఎప్పటికపుడు కొత్తే..ఎప్పటికపుడు టెన్షనే.

నిర్మాత కూడా మీరే అయ్యాక మరింత టెన్షన్ ఉంటుందేమో?

అదేమరి.. నా సినిమా నేనుఓన్ చేసుకోనా ఏంటి? ప్రతి విషయంలోనూ మనమీద ఉన్న బాధ్యత.. అందరితో క్రియేట్ చేసుకున్న కనెక్ట్.. మొత్తం రిస్కే కదా.. ఇక మరింత రిస్క్ ఏంటంటే.. ఇప్పుడేంటి? వీడికి ఇది అవసరమా? అని అనుకుంటారు.. కదా.. అప్పుడేమో ఆ యాంగిల్ కూడ వస్తుం దేమో తప్పితే.. రిలీజ్ ముందు ఉండే టెన్షన్ మామూలే..

సినిమా చేస్తున్నపుడు ఇది అవసరమా అని అన్పించిందా?

అవసరం అన్పించబట్టే.. ఈసినిమాను చేయటానికి అంగీకరించా.. ఈసినిమా పరిశ్రమకి తప్పకుండా అవసరమేనని అన్పించింది.. ఇలాంటి సినిమాలు రావటం అవసరం అన్పించింది.. ఇలాంటి సినిమాలను ఎవరైనా చేస్తారా? అని ఆలోచించాను.. అయితే ఇలాంటి సినిమాలను ఎవరో ఎందుకు చేయాలి? ఎవరో ఒకళ్లు చేస్తానని ఎందుకు ఎదురుచూడాలి? నేనేచేస్తే పోతుంది కదా అని అనుకున్నా.

ఆర్టిస్టుగా బిజీగా ఉన్నపుడు నిర్మాతగా మారటం కష్టం అన్పించలేదా?

చాలా కష్టమైంది.. అన్నిఫోన్లమీదే చేశాను.. అ'కి సంబంధించి నాలుగైదు గ్రూపులున్నాయి.. వాటిన్నిటిలోనూ ప్రతిసారీ అప్‌డేట్స్ చూస్తూనే ఉన్నా. దీనికి తోడు ఇప్పడు కృష్ణార్జున యుద్ధం గోవాలో షూటింగ్ జరుగుతోంది.. అక్కడ ఎషిప్‌లో ఎక్కడో షూటింగ్ చేస్తున్నాం.. సిగ్నల్స్ అందవు. మరోవైపు ఆ పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. అందువల్ల ఎక్కడో సిగ్నల ్స అందితే వాటిని పట్టుకుని ఫోన్లు చేసి మాట్లాడుతున్నా.. షూటింగ్ పూర్తిచేసుకుని మొన్న రాత్రి 12.30కి హైదరాబాద్‌కు చేరుకున్నా..

నిర్మాతల మీద గౌరవం పెరిగిందా?

నాకుఎప్పడూ గౌరవం ఉంటూపే ఉందండీ.. కాకపోతే నిర్మాతలు పడే ఇబ్బందులు, చేసే పనులు కొంతవరకు మనకు తెలుస్తాయి కానీ,, అన్నిసందర్భాల్లోనూ అవి మనకు తెలియవు.. ఈసినిమాతో నాకు తెలిశాయి.

ఈసినిమాను ప్రేక్షకులు మెచ్చుకుంటారా?

తప్పకుండా మెచ్చుకుంటారు.. అయితే రిలీజ్ రోజా? ఏడాది తర్వాత? ఇంకెప్పుడైనానా అనేది నాకు తెలియదు.. కానీ తప్పకుండా మెచ్చుకుంటారు.

ఎటో వెళ్లిపోయింది తరహా చిత్రం అవుతుందా?

లేదండీ. అది మనకు తెలిసిన ఎమోషన్, సేలబుల్ పాయింట్.. కానీ ఈసినిమా వేరు. ఇన్‌స్పయిర్డ్ బై ట్రూ ఈవెంట్స్. ప్రతి సన్నివేశం కొత్తగా ఉంటుంది.

రెజీనా, కాజల్ వీళ్లందరూ మీ కోసం చేశారా?

ప్రాపర్‌గా కథను నమ్మి చేశారు. వాళ్లు కోట్ చేసిన రెమ్యూనరేషన్ ్స ను ఇచ్చేశాం.. పేపర్లు లాంటివి లేవు.. నేను నిర్మాతగానే ఉన్నా. వాళ్లు నటీనటులుగానే ఉన్నారు.

నటుడిగా మీ బ్యానర్‌లోనే కంటిన్యూ అవుతారా?

లేదండీ. అలాంటిదేమీ లేదు.. ఎందుకంటే నేను ఇంతటివాటిని అయ్యానంటే అందుకు కారణం నిర్మాతలు..నన్ను నమ్మి నా కెరీర్ ప్రారంభం నుంచి ఎంతో మంది నిర్మాతలు సినిమాలు చేశారు. వాళ్లందరికీ నేను అందుబాటులో ఉంటాను. మరీ కొత్తగా అన్పించినపుడు మాత్రమే నాప్రొడక్షన్‌లో నేను సినిమాలు చేస్తాను.

ఈ జర్నీలో మీ రియల్ ఫ్రెండ్స్ ఎవరనే విషయం తెలిసిందా?

నేను చాలా బిజీ మనవాళ్లు ఎవరో. కానిది ఎవరో ఎప్పుడూ తెలుస్తూనే ఉంటుంది.

ఫిల్మ్ ఫెస్టివల్స్‌కి పంపుతున్నారా?

ఆప్రయత్నాలన్నీ జరుగుతూపే ఉన్నాయి.. తమిళంలో ఈ మధ్యఅ రుని అనేసినిమాను పంపించారు. అలాగే 'అ' కూడ తప్పకుండా వెళ్లుందనే నమ్మకం ఉంది.



సమ్మర్ స్పెషల్ 'మెహబూబా'

డాషింగ్ డైరెక్టర్ పూరిజగన్నాధ్ దర్శకత్వంలో ఆకాష్‌పూరి హీరోగా లావణ్య సమర్పణలో పూరి జగన్నాధ్ టూరింగ్ టాకీస్ పతాకంపై రూపొందుతున్న చిత్రం మెహబూబా. ఈచిత్రానికి సందీప్‌చౌతా సంగీతం అందిస్తున్నారు.. 1971 ఇండియా పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో సాగే ప్రేమకథగా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, యుఎస్‌ల్లో 800కి పైగా థియేటర్లలో విడుదలైన ఈచిత్రం టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియాలో ఈ టీజర చాలా పాపులర్ అయ్యింది. పూరి జగన్నాధ్ కెరీర్‌లోనే డిఫరెంట్ మూవీగా రూపొందుతున్న మెహబూబా చిత్రాన్ని సమ్మర్‌లో చాలా గ్రాండ్:గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆకాష్‌పూరి సరసన నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది..



ఆకాష్ .. కొత్తగా ఉన్నాడు..

తమిళ సినిమాలతో బిజీగా ఉన్న అందాల హీరో ఆకాష్ తాజాగా తెలుగులో నటించిన 'కొత్తగా ఉన్నాడు. రాజా మీడియా వరల్డ్ సమర్పణలో జైబాలాజీ మూవీ మేకర్స్ పతాకంపై ఎంకె రాజా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఆకాష్ సరసన ప్రియ, సోనియా హీరోయిన్లుగా నటించిన ఈచిత్రానికి ఎం.రాధా దర్శకత్వం వహించారు.. యుకె మురళి సంగీతం సమకూర్చారు.. ఈచిత్రం ఆడియో వేడుక ప్రసాద్ ల్యాబ్ ప్రివ్యూ థియేటర్‌లో ఘనంగా జరిగింది.. ఆడియోతోపాటు ట్రైలర్ కూడ విడుదల చేశ్యారు. ఈ వేడుకలో హీరో ఆకాష్, నిర్మాత ఎంకె రాజా, సంగీత దర్శకుడు యుకె మురళి, ప్రముఖ నిర్మాత, సంతోష్ అధినే సురేష్ కొండేటి, వైకుంఠపాళి నిర్మాత జైరామ్, నటుడు, నిర్మాత దినేష్ మాద్నే , యువ దర్శకుడు రవిశర్మ, నిర్మాతలు బాల్‌రెడ్డి , బలవంత్‌రెడ్డి హీరోయిన్లు ఆర్తిసురేష్, సుమ, లక్కీ, కొరియో గ్రాఫర్ వేణుపాల్గొన్నారు.. సినిమా టైటిల్‌లానే ఆకాష్ చాలా కొత్తగా ఉన్నాడని, ఈసినిమాతో అతనికి మళ్లీ పెద్దహిట్స్ రావాలని వేడుకలో వక్తలు అభినందనలు తెలిపారు. లండన్ నేపథ్యంలో జరిగే ఈ కథలో ఆంధ్ర కుర్రాడిగా, తెలంగాణ కుర్రాడిగా రెండు షేడ్స్ కలిగిన పాత్రలో నటించానని , విక్రమ్ అపరిచితుడు తరహాలో అందరినీ అలరిస్తుందని ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే కూడ సమకూర్చిన హీరో ఆకాష్ అన్నారు. .



నవ్వించే 'సోడ గోలీసోడా'

ఎస్‌బి క్రియేషన్స్ పతాకంపై చక్రసీద్ సమర్పించు చిత్రం సోడా గోలీసోడాజజ మొత్తం గ్యాస్ అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న చిత్రానికి నిర్మాత భువనగిరి సత్య సింధూజ, దర్శకుడు మల్లూరి హరిబాబు, మానస్, నిత్య నరేష్, కారుణ్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రం ఈనెల 16న విడుదల కానున్న సందర్భంగా మీడియాతో యూనిట్ మాట్లాడింది.. ఈన నేపథ్యంలో నిర్మాతసత్య సింధూజ మాట్లాడుతూ, సోడా గోలీసోడా అంతా గ్యాస్.. మా బేనర్‌లో వస్తున్న మొదటి సినిమా అని, ఈనెల 16న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు. పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రంగా తెరకెక్కించటం జరిగిందన్నారు. సీనియర్ నటీనటులందరూ తమకు సహకరించారని అన్నారు .మెసేజ్ ఓరియెంటెడ్ సినిమా కనుక తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందని అన్నారు.. దర్శకుడుహరిబాబు, హీరో మానస్ కృష్ణభగవాన్, హీరోయిన్ నిత్య నరేష్, సహ నిర్మాత భువనగిరి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు..





న్యూ ఫోటో లుక్
-షిరిన్ కంచన్‌వాలా

'ప్రేమ పావురాలు'

నయనతార ప్రధాన పాత్రలో వాసుకీ లాంటి సంచలన సినిమాను అందించిన శ్రీరామ్ సినిమా బ్యానర్‌లో వస్తున్న రెండో చిత్రం ప్రేమ పావురాలు.. గత ఏడాద తమిళ్‌లో కాల్ కన్ కట్టుదే.. పేరుతో చిన్న చిత్రంగా విడుదలై పెద్ద విజయాన్ని అందుకున్న సినిమా ఇపుడు తెలుగు లోనూ విడుదలకు సిద్ధమవుతోంది. నిర్మాత శ్రీరామ్ మాట్లాడుతూ, ఫీల్‌గుడ్ లవ్ స్టోరీగా విడుదలై 2017లో దిబెస్ట్ లవ్‌స్టోరీ గా తమిళ ప్రేక్షకుల ,విమర్శకుల ప్రశంసలను అందుకున్న చిత్రం కాదల్ కన్ కట్టుదే.. ప్రధానపాత్రల్లో నటించిన కెజి , అతుల్య ఈసినిమాతో ఓవర్‌నైట్ స్టార్స్‌గా ఎదిగారు. తెలుగులో ఈచిత్రాన్ని నేరుగా రీమేక్ చేయాలనుకున్నా.. ఒరిజినల్ వెర్షన్‌అంత ఫ్రెష్‌గా సినిమా అవుట్‌పుట్ రాదని డబ్: చేస్తున్నామన్నారు.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, దర్శకుడు శివరాజ్ ఆర్ అందించిన కథ, కథనాలతో పాటు లీడ్ యాక్టర్ల ఫెర్ఫామెన్స్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తా యన్నారు.. పవన్ సంగీతం అందించారన్నారు.. ఈ ఏడాది వేసవిలో ఈచిత్రాన్ని విడుదల చేస్తామన్నారు.





కుంభకోణం మొత్తం ఆ బ్యాంకు చెల్లించాల్సిందే: ఆర్‌బిఐ

ఇకపై ఆర్‌బిఐతోపాటు సెబి సైతం లావాదేవీలపై నిఘా



ముంబయి,ఫిబ్రవరి 15: పంజాబ్ నేషనల్ బ్యాంకుపరంగా వెలుగు చూసిన 11,359కోట్ల రూపాయల కుంభకోణంలో మొత్తం ఇతర బ్యాంకులకు ఈ సొమ్మును చెల్లించాలని రిజర్వుబ్యాంకు పంజాబ్ నేషనల్ బ్యాంకునాదేశించింది. నిరవ్‌మోడీ నేతృత్వంలో చాకచక్యంగా జరిగిన ఈ దోపిడీపై పంజాబ్ నేషనల్ బ్యాంకు బాధ్యత వహించాలని వెల్లడించింది. ముంబై బ్రాంచ్‌లో తామే 11,359 కోట్ల విలువైన కుంభకోణం జరిగిందని మొదట గుర్తించామని వెల్లడించినా ఆర్‌బిఐపరంగా మాత్రం ఈబ్యాంకుదే చెల్లించాల్సి బాధ్యత ఉందని వెల్లడించింది. ఇతర కీలక బ్యాంకులన్నింటికీ బకాయిలు చెల్లించాల్సిన బాధ్యత పంజాబ్‌నేషనల్ బ్యాంకుదేనని బ్యాంకు చెల్లించనిపక్షంలో రానిబాకీల కేటాయింపులు రెట్టింపు చేసుకోవాల్సి ఉంటుందని, పంజాబ్ నేషనల్ బ్యాంకు, మరో 30ఇతర బ్యాంకులు ఈభారీ నష్టంపై కేటాయింపులు పెంచి భరించుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు. 30 బ్యాంకులకు రాసిన లేఖల్లో ఆర్‌బిఐ వాణిజ్యబ్యాంకులు మొత్తం నిబంధనలు ఉల్లంఘించాయని వెల్లడించింది. మంచి ముత్యాలు దిగుమతి కోసం ఏడాదిపాటు దేశంలోని బ్యాంకులు తమకు చెందిన విదేశీ బ్రాంచ్‌లకు లెటర్ ఆఫ్ అండర్‌స్టాండింగ్స్ జారీచేస్తాయి. ఆర్‌బిఐ ఇందుకు సంబంధించి 90రోజులు మాత్రమే గడువునిచ్చింది. ఎగుమతి అయినప్పటి నుంచి 90రోజుల వరకూ ఎల్‌ఒయును వినియోగించుకోవచ్చు. అయితే ఈ నిబంధనను ఆయా బ్యాంకుల విదేశీశాఖలు ఉల్లంఘించినట్లు సమాచారం. పంజాబ్‌నేషనల్ బ్యాంకు చేస్తున్న ఆరోపణలను ఇతర బ్యాంకులు ఖండించాయి. రానిబాకీల సమస్య ఎక్కువగా ఉన్న పంజాబ్‌నేషనల్‌బ్యాంకు ప్రస్తుత కుంభకోణం మొత్తం చెల్లించేందుకు నిరాకరిస్తోందని వాదిస్తున్నాయి. ఎక్కడయినా సరే ఉద్యోగి అవినీతికి పాల్పడితే బ్యాంకు అంతకుముందు ఇచ్చిన పూచీకత్తుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. అవినీతి జరిగిన మొత్తానికి ఆ బ్యాంకుదే ప్రధాన బాధ్యత ఉంటుందని ఆర్‌బిఐ వెల్లడించింది. ప్రస్తుతం పంజాబ్ నేషనల్ బ్యాంకు తన బాధ్యత నుంచి తప్పించుకోలేదని ఒక బ్యాంకరు స్పష్టంచేసారు. తాజాగా వెలుగుచూసిన కుంభకోణం బట్టిచూస్తుంటే బ్యాంకుల్లో ఆడిట్ వైఫల్యాలు స్పష్టం అవుతోంది. వాటిపై ఆర్‌బిఐ తనిఖీలు కూడా లేవన్నది స్పష్టం అవుతున్నట్లు ఒక సీనియర్ ఛార్టెడ్ అకౌంటెంట్ వెల్లడించారు. ఆర్‌బిఐ కూడా ఇలాంటి బ్యాంకులపై నిశిత పరిశీలన చేయాలని, అవసరమైతే ఫోరెన్సిక్ ఆడిట్‌నుసైతం నిర్వహించాలని అన్నారు. ఇప్పటి వరకూ జరిగిన వాటిని చూస్తుంటే బ్యాంకుల్లో ఆడిట్‌లు కేవలం చట్టపరమైన ఆడిట్ మాత్రమే జరుగుతున్నదని, ప్రస్తుత ఆడిట్ అంతర్గత ఆడిట్ పూర్తి అయిన తర్వాత ఆర్‌బిఐ తనిఖీచేయాల్సి ఉంటుందని ఛార్టెడ్ అకౌంటెన్సి సంస్థ ప్రతినిధులు కొందరు చెపు తున్నారు. అంతర్గత ఆడిట్ అంటే ఆర్‌బిఐ అధికారులు తనిఖీలు చేస్తారు. 2011నుంచి ఇప్పటివరకూ వెలుగులోనికి రాలేదంటే ఆడిట్ ఏవిధంగా జరుగుతున్నదో అవగతం అవుతున్నదని ఛార్టెడ్ అకౌంటెంట్లు చెపుతున్నారు. భారీ మొత్తంలో జరిగే లావాదేవీలు మొత్తం స్విఫ్ట్ వ్యవస్థలో తనిఖీలు అత్యంత జాగ్రత్తగా పరిశీలం చాల్సినవి చేయలేదని తెలుస్తోంది. ఇదిలా ఉండగా మార్కెట్ల పర్యవేక్షణ సంస్థ సెబి బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల్లో జరిగే లోపాలు, అవినీతి కార్యకలాపాలపై దృష్టిపెట్టాలని నిర్ణయించింది. అలాగే అనేక జ్యుయెలరీ సంస్థలు స్టాక్ మార్కెట్లలో జాబితా అయిన వాటిపై కూడా వాటి లావాదేవీలపై గురి పెట్టినట్లు స్పష్టం అవుతోంది. పంజాబ్‌నేషనల్ బ్యాంకులో వెలుగుచూసిన 11వేల కోట్ల అవినీతి భాగోతం నేపథ్యంలో సెబీ కూడా ఈ సంస్థల లావాదేవీలపై కన్నేసింది. జాబితా అయిన సంస్థలు ఇకపై వాటి బకాయిలను కూడా స్పష్టం చేయాలన్న నిబంధనను తెస్తోంది. అయితే బ్యాంకింగ్‌రంగం వ్యక్తం చేసిన నిరసనల నేపథ్యంలో ఈ నిబంధనను కొంత కాలం పాటు నిలిపివేసారు. ఇపుడు ఈ నిబంధన విధించాలని తెరపైకి తెస్తున్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంకుపరంగాచూస్తే తాము బ్యాంకులో 11,359 కోట్ల కుంభకోణం అంటే మోసపూరిత లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని, ఈ కేసును దర్యాప్తు సంస్థలకు అప్పగించినట్లు కూడా స్టాక్‌ఎక్చేంజిలకు వెల్లడించింది. ఇకపై సెబీ కూడా స్టాక్ ఎక్చేంజీల్లో జాబితా అయిన బ్యాంకులు, ఆర్థికసంస్థ లు, జ్యుయెలరీ సంస్థల లావాదేవీలు, అవకతవకలను పరిశీలించాలని నిర్ణయించినట్లు సమాచారం. పెద్దపెద్ద జ్యుయెలరీ సంస్థలు గీతాంజలి, గిన్ని, నక్షత్ర, నిరవ్‌మోడీ వంటి వారి లావాదేవీలను ప్రస్తుతం నిఘా పరిశీలన లో ఉంచారు. సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లు వివిధ బ్యాంకులతో ఈ సంస్థలు చేసుకున్న ఒప్పందాలపై కూడా కన్నేసి దర్యాప్తు చేస్తున్నాయి. ఇకపై సెబి కూడా లిస్టింగ్ సంస్థల లావాదేవీలపై పూర్తిస్థాయి పరిశీలన చేస్తుందని సమాచారం.

వరల్డ్ నంబర్‌వన్ యాపిల్



న్యూయార్క్, ఫిబ్రవరి 15: ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ యాపిల్ నిలిచింది. ఆ కంపెనీ మార్కెట్ విలువ 849.2 బిలియన డాలర్లు ఉంది. న్యూయార్క్ పోస్టు రిపోర్టు ప్రకారం తొలిసారిగా మైక్రోసాఫ్ట్ కంపెనీని ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ అధిగమించింది. ఇక రెండో స్థానంలోగూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ 745.1 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువను కలిగి ఉంది. ఇక అమెజాన్ 702.5బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో నిలిచింది. గతంలో మూడోస్థానంలో ఉన్న మైక్రోసాఫ్ట్ నాలుగో స్థానానికి పడిపోయింది. ఆ కంపెనీ మార్కెట్ విలువ రూ.699.2 బిలియన్ డాలర్లు, కాగా ఫేస్‌బుక్ 521.5 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో నిలిచింది. సంపన్నుల విషయానికొస్తే ప్రపంచంలోనే అత్యంతధనవంతుడుగా అమెజాన్ సిఇఒ జెఫ్ బిజోస్ నిలిచారు. బ్లూమ్‌బర్గ్, ఫోర్బ్స్ నివేదిక ప్రకారం బిలియనీర్ల జాబితాలో బిజోస్ అగ్రస్థానంలో ఉన్నారు. బిజోస్‌కు 106 బిలియన్ డాలర్ల సంపద ఉన్నట్లు బ్లూమ్‌బర్గ్ చెబుతుండగా, 105బిలియన్ డాలర్ల సంపద ఉన్నట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఇప్పటి వరకు ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఉన్నారు. ఇప్పుడు ఆయన్ని వెనక్కి నెట్టి బిజోస్ అగ్రస్థానాన్ని కైవలం చేసుకున్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
ఇక్రా	3998.00	0.83
నెస్లేఇండియా	7571.10	4.28
హిండాల్కో	251.35	3.31
ఐసిఐసిఐబ్యాంకు	328.60	3.15
ఐటిసి	268.30	0.58
ఎంఅండ్ఎం	750.55	0.55
ఇన్ఫోసిస్	1114.15	1.47
టిసిఎస్	2925.75	0.53
సన్‌ఫార్మా	577.25	0.49
ఒఎన్‌జిసి	188.40	1.37
బాటాఇండియా	721.00	0.39

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

మదర్‌సన్‌సుమి	341.70	-4.08
గ్రాసిమ్	1102.00	-2.28
ఐడియా	82.90	-2.18
ఐఒబి	20.70	-3.72
భెల్	94.70	-2.97
ఐడిబిఐ	63.50	-2.76
రిల్‌ఇన్‌ఫ్రా	444.05	-2.78
ఐడిఎఫ్‌సి	52.15	-1.97
డిసిబిబ్యాంకు	166.80	-3.25
ఎంఎంటిసి	55.90	-2.10
సన్‌టివి	978.00	-2.38

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	70
డ్రెస్స్‌డ్	(Dressed)	92
విత్ స్కిన్	(with skin)	133
స్కిన్‌లెస్	(Skinless)	152

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (16 - 2 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	345	Hyderabad
(రిటైల్ ధర రూ.4.05		(Retail Price Rs.4.05)
విజయవాడ	335	Vijayawada
గోదావరి	335	Godavari
విశాఖపట్నం	340	Visakha
వరంగల్	347	Warangal
చిత్తూరు	373	Chittoor
చెన్నై	380	Chennai
ముంబయి	390	Mumbai
న్యూఢిల్లీ	365	New Delhi
కోల్‌కతా	373	Kolkata
బెంగళూరు	365	Bangalore
నమక్కల్	365	Namakkal

బులియన్ ధరలు

	15 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30770	30790
22 క్యారెట్లు (10గ్రా)99.5	28890	28910
వెండి .999 (కేజి)	40962	41547
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30750	30750
22 క్యారెట్లు (10గ్రా)99.5	28870	28870
వెండి .999 (కేజి)	40949	41532
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30790	30770
22 క్యారెట్లు	28910	28890
వెండి బార్ (కేజి)	40956	41566
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30760	30810
22 క్యారెట్లు (10గ్రా)	28880	28930
వెండి (కేజి)	40984	41570
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30790	30770
22 క్యారెట్లు (10గ్రా)99.5	28910	28890
వెండి .999 (కేజి)	40962	41547
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30790	30770
22 క్యారెట్లు	28910	28890
వెండి బార్ (కేజి)	40962	41547

స్టాక్ మార్కెట్లకు విదేశీ మార్కెట్ల జోష్

ముంబై, ఫిబ్రవరి 15: ప్రపంచ స్టాక్ మార్కెట్లు జోరందుకోవడంతో దేశీయంగానూ ఆప్రభావం ప్రతిఫలించింది. ట్రేడింగ్ ప్రారంభం నుంచీ ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ప్రాధాన్యత ఇవ్వడంతో మార్కెట్లు పటిష్టలాభాలతో పరుగందుకున్నాయి. మిడ్ సెషన్ తరువాత కొంతమేర వెనకడుగు వేసినప్పటికీ రోజు మొత్తం చెప్పుకోదగ్గ లాభాలతో కదిలాయి. సెన్సెక్స్ ఒకదశలో 370పాయింట్ల వరకూ జంప్‌చేసి 34,535వద్ద గరిష్టాన్ని తాకగా, నిఫ్టీ 10.618 వరకూ పెరిగింది. చివరికీ సెనెక్స్ 141పాయింట్ల లాభంతో 34,297వద్ద నిలవగా, నిఫ్టీ 45పాయింట్లు బలపడి 10,545 వద్ద స్థిరపడింది. పిఎన్‌బి బ్యాంకు ముంబై బ్రాంచీలో రూ.11,400కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు వెల్లడికావడంతో ప్రభుత్వ రంగ బ్యాంకు కౌంటర్లు అమ్మకాలతో బలహీనపడ్డాయి. ఎన్‌ఎస్‌ఇలో పిఎస్యూ బ్యాంక్స్, రియల్టీ ఒంగాలు 1శాతం డీలాపడగా, మెటల్, ప్రైవేట్ రంగ బ్యాంక్స్ 0.6శాతం చొప్పున పుంజుకున్నాయి. నిఫ్టీ దిగ్గజాలలో బిపిసిఎల్, హిండాల్కో, ఐసిఐసిఐబ్యాంకు, వేదాంతా, హెచ్‌పిసిఎల్, గెయిల్, ఇన్ఫోసిస్, ఇన్‌ఫ్రాటెల్, ఒఎన్‌జిసి, ఎస్‌బిఐ 3.4-1శాతం మధ్య ఎగశాయి. అయితే ఐబి హౌసింగ్, అరబిందోఫార్మా, సిప్లా, భారతీ, జీ టెక్ మహీంద్రా, ఎల్ అండ్‌టి, యూపిఎల్,టాటాస్టీల్, లూపిన్ 2.7-0.7శాతం మధ్య తిరోగమించాయి. మార్కెట్లు బలపడినప్పటికీ చిన్న షేర్లు అమ్మకాలతో నీరసించాయి. బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్ సూచి 0.5శాతం, స్మాల్ క్యాప్ 1.3శాతం చొప్పున పతనమయ్యాయి. ట్రేడైన మొత్తం షేర్లలో 1917నష్టపోగా, 914లాభపడ్డాయి. అమెరికా బాండ్ల ఈల్డ్స్ ఊపందుకున్న నేపథ్యంలో గత కొద్ది రోజులుగా దేశీయ స్టాక్స్‌లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారీ అమ్మకాలకు పాల్పడుతున్నారు. ఈ బాటలో బుధవారం నగదువిభాగంలో ఎఫ్‌పిఐలు రూ.729 కోట్ల విలువైన స్టాక్స్ విక్రయించగా, దేశీయ ఫండ్స్ సైతం రూ.152కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నాయి. అయితే సోమవారం ఎఫ్‌పిఐలు రూ.814 కోట్ల విలువైన స్టాక్స్ విక్రయించగా, డిఐఐలు దాదాపు రూ.1343కోట్లను కొనుగోలుచేశాయి. అంతేకాకుండా పిఎన్‌బిలో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.7వేల కోట్లు ఆహుతైపోయింది. ప్రభుత్వ రంగ బ్యాంకు పంజాబ్ నేషనల్ బ్యాంకు లావాదేవీల్లో భారీగా అక్రమాలు ఆరోపణల నేపథ్యంలో మార్కెట్‌లో ఆందోళన నెలకొంది. దీంతో అటు జ్యుయెలరీ, బ్యాంకు షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. పంజాబ్ నేషనల్ బ్యాంకు రెండు రోజుల్లో మొత్తం 18శాతం నష్టపోయింది. బుధవారం నాటి ట్రేడింగ్ ఇన్వెస్టర్లు మూడు వేల కోట్ల రూపాయలను కోల్పోగా, సిబిఐ ప్రకటన వెలువడిన వెంటనే గురువారం మరో నాలుగు వేల కోట్ల రూపాయల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది.దీంతో మొత్తం రూ.7వేల కోట్ల సంపద నిమిషాల్లో గాల్లో కలిసిపోయింది.



ఆరు నెలల కనిష్టానికి టోకు ధరలసూచి ద్రవ్యోల్బణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: టోకుధరల సూచి ద్రవ్యోల్బణం జనవరినెలలో 2.84శాతానికి దిగివచ్చింది. డిసెంబరులో 3.58శాతం ఉన్న ద్రవ్యోల్బణం ధరల తగ్గుముఖంతో దిగివచ్చినట్లు తెలుస్తోంది. అంతకుముందు ఏడాది ఇదేనెలలో సైతం 2.84 శాతంగా నమోదయింది. అదే డిసెంబరులో నెల కొన్న 3.58శాతం నుంచి గణనీయంగా తగ్గిందని కేంద్ర అర్థగణాంకశాఖ వెల్లడించింది. ఆరునెలల కనిష్టానికి నమోదుచేయడంతో ఆర్థికవ్యవస్థ మరికొంత వృద్ధిలోకి వస్తుందని నిపుణులు చెపుతున్నారు. ప్రత్యేకించి ఆహార ఉత్పత్తులు,కూరగాయల ధరలు గరిష్టంగా ఉన్నాయి. టోకుధరల సూచి ఆధరంగా మదింపుచేస్తే ద్రవ్యోల్బణం డిసెంబరులో 3.58శాతం, జనవరి 2017లో 4.26శాతంగా ఉంది. తాజాగా ఈ ఏడాది జనవరినెలలో 2.84 శాతంగా ఉంది. అంతకుముందు ఏడాది జూలైలో 1.88శాతం కనిష్టస్థాయిని సైతం నమోదుచేసింది. ద్రవ్యోల్బణం ఆహార ఉత్పత్తుల్లో 3శాతం తగ్గింది. అంతకుముందు డిసెంబరులో 4.72శాతంగా ఉంది. కూరగాయల పరంగా కూడా 40.77 శాతంగా ఉంది. గతనెలలో 56.46శాతం నమోదయిన సంగతి తెలిసిందే. ఉల్లిధరలు 193.89 శాతంగా ఉన్నాయి. ఇక పప్పుదినుసులధరలు చూస్తే 30.43శాతంగా పెరిగాయి. గోధుమలు, తృణధాన్యాలు 6.,94శాతంగాను, 1.98శాతంగాను నమోదయ్యాయి. ఇక గుడ్లు, మాంసం చేపలు వంటివి 0.37శాతం వరకూ దిగివచ్చాయి. పండ్లు ధరలు మాత్రం 8.49శాతంగా ఉన్నట్లు గణాంకశాఖ వెల్లడించింది. ఇక ఇంధనం, విద్యుత్‌రంగాలపరంగా టోకుధరల ద్రవ్యోల్బణం 4.08శాతంగా ఉంది. అదే తయారీ రంగ వస్తు ఉత్పత్తులకు 2.78శాతంగా నమోదయింది. అంతకుముందు ఈ వారంలో విడుదలయిన రిటైల్ ద్రవ్యోల్బణం 5.07శాతంగా ఉంది. రిజర్వు బ్యాంకు అందువల్లనే వడ్డీరేట్లను యధాతథంగా కొనసాగించింది. రిటైల్‌ద్రవ్యోల్బణం జనవరిమార్చి త్రైమాసికంలో 5.1శాతంగా ఉంటుందని అంచనా వేసింది. ఏప్రిల్-సెప్టెంబరు మాసాల మధ్య ద్రవ్యోల్బణం 5.1 నుంచి 5.6శాతంగా ఉండవచ్చని వెల్లడించింది. ఇక నవంబరునెల ద్రవ్యోల్బణం మాత్రం కొంత పైపైకి ఎగబాకింది. 4.02శాతంగా ఉంది. అంతకుముందు3.93శాతంనుంచి అంచనాలను సవరించిన ఆర్‌బిఐ 4.02శాతంగా ప్రకటించింది. మొత్తం టోకుధరల సూచి ద్రవ్యోల్బణం దిగిరావడంతో ఆర్థికరంగ కంపెనీలకు వడ్డీరేట్లు కొంత సానుకూలత ఇస్తాయన్న అంచనాలు పెరిగాయి.



మాల్యాను మించిన మరో కిలాడీ

మోడీ నివాసాలపై ఇడి దాడులు

ముంబై, ఫిబ్రవరి 15: వేలకోట్ల రూపాయలు ఎగవేసి లండన్‌కు చెక్కేసిన లిక్కర్ కింగ్ విజయ్ మాల్యాను మించిన భారీ అవినీతి తిమింగలం సిబిఐ వలకు చిక్కింది. ప్రభుత్వ రంగ దిగ్గజం పంజాబ్ నేషనల్ బ్యాంకులో భారీ స్కాంకు పాల్పడిన నిందితుడు ప్రముఖ సెలబ్రిటీ డైమండ్ వ్యాపారి కావడం గమనార్హం. వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీఒకటికాదు రెండుకాదు,ఏకంగా రూ.11,359 కోట్ల మేర పంజాబ్ నేషనల్ బ్యాంకులో మోసపూరిత లావాదేవీలను గుర్తించినట్లు పంజాబ్ నేషనల్ బ్యాంకు బిఎస్ఇ ఫైలింగ్‌లో పేర్కొంది. దీంతో సిబిఐ, ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు అధికారులతో కుమ్మక్కై అండర్‌టేకింగ్ లెటర్లు సంపాదించి వాటిని విదేశాల్లో సొమ్ము చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో నీరవ్ మోడీ ఆఫీసులు, షోరూమ్‌లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడి చేశారు. ముంబై, ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. మాల్యా తరహాలో భారీ కుంభకోణం వెలుగులోకిరావడంతో మార్కెట్ వర్గాల్లో కలవరం మొదలైంది. దీంతో పంజాబ్ నేషనల్ కుంభకోణంపై బ్యాంకు అధికారులు మీడియా సమావేశం నిర్వహించారు. ఎలాంటి అక్రమాలను సహించమని, క్లీన్ బ్యాంకింగ్‌కు కట్టుబడి ఉన్నామని పిఎన్‌బి ఎండి, సిఇఒ సునీల్ మెహతా ప్రకటించారు. వేల కోట్ల రూపాయలను ఎగవేసి సింగపూర్‌కు చెక్కేసిన నీరవ్ మోడీపైలుక్ అవుట్ జారీఅయిందని బ్యాంకు అధికారులు వెల్లడించారు. జనవరి30న ఎఫ్‌ఐఆర్ నమో దు అయిందనీ విచారణ అనంతరం పూర్తి వివరా లను వెల్లడిస్తామన్నారు. అలాగే ఈ కేసులో తమ బ్యాంకుకు చెందిన ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు చెప్పారు. దీనికి సంబంధించి రిజర్వ్‌బ్యాంకు నుంచి ఇప్పటివరకు తమకు ఎలాంటి ఆదేశాలులేవని ఒక ప్రశ్నకు సమాధా నంగా చెప్పారు. అవస రమైతే ఫోరెన్సిక్ ఆడిట్ కూడా చేపడతామన్నారు. 2011నుంచి అవినీతి లావాదేవీలు చోటు చేసుకున్నట్లు జనవరి మూడవ వారంలో గుర్తించామన్నారు. మూడు,నాలుగు రోజులు అంతర్గత విచారణ అనంతరం దీనిపై సిబిఐకి ఫిర్యాదు చేశామని ఎండి ప్రకటించారు. అక్రమ, అనధికారిక లావాదేవీలకు పాల్పడిన అధికారులపై చర్య తీసుకుంటున్నామన్నారు. నిందితులకు క్షమించేదిలేదని, ఖాతాదారుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడతామని హామీ ఇచ్చారు. మరోవైపు ఈ పరిణామాల నేపథ్యంలో పిఎన్‌బి షేరు 13శాతం కుప్పకూలింది.



2వీలర్ విడిభాగాల మార్కెట్‌కు ఎంఎఫ్‌సి

ముంబయి,ఫిబ్రవరి 15: మహీంద్ర ఫస్ట్‌ఛాయిస్ సేవల సంస్థ తాజాగా జనరిక్ బ్రాండ్ విడిభాగాల వ్యాపారంలోనికి ప్రవేశించింది. తొలుత 2వీలర్ విడిభాగాలను విక్రయించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఆటోమోటివ్ విడిభాగాల మార్కెట్ సాలీనా 56,098 కోట్ల రూపాయలు విలువైనదిగా కంపెనీ గుర్తించింది. దేశవ్యాప్తంగా 340 వర్క్ షాపులు, 250కిపైగా పట్టణాల్లో మొత్తం 24 రాష్ట్రాల్లోను వ్యాపించిన మహీంద్ర ఫస్ట్ ఛాయిస్ కేంద్రాల్లో 2వీలర్ విడిభాగాలు అందుబాటులోకి తెస్తున్నది. 2020 నాటికి కంపెనీ 200మందికి పంపిణీదారులను చేర్చేలక్ష్యంతో ఉంది. ఇప్పటికే మూడువేల మంది రిటైలర్లు, ఎనిమిది వేల మంది మెకానిక్‌లను దేశవ్యాప్తంగా నియమించుకున్న కంపెనీ మరింతగా వెయ్యి వర్కుషాపులకు ఫస్ట్ ఛాయిస్ సేవలు విస్తరిస్తోంది. కంపెనీ ఎండిసిఇఒ వైవిఎస్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ అత్యంత నాణ్యతకలిగిన విడిభాగాలను అందించేలక్ష్యంతో ఈ విడిభాగాల మార్కెట్‌లోకి ప్రవేశించినటు తెలిపారు. లీడింగ్ బ్రాండ్లు అయిన యమాహా, హీరో, హోండా, బజాజ్, సుజుకి రాయల్ ఎన్‌ఫీల్డ్, టివిఎస్ కంపెనీల విడిభాగాలు అందుబాటు ధరల్లో నాణ్యతపై రాజీలేని విధంగా అందిస్తామని కుమార్ వెల్లడించారు. లాభాలను పెంచుకోవడంతోపాటుసేవలను కూడా విస్తృతం చేయాలని ఎంఎఫ్‌సి అధినేత వెల్లడించారు. స్మార్ట్ రీప్లేస్‌మెంట్ విధానంతో ఎంఎఫ్‌సి విడిభాగాలు అందుబాట్లోకి వస్తాయని అన్నారు.

ఫుజిత్సు నుంచి కొత్త ఎసిలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15: వేసవికాలంలో భారతీయ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా తాజాగా ఉత్తమ మోడల్ ఎయిర్ కండిషనింగ్ యంత్రాలను ఫుజిత్సు సంస్థ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ఇజిపిఎల్ సిఇఒ, డైరెక్టర్ ఎం ఇజాజుద్దీన్ మాట్లాడుతూ మా ప్రీమియం బ్రాండ్ జనరల్ ఇటు సామాన్యులు, అటు క్లాసికల్ వినియోగదారులకు అందుబాటులోకి తేవడంతోపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నెలకొన్న తీవ్రమైన పరిస్థితులకు అనుగుణంగా సుదీర్ఘకాలంగా మన్నిక కలిగొ ఉంటూ వినియోగదారులకు సేవలందిస్తుందన్నారు. ఈ కంపెనీకి దేశవ్యాప్తంగా 2500మంది డీలర్లు, 350సర్వీస్ ఫ్రాంచైసీలతో కూడిన నెట్‌వర్క్‌ఉంది. ఫుజిత్సు కంపెనీ 26 కొత్త రకం ఎసిలను విడుదల చేసింది. వాటిలో ఏడు స్ప్లిట్‌ఎసిలు, 12 ఇన్వర్టర్ స్ప్లిట్ ఎసిలు, మూడు క్యాసెట్ ఎసిలు, నాలుగు డబ్ల్యూ ఏసీలు ఉన్నాయి. 155ఓల్టుల నుంచి 265ఓల్టుల మధ్య అసాధారణ విద్యుత్ సరఫరా అవుతున్న ప్రాంతాలకు అనువుగా పనిచేసే ఐదు మోడల్ ఎసిలు ఉన్నాయి అన్ని రకాల టెక్నాలజీలతో రూపొందించిన ఇన్వర్టర్ ఏసీలు అందుబాటులో ఉన్నాయి. వీటి ధరలు రూ.25,200 నుంచి రూ.1,52,250మధ్య వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.



రిటైల్ ఫార్మసీలకోసం టార్నియా ఈగిల్‌ఐ యాప్

హైదరాబాద్, ఫిబ్రవరి 14: ఫార్మసీలకు డేటా ఎనిలిటిక్స్ శక్తిసామర్థ్యాలను విస్తరించే లక్ష్యంతో టార్నియా ఈగల్‌ఐ టెక్నాలజీ కొత్తగా ఈగిల్ ఐ యాప్‌ను ప్రారంభించింది. మొట్టమొదటి క్లౌడ్ ఆధారిత డిజిటల్‌ఫార్మసీ అయిన తమస్మార్ట్‌మైల్‌ద్వారా ఎంతోమంది చినచిన్న సాంప్రదాయఫార్మసీలు సైతం డిజిటల్ అవుతున్నాయని కంపెనీ వెల్లడించింది. కొత్త తార్నియా ఈగిల్‌ఐ స్మార్ట్‌ఫోన్‌యాప్ ద్వారా స్వతంత్ర ఫార్మసీ యజమానులు ఇపుడు రియల్‌టైమ్‌లో వారి దుకాణాన్ని పర్యవేక్షించుకునే శక్తి ఉంటుంది. నిరంతరం డేటాను సేకరించడం, వారి షాప్‌నకు కట్టింగ్ ఎడ్స్ వ్యాపార విశ్లేషణలు సైతం అందిస్తుంది. సాఫ్ట్‌వేర్ పరంగా కూడా యజమానులకు విలువైన సమయం, సొమ్ము ఆదాచేసుకునేందుకు ఉపకరిస్తుందని టార్నియా సహ వ్యవస్థాపకులు సిఇఒ సురేష్ సత్యమూర్తి అన్నారు. టార్నియా కస్టమర్ సాధిత దృష్టి సాధారణ ఇంకా విప్లవాత్మక రిటైల్ టెక్నాలజీ నియంత్రణ భద్రత, డేటా ఇంటిలిజెన్స్ హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, ఈరోడ్ నగరాల్లో మొదటిదశలో అమలులోకి తెస్తున్నట్లు సహ వ్యవస్థాపకులు వెల్లడించారు.

నెస్లే ఇండియా ఫలితాలు జోష్

ముంబై, ఫిబ్రవరి 15: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు ప్రకటించడంతో ఎఫ్‌ఎంసిజి దిగ్గజం నెస్లేఇండియా కౌంటర్‌కు డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో ఈ షేరు దాదాపు 4శాతం పెరిగి రూ.7,530 వద్ద ట్రేడవుతోంది. మొదట ఒకదశలో రూ.7,645 వరకూ ఎగసింది. మూడవ త్రైమాసికం అక్టోబరు-డిసెంబరులో నెస్లే ఇండియా నికరలాభం 59శాతం దూసుకెళ్లి రూ.312కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం సైతం 10శాతం పెరిగి రూ.2.590కోట్లను తాకింది.

నీరవ్ మోడీ మహా కేడీ!

ముంబై, ఫిబ్రవరి 15: పంజాబ్‌నేషనల్ బ్యాంకులో భారీ కుంభకోణానికి పాల్పడి, విదేశీలకు పారిపోయిన నీరవ్ మోదీ కేసులో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముంబైలో ఆయన నివాసముంటున్న రిజిస్టర్ ఫ్లాట్‌కి నీరవ్‌మోదీ గత కొంతకాలంగా రాలేదని తెలిసింది. ముంబైలోని పెడరూట్ క్రాస్‌విన్నర్ హౌజ్‌లోని నాలుగో నంబర్ ఫ్లాట్‌లో ఆయన తన కుటుంబసభ్యులతో కలిసి నివాసముండేవారు. కానీ గతరెండునెలలుగా ఆయన అక్కడికి రాలేదని తెలిసింది. అంతేకాగ పిఎన్‌బిలో ఇంత భారీ మొత్తంలో స్కాం చేసినప్పటికీ, నీరవ్‌మోదీ ఇంట్లో మాత్రం ఎలాంటి తనిఖీలు జరగలేదు. ఇప్పటివరకు ఆయన ఫ్లాట్‌కు పోలీసులు కానీ, బ్యాంకు అధికారులు కానీ, సిబిఐ అధికారులు ఎవరూ రాలేదని నీరవ్ మోదీ సర్వెంట్ చెప్పాడు. ప్రస్తుతం మోదీ ఆఫీసులు, దుకాణాలు, వర్క్‌షాపుల్లోనే అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఢిల్లీ, సూరత్, ఢిల్లీలలో 13 ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆఫీసుల్లో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు ఇప్పటివరకు నిరవ్‌మోడీ ఇంట్లో తనిఖీలు చేయకపోవడం చర్చనీయాంశమైంది. అంతే కాకుం డా బ్యాంకులకు వేలకోట్లు ఎగనామం పెట్టి విదేశాలకు పారిపోయిన విజయ్‌మాల్యా లాగానే, ప్రస్తుతం నీరవ్‌మోదీ కూడా వ్యవహరించారు. పిఎన్‌బి ఎఫ్‌ఐఆర్ ఫైల్ చేయకముందే నీరవ్‌మోదీ విదేశాలకు చెక్ వేశారు. కానీ పిఎన్‌బికి రూ.280 కోట్ల చీటింగ్ కేసులో కొన్ని రోజుల కిందటే ఆయన్ని సిబిఐ అదుపులోకి తీసుకుని వదిలిపెట్టింది. అనంతరం పిఎన్‌బి ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. నీరవ్‌మోదీ విదేశాలకు పోవడంపై అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మాల్యాకంటే అధికంగా నీరవ్‌మోదీ ఈ కుంభకోణానికి పాల్పడ్డారు. దాదాపు రూ.11వేల కోట్ల మోసపూరిత లావాదేవీలు చేపట్టినట్లు పిఎన్‌బి తేల్చింది. ఈ నగదును విదేశీలకు పంపినట్లు కూడా తెలుస్తోంది. ఈ కేసుపై సిబిఐ, ఈడీ రెండూ దర్యాప్తును ముమ్మరం చేశాయి. పిఎన్‌బి మాత్రమే కాకుండా, మొత్తం 30 బ్యాంకులు ఈ కుంభకోణ భారీన పడినట్లు తెలుస్తోంది. మరోవైపు నీరవ్ మోదీ జ్యుయెల్లరీస్‌కు బ్రాండు అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా, ఆయన కంపెనీకి నోటీసులు పంపింది. తనకు ప్రకటన డబ్బులు చెల్లించలేదని ఆ నోటీసుల్లో పేర్కొంది.



పిఎన్‌బి ఉదంతం- జ్యుయెలరీ స్టాక్స్ పతనం!

ముంబై, ఫిబ్రవరి 15: ప్రభుత్వ రంగ దిగ్గజం పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి) ముంబై బ్రాంచీలో సుమారురూ.11,400కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిగిన నేపథ్యంలో జ్యుయెలరీ స్టాక్స్‌లో తాజాగా ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగారు. దీంతో ప్రస్తుతం పిసి జ్యుయెలర్స్ షేరు ఎన్‌ఎస్‌ఇలో దాదాపు 9 శాతం పతనమై రూ.344 దిగువన ట్రేడవుతోంది. మొదట ఒకదశలో రూ.302వరకూ దిగజారడం గమనార్హం. గీతాంజలి జెమ్స్ కౌంటర్లోనూ భారీ అమ్మకాలు తలెత్తాయి. ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో ఈ షేరు 13శాతంపైగా పడిపోయి రూ.51దిగువన ట్రేడవుతోంది. మొదట రూ.47.50వద్ద 52వారాల కనిష్టాన్ని తాకింది. ఈ బాటలో తంగమాయిల్ జ్యుయెలరీ 3శాతం తిరోగమించి రూ.549దిగువకు చేరగా, టిబిజెడ్, రాజేష్ ఎక్స్‌పోర్ట్స్, రినైసన్స్ జ్యుయెలరీ ఒక శాతం చొప్పున బలహీనపడ్డాయి. ఇక ఫ్రాడ జరిగిన బ్యాంకు కౌంటర్ పిఎన్‌బి సైతం అమ్మకాల సెగతో 7.6శాతం పతనమైంది. ప్రస్తుతం రూ.135దిగువన ట్రేడవుతోంది. ముంబై బ్రాంచీలో కొద్దిమంది ఎంపిక చేసిన కస్టమర్లకు లబ్ధి చకూరుస్తూ 177కోట్ల డాలర్లకు పైగా రూ.11,400 కోట్లు అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్న విషయాన్ని వెల్లడించడంతో పిఎన్‌బి కౌంటర్ బుధవారం సైతం పతనమైంది. దీంతో ఎన్‌ఎస్‌ఇలో ఈషేరు 10శాతంపైగా తిరోగమించి రూ.146 వద్ద ముగిసింది. ఇప్పటికే పిఎన్‌బిలో జరిగిన కుంభకోణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తో పాటు సిబిఐ పలు వ్యక్తులపై కేసులు నమోదుచేశాయి. మరోవైపు పిఎన్‌బి అక్రమాల నేపథ్యంలో పలు బ్యాంకులు, ఇతర లిస్టెడ్ జ్యుయెలరీ కంపెనీల లావాదేవీలపై మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి కన్నేసినట్లు వార్తలు వెలువడ్డాయి. లిస్టెడ్ కంపెనీలు లావాదేవీల వివరాలను వెల్లడించడంలో గోప్యత పాటించడం వంటి అంశాలపై సెబి దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. రిజర్వ్ బ్యాంకు సైతం అక్రమ లావాదేవీల అంశంపై దర్యాప్తు చేపట్టినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.



వజ్రాల వ్యాపారంలో దిట్ట నీరవ్ మోడీ

బ్యాంకులను బురిడీ కొట్టించడంలోనూ ఘనుడే



వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.11 వేల కోట్లకు బురిడీ కొట్టించిన నీరవ్ మోడీని అరెస్టు చేయడం సాధ్యమేనా? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఆయనకు బెల్జియం పౌరసత్వం ఉన్నందున సులువుగా ఆయన భారత్ నుంచే విదేశాలకు పరారైనట్లు సమాచారం. మొదటగా రూ.280కోట్ల మనీలాండరింగ్ కేసు వెలువడటంతో బిలియనీర్ మోడీ మొత్తం వ్యవహారంపై పంజాబ్ నేషనల్ బ్యాంకు లావాదేవీలపై నిఘా పెంచింది. 2011 నుంచి జరుగుతున్నప్పటికీ బ్యాంకు అంతర్గత ఆడిట్, చట్టపరమైన ఆడిట్‌లో సైతం ఈ లోపాలు వెల్లడికాకపోవడం వెనుక బ్యాంకు సిబ్బంది హస్తం ఉన్నందునే పది మందిని సస్పెండ్ చేసినట్లు బ్యాంకు ఎండి సిఇఒ వెల్లడించారు. 46 ఏళ్ల నీరవ్ మోడీకి ఘనమైన చరిత్ర ఉంది. వ్యాపారంలో అందెవేసిన చేయిగా చెపుతున్నారు. గుజరాత్‌కు చెందిన వజ్రాలవ్యాపారులకు పుట్టిన మోడీ తాత కేశవ్‌లాల్ మోడీ భారత్ నుంచి వెళ్లి సింగపూర్‌లో స్థిరనివాసం ఏర్పాటుచేసుకున్న వ్యక్తిగా చెపుతున్నారు. మోడీతరంలో మొదటివ్యక్తిగా కేశవ్‌లాల్‌ను చెపుతారు. తదనంతరం ఫార్ట్యూన్ ఇండియా కథనం ప్రకారం నీరవ్ తండ్రికూడా బెల్జియంకు నివాసం మార్చుకుని ముడి వజ్రాల వ్యాపారంలో నిమగ్నమయ్యాడు. మొత్తం 18 ఏళ్లపాటు బెల్జియంలో గడిపిన నీరవ్ మోడీ భారత్‌కు సమయానుకూలంగా వచ్చిపోతున్నారు. బెల్జియంలోని ఆంట్‌వెప్ ఇంటర్నేషనల్ స్కూలుకు వెళ్లే నీరవ్ తర్వాత పెన్సిల్వేనియాలోని వార్టన్ స్కూల్ అండర్ యూనివర్సిటీలో చదివి అక్కడినుంచి జపాన్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్‌లో ఉన్నతచదువును మధ్యలోనే ఆపేసి తండ్రి వ్యాపారంలో చేరారు. గీతాంజలి జెమ్స్ ఛైర్మన్‌గా ఉన్న మెహుల్ చోక్సి వ్యాపారంలో తన 19వ ఏటనే చేరారు. ప్రస్తుతం చోక్సిపై కూడా పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పాత్ర ఉన్నట్లు సిబిఐ ఆరోపిస్తోంది. మేనమామ బిజినెస్‌లో చేరి వజ్రాల వ్యాపారం బిజినెస్ మెళకువలు తెలుసుకున్నారు. ఈ వ్యాపారంపై మెళకువలు అలవరుచుకునేందుకు పదేళ్లు గడిపారు. 1999లో ఆయన మొట్టమొదటి మేజర్ వెంచర్‌ను ఫైర్‌స్టోన్ బ్రాండ్‌ను ప్రారంభించారు. తదనంతరం ఆ సంస్థను ఫైర్ స్టార్‌గా మార్చేసారు. 2004లో బ్రాండ్ రాబడులు రూ.400 కోట్లకు పెరిగాయి. దీనితో ఆభరణాల ఉత్పత్తి, పంపిణీరంగంలోకి అడుగుపెట్టారు. 2005లో అమెరికా జ్యూచెలరీ ఉత్పత్తి కంపెనీ ఫ్రెడరిక్ గోల్డ్‌మన్స్ టోకువర్తక విభాగాన్ని కొనుగోలుచేసారు. అనంతరం శాండ్‌బర్గ్ అండ్ సికోర్స్కి సంస్థనుసైతం కొనుగోలు చేసారు. అమెరికా సాయుధ సంస్థలకు ప్రధాన పంపిణీదారుగా ఈ సంస్త కొనసాగుతుండగా.. 2007లో కొనుగోలుచేసారు. అమెరికాలోని రక్షణరంగ విభాగాలన్నింటిలోనూ ఈ సంస్థకు షాపులున్నట్లు పలు ఆంగ్ల పత్రికలు చెపుతున్నాయి. రష్యా గ్రూప్ మైనింగ్ కంపెనీ ఆల్రోసాతో కూడా ఒప్పందం చేసుకున్నారు. వజ్రాల గనుల తవ్వకంలో ఈ కంపెనీ దిగ్గజంగా నిలుస్తోంది. 2009లో ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పరిమాణం కలిగిన వజ్రాలను ఉత్పత్తిచేసింది. 2010లో నీరవ్ మోడీ బ్రాండ్‌ను ప్రారంభించారు. మొట్టమొదటి సిరాగా ప్రపంచ స్థాయిలో కవర్ కేటలాగ్స్‌లోకి వచ్చారు. క్రిస్టీ సైత్‌బై అనే న్యూయార్క్ కేంద్రంగా ఉన్న బ్రిటిష్ బహుళజాతి సంస్థ మోడీకి అంతర్జాతీయ ఆభరణాల బ్రోకర్‌గా అంగీకరించింది. రియాల్టీ, ఆకృతి నిర్మాణ విభాగాల్లో ఈ బ్రిటిష్ ఎంఎన్‌సికి మంచి పేరుంది. 2013లో నీరవ్ మోడీ ఫోర్బ్స్ మ్యాగజైన్ రూపొందించిన భారత్ బిలియనీర్ల జాబితాలో చోటు సంపాదించారు. అప్పటినుంచి ప్రతి ఏటా ఫోర్బ్స్ జాబితాలో వస్తూనే ఉన్నారు. 2014లో న్యూఢిల్లీలోని రక్షణరంగ కాలనీలో మొట్టమొదటి స్టోర్‌ను ప్రారంభించారు. తదనంతరం దక్షిణ ముంబయిలోని కాలాఘోడాలో 215లో ఆరు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో స్టోర్‌ను ప్రారంభించారు. అదే యేడాది న్యూయార్క్‌లోని మాడిసన్ అవెన్యులో మొదటి సోకటర్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కూడా పాల్గొన్నట్లు ఫార్చ్యూనర్ ఇండియా ప్రకటించింది. మాజీ మిస్‌వరల్డ్ బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్, సూపర్ మోడల్ లిసా హైడన్, ఇంగ్లీషునటి నిర్మాత నమోని వాట్స్ వంటివారు మోడీ బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించారు. బ్రిటిష్ అకడెమీ అవార్డు విజేత నటికేట్ విన్‌స్లెట్‌కూడా మోడీకి పనిచేసారు. క్వాటికో ఫేమ్ ప్రియాంకా చోప్రాకూడా 2017లో ప్రచారకర్తగా వ్యవహరించింది. దక్షిణముంబైలోని దిగువ పారెల్ కమర్షియల్ విభాగంలో కమలా మిల్స్ ప్రాంతంలో నెలకొన్నది. అధికారుల కథనం ప్రకారం నీరవ్ మోడీ ప్రస్తుతం విదేశాల్లో ఉన్నారు. జనవరి ఒకటిన ఆయన దేశం విడిచి పరారైనట్లు తేలింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి సిబిఐకి ఫిర్యాదు రాకముందే నీరవ్‌మోడీ విదేశాలకు చెక్కేసినట్లు సిబిఐ, ఇడి అధికారులు చెపుతున్నారు.

నీరవ్ మోడీ కుటుంబం

విదేశాలకు పరార్

పిఎన్‌బి కుంభకోణం కేసు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: పంజాబ్‌నేషనల్‌బ్యాంకును రూ.11వేల కోట్లకు ముంచేసిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ గత నెల 29వ తేదీనే విదేశాలకు పరారైనట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. గత నెల 29వ తేదీ బ్యాంకులో వెలుగుచూసిన 280 కోట్ల ఎల్‌ఒయు ఆధారంగా మరింతగా లోతైన దర్యాప్తు జరిపితే 11వేల 359 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిగాయని తేలిన సంగతి తెలిసిందే. మోడీ ఆయన సోదరుడు నిషాల్ ప్రస్తుతం బెల్జియం పౌరుడిగా ఉన్నారు. జనవరి ఒకటవ తేదీనే ఆయన ఆ దేశానికి వెళ్లిపోయారు. నీరవ్ మోడీ భార్య అమీ మోడీ అమెరికా పౌరసత్వం ఉంది. ఇక బిజినెస్ పార్టనర్ మోహుల్ చోక్సి గీతాంజలి జ్యూయలరీ చైన్‌లో భాగస్వామిగా ఉన్నారు. ఆయనసైతం జనవరి 6వ తేదీ విదేశాలకు పరారైనట్లు తేలింది. ప్రస్తుతం వీరందరికోసం సిబిఐ లుక్‌ఔట్ సర్క్యులర్లు జారీచేసింది. వీరందరిపైనా ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదైనట్లు సిబిఐ వెల్లడించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు అన్ని రాకపోకల మార్గాల్లో సైతం వీరి రాకపోకలు తెలియజేయాలని అన్ని ఎయిర్‌పోర్టులకు లేఖలు రాసాయి. మోడీ ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో ఉన్నట్లు సమాచారం. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల జరిపిన పర్యటనల్లో భారతీయ సిఇఒ లందరితో కలిసి ఆయన కూడా స్విస్‌కు వెళ్లారు. ప్రపంచ ఆర్థిక సదస్సు జెనీవాలో జరిగిన తరుణంలో మోడీకూడా ప్రధాని వెంట స్విట్జర్లాండ్‌కు వెళ్లారని సిబిఐ వివరాలు సేకరించింది. మోడీ భారతీయ పౌరుడైనప్పటికీ ఆయన భార్య, సోదరుడుమాత్రం విదేశీ పౌరసత్వం ఉన్నవారు కావడంతో సులువుగా విదేశాలకు చెక్కేసారు. గతంలో బ్యాంకులను మోసగించి విదేశాలకు చెక్కేసిన కేసుల్లో నీరవ్ తరహాలోనే విజయ్ మల్యా, లలిత్ మోడీ, భండారి, తల్వార్‌లుసైతం ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు చెపుతున్నాయి. మాల్యాపరంగా అయితే బ్యాంకులకు తొమ్మిది వేల కోట్లను ఉద్దేశపూర్వకంగా ఎగవేసారన్న అభియోగాలున్నాయి. అలాగే ఐపిఎల్ ఛైర్మన్‌గా వ్యవహరించిన లలిత్ మోడీ కూడా బిసిసిఐ క్రికెట్ బోర్డు నుంచి రూ.125 కోట్ల మేర అవినీతికి పాల్పడినట్లు సమాచారం. మొత్తం 17 కేసుల వరకూ లలిత్ మోడీపై దాఖలయ్యాయి. ఫశ్రీమా చట్టం, ఐపిఎల్, బిసిసిఐ పరిధిలో మనీలాండరింగ్ నిరోధక చట్టం పరిధిలోనూ కేసులున్నాయి. 2010లోనే మోడీ భారత్ నుంచి విదేశాలకు చెక్కేసారు. ఇక కార్పొరేట్ కన్సల్టెంట్ తల్వార్ ఐదు ప్రాసిక్యూషన్ ఫిర్యాదులు ఎదుర్కొంటున్నారు. చాయన ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కార్పొరేట్, వ్యక్తిగత బ్యాంకు ఖాతాలు నిర్వహిస్తున్నందుకుగాను కోట్లాది రూపాయలు లంచం పొందుతున్నారన్న సమాచారం ఉంది. సుమారు వెయ్యి కోట్ల రూపాయల ఆదాయ వనరులున్నట్లు అంచనా. తల్వార్ భారత్ నుంచి పరారై ప్రస్తుతం యుఎఇలో ఉన్నారు. ఇక ఆయుధ డీలర్ సంజయ్ భండారి కూడా ఢిల్లీ పోలీస్ కేసులు ఎదుర్కొంటున్నారు. అధికార రహస్యాల చట్టం, ఆదాయపు పన్నుశాఖ అధికారులు సైతం ఈయనపై కేసులు నమోదు చేసారు. ఆయన భారత్‌నుంచి వెళ్లగానే రక్షణరంగ కొనుగోళ్ల మండలి దస్త్రాలు లీక్ అయ్యాయన్న ఆరోపణలున్నాయి. నల్లధన చట్టం పరిధిలో భండారీపై కేసులు నమోదు చేసింది.

రక్షణ వ్యయంలో భారత్ టాప్



రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్

లండన్, ఫిబ్రవరి 15: భారత్ రక్షణరంగ బడ్జెట్ ప్రపంచంలోని టాప్ ఐదుదేశాల్లో కొటిగా ఉంది. మొట్టమొదటిసారిగా బ్రిటన్‌ను అధిగమించిందని లండన్ కేంద్రంగా ఉన్న మేధావుల వేదిక స్పష్టం చేసింది. రెండుదేశాలమధ్య ఇప్పటికీ రక్షణరంగ సమన్వయంకొనసాగుతోందని అన్నారు. భారత్ బ్రిటన్‌ను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక ఐదో టాప్ బడ్జెట్ వ్యయం చేస్తున్న దేశంగా నిలిచింది. అమెరికా డాలర్లలో చూస్తే 52.5 బిలియన్ డాలర్లుగా నిలిచింది. 2016లో 51.1 బిలియన్ డాలర్లుగా నిలిచింది. అంతర్జాతీయ వ్యూహాత్మక అధ్యయనసంస్థ (ఐఐఎస్ఎస్) విడుదలచేసిన మిలిటరీ బేలన్స్ 2018 నివేదికను విడుదలచేసింది. ఈ నివేదిక ప్రకారంచూస్తే బ్రిటన్ రక్షణరంగ బడ్జెట్ 52.5 బిలియన్ డాలర్లుగా ఉంది. అదే 2017లో 50.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది. బ్రిటన్‌కంటే మరింతగా అంతర్జాతీయ స్థాయిలో రక్షణవనరులను పెంపొందించుకుంటున్నట్లు తెలుస్తోందని ఐఐఎస్ఎస్ సీనియర్ పరిశోధకులు రాహుల్‌రాయ్ చౌదరి వెల్లడించారు. తన మిలిటరీ ఆయుధ సామగ్రిని మరింతగా ఆధునీకరించుకుంటున్నదని ఐఐఎస్ఎస్ వెల్లడించింది.ప్రపంచంలో అమెరికా తర్వాత చైనా రక్షణరంగ బడ్జెట్‌ను అత్యధికంగా కేటాయింపులు చేసింది. అమెరికా పరంగా అయితే భారత రక్షణరంగ బడ్జెట్‌కు మూడురెట్లు ఎక్కువ ఉంటుంది. చైనా వాస్తవ రక్షణరంగ వ్యయం 25 శాతం పెరిగింది. భారత్ రక్షణరంగ వ్యయం కేవలం 2.4శాతం మాత్రమే పెరిగింది. డోక్లామ్ ప్రతిష్టంభన తర్వాత భారత్ మిలిటరీ సమన్వయం పెరిగిందని వేదిక అంచనావేసింది. 2000వ సంవత్సరంనుంచి చైనా నిర్మించిన జలాంతర్గాములు, విధ్వంసక సామగ్రి,ఫ్రిగేట్స్, కోర్వెట్స్ వంటివి ఎక్కువ ఉత్పత్తిచేసింది. ప్రపంచంలో జపాన్, దక్షిణ కొరియా,భారత్‌లకంటే ఎక్కువ ఉత్పత్తి చేసింది. ఈప్రాంతంలో అమెరికాను సైతం సవాల్‌చేసేవిధంగా చైనా తన రక్షణరంగ సంపత్తిని పెంచుకుంటున్నది. చైనాసైన్యం ఆరు లక్షలమేర వరకూ క్రియాశీలకంగా ఉంది. అలాగే 1200 వ్యూహాత్మక విమానాలు కూడా ఉన్నాయి. భారత్‌కు సంబంధించి 785 మాత్రమే ఉన్నాయి. ఇక భారతకంటే అధికంగా 55 యుద్ధవిమానాలు, విధ్వంసక యంత్రాలు, ఫ్రిగేట్స్ వంటివి ఉన్నట్లు అంచనా. భారత ప్రభుత్వ మేకిన్ ఇండియా విధానంతో రక్షణరంగ పారిశ్రామిక బేస్‌ను పెంచుకుంటున్నదని, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను సైతం సడలించి మరింతగా స్వరాలు పెంచిందని అన్నారు. ఐక్యరాజ్యసమితి శాంతిరక్షఖ దళాల్లో భారత్ కూడా ఉన్నందున రక్షణరంగ వ్యయం పెంచుతోందని అన్నారు. మొత్తంగాచూస్తే భారత సైన్యానికి అరకొర రవాణా వ్యవస్థలే ఉన్నాయి. అలాగే ఆయుధసామగ్రి, విడిభాగాలపరంగా కూడా కొరత ఉంది. భారత్‌కు రక్షణరంగ సహకారం కొనసాగుతున్నది. అమెరికా యంత్ర సామగ్రి విన్యాసాలు, సంయుక్త కవాతులతోపాటు వాటి విక్రయాల్లోకూడా భారత్‌కు సహకారంఅందిస్తున్నది. మొత్తంగాచూస్తే చైనా, రష్యాదేశాలు ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద రక్షణరంగ బడ్జెట్ ఉన్న దేశాలుగా నిలిచాయి. 61.2 బిలియన్‌డ ఆలర్లు వెచ్చిస్తున్నాయి. అమెరికా మిలిటరీ ఆధిపత్యాన్ని ఈ దేశాలు సవాల్‌చేస్తున్నాయి. అమెరికా సాలీనా 602.8 బిలియన్ డాలర్ల రక్షణరంగ బడ్జెట్ కేటాయిస్తున్నది. పశ్చిమాసియా దేశాలు మిత్రదేశాలు కూడా అమెరికాపైనే ఆధారపడుతున్నాయి. సౌదీ అరేబియా పరంగాచూస్తే రక్షణరంగంలో 76.7 బిలియన్ డాలర్లు ఖర్చుచేస్తోంది. అమెరికా, చైనా, సౌదీ అరేబియా, రష్యా, భారత్‌లు వరుసగా రక్షణరంగ కేటాయింపుల్లో పోటీడుతున్నట్లు ఐఐఎస్ఎస్ వెల్లడించింది.

నిధుల లీకేజీ కాంగ్రెస్ పుణ్యమే

అరుణాచల్‌లో ప్రధాని నరేంద్ర మోడీ



ఈటానగర్ (అరుణాచల్‌ప్రదేశ్), ఫిబ్రవరి 15: కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేదలకు నిర్దేశించిన నిధులు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పక్కదారి పట్టాయని ప్రధాని నరేంద్ర మోడీ ధ్వజమెత్తారు. అరుణాచల్‌ద్రేశ్‌లో ఒకరోజు పర్యటనకు వచ్చిన మోడీ త్రిపుర ఎన్నికల ప్రచారాన్ని కూడా నిర్వహించారు. దేశంలో నిధులకు కొదవలేదని, అయితే లీకేజిలతోనే ప్రమాదమని అంతకుముందు మన దేశంలో ఇదే ప్రమాదం ఉండేదని మోడీ వెల్లడించారు. హిందీ మాట్లాడే జనాభా అధికంగా ఉన్న ఈ రాష్ట్రంలో అభివృద్ధిపట్ల రాజీపడేది లేదన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో అరుణాచల్‌ప్రదేశ్‌లోనే ఎక్కువ హిందీ భాష మాట్లాడుతున్నారని మోడీ పేర్కొన్నారు. గత ఏడాది జనవరిలోనే బిజెపి ప్రభుత్వం అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ముఖ్యమంత్రి పెమాఖండూ 33మంది ఎమ్మెల్యేలతో ప్రభుత్వం ఏర్పాటుచేసారు. అరుణాచల్ ప్రదేశ్‌లో ఒకరోజు గడిపితేచాలు దేశంలో ఎక్కడా వినపడిన విధంగ ఆజైహింద్ అన్న శబ్దం వినిపిస్తుందని మోడీ ప్రశంసించారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏర్పాటుచేసిన కన్వెన్షన్ సెంటర్ అరుణాచల్ ప్రదేశ్ ప్రజల స్ఫూర్తికి నిదర్శనంగా ఉంటుందని అన్నారు. ఈ కేంద్రంలోనే ప్రభుత్వ మావేశాలు, సాంస్కృతిక కార్యకలాపాలు, ప్రైవేటు కంపెనీల సదస్సులు కూడా జరుపుకునే వెసులుబాటు ఉందని, తాను వ్యక్తిగతంగా ఈ ప్రాంత అధికారులు, ముఖ్యులకు అరుణాచల్‌ప్రదేశ్‌కు వెళ్లి అక్కడి కేంద్రంలో సమావేశాలు నిర్వహించాలని చెపుతానని అన్నారు.ఇలాంటి సమావేశాలు ఇప్పటివరకూ ఢిల్లీలో మాత్రమే జరిగాయని ఆయన అన్నారు. మనం అన్ని రాష్ట్రాలకు వెళ్లాల్సి ఉందని, అందువల్లనే తాను షిల్లాంగ్ కు వచ్చినట్లు తెలిపారు. ఈశాన్య మండలి సమావేశంతోపాటు మరిన్ని కీలక సమావేశాలు వ్యవసాయరంగానికి సంబంధించి సిక్కింలో నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్యరంగంలో కేవలం ఈశాన్యరాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా ఎంతో చేయాల్సి ఉందని అన్నారు. మానవ వనరులు, మౌలికవనరులతోపాటు టెక్నాలజీరంగాన్నికూడా ఈ దిశగా అభివృద్ధిచేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలోభాగంగా మోడీ త్రిపురకుసైతం వెళ్లి అక్కడ రెండు ఎన్నికల ర్యాలీల్లో పాల్గొంటారు. త్రిపురలోని వామపక్ష ప్రభుత్వంనుంచి బిజెపి చేజిక్కించుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది.

దక్షిణాఫ్రికా కొత్త అధ్యక్షుడిగా సిరిల్ రామ్‌ఫోసా



సిరిల్ రామ ఫోసా

కేప్‌టౌన్, ఫిబ్రవరి 15: దక్షిణాఫ్రికా కొత్త అధ్యక్షుడిగా జాకబ్‌జుమా స్థానంలో పాలకులు సిరిల్ రామ ఫోసాను ఎన్నుకున్నారు. కాకబ్‌జుమా కుంభకోణాల్లో ఇరుకున్న నేపథ్యంలో ఆయనపై ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ రాజీనామాచేయాలన్న వత్తిడి పెరిగింది. ఆయన సొంత పార్టీనుంచే ఆయనపై ఒత్తిడిపెరిగినా ఆయన రాజీనామా చివరి నిమిషంవరకూ కొనసాగించి తర్వాత రాజీనామా చేసారు. అయితే పార్లమెంటులో అత్యధికశాతం రమాపోసాను ఎంపికచేసుకోవడంతో ఏకగ్రీవంగా అధ్యక్షపదవికి నామినేట్ అయ్యారు. కేప్‌టౌన్‌లో జరిగిన పార్లమెంటేరియన్‌ల ప్రత్యేకసమావేశంలోనే ఎంపికజరిగినట్లు చీఫ్ జస్టిస్ మోగోయంగ్ మోగోయంగ్ వెల్లడించారు. ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్ పాలకులనుంచి రమాపోసా నియామకంపై హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. బుధవారం చివరి నిమిషంలో జుమా రాజీనామాకుఅంగీకరించారు. ఆఫ్రికాన్ నేషనల్ కాంగ్రెస్ అధ్వర్యంలో జాకబ్‌జుమా పాలనలోనే అవినీతి కుంభకోణాలు ఎక్కువ చోటుచేసుకున్నాయని ఆర్థిక మాధ్యం, ప్రజల్లో ఆదరణను సైతం కోల్పోయినట్లు ఎఎన్‌సి అంగీకరించింది. మొదటి రాజీనామాకు తిరస్కరించిన జాకబ్‌జుమా పార్లమెంటులో హక్కుల ఉల్లంఘన ప్రతిపాదన కింద తొలగిస్తామని బెదిరించడంతో చివరకు రాజీనామా చేసారు. స్థానికంగా టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో జుమా మాట్లాడుతూ తనపట్ల ఎఎన్‌సి అనాలోచితంగాను, అనుచితంగాను వ్యవహరించిందని అన్నారు. 1959నుంచి తాను పార్టీలోనే కొనసాగుతున్నానని శ్వేతజాతీయుల దురహంకారంపై దశాబ్దాలతరబడి తాను పోరాడినట్లు గుర్తుచేసారు.

రమాపోసాతో జాకబ్‌జుమా ఎప్పటినుంచే పాలనాపరంగా పోరు ఎదుర్కొంటున్నారు. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌పై కూడా జుమాకు పట్టుతప్పింది. ఆయనమాజీ భార్య ఎన్‌ఖోసజానా డ్లామిని జుమా స్వల్ప ఓట్ల తేడాతో రమాపోసాతో ఓడిపోయింది. దీనితో రమాపోసా పార్టీకి కొత్త నేతగా ఎన్నికయ్యారు. ఇకపై అప్పటినుంచి జాకబ్‌జుమాకు కష్టాలు ఎదురయ్యాయి. ఆయన రాజీనామా వరకూ కూడా ఆయన పార్టీపరంగాను, ప్రభుత్వపరంగా కూడా అవినీతికేసులతో ఎదురీదారనే చెప్పాలి.

అంతా ప్రధాని మోడీకి తెలిసే జరిగింది

ఛోటా మోడీ కుంభకోణంపై కాంగ్రెస్



సూర్జేవాలా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: పంజాబనేషనల్‌బ్యాంకులో రూ.11,500 కోట్ల అవినీతికుంభకోణంలో కీలక పాత్రధారి అయిన నిరవ్‌మోడీ విదేశాలకు పరారయ్యేందుకు సహకరించిన వారిని బైటపెట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌చేసింది. అంతేకాకుండా ఈ కుంభకోణం జరక్కుండా నిరోధించడంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని కాంగ్రెస్ అధికార ప్రతినిది రణదీప్ సూర్జేవాలా వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోడీకి, ఆయన ప్రభుత్వానికి కొన్ని ప్రశ్నలు సంధించిన కాంగ్రెస్ ప్రధాని కార్యాలయాన్నే ప్రధానంగా నిందించింది. 2016 జులై నెలలోనే ప్రధాని కార్యాలయానికి ఫిర్యాదు అందించినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీపరంగా తాము ఈ సొమ్ము మొత్తం రికవరీని డిమాండ్‌చేస్తున్నట్లు వెల్లడించారు. మరోఛోటామోడీని ఎందుకు రక్షించాల్సి వచ్చిందని, ఆయన దేశం విడిచిపోయేంతవరకూ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని రణదీప్ సూర్జేవాలా ప్రశ్నించారు. ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి ఇద్దరూ ఈ కుంభకోణంపై మౌనంగా ఉండకూడదని, మొత్తం ఈ కుంభకోనం రూ.30 వేల కోట్లుగా ఉన్నట్లు ఆయన అనుమానం వ్యక్తం చేసారు. అంతేకాకుండాప్రభుత్వం సంతకం చేయని ప్రెస్‌నోట్లను విడుదలచేయకూడదని అన్నారు. పంజాబ్‌నేషనల్ బ్యాంకు కుంభకోణంపై ప్రభుత్వమే సమగ్ర వివరణ ఇవ్వాలని అన్నారు. మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థపైనే ఎన్‌డిఎ ప్రభుత్వం దృష్టిపెట్టిందని, రానిబాకీల వ్యవస్థపై ఉక్కుపాదం మోపుతున్నట్లుప్రటకించిన ప్రభుత్వం ఈ కుంభకోణంపై పెదవి విప్పాలని సూర్జేవాలా కోరారు. ప్రధాని మోడీకి ఈకుంభకోణం మొత్తం ముందే తెలుసని హరిప్రసాద్ అనే కార్యకర్త 2016 జులై 26వ తేదీనే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారని, పిఎంఒ కార్యాలయనుంచి తిరుగురసీదు కూడా వచ్చిందని అన్నారు. మొత్తం 42 వరకూ ఎఫ్ఐఆర్‌లు పెండింగ్‌లోఉన్నాయని, ఇదంతాప్రధానికి తెలిసే జరిగిందని, వీటన్నింటికంటే భిన్నంగా నిరవ్‌మోడీ దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థికవేదిక సదస్సుకు ప్రధాని మోడీ ప్రతినిధిబృందంతో కలిసి వెళ్లారని అన్నారు.లూటీచేయండి తప్పించుకోండి అన్నట్లుగా మోడీ ప్రభుత్వ నినాదంగా ఉందని లలిత్‌మోడీ కేసు ఇందుకు ఉదాహరణ అని ఇపుడు ఛోటామోడీ వచ్చాడని, ఇప్పటికే విజయ్‌మాల్యా పరారై విదేశాల్లో దాక్కుంటున్నట్లు వెల్లడించారు. తాజాగా మరో మోడీకుంభకోణం బ్యాంకింగ్ వ్యవస్థను అతలాకుతలంచేసిందని అన్నారు. లలిత్ మోడీ, విజయ్‌మాల్యా, ఎబిజికి చెందిన రిషి అగర్వాల్ వంటివారు తప్పించుకున్నారని, తాజాగా నిరవ్‌మోడీ కూడా దేశంనుంచి తప్పించుకుని పరారయ్యారని సూర్జేవాలా విమర్శించారు. ఈకుంభకోణం 30 బ్యాంకుల్లో జరిగిందని పంజాబ్‌నేషనల్ బ్యాంకు, అలహాబాద్‌బ్యాంకు, యాక్సిస్‌బ్యాంకు, ఎస్బిఐ, యూనియన్‌బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకు, కార్పొరేసన్ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు, విజయాబ్యాంకు,కెనరా బ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు, ఐడిబిఐబ్యాంకు, ఎగ్జిమ్‌బ్యాంకుల్లో ఈ భారీ కుంభకోణం జరిగిందని సూర్జేవాలా స్పష్టంచేశారు.

నదీ జలాలపై అఫిడవిట్లు దాఖలుచేయండి

ఆరు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: గోదావరి నదీ జలాల వివాద పరిష్కార ట్రిబ్యునల్ 1980లో ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉంటామని ఆరు రాష్ట్రాలు అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతర్‌రాష్ట్ర నదీజలాల వివాదచట్టం 1956 ప్రకారం నదీజలాలకేటాయింపులపై తాము కట్టుబడి ఉంటామని స్పష్టంచేయాలని సుప్రీం కోర్టు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్నాటక, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాలను ఆదేశించింది. ఈ అవార్డుకు లోబడే పోలవరం ప్రాజెక్టు అంటే ఇందిరాసాగర్ డ్యామ్ కూడా కొనసాగుతుందని పోలవరం ప్రాజెక్టుగా చెపుతున్న ఈ ప్రాజెక్టు కూడా కొనసాగుతుందని హామీ ఇవ్వాలని కోరింది. ఆరు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు నాలుగు వారాల గడువునిచ్చి అఫిడవిట్‌లు దాఖలుచేయాలని జస్టిస్ మదన్‌బి లోకూర్, జస్టిస్ దీపక్ గుప్తాలు ఆదేశించారు. అలాగే కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖ కార్యదర్శి కూడా అఫిడవిట్‌దాఖలుచేయాలని జస్టిస్ బచావత్ గోదావరి నదీజలాల ట్రిబ్యునల్ అవార్డుకు కట్టుబడి ఉన్నాయన్న అంశాన్ని కేంద్ర కార్యదర్శిసైతం స్పష్టం చేయాల్సిని అవసరం ఉందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ఈ ట్రిబ్యునల్ అవార్డుకు అనుగుణంగా ఉందా అన్న అంశం స్పష్టంచేయాలని ఒడిశా ప్రభుత్వం కోరింది. ఈ ప్రాజెక్టులో ఎలాంటి మార్పులు చోటుచేసుకున్నా తమ రాష్ట్రంలోని మల్కాన్‌గిరి జిల్లాలోని గ్రామాలు ముంపునకు గురవుతాయని స్పష్టంచేసింది. తదుపరి విచారణను వచ్చే ఏప్రిల్ 17వ తేదీకి వాయిదావేసింది. అయితే ఆరురాష్ట్రాలముఖ్యమంత్రులు సహేతుకంగా ఈ అంశాన్ని పరిష్కరించుకునేందుకు సంసిద్ధత వ్యక్తంచేస్తే సుప్రీం కోర్టు దావా ఈ పరిధిలోనికి రాదని స్పష్టంచేసింది.

పెరిగిన వాణిజ్య లోటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: భారత వాణిజ్య లోటు జనవరి నెలకు సంబంధించి 16.30 బిలియన్‌డాలర్లకు పెరిగింది. అంతకుముందు నెలలో 14.88 బిలియన్ డాలర్లుగా ఉన్న లోటు ఎగుమతులు క్షీణతను స్పష్టంచేస్తోంది. ప్రభుత్వం గురువారం గణాంకాలు విడుదలచేసింది. వాణిజ్య ఎగుమతులు జనవరినెలలో 9.07శాతంపెరిగి 24.38 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇక దిగుమతులపరంగా చూస్తే జనవరినెలలో 40.68 బిలియన్ డాలర్లు విలువైనవి జరిగాయి. ఒక్కసారిగా గత ఏడాదితోపోలిస్తే 26.10శాతంపెరిగినట్లు వాణిజ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది.



ఆరోగ్య కేంద్రాల్లో ప్రసూతి సేవలు నామమాత్రం!

మహిళా శిశుసంక్షేమానికి తెలుగు రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ఈసారి ప్రత్యేక శ్రద్ధ చూపించడం మెచ్చదగింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేద గర్భిణులకు ఆర్థికంగా వైద్యపరంగా ఆదుకోడానికి ప్రయత్నించడం మంచి పరిణామం. అయితే వాస్తవంగా ప్రసూతి సేవలు క్షేత్రస్థాయిలో ఏవిధంగా అందుతున్నాయో పరిశీలించడం, లోపాలు సరిదిద్దగలిగే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం అవసరం. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 45 శాతం లోపు గర్భిణులకే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందుతున్నాయని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే గత ఏడాది వెల్లడించింది. నవజాత శిశుజననాలలో ప్రతి వెయ్యి జననాలకు తెలంగాణలో 28 శిశుమరణాలు, ఆంధ్రలో 35 శిశుమరణాలు వరకు మరణాల సంఖ్య తగ్గిందని సర్వే వెల్లడించింది. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వసతుల కొరత వెంటాడుతోంది. ప్రసవించిన బాలింతలను ఒక్కరోజైనా వసతి సమకూర్చలేని స్థితిలో ఆరోగ్య కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఈ కారణం గానే మతాశిశుమరణాల సంఖ్యకు అంతులేకుండాపోతోంది. సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో 80 శాతంపైగా వైద్యనిపుణుల కొరత పీడిస్తోంది. వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా వసతి సదుపాయాలు మెరుగుపర్చితేనే కాని ప్రసూతి సేవలు సక్రమంగా అందవు. యుపిఎ ప్రభుత్వ హయాంలో జననీ సురక్షా యోజన (జైఎస్వై) పేరున నగదు బదిలీ పథకాన్ని అమలులోకి తెచ్చినా లక్ష్యాల మేరకు కొనసాగలేదు. ఈ పథకం ప్రవేశపెట్టిన తరువాత ఆస్పత్రుల్లో కాన్పుల సంఖ్య 40.8 శాతం నుంచి 78.7 శాతానికి పెరిగింది. కానీ ప్రసవం తరువాత వైద్యపర్యవేక్షణ లోపించడంతో చెప్పుకోదగ్గ ప్రయోజనం కనిపించలేదు. మనదేశంలో ఏటా నెలలు నిండక ముందే 35లక్షల మంది శిశువులు జన్మిస్తున్నా వారిలో నెలరోజులు కాకుండానే మృతి చెందుతున్న శిశువుల సంఖ్య మూడు లక్షల వరకు ఉంటోంది. అందు వల్ల నవజాత శిశువులు జన్మించిన తరువాత వారిని రక్షించుకోవడం ఒక ఎత్తు అయితే బాలింతలను కాపాడుకోవడం మరో ఎత్తు అవుతోంది. ప్రతి కాన్పు స్త్రీకి ప్రాణగండంగా ఉంటోంది. ప్రసవ సమయంలో రక్త స్రావం విపరీతంగా జరగడం, దీనికి తోడు పౌష్టికాహార లోపం, ఇతర అనారోగ్య సమస్యలు తోడు కావడంతో దేశంలో ఏటా 45 వేలమంది తల్లులు కనుమూస్తున్నారు. ఇలా జరగకుండా నివారించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో మాతాశివు సంరక్షణకు దీక్షా కంకణం కట్టుకుని చిత్తశుద్ధిగా కార్యాచరణ నెరవేర్చాలి. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ కాలుష్యం వల్ల లక్షలాది మంది శిశువులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఏటా 17 లక్షల మంది పసిపిల్లలు చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ప్రతి నాలుగు శిశుమరణాల్లో ఒకటి వాతావరణ కాలుష్యంవల్లే సంభవిస్తోంది. ఏటా 2.70 లక్షల మంది పుట్టిన నెలలోపే మరణిస్తున్నారు. 3,61,000 మంది డయేరియాతో చనిపోతుండగా 5,70,000 మంది

> ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వసతుల కొరత వెంటాడుతోంది. ప్రసవించిన బాలింతలను ఒక్కరోజైనా వసతి సమకూర్చ లేని స్థితిలో ఆరోగ్య కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఈ కారణం గానే మతాశిశుమరణాల సంఖ్యకు అంతులేకుండాపోతోంది. సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో 80 శాతంపైగా వైద్యనిపుణుల కొరత పీడిస్తోంది. వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా వసతి సదుపాయాలు మెరుగుపర్చితేనే కాని ప్రసూతి సేవలు సక్రమంగా అందవు. యుపిఎ ప్రభుత్వ హయాంలో జననీ సురక్షా యోజన (జైఎస్వై) పేరున నగదు బదిలీ పథకాన్ని అమలులోకి తెచ్చినా అలక్ష్యాల మేరకు కొనసాగలేదు.



న్యూమోనియా వంటి శ్వాససంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు.

26వారాల ప్రసూతి సెలవులు మహిళా ఉద్యోగులు 26 వారాల పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు పొందేలా కేంద్రప్రభుత్వం చట్టాన్ని ఇటీవలనే సవరించింది. మొదటి ఇద్దరు బిడ్డలను ప్రసవించినప్పుడు 26 వారాల సెలవు మంజూరవుతుంది. మూడో బిడ్డ ప్రసవించినప్పుడు 12 వారాలు మాత్రమే సెలవు మంజూరు అవుతుంది. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా శిశుమరణాల రేటు తగ్గిందని జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే వెల్లడించింది. 2005-06లో ప్రతి వెయ్యి మందికి శిశువులకు 57మంది చనిపోయేవారు. 2015-16 నాటికి ఆ రేటు 41కి పడిపోయింది. త్రిపుర, పశ్చిమబెంగాల్, జార్ఖండ్, అరుణాచల్‌ప్రదేశ్, రాజస్థాన్, ఒడిశాల్లో శిశుమరణాల రేటు 20 శాతానికి పైగా తగ్గింది. ఆస్పత్రుల్లో ప్రసవాల రేటు 38.7 శాతంనుంచి 78.9శాతానికి పెరిగింది. ఇక అనవసరంగా సిజేరియన్ శస్త్రచికిత్సలు చేస్తున్నారు. దీనివల్ల ఆయా కుటుంబాలు వ్యయ ప్రయాసాలకు గురికావలసి వస్తోంది. 2005- 06లో 8.5 శాతంగా ఉన్న జాతీయసగటు సిజేరియన్ శస్త్ర చికిత్సలు 2015-16 నాటికి 17.2 శాతానికి పెరిగాయి. ప్రయివేట్ రంగంలో 2005-06లో 27.7 శాతంగా ఉండగా, 2015-16 నాటికి 40 శాతానికి చేరాయి. బాలింతల మరణాలు, శిశుమరణాలు ఇటీవల కాలంలో తగ్గుముఖం పడుతున్న సంగతి వాస్తవమే. అయినా అవి ఇంకా ఆందోళనకరస్థాయిలోనే ఉన్నాయి. మన దేశంలో లక్షకు 167 మంది బాలింతలు మరణిస్తున్నారు. శిశుమరణాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రతి వేయి మంది పిల్లలకూ 39మంది కళ్లు తెరవకముందే కనుమూస్తున్నారు. జపాన్, స్వీడన్, లాంటి దేశాల్లో వెయ్యికి రెండు మరణాలు కూడా లేవు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో బిడ్డలను కని, క్రమం తప్పకుండా టీకాలు వేయించే తల్లుల ఖాతాలకు రూ. 6000 బదిలీ చేస్తామని ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. మొత్తం ప్రసవాల్లో నాలుగోవంతు ప్రభుత్వాసుపత్రుల్లో జరిగినా ఈ మేరకు ఏడాదికి రూ.5వేల కోటకుపైగా వ్యయమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ లెక్కన జాతీయ ఆరోగ్య పథకాలకు కేటాయించిన రూ. 27,153 కోట్లలో సింహభాగం బాలింతలకే వెళ్తుంది. మిగిలిన మొత్తంతో వైద్యసదుపాయాలు కల్పించడం సాధ్యంకావడం లేదు. ప్రయివేట్ ఆస్పత్రుల్లో ప్రసవానికయ్యే వ్యయం కనీసం రూ. 15000 నుంచి రూ. 20వేల వరకు ఉంటోంది.

భారతదేశంలో పురిటి సౌకర్యాలు పరిశుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. సెప్సిన్ లేదా మెనింజిటిస్ వల్ల నవజాతశిశువులు 4,21,000 మరణించారని స్పష్టమయింది. 2013లో ఇది 16 శాతం కనిపించింది. ఏటా నవజాత శిశువులు 56,524 మంది చనిపోతున్నారని అంచనా. మొదటిశ్రేణి మందులకు లొంగని ప్రభావమే అని పరిశోధకులు పేర్కొన్నారు. దేశంలో నవజాత శిశువులు పుట్టిన 72 గంటల్లోనే బ్యాక్టీరియా సూక్ష్మక్రిముల ప్రభావానికి గురై మరణిస్తున్నారు. మందులకు లొంగని ఈ క్రిముల వల్లనే ఈ వైపరీత్యం జరుగుతోందని అధ్యయనంలో వెల్లడయింది. ఇటువంటి పసిబిడ్డల మరణాలలో దాదాపు 26 శాతం 'సెప్సిస్' మందుకు లొంగని సూక్ష్మక్రిముల వల్లనే జరిగినట్టు అధ్యయనంలో తేలింది. న్యూమోనియా, సెప్పిస్ వంటి వ్యాధులు నవజాత శిశువులకు రావడం సహజం. వీటిని మొదట్లోనే గుర్తించినా సరైన వైద్య, చికిత్స జాగ్రత్తలు తీసుకున్నా వీటివల్లనే చనిపోతున్నారు. దీనికి కారణం ఈ వ్యాధులకు వాడే మందులు పనిచేయకపోవడమే. భారతదేశ జనాభాలో మందులకు లొంగని బాక్టీరియా ఉందనడానికి ఇదో నిదర్శనంగా అధ్యయన బృందం నాయకుడు డాక్టర్ వినోద్‌పాల్ వివరించారు.

నవజాతశిశువులు 88,636 మందిని 2011జూలై నుంచి మూడేళ్ల పాటు ఈ అధ్యయన బృందం పరిశీలించింది. ఢిల్లీలోని ఎయిమ్స్, సప్దర్‌జంగ్ ఆస్పత్రులు, మౌలానా అజాద్ మెడికల్ కాలేజీల నుంచి ఈ బిడ్డలను తీసుకుని ఇంటెన్సి కేర్‌యూనిట్‌లో భద్రంగా చేర్చి పరిశీలించారు. మొత్తం 88వేల మంది పసిబిడ్డలో 13350 మంది ని అధ్యయనం చేశారు. సూక్ష్మ బ్యాక్టీరియాలో 'క్లైబ్‌స్టెల్లా ఎసినెటో బాక్టర్' ఇకోవి అనే బాక్టీరియాక్రిములు సగానికి సగం అంటువ్యాధులతో కలుస్తాయని వెల్లడయింది. ఈ శిశువుల్లో 1934 బిడ్డలు మందులకు లొంగనివారయ్యారు. 496మంది చనిపోయారు. మందులకు లొంగని బ్యాక్టీరియా ప్రభావమే దీనికి కారణం. ఇదివరకు ఈ బ్యాకీరియా మందులకు లొంగేది. 181 కేసుల్లో బహుళ మందుల ప్రతిఘటన బ్యాక్టీరియా ఎసినెటో బాక్టెర్‌లో అత్యధికం ఉంది. 82శాతం వరకు ఈ ప్రతిఘటన కనిపించింది. క్లైబిసెయిల్లా బాక్టీరియా 54 శాతం, ఈ కోలి బాక్టీరియాలో 38 శాతం మందులకు లొంగని మొండితనం కనిపించాయి. నవజాత శిశువులు జన్మించిన 72 గంటల్లో ప్రాణాంతక అంటువ్యాధుల ప్రభావం ఈ అధ్యయనంలో తేలింది. -వార్త రీసెర్చ్ డెస్క్

నేరాల అదుపులో సాంకేతిక సహకారం

ఆదిభట్లలో సిసికెమెరాల ప్రారంభోత్సవంలో డిజిపి మహేందర్‌రెడ్డి



సిసికెమెరాలను ప్రారంభిస్తున్న డిజిపి మహేందర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: నేరరహిత సమాజమే లక్ష్యంగా నేనుసైతం కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డిజిపి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలం అదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో దాతల సహకారంతో సుమారు రూ.52లక్షలవ్యయంతో 9 గ్రామాల్లో సిసికెమెరాలను ఏర్పాటు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో సిసికెమేరాల పనితీరుపై తెరపై ప్రదర్శిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో డిజిపి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ..నేరాలను పూరిస్థాయిలో అదుపులోకి తెచ్చేందుకే ప్రభుత్వం నేను సైతం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. నేరాలను గుర్తించడంలో సిసికెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. నేరాలను అదుపు చేయడంలో ప్రతిపౌరుడి భాగస్వామ్యం అవసరమన్నారు. నేరరహిత సమాజం దిశగా రాష్ట్రప్రభుత్వం పోలీసువ్యవస్థకు సాంకేతికతను అనుసందానం చేస్తోందని అయన తెలిపారు. ఇంటింటికీ కులాయి ఎంత అవసరమో సిసికెమెరాలు కూడా అంతే అవసరమని అయన పేర్కొన్నారు.

నేటి సమాజానికి శాంతియుతమైన వాతావరణాన్ని అందించాలన్నదే పోలీస్‌శాఖ సంకల్పమని ఆయన తెలిపారు. ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో 150సిసి కెమేరాలు ఏర్పాటుచేయడం అభినందనీయమని అన్నారు.

సైబరాబాద్,రాచకొండ కమీషనరేట్ల పరిధిలో వచ్చే మూడేళ్లకాలంలో సుమారు 10లక్షల సిసికెమెరాలను ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తున్నట్లు అయన తెలిపారు. నేరాలను నియంత్రించే విషయంలో ఒక్కో సిసికెమెరా వందమంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని అయన తెలిపారు. నేరాలకు పాల్పడేందుకు నేరస్థులు భయపడేలా కఠినచర్యలు తీసుకుంటున్నట్లు అయన తెలిపారు. అనంతరం రాచకొండ సిపి మహేశ్‌భగవత్ మాట్లాడుతూ.. హైదరాబాద్ మహానగరాన్ని శాంతి భద్రతలకు కేరాఫ్‌గా నిలిపేదిశగా అడుగులువేస్తున్నట్లు అయన తెలిపారు. నగరంలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటవుతున్న నేపథ్యంలో ఇక్కడ శాంతిభద్రతల స్థాపన అవశ్యమని అయన అన్నారు. మహిళల సంరక్షణపై పోలీస్‌శాఖ ప్రత్యేకదృష్టిసారించిందని అయన తెలిపారు. అందులోభాగంగా షీటీమ్‌లను ఏర్పాటుచేసిందని అయన తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణపోలీస్ దేశానికే అదర్శంగా నిలుస్తోందని అయన ప్రశంసించారు. అనంతరం సిసికెమెరాల ఏర్పాటుకు సహకారం అందించిన దాతలను డిజిపి సత్కరించారు. ఈకార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సిపి షానవాజ్,టిసిఎస్ ప్రతినిధి కల్నల్ రఘునందన్, టాటాఅడ్వాన్స్‌డ సిస్టమ్స్ ప్రతినిధి మసూద్‌ఉస్సేన్, ఎల్బీనగర్ డిసిపి వెంకటేశ్వరావు, ఇబ్రహీంపట్నం ఏసిపి మల్లారెడ్డి, సిఐలు స్వామి, గోవిందరెడ్డి, కృష్ణం రాజు, కోటయ్య, శ్రీకాంత్, శ్రీఇందు, గురు నానక్ కళాశాలల చైర్మన్‌లు వెంకటరావు,కోహ్లీ పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతోనే బింగి హత్య

హత్యకు 8రోజుల ముందే మిషన్ కట్టర్, కవర్లు కొనుగోలు

పోలీసు విచారణలో బొటానికల్ గార్డెన్ హత్య కేసు నిందితుల వెల్లడి

మిగిలిన ఇద్దరు నిందితుల అరెస్టు



డిసిపి కార్యాలయంలో హత్య కేసులో పట్టుబడిన నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన డిసిపి విశ్వనాథ్

గచ్చిబౌలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బొటానికల్ గార్డెన్ నిండు గర్భిణి దారుణ హత్యలో మిగిలిన ఇద్దరు నిందితులను సైతం సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఈ హత్యలో నిందితులు మమత జా, అనీల్ జాను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. కాగా బీహార్ పోలీసుల అదుపులో ఉన్న మమత, అనీల్‌ల కుమారుడు అమర్‌కాంత్ జాను, హత్యకు మమతతో కలిసి ప్రణాళిక రచించిన వికాస్ కశ్యాప్‌లను సైతం సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. అమర్‌కాంత్‌ను బీహార్ కోర్టులో ప్రవేశపెట్టిన అనంతరం తమ అదుపులోకి తీసుకున్న పోలీసులు వికాస్‌ను నగరంలోనే అరెస్టు చేయడం విశేషం. గురువారం మాదాపూర్ డిసిపి కార్యాలయంలో డిసిపి విశ్వప్రసాద్ ఇద్దరు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బింగి అలియాస్ పింకిని పక్కా ప్రణాళికతోనే నలుగురు నిందితులు హత్య చేసినట్లు విచారణలో నిందితులు వెల్లడించినట్లు తెలిపారు. జనవరి 27వ తేదీన రాత్రి ఇంట్లో ఉన్న బింగిపై మొదట మమత దాడి చేయగా, అనంతరం వికాస్, అమర్‌కాంత్, అనీల్‌లతో కలిసి తీవ్రంగా కొట్టి, గొంతు నులిమి హత్య చేశారు. 28వ తేదీ రాత్రి వరకు మృతదేహాన్ని ఇంట్లోనే ఉంచిన నిందితులు అనంతరం రాత్రి 11గంటల ప్రాంతంలో బాత్‌రూంలో శరీరాన్ని ముక్కలుగా కోసి, గోనె సంచుల్లో కుక్కారు. బింగిని హత్య చేసే సమయంలో ఇంట్లోనే ఉన్న మృతురాలి కుమారుడు జతిన్‌ను మేడ మీదకు పంపించారు. గోనె సంచుల మూటలను 29వ తేదీన ఉదయం 3గంటల ప్రాంతంలో ద్విచక్రవాహనం(ఎపి10 ఎఎల్ 9947)పై మమత, అమర్‌కాంత్‌లు తీసు కువచ్చి బొటానికల్ గార్డెన్ వద్ద పడవేశారు.

హత్య అనంతరం ఫిబ్రవరి 3వ తేదీన అమర్‌కాంత్ సొంత రాష్ట్రం బీహార్‌కు పారిపోగా, వికాస్ మాత్రం తప్పించుకొని నగరంలోనే ఉన్నాడు. బుధవారం తన గప్‌చుప్ బండిని అమ్మేందుకు వచ్చిన వికాస్ గచ్చి బౌలి, ఎస్‌టిటి పోలీసులకు చిక్కాడు.

8రోజుల ముందే కట్టర్ కొనుగోలు

కాగా తమకు అడ్డుగా ఉన్న బింగిని హత్య చేయాలని మమత, వికాస్‌లు ముందే పథకం వేశారు. భర్త దినేష్‌తో విడిపోయిన తరువాత వికాస్‌కు దగ్గరైన బింగితో దాదాపు ఐదేళ్లు కాపురం చేసిన వికాస్ అనంతరం మమతతో అక్రమ సంబంధం కారణంగానే వదలించుకోవాలని చూశాడు. అప్పటికే హైదరాబాద్‌లో ఉన్న మమత కుమారుడు అమర్ కాంత్‌తో కలిసి బింగికి చెప్పకుండా నగరానికి వచ్చాడు. నగరానికి వికాస్‌ను వెతుకుతూ నగరానికి వచ్చిన బింగిని వదిలించుకోవాలని వికాస్ ప్రయత్నించినా సఫలం కాలేదు. ఆమె నగరానికి వచ్చిన వారం రోజులకే బీహార్ వెళ్లిపోదామని తీసుకువెళ్లి నాగపూర్ వద్ద వదిలేసి వచ్చాడు. కానీ రెండు రోజుల్లోనే బింగి తిరిగి వికాస్ వద్దకు రావడంతో అప్పటి నుంచే ఆమెను చంపాలని వికాస్, మమతలు ప్రణాళిక రచించారు. బింగిని హత్యకు 8 రోజుల ముందే మృతదేహాన్ని ముక్కలుగా కోసేందుకు మార్బుల్ మిషన్ కట్టర్‌ను, కవర్లను, బ్యాగులను కొనుగోలు చేశారు. అవయవాల బ్యాగులను ఎక్కవ పడవేయాలని 27వ తేదీన ఉదయం రెక్కీ నిర్వహించి బొటానికల్ గార్డెన్‌ను ఎంచుకున్నారు. ముక్కలుగా చేసిన అవయవాలను తరలించేందుకు ద్విచక్రవాహనం కోసం ఇద్దరి, ముగ్గరి వద్ద ప్రయత్నించినా ఫలించకపోగా చివరికి బర్దన్ వద్ద తీసుకున్నారు. కాగా నిందితులను అరెస్టు చేసిన పోలీసులు అమర్‌కాంత్ వద్ద నుంచి ద్విచక్రవాహనం, హెల్మెట్, బ్లూకలర్ టీ షర్ట్, డ్రైవింగ్ లైసెన్స్‌ను, వికాస్ వద్ద నుంచి సెల్‌ఫోను, బట్టలు, బింగి వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు.

20 వేల కోట్లతో బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలి

ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఉన్నతాధికారులతో చర్చలు జరిపిన ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో 20 వేల కోట్లతో బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని, దీనికి చట్టబద్ధత కల్పించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ఇతర ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని సమర్పించి వారితో ఆయన చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 20 వేల కోట్లతో బిసి సబ్‌ప్లాన్ ప్రకటించి, ఇందులో అన్ని ప్రభుత్వ పథకాలలో ముఖ్యంగా వ్యవసాయం సబ్సిడి, హార్టికల్చర్, స్వయం ఉపాధి, గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్, నీటిపారుదల, డబల్ బెడ్‌రూం తదితర పథకాలు బిసి జనాభా ప్రకారం 52 శాతం లబ్ధిదారులను ఎంపిక చేసి ఆదే నిష్పత్తిలో బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో బిసిల అభివృద్ధికి వివిధ పథకాలకు పదివేల కోట్ల రూపాయలను కేటాయించాలని, బిసి కార్పోరేషన్‌కు ప్రతి ఏడాది రెండు వేల కోట్లు, ఎంబిసి కార్పోరేషన్‌కు రెండు వేల కోట్లు కేటాయించాలని ఆయన కోరారు. ప్రపంచీకరణ నేపథ్యంలో కంప్యూటర్ యుగంలో పరిశ్రమలు, యంత్రాలు రావడంతో కులవృత్తులు దెబ్బతిన్నాయని, కుల వృత్తులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించవలసిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిసి కుల వృత్తుల 14 ఫెడరేషన్‌లకు ఒక్కొక్క ఫెడరేషన్‌కు కులాల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్ కేటాయించాలని, గీత కార్పోరేషన్‌కు 1000కోట్లు, మత్స్యకారుల కార్పోరేషన్‌కు 1000కోట్లు, వడ్డెర ఫెడరేషన్‌కు 250 కోట్లు, రజక ఫెడరేషన్‌కు 250 కోట్లు, న్యాయీ బ్రాహ్మణ ఫెడరేషన్‌కు 250 కోట్లు, విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్‌కు 400 కోట్లు, కుమ్మర ఫెడరేషన్‌కు 250 కోట్లు, వాల్మీకి ఫెడరేషన్‌కు 250 కోట్లు, దర్జి ఫెడరేషన్‌కు 250, సగర ఫెడరేషన్‌కు 250 కోట్లు, మేదర కార్పోరేషన్‌కు 250కోట్లు, పూసల ఫెడరేషన్‌ఉ 250 కోట్లు, బట్రాజు ఫెడరేషన్‌కు వంద కోట్లు కేటాయించాలని ఆయన కోరారు. బిసిలకు జనాభా ప్రకారం ఇతర సామాజిక వర్గాలకు మంజూరు చేసిన విధంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 4 బిసి రెసిడెన్షియల్ పాఠశాలలు, రాష్ట్రంలో 500 రెసిడెన్షియల్ పాఠశాలలు, వంద బిసి డిగ్రీ. వంద జూనియర్ రెసిడెన్షియల్ కళాశాలలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అలాగే ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ, ఫార్మసీ, పిజి తదితర కోర్సులు చదువుతున్న విద్యార్థుల మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలని, ప్రభుత్వం విధించిన షరుతులను ఎత్తివేయాలని, కళాశాలల హాస్టల్స్‌కు, రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, ఈ భవనాలకు 20 వేల కోట్లు కేటాయించాలని ఆర్.కృష్ణయ్య కోరారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గుజ్జ కృష్ణ, గుజ్జ రమేష్, బిఆర్ కృష్ణ, నర్సింహాగౌడ్, టిఆర్ చందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


మతోన్మాద శక్తులను ఎదుర్కోవడానికి జనసేవాదళ్ సిద్ధంగా ఉండాలి: సిపిఐ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి



జనసేవాదళ్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: దేశంలో భయబ్రాతులకు గురిచేస్తున్న మతోన్మాద శక్తులను ఎదుర్కోనడనాకి జనసేవాదళ్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి జనసేవాదళ్ శిక్షణ శిబిరాన్ని ఉస్మానియా యూనివర్సిటీలో గురు వారం చాడ జెండాను ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత చైతన్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికే కాకుండా శారీరక దృఢత్వానికి ఈ శిక్షణ యువతకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి టి నర్సింహ, శ్రీకాంత్, ఇన్‌స్ట్రక్టర్‌లు తోట విజయ్, శంకర్, మోహన్, ఏఐఎస్‌ఎఫ్ జాతీయ నాయకులు స్టాలిన్, రాష్ట్ర నాయకులు వేణు, శంకర్, శ్రీనివాస్, రహమాన్, ప్రేమ్, సుమంత్,క్రాంతి పాల్గొన్నారు.

17నసిఎం కెసిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా జలవిహార్‌లో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తలసాని



జలవిహార్‌లో ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చేస్తున్న ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రితలసాని కార్పోరేటర్లు.

బేగంపేట ఫిబ్రవరి 15,ప్రభాతవార్త ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నెక్లెస్‌రోడ్డులోని జలవిహార్‌లో భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి మరియూ సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. గురువారం ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం మెడికల్ క్యాంపు, వికలాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ, అంధులకు చేతి కర్రలు, మహిళలకు చీరెల పంపిణీతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. అంతే కాకుండా సాంస్కృతిక కళాకారులతో జలవిహార్‌లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏరాట్లు చేస్తున్నామని మంత్రి తలసాని వివరించారు. శనివారం ఉదయం గం9లకు సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళీ అమ్మవారి ఆలయంలో ఆయుష్ హోమం నిర్వహించనున్నట్లు ఈ హోమం కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత పాల్గొంటారని చెప్పారు. 10గంటలకు బన్సీలాల్‌పేట డివిజన్‌లోని చాచానెహ్రూనగర్‌లో 2.46కోట్ల ఖర్చుతో చేపట్టనున్న 265 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. 11గంటలకు జలవిహార్‌లో ముఖ్యమంత్రి జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఉపముఖ్యమంత్రి మహమూద్‌ఆలీ, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎక్సైజ్‌శాఖ మంత్రి పద్మారావుగౌడ్, మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్సీ స్వామైనంపల్లి హన్మంతరావుల సమక్షంలో కటింగ్ చేయనున్నట్లు మంత్రి తలసాని తెలిపారు. సరోజనీదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్‌గౌడ్ పర్యవేక్షణలో గాంధీ, ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సహకారంతో నిర్వహించే భారీ రక్తదాన శిబిరాన్ని, వికలాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ వేడుకలకు అనేక మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్పోరేటర్లు కూడా వారి వారి డివిజన్లలో ముఖ్య మంత్రి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చినట్లు తెలిపారు. మంత్రి వెంట కార్పోరేటర్లు అత్తెల్లి అరుణగౌడ్, ఉప్పల తరుణి, ఆకుల రూపా, నామన శేషకుమారి, డిఎం అండ్ హెచ్ ఓ పద్మజ, మహంకాళీ ఆలయ ఈఓ ఎస్.అన్నపూర్ణ, సరోజనీదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీందర్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నరేందర్ రావు,బాలిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు జాయింట్ 'ఫాక్ట్స్ ఫైండింగ్'పై తొలి సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో కల్పించిన హామీల అమలుపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న పరస్పర విరుద్ధ ప్రకటనల వల్ల ప్రజల్లో గందరగోళం ఏర్పడడంతో వాస్తవాలను ధృవీకరించడనానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చొరవతో ఏర్పాటైన జాయింట్ ఫాక్ట్స్ ఫైండింగ్ కమిటీ తొలిసారిగా నేడు దస్‌పల్లా హోటల్‌లో సమావేశం కానుంది. శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు ఈసమావేశం ప్రారంభం అవుతుంది. శనివారం కూడా ఈ సమావేశం కొనసాగనుందని పార్టీ తెలిపింది. ఈ సమావేశంలో ప్రముఖ రాజకీయ వేత్తలు, న్యాయకోవిదులు, ఆర్థిక శాస్త్రవేత్తలు, విద్యావేత్తలతో పాటు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్‌నారాయణ్, మాజీ ఎంపిలు ఉండవల్లి అరుణ్‌కుమార్, కొణతాల రమకృష్ణ, సిపిఎం ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి మధు, సిపిఐ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి రామకృష్ణ, శాసనమండలి మాజీ సభ్యులు గిడుగు రుద్రరాజు, పిసిసి కార్యదర్శి జంగా గౌతమ్, ప్రొఫెసర్ నాగేశ్వరరావు, ఏపి ప్రత్యేక సాధన మితి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావులు పాల్గొన్నారు. 16వ తేదిన ఉదయం హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్దనున్న రాజ్యాంగ నిర్మాత డా.అంబేడ్కర్ విగ్రహానికి పవన్ కళ్యాణ్ పూలమాల వేసి అంజలి ఘటించిన తరువాత జెఎస్‌పి సమావేశంలో పాల్గొనడానికి వెళ్లారు.

వరుసగా మోసాలు జరుగుతున్నా కళ్లు తెరవని బ్యాంకులు

చోద్యం చూస్తున్న బ్యాంకింగ్ విజిలెన్స్ విభాగం...అంతర్గత ఆడిటింగ్‌పై దృష్టి సారించని ఆర్‌బిఐ

ముంబాయి పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో 11,400 కోట్ల భారీ కుంభకోణం

ఏడేళ్లుగా మోసం జరుగుతున్నా గుర్తించని పిఎన్‌బి అధికారులు

నేరగాళ్ల అరెస్టుతో సరిపుచ్చుతూ బ్యాంకుల సిబ్బంది పాత్రపై విచారణ చేయని పోలీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: జాతీయ, ప్రైవేటు బ్యాంకులను కొందరు కేటుగాళ్లు ఒక ముఠాగా ఏర్పడి వరుసగా మోసం చేస్తున్న ఉదంతాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. ఒకటి కాదు, రెండు కాదు పదుల సంఖ్యలో బ్యాంకులు మోసగాళ్ల బారిన పడి వేల కోట్ల రూపాయలు మునుగుతున్న వైనం నిత్యకృత్యంగా మారింది. ఇప్పటి వరకు పదుల కోట్ల రూపాయల నుంచి వంద నుంచి 500 కోట్ల రూపాయల మోసాలే వెలుగు చూడగా తాజాగా ముంబాయిలో పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి)లో ఏకంగా 11,400 కోట్ల రూపాయల అతిపెద్ద స్కాం వెలుగు చూసింది. ప్రముఖ వజ్రాల వ్యాపారిగా పేరొందిన నీరవ్ మోది ఈ స్కాంలో సూత్రధారిగా తేలింది. ఈ కుంభకోణంలో పిఎన్‌బి అధికారుల పాత్ర వుండడం గమనార్హం. పిఎన్‌బిలో వెలుగు చూసిన ఈ బడాస్కాంకు ఏడేళ్ల క్రితమే బీజం పడినా ఇంత వరకు ఏ విభాగం కూడా పసిగట్టక పోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో బ్యాంకులను మోసం చేస్తున్న వ్యక్తులపై ఒవైపు సిబిఐ మరోవైపు ఆయా నగరాల క్రైం బ్రాంచ్ పోలీసులు ప్రతీ నెల పదికి పైగా కేసులు నమోదు చేస్తున్నా ఈ తరహా కుంభకోణాలు ఆగక పోవడం గమనార్హం. మరోవైపు బ్యాంకుల్లో జరిగే మోసాల నివారణకు ప్రత్యేకంగా విజిలెన్స్ విభాగం వున్నా, బ్యాంకుల లావాదేవీలపై పర్యవేక్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రత్యేకంగా ఓ విభాగాన్ని ఏర్పాటు చేసినా మోసగాళ్ల ఆగడాలు మాత్రం ఆగడం లేదు. ఇక ఈ గోల్‌మాల్ వ్యవహారాల్లో నేరగాళ్లను అరెస్టు చేస్తున్న పోలీసులు బ్యాంకుల సిబ్బంది పాత్రపై నాంకే వాస్తేగా విచారణ చేస్తుండడంతో పాటు బ్యాంకులు నష్ట పోయిన సొమ్మును వెనక్కి తేలేక పోతుండడం చెప్పుకోదగ్గ అంశం. సామాన్యులకు చిన్నపాటి రుణం ఇచ్చేందుకు సవాలక్ష కారణాలు చెబుతూ ఈ రుణాన్ని మంజూరు చేసే క్రమంలో అంతకు మించిన హామీలు తీసుకునే బ్యాంకులు ఇదే సమయంలో ఇచ్చిన రుణాన్ని వసూలు చేయడంలో నక్షత్రకుడిలా వ్యవహరించే బ్యాంకులు బడా కేడీల మాయాజాలం వల్ల వేలాది కోట్లాది రూపాయలు నిండా మునుగుతున్న వైనం ఇప్పుడు సంచలనంగా మారింది. దేశ వ్యాప్తంగా బ్యాంకులను మోసం చేస్తున్న మోసగాళ్లు అంతకంతకూ పెరుగుతున్నా దీనిపై అటు బ్యాంకింగ్ రంగం కానీ ఇటు పోలీసు విభాగాలు కానీ దృష్టి సారించక పోవడంతో కేటుగాళ్ల ఆడింది ఆట పాడింది పాటగా మారింది. దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల్లో బ్యాంకింగ్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. బ్యాంకులను మోసం చేయాలనుకునే వారు అనేక రకాల ఎత్తుగడలతో తప్పుడు పత్రాలతో రుణాలు పొంది ఆనక వాటిని ఎగ్గొడుతున్నారు. ఈ క్రమంలో బ్యాంకులకు చెందిన అధికారుల చేతివాటం కూడా వుండడం మరో విశేషం. హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో బ్యాంకులను మోసం చేస్తున్న ఘటనలు ఎక్కువగా వుంటున్నాయి. హైదరాబాద్‌లో సగటున ప్రతీనెల రెండు నుంచి మూడు ఫిర్యాదులు సిసిఎస్ పోలీసులకు అందుతున్నాయి. ప్రతీ కేసులో కోటి రూపాయల నుంచి ఐదారు కోట్ల రూపాయల వరకు గోల్‌మాల్ జరగడం గమనార్హం. ఇంకొన్ని సందర్భాలలో వంద కోట్ల రూపాయల వరకు కూడా మోసం జరిగిన ఉదంతాలున్నాయి. ఈ క్రమంలోనే గత ఆగస్టు నెలలో షేక్ బషీద్ అనే నేరగాడిని రెండు బ్యాంకులను మోసం చేసి నాలుగు కోట్ల రూపాయలను ముంచిన కేసులో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. బషీద్ ముఠాలో విమల్ గోయల్ అనే మరో నేరగాడు కీలకంగా వున్నాడు. ఈ ముఠా తప్పుడు పత్రాలు తయారు చేయడం, తగాదాల్లో వున్న ఆస్తులను తమవిగా చెప్పుకుని డాక్యుమెంట్లు సృష్టించడంలో దిట్ట. ఇలాంటి ముఠాలు ఒక్క హైదరాబాద్‌లోనే పదికి పైగానే వున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇలా తయారు చేసిన పత్రాలను జాతీయ, ప్రైవేటు బ్యాంకుల్లో తనఖా పెడుతూ కోట్ల రూపాయల వరకు రుణాలు పొందుతూ ఆనక వాటిని తీర్చకుండా ఎగ్గొడుతున్నారు. బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకుగానూ ఈ మోసగాళ్ల ముఠాలు కాగితాలపై వుండే కొన్ని గోల్‌మాల్ కంపెనీలను చూపుతున్నారు. నగల దుకాణాలు, బియ్యం వ్యాపారం, దుస్తుల వ్యాపారం, డ్రై ఫ్రూట్స్ ఎగుమతులు అంటూ రకరకాల కంపెనీలను కాగితాలపై చూపుతున్నారు. ఈ గోల్‌మాల్ కంపెనీలపై బ్యాంకుల అధికారులు ఎలాంటి విచారణ చేయకుండానే కోట్లాది రూపాయలు రుణాలుగా ఇస్తూ ఆనక ఆ రుణాలు వసూలు కాకపోవడంతో పోలీసులను ఆశ్రయిస్తున్నారు. బషీద్ ఉదంతాన్నే పరిశీలిస్తే ఇతను హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో గల బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రెండు కోట్ల రూపాయలను తన ముఠాతో కలిసి తప్పుడు పత్రాలు చూపి రుణంగా పొందాడు. ఇందుకుగానూ తన సహచరుడు విమల్ గోయల్‌తో కలిసి షేక్ బషీద్ బంజారాహిల్స్‌లోని ఒక ఆస్తిని బ్యాంకుకు తనఖా పెట్టాడు. ఈ బ్యాంకులో తన పేరిట వున్నట్లుగా చెప్పిన ఆస్తిని బషీద్ తనఖా పెట్టి క్రెడిట్ క్యాష్ లోన్ కింద రెండు కోట్ల రూపాయలు రుణం పొందాడు. ఇందుకుగానూ విమల్ గోయల్ సహకరించాడు. ఇందుకుగానూ జిఎం జ్వెల్లర్స్ పేరిట ఓ గోల్‌మాల్ సంస్థను బ్యాంకుకు చూపారు. 2013లో జరిగిన ఈ ఉదంతంపై ఏడాది తరువాత కానీ బ్యాంకు అధికారులకు నిజం తెలియలేదు. దీని తరువాత బ్యాంకు అధికారులు 2014లో సిసిఎస్‌కు ఫిర్యాదు చేయగా దీనిపై బషీద్, విమల్ గోయల్‌తో పాటు మరికొందరిపై సిసిఎస్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అరెస్టు చేశారు. అయితే వీరి వద్ద నయాపైసా కూడా లేక పోవడంతో బ్యాంకులు ఏమీ చేయలేక పోయాయి. కాగా బషీద్ బ్యాంక్ ఆఫ్ బరోడాను తన సహచరులతో కలిసి రెండు కోట్ల రూపాయలను ముంచడంతో పాటు అంతకు ముందు జూబ్లీహిల్స్‌లోని సిండికేట్ బ్యాంకును కోటి రూపాయలు, హెచ్ఎస్‌బిసి బ్యాంకును 70 లక్షల రూపాయలు, పంజాబ్ నేషనల్ బ్యాంకును 70 లక్షల రూపాయలు, ఇండస్ బ్యాంకును 35 లక్షల రూపాయలు ఇదే విధంగా తప్పుడు పత్రాలు, ఇతరుల ఆస్తులు తమవిగా చెప్పుకుంటూ నిలువునా ముంచాడు. ఇలా బషీద్ ముఠాపై హైదరాబాద్‌తో పాటు బెంగళూరులో బ్యాంకులను మోసం చేసినందుకు 20కి పైగా కేసులున్నాయి. ఒక్క బషీద్ ముఠాయే కాదు దక్షిణాది రాష్ట్రాల్లో పదికి పైగా ఈ తరహా ముఠాలు వున్నాయి. ఈ ముఠాలు చేసే పనంతా బ్యాంకులను మోసం చేసి పదుల కోట్ల రూపాయలను కొల్లగొట్టడం. ఈ క్రమంలో తమ కు సహకరించిన బ్యాంకుల అధికారులకు నజరానాలు అందించడం. హైదరాబాద్ వరకు వస్తే ఓ ప్రముఖ రియల్టర్, తెలుగు, కన్నడ సినిమాల నిర్మాత కూడా అయిన, రాజకీయ వేత్త తప్పుడు పత్రాలతో ఇండియన్ బ్యాంకు నుంచి 20 కోట్ల రూపాయలను రుణంగా పొంది ఎగ్గొట్టినందుకు ఏకంగా రెండేళ్ల పాటు చంచల్‌గూడ జైల్లో మగ్గాల్సి వచ్చింది.

ముంబాయి పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో 11,400 కోట్ల రూపాయల స్కాం

ఇదిలావుండగా దేశ ఆర్థిక రాజధాని ముంబాయిలో గల పంజాబ్ నేషనల్ బ్యాంకులో వెలుగు చూసిన 11,400 కోట్ల రూపాయల స్కాం దేశంలో ఇప్పటి వరకు వెలుగు చూడలేదని పోలీసు అధికారులే అంటున్నారు. వజ్రాల వ్యాపారిగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన నీరవ్ మోది ఈ బ్యాంకు నుంచి తప్పుడు పద్ధతులతో ఓవైపు రుణం పొందడంతో పాటు మరోవైపు అడ్డగోలు లావాదేవీల వల్ల 11,400 కోట్ల రూపాయలను కాజేయడం దేశ వ్యాప్తంగా అతిపెద్ద వార్తగా నిలిచింది. దేశంలో ని అనేక చోట్ల బ్యాంకులను అనేక మంది మోసగాళ్లు మోసం చేసినా నీరవ్ మోది తరహాలో 11,400 కోట్లను కాజేసిన ఘటన ఇదే తొలిసారిగా చెప్పాలి. ఈ గోల్‌మాల్ 2011 నుంచి జరుగుతున్నట్లు కేసును విచారిస్తున్న సిబిఐ వర్గాలు చెబుతున్నాయి. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు చెందిన నలుగురిని వేటు వేశారు. వీరిని అరెస్టు చేసే వీలుంది. వీరితో పాటు మరికొందరిని కూడా సిబిఐ అరెస్టు చేసే వీలుంది.

అంతర్గత ఆడిటింగ్‌పై దృష్టి సారించని ఆర్‌బిఐ

దేశ వ్యాప్తంగా ఓవైపు బ్యాంకులను మోసగాళ్లు వరుసగా ముంచుతూ వేల కోట్ల రూపాయలను కాజేస్తుంటే బ్యాంకుల్లో వున్న విజిలెన్స్ విభాగం మొద్దు నిద్రను వీడడం లేదనే విమర్శలు వున్నాయి. వాస్తవానికి ప్రతీ బ్యాంకులో అంతర్గత విజిలెన్స్ విభాగం ఒకటి వుంటుంది. ఈ విభాగం అధికారులు తమ బ్యాంకు నుంచి మంజూరవుతున్న రుణాలు సవ్యంగా వున్నాయా...? లేదా...? అనేది పరిశీలించాలి. రుణం కోసం వస్తున్న దరఖాస్తులు, ఇందుకు సంబంధించిన తనఖా పత్రాలు సవ్యంగా వున్నాయా...? లేదా..? అనేది కూడా చూడాల్సి వుంది. ఒకవేళ తప్పుడు పత్రాలతో ఎవరైనా రుణం కోసం ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి. కానీ బ్యాంకుల్లో వరుసగా జరుగుతున్న మోసాలను గమనిస్తే బ్యాంకింగ్ విజిలెన్స్ విభాగం ఎక్కడా పనిచేస్తున్నట్లు లేదని చెప్పాలి. మోసపోయిన తరువాత బ్యాంకుల అధికారులు పోలీసుల ముందు చెబుతున్న మాటలకు పోలీసులే నవ్వుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే అతిశయోక్తి కాదు. బ్యాంకింగ్ విజిలెన్స్ విభాగం వైఫల్యం ఇలా వుంటే ఆర్‌బిఐ అంతర్గత ఆడిటింగ్ కూడా ఈ విషయంలో విఫలమైందని నిపుణులు అంటున్నారు. ప్రతీనెల ఆర్‌బిఐ అధికారులు ఆ యా బ్యాంకులకు సంబంధించిన లావాదేవీలను పరిశీలించి, ఎక్కడైనా లోటుపాట్లు వుంటే వెంటనే చర్యలు తీసుకోవాల్సి వుంది.

అనుమానాస్పద లావాదేవీలపై ఓ కన్నేసి రహస్యంగా విచారించి బ్యాంకుల అధికారులపై చర్యలు తీసుకోవాలి. కానీ పంజాబ్ నేషనల్ బ్యాంకులో వెలుగు చూసిన అతిపెద్ద స్కాం తరువాత ఆర్‌బిఐ కూడా సరిగ్గా పనిచేయడం లేదనే అనుమానాలు మొదలయ్యాయి.

గోవుల రక్షణ కేవలం హిందువులదే కాదు, అందరు భారతీయుల బాధ్యత



గోశాలను పరిశీలించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ అహీర్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త..శంషాబాద్ విమానాశ్రయానికి సమీపంలో గగన్ ఫహాడ్‌లో గల దక్షిణ భారత దేశంలో అతిపెద్ద గోశాల సత్యం శివం సుంధరం గోనివాస్‌ను గురువారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి హన్సరాజ్ అహీర్ సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన గోశాలలోని తులాభారంలో బరువును సరితూగే బెల్లాన్ని విరాళంగా ఇచ్చాడు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గోవుల రక్షణ కేవలం హిందువులదే కాకుండా ఇది అందరు భారతీయుల భాధ్యత అని అన్నారు. తులాభారాన్ని, గణపతి కోటి మెదక్ మహా యజ్ఞాన్ని ప్రాంభించిన అనంతరం వేయి మంది సభికులనుద్దేశించి ప్రసంగిస్తూ గోవుల వధను ఆపాలని, ఎవరిని బెదిరించకుండా ఎలాంటి కవ్వింపులు, పోట్లాటలు లేకుండా సామరస్య పూర్వకంగా ఈ విషయాన్ని తెలియ జేయాలన్నారు. ఎన్నో గోశాలల ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రాజస్థాన ప్రభుత్వం 50లక్షల రూపాయలను వెచ్చించి ప్రతి జిల్లాలో ఓ గోశాలను ఏర్పాటు చేస్తుందని ఆయన ఈ సంధర్బంగా గుర్తు చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం కూడా ఎంతో ప్రోత్సహాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. మన దేశంలో 29 రాష్ట్రాల్లో 24 రాష్ట్రల్లో గోవదను, గోవులపైన ఎలాంటి హింసనైనా చేయటం చట్ట విరుద్దంగా ప్రకటించినా గోవుల వధ కొనసాగుతూ ఉన్నదని దీనిని ఖచ్చితంగా అమలు చేయలేక పోతున్నారని ఆయన వాపోయారు. ఈ గోశాలలో కసాయి వారి చెరలో నుంచి కాపాడిన 5300 గోవులకు ఆశ్రమం కల్పించి వాటి బాగోగులను చూస్తుంటారు. గోశాల చాలా పెద్దదైనప్పటికి పరిశుభ్రతకు మారుపేరుగా నిలిచింది. ఈ గోశాలలో నివసిస్తున్న గోవులు నిజంగానే ధన్యజీవులు అనే విధంగా నిర్వాహకులు వసతులు కల్పించడం జరిగింది. అందుకే ఈ గోశాలను వీక్షించడానికి గోమాతలను పూజించడానికి నిత్యం వందల మంది, ఇక్కడికి వస్తుంటారు. అందువల్ల ఈ గోశాలకు ఎంతో ఆదరణ పేరు వచ్చింది. ఈ కార్యక్రమంలో మాజి డిజిపి అనురాగ్ శర్మ, తెలంగాణ బిజేపి అధ్యక్షుడు డా. లక్ష్మణ్, ఎమ్మెల్యే రాజాషింగ్, రాష్ట్ర నాయకులు ప్రేమ్‌రాజ్, గుమ్మడి రాంచంద్రారెడ్డి, వై. శ్రీధర్, మల్లారెడ్డి, విజయ్‌కుమార్, కొమరయ్య పాల్గొన్నారు.

బాలికలకు బరువు మోత తగ్గేదెప్పుడు



హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: గ్రేటర్ మహా నగరంలో విద్యా పూర్తిగా వ్యాపారంగా మారింది. ఆయా పాఠశాలల ఫీజుల రూపంలో ఒక వైపు జేబులు నింపుకోగా, చిన్నారులకు అవసరం లేని వస్తు సామాగ్రి అట్టకట్టి అధిక బరువుతో అనారోగ్యం బారిన పడేస్తున్నారు. పదేళ్ల చిన్నారులు బహుళ అంతస్తులు ఎక్కుతూ నడుంనొప్ప బాధతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈసారైనా తమకు అధిక బరువు నుంచి విముక్తి కల్గించాలని విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు. దీంతో చిన్నారుల వీపులు మోత మోగనున్నాయి. నిబంధనలకు విరుద్దంగా బహుళ అంతస్తుల్లో బాలబడులు నిర్వహిస్తూ చిరుప్రాయాన్ని పుస్తకాల భారంతో చిదిమేసేందుకు రెడీ అవు తున్నాయి. అందులో పుస్తకాలు, స్కూల్స్ యూనిఫాం, ఇతరాత్ర సామాగ్రి విక్రయించేందుకు సన్నద్ద మవుతున్నాయి. వీటిన్నింటినీ ఎదుర్కొనేందుకు ఇటు తల్లిదండ్రులు, అటు చిన్నారులు సమాయత్తం అవుతున్నారు. నగరంలో ప్రైవేటు పాఠశాలలు 1500పైగా ఉంటాయి. అయితే లిఫ్టులున్న పాఠశాలలు 15శాతం ఉండవు. కానీ బహుళ అంతస్తుల పాఠశాలలు మాత్రం సుమారు 1200కు పైగా ఉంటాయి. అయితే నిబంధనలు ప్రకారం రెండు ఆపైన అంతస్తులు ఉన్న పాఠశాలల్లో ఐదోతరగతి వరకు ఉన్న విద్యార్థులను కింది అంతస్తులోనే ఉంచాలి. నగరంలోని పలు పాఠశాలలు కేవలం నర్సరీ, ఎల్‌కేజీ, యుకేజీ విద్యార్థులను మాత్రం కింది తరగతుల్లో ఉంచి, ఒకటో తరగతి నుంచి పైఅంతస్తులోనే తరగతులు కొనసాగిస్తున్నారు. దీంతో వయస్సుకు మించిన బరువు బ్యాగులతో పైఅంతస్తులను నిత్యం రెండు, మూడు సార్లు ఎక్కడం, దిగడంతో అనారోగ్యానికి గురైయే అవకాశం ఉంది. దీనికి తోడు ఆట స్థలాలు, విశాలమైన తరగతి గదులు ఉండటం లేదు. చాలా బడులకు సొంతభవనాలు లేవు. దీంతో పూర్తి స్థాయిలో రక్షణ లేకుండా పోయింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పాఠశాల భవనాలు అంగ్ల వర్ణమాలతోని టీ. ఈ, ఎల్, హెచ్, యూ అకారంలో ఉండాలి. ప్రతి విద్యార్థికి కనీసం 10నుంచి 15చదరపు అడుగుల నిర్మిత స్దలం ఉండాలి. ఎక్కువ నగరంలో అనుమతిలేని ప్రీప్రైమరీ పాఠశాలలే ఎక్కువగా ఉన్నాయి. సాధారంగా ఒక పాఠశాలను నిర్వహించాలంటే ప్రభుత్వ అనుమతి తప్పని సరి, ఆయా శాఖల నుంచి ధృవపత్రాలు పొందాల్సి ఉంటుంది. కానీ కొన్ని ప్రైవేటు పాఠశాలలు మాత్ర ఇష్టారాజ్యంగా కొన సాగుతున్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం ఐదేండ్లు దాటిన చిన్నారులే పాఠశాలల్లో అభ్య సించడానికి అరుహ్లు. అందుకు అనుబంధంగానే ఒకటో తరగతి నుంచి పాఠశాలలకు అను మతిస్తారు. కానీ నగరంలో మాత్రం ప్లేస్కూల్, ప్రైమరీ స్కూల్ తదితర తోక పేర్లతో బాల బడులను కొన సాగిస్తున్నారు. రెండున్నరేళ్లకే తల్లి దండ్రులు కూడా చిన్నారులను చేర్చడంతో యా జమాన్యాలు యథేచ్ఛగా తరగతులు నిర్వ హిస్తున్నారు. నగరంలో ఇలాంటి పాఠశాలలు 50 0కు పైగా ఉంటాయని అధికారులు పేర్కొంటు న్నారు. ఇలాంటి పాఠశాలల్లో చిన్నారులకు జరగ రానిది జరిగితే ఏమి చేయలేదని దుస్దితి, అధికారులకు అన్నీ తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోవడల లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరొపక్క అధికారులు పిల్లలను బడిలో చేర్పించే ముందు పలు అంశాలు పరిగణలోకి తీసుకోవాలని సూచి స్తున్నారు. పాఠశాలకు వేయి చదరపు అడుగుల ఆట స్థలం, చుట్టుపక్కల ఎటువంటి శబ్దంలేదని ఆర్ అండ్ బి నుంచి అనుమతి, ఇంజనీర్ నుంచి ధృవీకరణ పొందిన భవన ని ర్మాణ పత్రం, సొంత భవనామా, అద్దె భవనామో చూడాలి, వైద్య ఆరోగ్యశాఖ నుంచి పరిశుభ్రత వివరాలు, అగ్నిమాపక శాఖాదికారి నుంచి ఫైర్‌సేఫ్టీ పత్రం, కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులు నుంచి ఎన్‌వోసీ, విశాలమైన తరగతి గదులు ఉన్నట్లు, లిఫ్ట్ ఉంటే అగ్నిమాపక శాఖ నుంచి ప్రత్యేక అనుమతి పత్రాలను చూసి విద్యార్దులను చేర్పించాలని పేర్కొంటున్నారు.

రాజీనామాలు అంటే రాద్ధాంతం చేస్తారా? ఉప ఎన్నికలకు మేం సిద్ధం

ఆంధ్రుల ఆత్మగౌరవానికి...ఢిల్లీ అహంకారానికి పోరాటం

ఏప్రిల్ 6న రాజీనామాలు...7న ఎన్నికలు వచ్చినా సిద్ధమే

వైఎస్సార్సీ ఎంపి మిథున్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్తప్రత్యేక హోదా సాధన కోసం వైఎస్సార్సీ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తామంతా స్వాగతిస్తున్నామని వైఎస్సార్సీ ఎంపి మిథున్‌రెడ్డి అన్నారు. బుధవారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్సీ కాంగ్రెస్ పార్టీ ఎంపిల రాజీ నామాల నిర్ణయాన్ని ప్రజలు కూడా స్వాగతిస్తున్నామని, పార్టీ ఎంపిలకు మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. వివక్షతో కళ్లు మూసుకుపోతే టిడిపి వారికి ఏం ప్రయోజనాలు కనిపించవన్నారు. రాజీనామాలు చేస్తే ఎన్నికలు వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రత్యేక హోదా అనేది ఢిల్లీ అహంకారానికి, ఆంధ్రా ఆత్మగౌరవానికి జరుగుతున్న పోరు అన్నారు. రాజీనామాలు చేస్తామన్నారు ఏవి అంటూ నిన్నటి వరకు ప్రశ్నించిన టిడిపి ఇప్పుడు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదని ప్రచారం చేయడం హాస్పదనం అన్నారు. జూన్ 4, 2019 వరకు ఎంపిలుగా కొనసాగే అర్హత ఉందని, 14నెలల ముందే తాము రాజీనామాలు చేస్తున్నామన్నారు. స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామాలు చేసి ఆమోదింపజేకుంటామని మీడియాకు ఆ కాపీని అందజేస్తామన్నారు. ఉప ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలిచి ప్రత్యేక హోదా అవసరాన్ని దేశానికి తెలుపుతామన్నారు. వైఎస్సార్సీ పార్టీ నుంచి ఫిరాయించిన ముగ్గురు ఎంపిలు, 22 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సిఎం చంద్రబాబుకు మిథున్ సవాలు విసిరారు. ఎన్నికల ముందు ప్రత్యేక హోదాను టిడిపి మేనిఫెస్టోలో మొదటి పాయింట్ చేర్చుకుని, ఎవరి అంగీకారంతో ప్యాకేజీకి ఆమోదం తెలిపారో ప్రజలకు చంద్రబాబు సమాధానం చెపాల్లన్నారు. మరోసారి సిఎం చంద్రబాబు రెండు నాల్కాల సిద్ధాంతం తెరపైకి వచ్చిందన్నారు. సింగపూర్, జపాన్‌లో దిగిన ఫోటోలు తప్ప చంద్ర బాబు అమరావతిలో సాధించి ఏమీ లేదన్నారు. రాజధానిలో తాత్కాలిక భవనాల నిర్మాణానికి అడుగుకు పదివేల ఖర్చు చేయడం చూస్తుంటే అవినీతి ఏవిధంగా జరిగిందో తెలిసిపోతుందన్నారు. ప్రభుత్వ భూమిలో నాణ్యత లేని తాత్కాలిక కట్టడాలకు అడుగుకు రూ.10వేల ఖర్చును, కాగ్ కడిగేసిందన్నారు. గుజరాత్‌లో రెండు రూపాయలకు విండ్ పవర్ యూనిట్‌కు ఇస్తుంటే ఏపి రూ.4లు ఖర్చు చేస్తున్నారన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టి 15 రోజులు గడిచినా చంద్రబాబు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కేవలం కాంట్రాక్టులు, కమీషన్ల కోసమే చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీకి అంగీకారం తెలిపారన్నారు.

ప్రత్యేక హోదానా...ప్రత్యేక ప్యాకేజీనా అన్నది ప్రజల్లో తేల్చుకుందామన్నారు. తమల్ని విమర్శించే వారు 15నెలలుగా ఎంపిలుగా కొనసాగే అవకాశం ఉన్నట్లు ఎన్నికల కమిషనర్ పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ఓటుకు నోటు కేసుల్లో వాళ్ల ఎంఎల్‌ఏ రేవంత్‌రెడ్డి డబ్బులతో రెడ్ హ్యాండెడ్‌గా దొరికితే చంద్రబాబు ఎవరి కాళ్ల పట్టుకుని కేసు మాఫీ చేసుకున్నారన్నారు. ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు నాయుడు 22 సార్లు వచ్చిందని, స్టేలు తెచ్చుకుని నడుస్తున్న బాబు కేసులే లేవనడం హాస్యాస్పదం అన్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని, పట్టిసీమ, రాజధాని తదితర నిర్మాణాల్లో వేలాది కోట్ల అవినీతి జరిగిందని, ఈ విషయాన్ని కాగ్ నివేదిక ఇచ్చిందన్నారు. హోదా తాకట్టులో టిడిపి, బిజెపి ఇద్దరూ దోషులేనన్నారు. తెలంగాణ కోసం కెసిఆర్ గొంగళి పురుగును ముద్దుపెట్టుకున్నామని, ప్రత్యేక హోదా కోసం అందరితో కలుస్తామన్నారు.

మావోయిస్టు నేత ఆజాద్, జర్నలిస్టు హేమచంద్ర పాండే ఎన్‌కౌంటర్‌లో ప్రభుత్వాలకు ఝులక్

ఎనిమిదేళ్ల నాటి ఎన్‌కౌంటర్‌పై పునర్ విచారణకు స్పెషల్ కోర్టు ఆదేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: పూర్వపు ఆదిలాబాద్ జిల్లాలో ఎనిమిదేళ్ల క్రితం జరిగిన మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి చెరుకూరి రాజ్‌కుమార్ అలి యాస్ ఆజాద్, ఫ్రీ లాన్స్ జర్నలిస్టు హేమచంద్ర పాండేల ఎన్‌కౌంటర్‌పై పునర్ విచారణ జరగాలని ఆదిలాబాద్ జిల్లా స్పెషల్ కోర్టు గురువారం నాడు సంచలన ఆదేశాలు జారీ చేసింది, ఈ ఎన్‌కౌంటర్ బూటకం కాదని అంతకు ముందు స్థానిక కోర్టు ఇచ్చిన తీర్పును స్పెషల్ కోర్టు న్యాయమూర్తి భారతీ లక్ష్మీ కొట్టి వేయడంతో పా టు నాటి ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న 29 మంది పోలీసులపై విచారణ చేయాలని ఆదేశించారు. ఈ తీర్పు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెద్ద ఝులక్‌గా చెప్పాలి. మరో వైపు ఈ ఆదేశాలపై ఆజాద్ భార్య పద్మ, పాండే సతీమణి బబితతో పాటు పౌర హక్కుల సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేయడంతో పాటు అప్పటి ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులందరిపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

మావోయిస్టు పార్టీలో కీలక నేత, ఆ పార్టీ అగ్రనేత గణపతి తరువాత రెండవ నాయకుడుగా వున్న ఆజాద్, ఆయన స్నేహితుడు, హరియానాకు చెందిన జర్నలిస్టు పాండేల ఎన్‌కౌంటర్ మరోసారి పోలీసుల మెడకు ఉచ్చులా మారింది. 2010 జులై నెలలో అప్పటి ఆదిలాబాద్ జిల్లా వాంకిడి మండలం సర్కేపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆజాద్‌తో పాటు పాండేలు మరణించడం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో అప్పటి ఆదిలాబాద్ జిల్లా ఎస్‌పి ప్రస్తుత కరీంనగర్ రేంజి డిఐజి ప్రమోద్ కుమార్ సహా 29 మంది పాల్గొనడం విదితమే. ఈ ఎన్‌కౌంటర్ అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. దీనిపై మావోయిస్టు పార్టీతో పాటు విప్లవ పార్టీలు, హక్కుల సంఘాలు తీవ్రంగా స్పందించాయి. ఈ ఎన్‌కౌంటర్ బూటకమని నినదించాయి. దీనిపై స్థానిక కోర్టులో పిటిషన్ కూడా దాఖలైంది. ఈ పిటిషన్ నేపథ్యంలో 29 మంది పోలీసులపై కేసు నమోదు చేసి విచారణ జరిగింది. అయితే ఈ విచారణలో పోలీసులు నిర్దోషులుగా తేలారు. ఇదే సమయంలో ఈ ఎన్‌కౌంటర్‌పై సిబిఐ విచారణ కూడా జరిగింది. సిబిఐ విచారణలో కూడా ఎన్‌కౌంటర్ సరైందేనని తేలడంతో పాటు పోలీసులు నిర్దోషులుగా తేలారు. అయితే ఈ ఎన్‌కౌంటర్‌పై స్థానిక కోర్టు ఇచ్చిన తీర్పును, సిబిఐ విచారణను తప్పుపడుతూ ఆజాద్ సతీమణి పద్మ, పాండే భార్య బబితలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు ఈ విషయంలో స్థానిక జిల్లా కోర్టులో ఫిర్యాదు చేయాలని కోరింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పద్మ, బబితలు ఆదిలాబాద్ జిల్లా ఎస్‌సి, ఎస్‌టి స్పెషల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దీనిపై విచారించిన న్యాయమూర్తి భారతీ లక్ష్మీ ఈ కేసులో కింది కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టి వేశారు. నాటి ఎన్‌కౌంటర్‌పై పునర్ విచారణ జరగాల్సిందేనని ఆదేశించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న 29 మంది పోలీసులపై మరోసారి విచారణ జరగాలని ఆమె ఆదేశించారు. ఈ ఆదేశాలు వెలువడే ముందు పద్మ, బబితల తరపు న్యాయవాదులు రఘునాథ్, సురేష్‌ల వాదనలపు న్యాయమూర్తి 90 నిమిషాల పాటు విన్నారు. అనంతరం నాటి ఎన్‌కౌంటర్‌పై విచారణకు ఆదేశించారు. కాగా ఈ కేసులో సిబిఐ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అలెగ్జాండర్ లెనిన్ రాజు వ్యవహరించారు. కాగా ఆజాద్, పాండే ఎన్‌కౌంటర్‌పై పునర్ విచారణకు ఆదిలాబాద్ స్పెషల్ కోర్టు ఆదేశాలపై పోలీసు ఉన్నతాధికారులు స్పందిస్తూ దీనిపై కోర్టు ఆదేశాలను పాటిస్తామని తెలిపారు.



పోలీసులను విధుల నుంచి తప్పిస్తారా...?

ఇదిలావుండగా నాటి ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న 29 మంది పోలీసుల్లో కొందరు ఇప్పటికే పదవీ విరమణ చేయగా ఇంకొందరు పదోన్నతులు పొంది వేరు వేరు ప్రాం తాలలో విధులు నిర్వహిస్తున్నారు. అప్పట్లో ఆదిలాబాద్ ఎస్‌పిగా వున్న ప్రమోద్‌కుమార్ ప్రస్తుతం కరీంనగర్ రేంజి డిఐజిగా వున్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం ప్రస్తుతం కొమురం భీం, ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోకి వస్తుంది. ప్రమోద్ కుమార్ కరీంనగర్ రేంజి డిఐజిగా వుండగా ఆసిఫాబాద్ జిల్లా ఆయన పరిధిలోకి వస్తుంది. ఇదే సమయంలో అప్పట్లో సిఐలు, ఎస్‌ఐలు, డిఎస్‌పిలుగా వున్న వారు పదోన్నతులు అందుకుని చుట్టుపక్కన వున్న జిల్లాలలో వున్నారు. నిబంధనల మేరకు వీరిపై విచారణ జరిగితే అందరిని కీలక స్థానాల నుంచి బదిలీ చేయాల్సి వుంది. అయితే ఈ విషయంలో సర్కారు ఎలా స్పందిస్తుందో...? చూడాల్సి వుంది. ఈ ఎన్‌కౌంటర్ పై విచారణ జరిగిన తొలినాళ్లలో కొందరు పోలీసు అధికారులకు స్థానచలనం కలిగింది.

కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు పరిధిని విస్తరించాలి: మంత్రి దేవినేని

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్తకృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు పరిధిని విస్తరించి కాల్వ చివరి భూములకు నీళ్లందించేలా చేసి పంటలను కాపాడాల్సిన అవసరముందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో గురువారం ప్రధానమంత్రి క్రిషి సంచాయి యోజనపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కృష్ణా, గోదావరి బోర్డులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడుతు బచావత్ ట్రిబ్యునల్ తర్వాత బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌లో వాదనలు ఈ రోజుకు కొనసాగుతున్నాయన్నారు. సుప్రీంకోర్టులో, ట్రిబ్యునల్‌లో వచ్చిన తీర్పులపై వాదనలు సాగుతున్నాయని పేర్కొన్నారు. త్వరలో అపెక్స్ కౌన్సెల్‌ను పిలవాలనే అధికారుల ఆలోచనగా వుందని పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. ఆయుకట్టు భూముల రైతులు తీవ్ర ఇబ్బం దులనె దుర్కొన్నా రరని, చట్టంలో పేర్కొన్నట్లుగా అమలు చేయాలని రాష్ట్ర ఇంజనీరింగ్ అధికారులు కేంద్ర జలవనరుల శాఖాధికారులకు వివరించారని తెలిపారు.

బులిరామయ్య మరణంపై రోశయ్య సంతాపం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి15: మాజీ కేంద్ర మంత్రి బులి రామయ్య ఆకస్మిక మరణం పట్ల మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య సంతాపం తెలిపారు. మొదటి పారి శ్రామికవేత్తగా, తర్వాత కేంద్ర మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలందించారని ఆయన తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే ఎం.వి. కృష్ణారావు మరణం పట్ల కూడా ఆయన సంతాపం తెలిపారు.

నింగిని తాకుతున్న పసిడి ధరలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : తెలుగు రాష్ట్రాలు మళ్లీ పెళ్లి కళతో కిటకిటలాడనున్నాయి. మూడు నెలలుగా శుభ ముహూర్తాలు లేకపోవడంతో రెండు రాష్ట్రాలలో వివాహాది శుభ కార్యాలకు బ్రేక్ పడింది. మరో పది రోజులలో మూఢాలు ముగిసి పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కానుండటంతో వేలాది జంటలు ఒక్కటయ్యే ముహూర్తం కోసం ఎదురు చూస్తున్నాయి. మాఘ మాసంలోని ఈ నెల 25 నుంచి వరుసగా మూడు నెలల పాటు శుభ ముహూర్తాలు ఉండటంతో వివాహ వేదికలకు డిమాండ్ బాగా పెరిగింది. ముహూర్తాలు వివాహ వేదికలు లభించని వారు దేవాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రైవేటు విద్యా సంస్థలపై ఆధారపడుతున్నారు.

వివాహ వేదికలను మూడు నెలలకు ముందే అడ్వాన్సులు చెల్లించి బుక్ చేసుకున్న వధూవరుల తల్లిదండ్రులు ఇక వివాహాలకు సంబంధించిన ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. దీంతో వివాహ ముహూర్తాలు ప్రారంభం కావడానికి వారం రోజులకు ముందే వస్త్రాలయాలు, షాపింగ్ మాల్స్ లో కొనుగోలు సందడి నెలకొంది. మరోవైపు, మరికొన్ని రోజులలో మూఢం ముగియనుండటంతో పసిడి ధరలకు రెక్కలొచ్చాయి. గత వారం పదిరోజులుగా క్రమక్రమంగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు ఒక్కసారిగా నింగిని తాకాయి. గురువారం రూ. 350 పెరగడంతో పది గ్రాముల బంగారం ధర రూ. 31,650కి చేరింది. డాలర్ విలువ పడపోవడం, అంతర్జాతీయంగా సానుకూల పరిస్థితులు ఉండటంతో పాటు పెళ్లిళ్ల సీజన్ కావడంతో స్థానిక ఆభరణాల తయారీదారుల దగ్గర నుంచి భారీగా డిమాండ్ పెరిగింది. ఈ కారణాల వల్ల పసిడి ధర అమాంతం పెరిగిందని బులియన్ మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. పారిశ్రామికవర్గాలు, నాణాల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో వెండి ధర రూ. 720కి పెరిగింది. దీంతో కిలో వెండి రూ. 39,970కి చేరింది. ఇక అంతర్జాతీయంగా పసిడి ధర రూ. 0.27 శాతం పెరగడంతో ఔన్సు 1,354 డాలర్లు పెరిగింది. వెండి ధర కూడా 0.48 శాతం పెరగడంతో ఔన్సు 16.92 డాలర్లు పెరిగింది. మరోవైపు, వివాహాలతో పాటు గృహ ప్రవేశాలు, ఇతర శుభ ముహూర్తాలు కూడా ఉండటంతో కొనుగోలుదారులతో మార్కెట్లకు కొత్త కళ వచ్చింది

విశాఖలో 24 నుంచి 25 వరకు భాగస్వామ్య సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

- ప్రారంభించనున్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- తరలిరానున్న దేశ, విదేశాల పారిశ్రామిక దిగ్గజాలు
- రాష్ట్రం పరిశ్రమలకు అత్యంత అనుకూలం
- మన విధానాన్ని భాగస్వామ్య సదస్సులో చాటుదాం
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

అమరావతి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ఏర్పాటుకు ముందుకొచ్చే వారికి రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా సత్వరం అనుమతులు ఇస్తున్న విధానాన్ని, మౌలిక వసతులు కల్పిస్తున్న తీరును ప్రపంచానికి తెలిసేలా విశాఖ భాగస్వామ్య సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులకు సూచించారు. కియోరాప్ నుంచి ఫాక్స్‌కాన్ సెల్‌ఫోన్ల వరకు రాష్ట్రంలో తయారవుతున్న వివిధ ఉత్పత్తులను ఈసారి సదస్సులో ప్రదర్శించాలని చెప్పారు. ఈ 24 నుంచి 26వరకు మూడు రోజుల పాటు నిర్వహించే సిఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లపై గురువారం సచివాలయంలోని ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆటోమొబైల్, ఏరోస్పేస్, డిఫెన్స్ పరిశ్రమల నమూనా ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్మార్ట్ పవర్ గ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్స్, డిజిటల్ టెక్నాలజీ, సోలార్ స్టోరేజీ, రంగాలకు చెందిన వారిని సదస్సులో భాగస్వాముల్ని చేయాలని నిర్దేశించారు. మన వంటలను, ఆహార పదార్థాలను, అరకు కాఫీని ప్రమోట్ చేసుకోవాల్సిన సమయం ఇదేనని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. సదస్సుకు విచ్చేసే అతిథులను నేచరల్ ఫార్మింగ్ ఫుడ్ అందించడం ద్వారా రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని చెప్పారు. పెట్టుబడి లేని సహజ వ్యవసాయం గురించి దావోస్‌లో అంతా మాట్లాడారని, విశాఖ భాగస్వామ్య సదస్సు గురించి అలానే చెప్పుకోవాలని అన్నారు. మన కూచిపూడి నృత్యంతో అతిథులను ఆకట్టుకోవాలని చెప్పారు. ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు చేతుల మీదుగా సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభంకానుంది. మొత్తం జరిగే తొమ్మిది ప్లీనరీ సెషన్స్‌కు కేంద్రమంత్రులు సురేష్ ప్రభు, ఎంజె అక్బర్, నితిన్ గడ్కరీ, అశోక్ గజపతిరాజు, వైఎస్‌చౌదరి, ధర్మేంద్ర ప్రధాన్, హర్షవర్ధన్, రవిశంకర్‌ప్రసాద్, విజయ్ గోఖలే, మనోజ్ సిన్హా, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ రాజీవ్‌కుమార్, నీతి ఆయోగ్ సీఈవో అమితాబ్ కాంత్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ హాజరుకానున్నారు. అలాగే బంగ్లాదేశ్, కెనడా, జపాన్, జోర్డాన్, మయన్మార్, మారిషస్, మొరాకో, సింగపూర్, శ్రీలంక, టాంజానియా, థాయిలాండ్, యూఏఈ, జాంబియా దేశాలకు చెందిన మంత్రులు పాల్గొంటారు. 36దేశాలకు చెందిన పారిశ్రామిక, వాణిజ్య ప్రముఖులు సదస్సుకు హాజరవుతారని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఫిబ్రవరి 24వ తేదీ ఉదయం 10గంటలకు నుంచి భాగస్వామ్య సదస్సులో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభంకానుంది. అదే రోజు మధ్యాహ్నం 3గంటలకు డాల్టింగ్ ఇండియాస్ గ్లోబల్ ఇంటిగ్రేషన్ స్ట్రాటజీ అంశంపై ప్రారంభ సదస్సు జరుగుతుంది. సాయంత్రం 4.45గంటలకు సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ పేరుతో ప్లీనరీ సెషన్ 1 నిర్వహిస్తుండగా, ఈ సెషన్‌లో మంత్రి నారా లోకేష్ ప్రారంభోపన్యాసం చేస్తారు. దీనికి ప్యానలిస్టులుగా ఏడీబీ కంట్రీ డైరెక్టర్ వెనిచి యొకోయామా, కియా మోటార్స్ ప్రెసిడెంట్ కుక్ హ్యూన్ సిమ్ వ్యవహరిస్తారు. చివరి రోజు కార్యక్రమానికి సింగపూర్ మంత్రి ఎస్ ఈశ్వరన్, యూకే హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు బారోనెస్ సండిప్ వర్మ అతిథిగా రానున్నారు. అదే రోజు జరిగే స్పెషల్ ప్లీనరీలో ప్యానలిస్టుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు పండిట్ రవిశంకర్ పాల్గొంటారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో ఆటోమొబైల్, టూరిజం, ఏరోస్పేస్, డిఫెన్స్, టెక్స్‌టైల్స్, పునరుత్పాదక విద్యుత్, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్య పరికరాలు, ఎలక్ట్రానిక్స్ రంగాలపై సెషన్స్ నిర్వహించనుండటంతో పాటు కొరియా, జపాన్ దేశాల కోసం ప్రత్యేక సెషన్లు వున్నాయి. ఈసారి సదస్సు నిర్వాహణకు మొత్తం మూడు హాళ్లు సిద్దం చేస్తున్నారు, ఇందుకు సంబంధించిన ఆకృతులను ముఖ్యమంత్రి పరిశీలించారు.

కియా రాకతో మారనున్న అనంత ముఖచిత్రం

సిఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో మంత్రి కాలవ సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

పెనుకొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: కియా రాకతో అనంత ఆర్థిక ముఖ చిత్రం మారబోతోందని మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. 22న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనపై కియా మోటార్స్ ఇండియా కార్యాలయంలో గురువారం ఆయన జిల్లా కలెక్టర్ వీర పాండియన్, ఎస్పి అశోక్‌కుమార్, కియా అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన హెలిప్యాడ్, కియా ఫ్యాక్టరీస్ ప్రేమ్ వర్క్, బహిరంగ సభ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరవు, వెనుకబాటుతనానికి, ఉపాధికీ, శాశ్వత చిరునామాగా ఉన్న అనంత జిల్లాలో కియా పరిశ్రమను ఏర్పాటు చేసి అభివృద్ధికి చిరునామాగా మార్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని పేర్కొన్నారు. 60 ఏళ్లగా కరవుకాటకాలు, వలసలు, రైతు ఆత్మహత్యలతో విలవిలలాడుతున్న అనంతజిల్లాకు సిఎం సాహసోపేతమైన నిర్ణయాలవల్ల ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామిక ప్రగతిలో అగ్రభాగానికి చేరుతున్నారు. దాదాపు 800 ఎకరాల్లో కియా పరిశ్రమ పూర్తయితే దాదాపు 12 వేల మందికి ఇక్కడ ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి లభించనుందని చెప్పారు. మరో 500 ఎకరాల్లో 18 కియా అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. కియా రాకతో అంతర్జాతీయంగా పారిశ్రామిక రంగం అనంతవైపు చూస్తోందన్నారు. మరో ఐదేళ్లలో వేలాదిమందికి ఉపాధి, ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. పొట్ట చేతపట్టుకుని వలసలు వెళ్లిన జిల్లా నేడు ఇతర ప్రాంతాల వారికి సైతం ఉపాధి కల్పించే స్థాయికి చేరబోతోందని, ముఖ్యమంత్రికి జిల్లాపై ఉన్న ప్రేమానురాగాలకు ఇది నిదర్శనం అన్నారు. కలెక్టర్ వీరపాండియన్ మాట్లాడుతూ ఈనెల 22న సిఎం ఉదయం 10.30 గంటలకు కియా సైట్‌లోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారని, 11 గంటల నుండి 12 గంటల వరకు శంఖుస్థాపనలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో కియా మోటర్స్ ప్రెసిడెంట్ మిస్టర్ పార్క్, కొరియన్ అంబాసిడర్ కూడా పాల్గొంటారన్నారు. దాదాపు 500 మందిని ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అనుమతి ఇస్తారన్నారు. అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, జర్నలిస్టులు, కియా పరిశ్రమ ప్రతినిధులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, పరిశ్రమకు భూములు ఇచ్చిన రైతులు పాల్గొంటారన్నారు. అనంతరం వ్యతిక విలేకరుల సమావేశంలో పాల్గొని తరువాత కియా పరిశ్రమకు ఎదురుగా ఉన్న ప్రదేశంలో బహిరంగ సభ నిర్వహించబడుతుందన్నారు. పరిశ్రమలకు చెందిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భూములు ఇచ్చిన వారికి పరిహారం ఇచ్చామని, అసైన్డ్ భూముల పరిహారం విషయంలో మానవతాదృక్పథంతో వ్యవహరిస్తామన్నారు. భూ లావాదేవీలకు సంబంధించి ఆర్.ఓ.ఆర్, తహశీల్దార్‌లతో మాత్రమే మాట్లాడాలన్నారు. కియాలో ఉద్యోగాల విషయంలో దళారులను నమ్మి మోసపోకూడదని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఉద్యోగాలు కావాల్సిన వారు కియా వైబ్ సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఎవరి సిఫార్సులు పనిచేయవని తెలిపారు. కియా ప్రాంతంలో భవనాలు, ఇతర నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు.

విజయవాడలో వైభవంగా రథోత్సవం

ఓం నమశ్శివాయ నామస్మరణతో మార్మోగిన పాతబస్తీ వీధులు

విజయవాడ సిటీ (ఇంద్రకీలాద్రి), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: విజయవాడ శ్రీ గంగా సమేత దుర్గా మల్లేశ్వర స్వామివార్ల రథోత్సవం వైభవంగా నిర్వహించారు. గత వందేళ్ళుగా శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ ఆధ్వర్యంలో స్వామివార్ల రథోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ రథోత్సవానికి బయల్దేరే ముందు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు అర్చక స్వాములు శంకర శాండిల్య, శివప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకీలో వేంచేపు చేసి సకలం సిద్ధమైన తరువాత ఆలయ ఇఓ మొవ్వ పద్మ, ఛైర్మన్ గౌరంగబాబు, ఆలయ పాలక మండలి సభ్యులు, ఎఇఓ అచ్యుత రామయ్యలు కొబ్బరికాయలు కొట్టి పల్లకీని రథం వద్దకు ఊరేగింపుగా తీస్కెళ్ళారు. ఆలయ ఛైర్మన్, పాలకమండలి సభ్యులు పద్మశేఖర్, కోడెల సూర్యలత, బడేటి ధర్మారావు, ఈది సాంబశివరావు, చనుమోలు సాంబసుశీలాదేవి, విజయశేఖర్, విశ్వనాథ పల్లిపాప, సిహెచ్ లక్ష్మీనరసింహారావు, బి పూర్ణమిల్లి రామప్రసాద్, ఎల్ పెంచయ్య, వాసిరెడ్డి రామనాథం, లింగంబొట్ల దుర్గా ప్రసాద్, మోహన్‌లు తమ భుజస్కందాలపై స్వామి అమ్మవార్లను పల్లకీలో రథం సెంటర్‌కు ఊరేగింపుగా తీస్కెళ్ళారు. అక్కడ అప్పటికే సిద్ధం చేసిన రథంపై స్వామి అమ్మవార్లను అక్కడి



రథోత్సవానికి ఊరేగింపుగా తీసుకెళుతున్న ఇఓ, ఛైర్మన్, ట్రస్టుబోర్డు సభ్యులు, సిబ్బంది

ఆలయ సిబ్బంది వేంచేపు చేశారు. అనంతరం పాతబస్తీలోని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం (పాత శివాలయం), బ్రాహ్మణవీధి శ్రీ వసంత మల్లిఖార్జున స్వామి దేవస్థానం (బుద్ధ వారి గుడి) తదితర పలు ఆలయాల నుండి ఊరేగింపుగా తీస్కొచ్చిన స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఉమ్మడిగా రథంపై వేంచేపు చేసి వైభవంగా ఊరేగించారు. నగర ప్రజలంతా విజయవాడ నగర వీధుల్లో స్వామివారు, అమ్మవార్లను కెనాల్ రోడ్డులో వైభవంగా రథం లాగుతూ హారోం హర, ఓం నమశ్శివాయ అంటూ భక్తితో రథాన్ని ముందుకు లాగుతుండగా మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, గజకర్ణ, గోకర్ణ, టక్కు టమార, పులి వేషాలతో ప్రదర్శనకారులు వెంటరాగా, నగర ఆడపడుచులు, ముత్తైదులు రథానికి ముందుగా నడుస్తుండగా రీవీగా స్వామి అమ్మవార్ల ఊరేగింపు కొనసాగింది. భక్తులు అడుగడుగునా కొబ్బరికాయలు కొట్టి స్వామి అమ్మవార్లను సేవించుకున్నారు. పసుపు కుంకుమలను సమర్పించుకుని భక్తితో ప్రణమిల్లారు. నగర ప్రజలకు స్వామి అమ్మవార్లు అభయ ప్రధానం చేశారు. ఓం నమశ్శివాయ అంటూ భక్తజనం నామస్మరణ చేస్తూ రథాన్ని లాగుతూ కెనాల్ రోడ్డు వెంట ఊరేగించారు. భక్తులతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. నగర సిపి గౌతం సవాంగ్ ఆధ్వర్యంలో పోలీసుయంత్రాంగం పటిష్టంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సిఐ కాశీవిశ్వనాథ్ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఇఓ శ్రవణం అచ్యుత రామయ్య పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాతబస్తీకి చెందిన పలు ఆలయాల సిబ్బంది, కృష్ణలంక వాసవి సంఘానికి చెందిన రేపాల నాగేశ్వరరావు, కొణిజేటి రమేష్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

అటవీ విస్తీర్ణవృద్ధిలో ఎపి ప్రథమం: మంత్రి శిద్దా

అమరావతి (విజయవాడ సిటీ), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: అటవీ విస్తీర్ణం వృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రథమస్థానం రావడం పట్ల అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు హర్షం ప్రకటించారు. సచివాలయంలో మంత్రి అటవీశాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమరావతిలో ప్రపంచ స్థాయి జంతు ప్రదర్శనశాల ఏర్పాటు చేయడానికి స్థలాన్ని ఎంపిక చేయాలని, డిపిఆర్‌ను వెంటనే సిద్ధం చేయాలని పిసిసిఎఫ్ మల్లిఖార్జునరావును ఆదేశించారు. 10వ విడత ఎర్రచందనం అమ్మకాలకు సంబంధించి ఏప్రిల్ నెలలో టెండర్లు పిలవనున్నామని మంత్రి పేర్కొన్నారు. జూ అథారిటీ ఆఫ్ ఇండియా (జూప్) రాష్ట్రస్థాయి సమావేశం త్వరలో జరగనుందని, అటవీ శాఖ రాష్ట్రస్థాయి సమావేశం ఈ నెలాఖరున నెల్లూరులో జరగనుందన్నారు. రాష్ట్రంలో వున్న అన్ని అటవీశాఖ అతిథి గృహాల ఆధునీకరణ పనులను ప్రారంభించామని మంత్రి పేర్కొన్నారు. అటవీ విస్తీర్ణంలో 2141 చదరపు కిలో మీటర్ల మేర వృద్ధిని సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులను అభినందించారు. తూర్పు గోదావరి, ప్రకాశం జిల్లాల్లో అటవీ విస్తీర్ణం వృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాల్సిందిగా సూచించారు. రాష్ట్రంలోని అన్ని గోడౌన్లలో గల ఎర్రచందనం నిల్వలను తిరుపతిలోని గోడౌన్‌కు తరలించడంతో పాటు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రయోజనాలపై రాజీపడే ప్రసక్తే లేదు

- కేంద్రం మార్చి 5వ తేదీ డెడ్‌లైన్ పెట్టింది
- ఎపికి స్పెషల్ అసిస్టెంట్స్‌కు సిఎం ఒప్పుకున్నారు
- వైఎస్సార్సీపీ ఎంపిల రాజీనామా హైడ్రామా: మంత్రి ప్రత్తిపాటి



గురువారం ఏలూరులో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పత్తిపాటి పుల్లారావు

ఏలూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా కూడా రాజీపడే ప్రసక్తేలేదని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రయోజనాల విషయంలో పార్లమెంట్ సమావేశాలకు ముందుగానే కేంద్ర ప్రభుత్వం మార్చి 5వ తేదీలోగా నిర్ధిష్టమైన ప్రకటన చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఏప్రిల్ 6వ తేదీన వైసిపి ఎంపిలు రాజీనామాలు చేస్తామనేది ఒక హైడ్రామా అని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదాకు సమానంగా వున్న స్పెషల్ అసిస్టెంట్స్‌కు మాత్రమే సిఎం ఒప్పుకున్నారని స్పెషల్ ప్యాకేజీకి కాదన్నారు. గురువారం పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పుల్లారావు మాట్లాడారు. జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ బలోపేతానికి నాయకులతో చర్చిస్తున్నామన్నారు. పార్టీలో నాయకుల మధ్య ఏమైనా అంతర్గత సమస్యలుంటే ఈ సమావేశాల్లో చర్చించి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఈ నెల 22వ తేదీన రాష్ట్ర రాజధాని అమరావతిలో సిఎం చంద్రబాబు ఏలూరు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ కమిటీలతో సమావేశమవ్వడానికి నిర్ణయించారన్నారు. ఈ సమావేశంలో ఆయా నియోజకవర్గాల్లో గల సమస్యలను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళి వాటిని పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సిఎం తగు సలహాలు, సూచనలు చేస్తారన్నారు. ప్రతిపక్ష నేత, వైసిపి అధినేత వైఎస్.జగన్మోహనరెడ్డి జగన్నాటకం ఆడుతున్నారని విమర్శించారు. జగన్ ప్రకటించిన ఏ ఒక్క మాటపై కూడా నిలబడిన దాఖలాలు లేవన్నారు. అనేకసార్లు రాజీనామాలు చేస్తామని చెప్పారని ఇప్పటి వరకు జరగలేదన్నారు. జగన్మోహనరెడ్డి పిఎం మోదీతో లాలూచీ పడ్డారన్నారు. ఇప్పుడు కొత్తగా ఈ ఏడాది ఏప్రిల్ 6వ తేదీన వైసిపి ఎంపిలతో రాజీనామాలు చేయిస్తామని అంటున్నారని ఆ సమయంలో చేస్తే ఎన్నికలు జరగవనే ఉద్దేశ్యంతో జగన్ వున్నారన్నారు. ప్రత్యేక హోదాకు సరిపడా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం స్పెషల్ అసిస్టెంట్స్ ఇస్తామంటేనే సిఎం చంద్రబాబు ఒప్పుకోవడం జరిగిందని, దీనిని వక్రీకరించి ప్రత్యేక ప్యాకేజీగా చెబుతున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంపై మార్చి 5వ తేదీలోగా కేంద్రం ఒక స్పష్టమైన ప్రకటన చేస్తుందని అప్పటి వరకు వేచి చూస్తామన్నారు. ఒక వేళ రాష్ట్రానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయకపోతే తమ అధినేత సిఎం చంద్రబాబుకు ఎటువంటి నిర్ణయం తీసుకోవాలో తెలుసునన్నారు. జగన్ పాదయాత్ర ఒట్టిపోయిందని, జనాభా ఆదరణ కరువైందని విమర్శించారు. జగన్ 43 వేల కోట్లు అవినీతికి పాల్పడినట్లు సిబిఐ నిర్ధారణ చేసిందని, వైసిపి పార్టీ నుండి కొందరు నాయకులు జారిపోతుంటే, మరికొందరు ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. వైసిపి ఎంపిలతో ఏప్రిల్ 6వ తేదీన రాజీనామాలు చేయిస్తామని జగన్మోహనరెడ్డి ప్రకటించడం ఒక డ్రామా అని అన్నారు. ఒక వైపు ప్రత్యేక హోదా అంటూనే మరోవైపు వైసిపి నాయకులు విజయసాయి రెడ్డి ఢిల్లీలో మోదీని కలుస్తున్నారని విమర్శించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే జగన్మోహనరెడ్డిలా చూస్తూ ఊరుకునే నాయకుడు చంద్రబాబు కాదన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక లోటు వున్నప్పటికీ సిఎం చంద్రబాబు ఎంతో సమర్ధవంతంగా పక్క రాష్ట్రాలతో సమానంగా ఏపిని అభివృద్ధి చేస్తున్నారన్నారు. కేంద్రంతో గొడవ పడటానికి తాము సిద్దంగా లేమని, అలాగని అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమన్నారు. కాపులకు ఇచ్చిన మాట ప్రకారం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు శాస్త్రీయ సర్వే నిర్వహించి అసెంబ్లీలో కాపు రిజర్వేషన్లకు తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక సమర్పించిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, మాజీ మంత్రి పీతల సుజాత, పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి ఛైర్మన్ పాలి ప్రసాద్, టిడిపి నాయకులు అప్పారావు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమయ వేళలు పాటించని రేషన్ డిపోలపై చర్యలు: మంత్రి ప్రత్తిపాటి

గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో అనేక చౌక దుకాణాలు సమయ వేళలను పాటించడం లేదనే ఫిర్యాదులు తమకు అందాయని అటువంటి వాటిపై చర్యలు తీసుకునేందుకు నివేదిక సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి పత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ప్రతీ నెల మొదటి 15 రోజుల పాటు రేషన్ దుకాణాల్లో నిత్యావసర సరుకులు ప్రజలకు పంపిణీ చేయాల్సిన బాధ్యత రేషన్ డీలర్లపై వుందన్నారు. అయితే కొంతమంది రోజుల తరబడి రేషన్ సరుకులు సరఫరా చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ టోల్ ఫ్రీ నెంబర్ 1100కు ఫిర్యాదులు అందాయన్నారు.

విజయవాడలో కల్తీనెయ్యి కేంద్రాలపై అధికారుల దాడులు

విజయవాడ క్రైం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: విజయవాడ కేంద్రంగా కల్తీనెయ్యి ప్యాకెట్లను రవాణ చేస్తున్న ముఠా గుట్టును పోలీసులు బుధవారం రాత్రి రట్టు చేశారు. నున్న రూరల్ పోలీసులు ఒక ప్రైవేటు ట్రాన్సుపోర్టు కంపెనీ నుండి నెల్లూరు, చిత్తూరు తదితర జిల్లాలకు రవాణాకు సిద్ధమైన 1,200 లీటర్లనెయ్యి బాక్సులను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిఐ దుర్గారావు, ఎస్సై శివప్రసాద్‌లో తమ సిబ్బందితో దాడులు చేసి నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. కంపెనీ ప్రతినిధి అక్కడినుండి పరారయ్యాడు. నెయ్యిబాక్సులను ట్రాన్సుపోర్టు కంపెనీకి తెచ్చిన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. నెల రోజుల నుండి కల్తీ ఆవు, గేదె నెయ్యి ప్యాకెట్లను ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు ట్రాన్స్‌పోర్టు కంపెనీ నిర్వహకుడు తెలిపారు. ఈ నెయ్యిని పామోలిన్, డాల్డాలతో కల్తీ చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాక్సులను సీజ్ చేసి పట్టుబడిన డ్రైవర్‌ను అరెస్టు చేశారు. సూరంపల్లి పారిశ్రామిక వాడలోని కల్తీనెయ్యి తయారీ కేంద్రంలో సిఐ దుర్గారావు, సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు.

డెడ్‌లైన్ మోడీకి పెట్టాలని జగన్‌కు సవాల్

దమ్ముంటే ఇప్పుడే రాజీనామాలు చేయించు: ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు జగన్‌కు దమ్మూ, ధైర్యం ఉంటే ఏప్రిల్ 6 దాక ఆగకుండా ఇప్పుడే తమ ఎంపిలతో రాజీనామా చేయించాలని తాడిపత్రి ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి సవాల్ విసిరారు. ఏప్రిల్ 6వ తేది లోగా ప్రత్యేక హోదా రావాలని లేకుంటే తమ ఎంపిలు రాజీనామా చేస్తారని పేర్కొంటున్న జగన్ పార్టీ ఎంపిలు ఏప్రిల్ 6న రాజీనామా చేసినా ఎన్నికలు రావన్న విషయాన్ని గుర్తించాలని సూచించారు. ప్రత్యేక హోదాపై జగన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు డెడ్‌లైన్ విధించడం విడ్డూరంగా వుందని, డెడ్‌లైన్ కాస్తా ప్రధానమంత్రి మోదీకి పెట్టాలని ఆయన జగన్‌కు సూచించారు. ముఖ్యమంత్రి ప్రత్యేకహోదాను డిమాండ్ చేయగలరే గాని ఇవ్వలేరు కదా.. మరి ఆయనకు డెడ్‌లైన్ ఏంటని ఆయన ప్రశ్నించారు. ఒక ప్రక్క జగన్‌పార్టీకి చెందిన ఎంపి విజయసాయిరెడ్డి బడ్జెట్ బ్రహ్మాండంగా వుందంటారు.. మరోప్రక్క జగన్ తమ ఎంపిలతో రాజీనామా చేయిస్తామంటారు.. ఇదేం రాజకీయమని ఆయన విమర్శించారు. ప్రత్యేక కేటాయింపుల పైనా, ప్రత్యేక హోదా విషయమై ఒక్కసారైనా వైకాపా ఎంపిలు పార్లమెంటులో మాట్లాడారా అంటూ ఆయన ప్రశ్నించారు. ఎంతసేపు రాష్ట్ర ముఖ్యమంత్రిపై మాట్లాడమే తప్పా జగన్ ఏనాడైనా మోదీని డిమాండ్ చేశారా అంటూ ప్రశ్నలు సంధించారు. మోదీని ఒక్క మాట కూడా మాట్లాడరని, కేంద్రంలో ఏం చేయాలన్నా ప్రధాని చేయాల్సిందే కదా.. మీరు చేయకుంటే అంటూ జగన్, మోదీకి డెడ్‌లైన్ విధించాలని సూచించారు. ప్రజలు పిచ్చోళ్లు కాదని.. జగన్ చెప్తున్న నవరత్నాలను ప్రజలు నమ్మరన్నారు. జగన్‌కు ధైర్యం వుంటే ఆయనే ముందుగా రాజీనామా చేయాలని సవాల్ చేశారు.

వ్యూహాత్మకంగా టిడిపిపై బిజెపి దాడి

సోము వీర్రాజుకు అమిత్ షా భరోసా

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: తెలుగుదేశం ప్రభుత్వంపై బీజేపీ సీనియర్ నేత శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు ఎంతో వ్యూహాత్మకంగా విమర్శనాస్త్రాలను సంధిస్తూన్నారు. గత నాలుగేళ్ళుగా బీజేపీకి మిత్రపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ కేంద్ర పదకాలను తన పదకాలుగా ప్రజలకు వివరించటం వాటిని పెద్దఎత్తున తెలుగుదేశం ప్రభుత్వం ప్రచారం చేసుకోవటంతో బారతీయ జనతా పార్టీకి అంధ్రప్రదేశ్‌లో అదరణ కరువైంది. పార్టీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్న చందాన ఎదుగూబోదుగూ లేకుండా బీజేపీ పార్టీ ఉంది. వచ్చే ఎడాది మే నెలలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తూన్న తరుణంలో పార్టీ పరిష్టత రాష్ట్రంలో ప్రశ్నార్ధకంగా మారింది. ఈ నేపద్యంలో బీజేపి జాతీయ అద్యక్షులు అమీత్‌షా రంగంలోకి దిగి రాష్ట్రంలో పార్టీని పరిష్ట పరిచే దిశలో పావులు కదుపుతున్నారు. బీజేపి రాష్ట్ర అద్యక్ష పదవిని అశించిన పార్టీ సీనియర్ నేత సోము వీర్రాజుకు భరోసా ఇచ్చి అయన సామాజిక వర్గాన్ని అకర్షించటానికి చంద్రబాబు పై నిర్మాణాత్మకమైన విమర్శలు చేయిస్తూన్నారనే వాదన పార్గీ వర్గాల్లో ఉంది. గత నాలుగేళ్ళుగా దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కువ శాతం నిదులు అంధ్రప్రదేశ్‌కే దక్కాయి. అయితే కేంద్రం ఇచ్చిన నిదుల గురించి రాష్ట్రంలో బారతీయ జనతా పార్టీ ఏ మాత్రం ప్రచారం చేయకపోవటంతో పార్టీ పరిస్తితి రోజురోజుకూ అద్వానం కాసాగింది. అన్ని గ్రామాల్లో పార్గీ కార్యకర్తలు ఉన్నప్పటికీ కార్యకర్తలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిదుల వివరాలు పార్టీ రాష్ట్ర అద్యక్షులు కె హరిబాబు వివరించలేకపోయారనే బావన అమిత్‌షాలో ఉంది. హరిబాబుకు ఒక బలమైప శక్తి అండదండలు ఉండటంతో నేటికీ అయన పార్టీ అద్యక్షునిగా నియమనిబందనలు ఉల్లంఘించే కోనసాగిస్తూన్నారు. 2019నాటికి ఈ రెండు పార్టీలకు పోత్తు కోనసాగుతూందా అనే విషయం ప్రశ్నార్ధకంగా మారింది. .ఒకప్రక్క కేంద్రప్రభుత్వం విడుదల చేస్తూన్న నిదులు సోము వీర్రాజు ద్వారా ప్రజలకు వివరిస్తూనే మరో ప్రక్క చంద్రబాబు వైఫల్యాలను ఎండగడుతున్నారు.

మా జాతిని మోసపుచ్చి మరింత నష్టపెట్టే చర్యలు చేపట్టవద్దు

సిఎం చంద్రబాబుకి కాపు ఉద్యమనేత ముద్రగడ లేఖ



ముఖ్యమంత్రికి రాసిన లేఖను విలేకర్లకు అందజేస్తున్న ముద్రగడ

కిర్లంపూడి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: మా జాతిని మోసపుచ్చి మరింత నష్టపెట్టే చర్యలు చేపట్టవద్దు అలాగే మీరు ప్రకటించిన రిజర్వేషన్లు తక్షణం అమలు చేయకుండా మమ్మల్ని మోసపుచ్చాలని చూస్తే మేము కూడా అదే విధంగా మోసపుచ్చడానికి వెనకడుగు వేయమంటూ మాజీ ఎంపి,కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి గురువారం ఘాటుగా లేఖను సంధించారు.కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం గురువారం సిఎం చంద్రబాబు నాయుడుకి పంపిన లేఖను విలేఖర్లకు అందజేశారు.ఈ లేఖలో ఆయన పేర్కొంటూ బలిజ,తెలగ,ఒంటరి,కాపు రిజర్వేషన్లు అమలుపై తమరు చిత్తశుద్ధితో ఉన్నారని భావిస్తున్నానన్నారు.కానీ ఈ రోజు అనేక పత్రికల్లో వచ్చిన కథనాలు అనేక సందేహాలకు, అనుమానాలకు తావిస్తున్నాయన్నారు.మా జాతి రిజర్వేషన్లు గౌరవ గవర్నర్ సంతకంతో రాష్ట్రపరిధిలో అమలు చేయవచ్చని న్యాయకోవిదులు శెలవివ్వవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అమలు చేసిన తరువాత కేంద్రానికి,9వ షెడ్యూల్‌లో పొందుపరచడానికి పంపవలసి ఉందన్నారు.అయితే తమరు రాష్ట్ర పరిధిలో అమలు చేయకుండా గౌరవ రాష్ట్రపతి అనుమతికి పంపించడంతో మీ చిత్తశుద్ధిని,నిబద్ధతను అనుమానించే పరిస్థితి వచ్చిందన్నారు.కేంద్రం లేవనెత్తిన అభ్యంతరాలను నివృత్తి చేయవలసిన పూర్తి బాధ్యత తమరిదేనని సిఎంకు లేఖలో తెలిపారు.1910 నుండి ఇప్పటివరకూ అనేక పర్యాయాలు మేము రిజర్వేషన్లు తొలగించబడి ఎంతో నష్టపోయామన్నారు.ఇంకా మా జాతిని మోసపుచ్చి మరింత వెనకబడేలా చేయడం సరికాదన్నారు.మా జాతికి చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్లు అమలుచేస్తానన్న హామీని తక్షణమే అమలుచేసి నూటికి నూరుశాతం నిరూపించుకోండని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం సిఎం చంద్రబాబుకి రాసిన లేఖలో పేర్కొన్నారు.

పశ్చిమ ఎసిబి వలలో అటవీ శాఖ బీట్ అధికారి

రూ.30 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం



ఎసిబికి చిక్కిన అటవీ శాఖ బీట్ అధికారి శ్రీకాంత్

ఏలూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లాలోని అవినీతి నిరోధక శాఖ వలలో అటవీ శాఖ బీట్ అధికారి చిక్కారు. ఒక వ్యక్తిని లంచం ఇవ్వాలని డిమాండ్ చేసి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు వలపన్ని అతనిని అరెస్ట్ చేశారు. ఏసిబి అధికారులు, ఫిర్యాది తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు మండలం దోసపాడు గ్రామానికి చెందిన మేడూరి వెంకటేశ్వరరావు కొల్లేరులో గల చెరువుల గుంతల్లో చేపలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. ఈ తరుణంలో పోతునూరు, దెందులూరు, దోసపాడు తదితర గ్రామాలకు అటవీ శాఖ వైల్డ్ లైఫ్ బీట్ అధికారిగా పనిచేస్తున్న కాటుబోయిన శ్రీకాంత్ గత కొంతకాలంగా తనకు రూ.50 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వస్తున్నాడు. లంచం ఇవ్వకపోతే ఆ గుంతల్లో, కొల్లేరులో క్యాట్ ఫిష్ సాగు చేస్తున్నట్లు కేసులు నమోదు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతుండటంతో గతంలో శ్రీకాంత్‌కు రూ.5 వేలు వెంకటేశ్వరరావు అందజేశాడు. అయినప్పటికి శ్రీకాంత్ వేధింపులు ఆపకుండా తనకు ఖచ్చితంగా రూ.50 వేలు ఇవ్వాల్సిందేనంటూ పట్టుబట్టాడు. దీంతో విసుగు చెందిన వెంకటేశ్వరరావు ఏలూరులోని అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసిబి డిఎస్పీ గోపాలకృష్ణ సూచనల మేరకు కరెన్సీ నోట్లకు రంగు పూసిన కాగితాలను తీసుకుని శ్రీకాంత్‌కు లంచం అందించేందుకు వెంకటేశ్వరరావు వెళ్ళాడు. గురువారం ఏలూరులోని విజయవిహార్ సెంటర్‌లో గల శ్రీ సాయిబాబా స్టీల్స్ దుకాణం వద్దకు వెంకటేశ్వరరావును రావాల్సిందిగా శ్రీకాంత్ సూచించాడు. దీంతో ముందుగానే అక్కడకు చేరుకుని మాటు వేసిన ఏసిబి అధికారులు వెంకటేశ్వరరావు లంచం సొమ్ము రూ.30 వేలును శ్రీకాంత్‌కు ఇస్తుండగా ఏసిబి డిఎస్పీ గోపాలకృష్ణ రెడ్ హ్యాండెడ్‌గా దాడి చేసి శ్రీకాంత్‌ను అరెస్ట్ చేశారు. అంతేకాకుండా లంచం సొమ్ము రూ.30 వేలును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భగా ఏసిబి డిఎస్పీ గోపాలకృష్ణ మాట్లాడుతూ శ్రీకాంత్ గత కొంతకాలంగా వెంకటేశ్వరరావును లంచం ఇవ్వాలని డిమాండ్ చేస్తుండటంతో గత కొద్ది రోజుల క్రితం ఏసిబిని ఆశ్రయించారన్నారు. దీంతో ఒక పథకం ప్రకారం శ్రీకాంత్‌ను రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్ చేయడం జరిగిందని, శ్రీకాంత్‌ను ఏసిబి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఈ దాడుల్లో ఏసిబి సిఐ యుజె.విల్సన్, హెచ్‌సి రత్నారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యానికి దూరమవుతున్న మధ్యాహ్న భోజనం

మధ్యాహ్న భోజన పథకం మెనూలో కొన్ని మార్పులు కేంద్ర ప్రభుత్వం తరచుగా చేయడం జరుగుతున్నా క్షేత్ర స్థాయిలో అమలు మాత్రం శూన్యమవుతోంది. గత ఏడాది కూడా కేంద్ర ప్రభుత్వం పౌష్టికాహార విలువలు ఉండేలా ఎన్నో మార్పులు మెనూలో చేసింది. కూరగాయలు, పాలు గుడ్లు ఏమేంకు ఏమోతాదులో ఇవ్వాలో గ్రాముల లెక్కన సూచించింది. కానీ ఈ పథకానికి స్వాహారాయుళ్ల నిర్వాకం వల్ల అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజన పథకంలో ఎన్నో అవకతవకలు గతంలో చోటు చేసుకున్నాయి. పథకం ఎంత గొప్పదైనా అమలు చేసే యంత్రాంగంలో చిత్త శుద్ధి ఉండేనే పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగాఅందుతుంది. ఇప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూలో మార్పులు చేస్తూ కొన్ని సూచనలు చేసింది. ఈ మేరకు రాష్ట్రాలకు సూచించింది. ఈ

> మధ్యాహ్న భోజన పథకం మెనూలో కొన్ని మార్పులు కేంద్రప్రభుత్వం చేసిం ది. దీని ప్రకారం ప్రతి శనివారం కూరగా యలతో చేసిన వెజ్ బిర్యానీ పిల్లలకు పెట్టవలసి ఉంది. బఠానీ పలాక్ కూరగా యలతో కుర్మా,శనగలు, కూరగాయలతో బిర్యాని,మీల్ మేకర్, బిర్యాని, కూరగాయలతో కుర్మా, మునక్కయ ఆకులు,పెసరపప్పు తో,కిచిడీ, చట్నీ అన్నం టమాటా,ఎండు బఠానీల కూర, అన్నం పెసరపప్పు, సోయాచిక్కుడు కూర ఈ విధంగా వెజ్ బిర్యానీ తయారుచేసి పిల్లలకు ప్రతి శనివారం వడ్డించాలి.ఈ కొత్తమెనూ అందరికీ తెలిసేలా గోడలపై రాయించాలి.

మార్పులను అమలు చేయాలని కేంద్ర విద్యాశాఖ ఆదేశించింది. దీని ప్రకారం ప్రతి శనివారం కూరగాయలతో చేసిన వెజ్ బిర్యానీ పిల్లలకు పెట్టవలసి ఉంది. బఠానీ పలాక్ కూరగాయలతో కుర్మా, శనగలు, కూరగాయలతో బిర్యాని,మీల్ మేకర్, బిర్యాని, కూరగాయలతో కుర్మా, మునక్కాయ ఆకులు, పెసరపప్పు తోకిచిడీ, చట్నీ అన్నం టమాటా,ఎండు బఠానీల కూర, అన్నం పెసరపప్పు, సోయాచిక్కుడు కూర ఈ విధంగా వెజ్ బిర్యానీ తయారుచేసి పిల్లలకు ప్రతి శనివారం వడ్డించాలి.ఈ కొత్తమెనూ అందరికీ తెలిసేలా గోడలపై రాయించాలి. రాష్ట్రంలో 24 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం వినియోగం చుకుంటున్నారు. గత కొన్నేళ్లుగా రాష్ట్రంలోని పాఠ శాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తే నాణ్యతలేని పప్పు దినుసులు, కుళ్లిన కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు బాగా వచ్చాయి. అధికారుల దర్యాప్తులో ఈ లోపాలు బయటపడ్డాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారానికి రెండుసార్లు గుడ్లు సరఫరా చేయాలి. కానీ ఇవేవీ అమలు కావడం లేదు. ఏడాది క్రితం తెలంగాణ జిల్లాల్లో కొన్ని పాఠశాలల్లో ఏడాది క్రితం అధ్యయనం చేయగా ఎన్నో లోపాలు కనిపించాయి. నల్గొండ జిల్లాలో మొత్తం విద్యార్థులల్లో 24 శాతం మంది మాత్రమె ఈ పథకం వల్ల లబ్ధి పొందుతున్నారని తేలింది.



ఆదిలాబాద్ జిల్లాలో చాలా తక్కువ మంది భోజనానికి వస్తున్నారని, అనేక సమస్యల వల్ల గుడ్లు అందించ లేక పోతున్నారని బయటపడింది. ఖమ్మం లోను ఇదే పరిస్థితి చాలా తక్కువ మంది భోజనానికి వస్తున్నారని, 5నుంచి 10 శాతం వరకే హాజరౌ తున్నారని వెలుగులోకి వచ్చింది. కానీ ఏజెన్సీలు విద్యార్థులు అంతా హాజరౌతునట్టు లెక్కలు చూపించి సొమ్ము కాజేశారు . మెదక్ జిల్లాలో కొద్ది మంది మాత్రమే హాజరు కావడంతో తయారు చేసిన ఆహారం వృదా అయింది. మహబూబ్ నగర్ జిల్లాలో భీజవరం గ్రామంలో గొడ్డుకారం వినియోగించి నట్టు ఆరోప ణలు వచ్చాయి.

దేశం మొత్తం మీద రోజు11 కోట్ల మంది పిల్లలకు అందించే మద్యాహ్న బోజనంలో కొన్ని మార్పులను కేంద్ర మానవ వనరుల శాఖ గత ఏడాది చేపట్టింది. అంతవరకు అందిస్తున్న ఆహారానికి అదనంగా గుడ్లు అరటి పళ్లు, పాల ఉత్పత్తులు చేర్చి తృణధాన్యాల వాటాను స్వల్పంగా తగ్గించింది.దీని వల్ల పిల్లల్లో పౌష్టికాహార విలువలు పెరిగి వారు శక్తిని బాగా పుంజుకోగలుగుతారని అభిప్రాయ పడింది.1995లో ఈ పథకం అమలులోకి వచ్చింది. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులలో పౌష్టికాహార విలువలు అనుకున్నంత స్థాయిలో లేవన్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకొని ఆహార జాబితాలో మార్పులు చేసింది.ప్రాథమిక పాఠశాలల పిల్లలకు వంద గ్రాముల వరకు అందించే తృణధాన్యాల వాటా 90 గ్రాములకు, ప్రాథమికోన్నత విద్యార్థులకు 150 నుంచి 125 గ్రాములకు తగ్గించారు.సబ్సిడీ పై తృణధాన్యాలు అందిస్తున్నందున అప్పడు ఈ వాటా తగ్గడంతో దాదాపు రూ. 600 కోట్లు వరకు ఆదా అవుతుందని అంచనా వేశారు. ఆహారభ్రత చట్టంకింద బియ్యం కిలో రూ 3,గోధుమలు కిలో రూ 2 వంతున ఇచ్చేవారు. ఈ మధ్యాహ్న భోజనం తయారీ ఛార్జీలో కూడా మార్పు వచ్చింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల భోజనము తయారీకి అప్పుడు ఇస్తున్న రూ 3-86 నుంచి రూ. 5-20 కి పెంచారు. అలాగే ప్రాథమికోన్నత విద్యార్థుల భోజనానికి రూ 8-28 వంతున చార్జీ పెంచారు. ప్రతి రెండేళ్ల కోసారి భోజనం తయారీ ఛార్జీలు సవరించాల్సి ఉంటుంది. ఆహారంలో అందించె నూనె లేదా కొవ్వు పదార్థాల వాటా పెరిగింది. ప్రాథమిక విద్యార్థులకు 5గ్రాముల నుంచి 10 గ్రాములవరకు, ప్రాథమికోన్నత విద్యార్థులకు 10గ్రాముల నుంచి 15 గ్రాములకు నూనె వాటా పెంచారు.పామోలిన్, కొబ్బరినూనె వనస్పతి, ఆముదం నూనెల మిశ్రమ నిష్పత్తిని సూచించారు. ఇవన్నీ చేస్తె పిల్లల్లో పౌష్టికాహార విలువలు 13 నుంచి 25 శాతం వరకు పెరుగు తాయని ప్రభుత్వం భావించింది. అయితే నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సంస్థ సిపార్సు మేరకు 25 నుంచి 30 శాతం వరకు కొవ్వు స్థాయి పెంచుకోవలసి ఉంటుదని కూరగాయలు పప్పు దినుసులు యధా ప్రకారం ఇవ్వాలని నిర్ణయించారు. ప్రాథమిక విద్యార్థులకు 50గ్రాములు, ప్రాథమికోన్నత విద్యార్థులకు 75 గ్రాముల వంతున కూరగాయలు అలాగే అందరికి 20 గ్రాముల వంతున పప్పు పదార్థలు అందించాల్సి ఉంటుందని నిర్ణయించినా ఈ మేరకు అమలు జరగక పోవడం విశేషం. ఏదేమైనా కొన్ని వేల కోట్లతో పిల్లల ఆకలి తీరుస్తున్న ఈ పథకం అక్రమార్కుల స్వాహా కారాదని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

-వార్త రీసెర్చ్ డెస్క్

బంజారాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కృషి

మంత్రి నాయిని నర్సింహా రెడ్డి

సేవాలాల్ మహరాజ్ అవార్డుల ప్రదానం

ఘనంగా 'మహాభోగ్ బండరో' పూజా కార్యక్రమం



గురువారం సభలో మాట్లాడుతున్న నాయిని, శంకర్‌నాయక్, రాములునాయక్, దైవజ్ఞనశర్మ తదితరులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : గిరిజనుల సమగ్రాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజనుల్లోని బంజారాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందుకుపోతుందని తెలంగాణ రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాల, కార్మికశాఖల మంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతి కశాఖ సౌజన్యంతో, తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ 279వ జయంతి ఉత్సవాలు'మహాభోగ్ బండరో' పూజా కార్యక్రమాలతో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నాయిని నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పలువురికి సేవాలాల్ మహరాజ్ అవార్డులను ప్రదానం, తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు శంకర్‌నాయక్ సేకరణ, రచనలో రూపొందిన బంజారా ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జీవితచరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సేవాలాల్ జయంతిని నిర్వహించుకోవడానికి 10లక్షల రూపాయలు కేటాయించిందని, నగరంలో అత్యంత విలువైన ప్రదేశం బంజారాహిల్స్‌లో బంజారా భవనానికి ఎకరం స్థలం కేటాయించడంతోపాటు ఇప్పటివరకు ఉన్న అడ్డంకులు తొలగిపోయి భవననిర్మాణానికి శంఖుస్థాపన చేయడం, వచ్చే శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ జయంతినాటికి భవననిర్మాణం కూడా పూర్తవుతుందని ఆయన అన్నారు. గిరిజనులకు రిజర్వేషన్ల పెంపు, పాఠ్యపుస్తకాల్లో సేవాలాల్ మహరాజ్ జీవితచరిత్ర, సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించడం తదితర తన దృష్టికి తీసుకువచ్చిన డిమాండ్లను ముఖ్యమంత్రి కెసిఆర్ వద్ద చర్చించి వాటన్నింటిని పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని హామీనిచ్చారు. జి.శంకర్‌నాయక్ అధ్యక్షోపన్యాసం చేస్తూ తెలంగాణ బంజారాలపాలిట సేవాలాల్ మహరాజ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. బంజారాల సంక్షేమానికి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. అయితే శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవురోజుగా ప్రకటించాలని, ఆయన జీవితచరిత్ర పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చాలని, వెంటనే రిజర్వేషన్లను 10శాతానికి పెంచాలని, విశ్వవిద్యాలయాల్లో గిరిజన పీఠం ఏర్పాటు, ప్రతీ మండలంలో బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ ఆలయాలను ప్రభుత్వమే నిర్మించాలని, ఆయా ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకుగాను సాధువులకు 6వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలన్న తమ తీర్మానాలను ప్రభుత్వానికి నివేదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాములునాయక్, కె.జయరామ్ గురుస్వామి, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, రాజునాయక్, రాంబాబునాయక్, కోటేశ్వరరావు, తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం కార్యవర్గం, అధికసంఖ్యలో బంజారాలు పాల్గొన్నారు.

ముహూర్తం కుదిరింది

25 నుంచి రికార్డు స్థాయిలో వివాహాలు

నింగిని తాకుతున్న పసిడి ధరల

హైదరాబాద్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ; తెలుగు రాష్ట్రాలు మళ్లీ పెళ్లి కళతో కిటకిటలాడనున్నాయి. మూడు నెలలుగా శుభ ముహూర్తాలు లేకపోవడంతో రెండు రాష్ట్రాలలో వివాహాది శుభ కార్యాలకు బ్రేక్ పడింది. మరో పది రోజులలో మూఢాలు ముగిసి పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కానుండటంతో వేలాది జంటలు ఒక్కటయ్యే ముహూర్తం కోసం ఎదురు చూస్తున్నాయి. మాఘ మాసంలోని ఈ నెల 25 నుంచి వరుసగా మూడు నెలల పాటు శుభ ముహూర్తాలు ఉండటంతో వివాహ వేదికలకు డిమాండ్ బాగా పెరిగింది. ముహూర్తాలు వివాహ వేదికలు లభించని వారు దేవాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రైవేటు విద్యా సంస్థలపై ఆధారపడుతున్నారు. వివాహ వేదికలను మూడు నెలలకు ముందే అడ్వాన్సులు చెల్లించి బుక్ చేసుకున్న వధూవరుల తల్లిదండ్రులు ఇక వివాహాలకు సంబంధించిన ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. దీంతో వివాహ ముహూర్తాలు ప్రారంభం కావడానికి వారం రోజులకు ముందే వస్త్రాలయాలు, షాపింగ్ మాల్స్‌లో కొనుగోల సందడి నెలకొంది. మరోవైపు, మరికొన్ని రోజులలో మూఢం ముగియనుండటంతో పసిడి ధరలకు రెక్కలొచ్చాయి. గత వారం పదిరోజులుగా క్రమక్రమంగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు ఒక్కసారిగా నింగిని తాకాయి. గురువారం రూ. 350 పెరగడంతో పది గ్రాముల బంగారం ధర రూ. 31,650కి చేరింది. డాలర్ విలువ పడిపోవడం, అంతర్జాతీయంగా సానుకూల పరిస్థితులు ఉండటంతో పాటు పెళ్లిళ్ల సీజన్ కావడంతో స్థానిక ఆభరణాల తయారీదారుల దగ్గర నుంచి భారీగా డిమాండ్ పెరిగింది. ఈ కారణాల వల్ల పసిడి ధర అమాంతం పెరిగిందని బులియన్ మార్కెట్ వరాలు వెల్లడించాయి. ఇక పసిడి బాటలోనే వెండి ధరలు కూడా ఒక్కసారిగా పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణాల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో వెండి ధర రూ. 720కి పెరిగింది.

టిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయంగా బిఎల్ఎఫ్

రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:తెలంగాణలో ఎక్కడ ప్రజాస్వామ్యయుతంగా కార్యక్రమాలు నిర్వహించుకునే పరిస్థితి లేదు బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్ ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణప్రజలు ఏ విధంగా వివిధరంగాల్లో అన్యాయానికి గురయ్యారు, ఇచ్చిన హామీలు ఏ విధంగా విస్మరించిన విషయాలను తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్యవంతులను చేయడం జరిపి వారిని జాగృతంచేస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 20న సంగారెడ్డిలో పెద్దఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించతలపెట్టామని, శేరిలింగంపల్లి అంబేద్కర్ విగ్రహం నుంచి సంగారెడ్డి వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. 25న మహబూబ్‌నగర్‌లో కూడా బహిరంగసభను నిర్వహించబోతున్నామని, జడ్చర్ల నుంచి పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించబోతున్నామన్నారు. ప్రధానంగా బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ ఇటు టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు మూడో ప్రత్యామ్నాయంగా ఆవిర్భవించబోతోందన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసంపని చేయడం లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ పిఎల్.విశ్వేశ్వరరావు, ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్‌మన్నారం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి జాతీయ స్కూల్‌గేమ్స్‌సెపక్‌తక్రా పోటీలు

ఫతేమైదాన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా స్కూల్‌గేమ్స్ ఆధ్వర్యంలో తెలంగాణ స్కూల్‌గేమ్స్ సౌజన్యంతో రేపటి నుంచి ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు 63వ జాతీయ స్కూల్‌గేమ్స్ సెపక్‌త్రకా అండర్ -14,17 సంవత్సరాల బాలబాలికల పోటీలు సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో వివిధ రాష్ట్రాల నుంచి సెపక్‌త్రకా క్రీడాకారులు పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈపోటీ లకు సంబంధించిన ఏర్పాట్లను సరూర్ నగర్ స్టేడియంలో ఇప్పటికే పూర్తి చేసినట్లే చెప్పారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి.మహేం దర్ రెడ్డి పోటీలను ప్రారంభించినున్నారు.

గ్లాస్ బ్లోవేర్‌లో నూతన ఆవిష్కరణ అవసరం : ఒయు రిజిస్ట్రార్ ప్రొ.గోపాల్‌రెడ్డి

టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఐఎస్ఎస్‌జి ఆధ్వర్యంలో ఒయులో 19వ జాతీయ సదస్సు ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త: ఉస్మానియా యూనివర్సిటీలో నాలుగు రోజుల పాటు ఇండియన్ సొసైటి ఆఫ్ సైన్టిఫిక్ గ్లాస్ బ్లోవేర్స్ (ఐఎస్ఎస్‌జి) 19వ జాతీయ సదస్సును ఓయూ, ఓయూ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఐఎస్ఎస్‌జి హైదరాబాద్ చాప్టర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఓయూ టెక్నాలజి కళాశాలలో సదస్సు ప్రారంభమైనది. ఈ సదస్సును ఓయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శివరాజ్,సదస్సు కన్వీనర్ ప్రొ.డి అశోక్, ఆర్గనైసింగ్ సెక్రటరీ బి రుక్కయ్యల అధ్యక్షతన ఓయూ టెక్నాలజీ కళాశాల వర్క్‌షాప్‌లో జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథులుగా ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. గోపాల్‌రెడ్డి, గౌరవ అతిథులుగా ఐఎస్ఎస్‌జి అధ్యక్షులు ఎన్.విశ్వనాథన్, ఓఎస్‌డి ప్రొ.కృష్ణారావుతో పాటు టియూఎన్‌టిఇఎ అధ్యక్షులు బి జ్ఞానేశ్వర్, టెక్నికల్ స్టాఫ్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎం శంకర్‌లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా రిజిస్ట్రార్ ప్రొ.గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల పురోగతిలో నూతనంగా వస్తున్న



గురువారం ఒయు టెక్నాలజి కళాశాల సదస్సులో మాట్లాడుతున్న ఒయురిజిస్ట్రార్ ప్రొ.గోపాల్‌రెడ్డి

గ్లాస్‌బ్లోయింగ్ టెక్నిక్స్ ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ దిశగా మరిన్ని పరిశోధనలు పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సదస్సు ఆర్గనైసింగ్ సెక్రటరీ రుక్కయ్య మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు ఈ కార్యక్రమంలో రెండు రోజులు వర్క్‌షాప్, రెడు రోజులు సదస్సు జరుగుతుందన్నారు. సదస్సుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరయ్యారని, గ్లాస్‌బ్లోయింగ్ టెక్నిక్స్‌లో ఇటీవల వస్తున్న మార్పులపై ప్రదర్శనలు కూడా ఈ సదస్సులో ఉంటాయన్నారు. అనంతరం వర్క్‌షాపులో టెక్నికల్ స్టాఫ్ ఉద్యోగులు వివిధ రకాల వేస్టేజ్ గ్లాసులను మళ్లీ పరిశోధనలకు పనికివచ్చేలా తయ్యారు చేస్తున్న దృశ్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేలకువేలు పరిశోధన గ్లాస్ పాత్రలను గొనడానికి కర్చుపట్టే రోజులలో ఈ టెక్నాలజితో అధ్యాపకులకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటునాయన్నారు.


అలాగే నేటి నుండి వర్క్‌షాప్, సదసులో వివిధ రకాల కళారూపాలతో పాటు, పరిశోధనా పరికరాలను తయారుచేసి అందు బాటులోకి తీసుకువచే విధానాలను ప్రతిభింబి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ చాప్టర్ ఐఎస్ఎస్‌జి అధ్యక్షులు పిచంద్రశేకర్, వర్క్‌షాపు కన్వీనర్ కె.మాణిక్‌రావు, ఓయూ ఉద్యోగ సంఘాల నాయకులు శంకరయ్య, వెంక టేశ్వర్లు, అశోక్ కుమార్, నరేష్, విజయ్‌కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో ప్రారంభమైన తైక్వాండో ఛాంపియన్‌షిప్

గచ్చిబౌలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : గచ్చిబౌలిలోని జీఎంసి బాలయోగి స్టేడియంలో గురువారం మొదటి చీఫ్ మినిస్టర్ కప్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 'ఓపెన్ తెలంగాణ తైక్వాండో క్యోర్గీ అండ్ పూమ్‌సే ఛాంపియన్‌షిప్' పేరుతో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో తెలంగాణలోని 29 జిల్లాల నుంచి విచ్చేసిన దాదాపు 1,360మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ ఛాంపియన్‌షిప్ ఈనెల 17వ తేదీ వరకు కొనసాగనుంది. గురువారం ఉదయం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖమంత్రి మహేం దర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. క్రీడా కారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక బడ్జెట్‌ను ఏర్పాటు చేసి తోడ్పాటు అందిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను పుర స్కరించుకొని తైక్వాండో ఛాంపియన్‌షిప్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఒలం పిక్స్‌లో భాగమైన ఈ క్రీడలో తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు ఉత్తమంగా రాణించాలని, దేశానికి ప్రాతినిధ్యం వహించడంతో పాటు ఒలంపిక్స్ పత కాలు తెచ్చే స్థాయికి ఎదగాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ తెలం గాణ స్టేట్ (సాట్స్) చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, గచ్చి బౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, ఒలంపిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్య క్షుడు రంగారావు, తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శి సంపూర్ణం,ఉపాధ్యక్షుడురమేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాండ్‌ల పేరుతో బాదుడు!

జనరిక్ ఔషధాలను ప్రిస్క్రిప్షన్‌లో సూచించని వైద్యులు



హైదరాబాద్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:వైద్యం ఇప్పటికీ సామాన్యుడికి అందని ద్రాక్షే. అనారోగ్యం పాలై వైద్యానికి గానూ ఆస్పత్రి గడప తొక్కితే అయ్యే ఖర్చులు రూ.వేలు, లక్షలు అవుతున్నాయి. ఆస్పత్రిలో అడుగుపెట్టిన కాన్నుంచి డిశ్చార్జి అయ్యేంత వరకు ప్రతి దానికి బిల్లులు వేసి ప్రజల జేబులను ఆస్పత్రి యాజమాన్యం గుల్ల చేస్తోంది. రోగులకు రాసే మందులు సైతం అధిక ధరలవే రాస్తున్నారు. దీంతో ప్రజలు తక్కువ ఖర్చు మందులతో నయమయ్యే జబ్బులకు సైతం అధిక ధరలు పెట్టి మందులను కొనుగోలు చేస్తున్నారు. జలుబు, జ్వరం కాన్నుంచి గుండె సంబందిత రోగాలకు వైద్యులు బ్రాండెడ్ మందులనే రాస్తున్నారు. చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు సైతం జనరిక్ మందులు(వ్యాధిని తగ్గించగలిగే సామర్థ్యం ఉన్న మూల రసాయనిక పదార్థం) కాకుండా వివిధ ఫార్మా కంపెనీలు ఉత్పత్తి చేసే బ్రాండెడ్ మందులనే వైద్యులు ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారు. ఉదాహణకు పారాసిటమాల్ ట్యాబ్లెట్‌లు రూ.6 నుంచి 45 రూపాల వరకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే రూ.6 రూపాలు ఖరీదు ఉండే జనరిక్ మందులను చాలా మంది రాయటం లేదు. అధిక ధర ఉన్న బ్రాండెడ్ మందులనే రాస్తున్నారు. ఎందుకంటే తక్కువ ధర ఉన్న మందులపై మెడికల్ షాపులకు లాభం ఉండదు. అధిక ధర ఉన్న మందులపైనే వారికి లాభం ఉంటోంది. అదే విధంగా మెడికల్ షాపు నిర్వాహకులతో వైద్యులకు సంబంధాలుంటాయి. వారి దగ్గర లభించే మందులనే ముందస్తు ఒప్పందంలో భాగంగా వైద్యులు రాయాల్సి ఉంటోంది. ఇందులో వైద్యులకు కూడా కమీషన్లు ఉంటాయి. పుట్టిన రోజు, పెళ్లి రోజు పేర్లతో బహుమతులు, టూరు ప్యాకేజీలు మందుల కంపెనీలు ఆఫర్ చేస్తుంటాయి.

వైద్యులు రాసే మందులు దేనికి పనిచేస్తుందో చాలా మందికి అవగాహన ఉండదు. డాక్టర్, నర్సులు, మందుల షాపు నిర్వాహకులకు తప్ప ఎవ్వరికి ఉండదు. వైద్యులు ఏ మందులు రాస్తే అది వేసుకోవాల్సిందే. ఎంత ఖరీదైనా డబ్బులు పెట్టి కొనుగోలు చేయాల్సిందే. అదే మందు తక్కువ రేటుకు దొరుకుతుందనే విషయం చాలా మందికి తెలియదు. బ్రాండ్ మందులకు ఏమాత్రం తీసిపోని జనరిక్ మందులు అందుబాటులో ఉంటాయని అవగాహన ఉండదు. ఒక వేళ ఉన్నా...జనరిక్ మందుల్లో నాణ్యత ఉండదూ అపోహా కలిగించే వారు అధికం. దీనిపై ప్రజల్లోనూ సరైన అవగాహన లేదు. మరో విషయం ఏందంటే చదువుకున్న వారిలో సైతం జనరిక్ మందుల గురుంచి పూర్తి అవగాహన లేదు. ఇదిలా ఉంటే వైద్యులు మాత్రం తాము రాసే మందులను మాత్రమే వేసుకోవాలంటారు. వెరే మందులను కొనుగోలు చేస్తే వైద్యం చేయడానికి నిరాకరిస్తారు. ప్రజల్లో కూడా జనరిక్ మందులపై అపోహాలు ఉన్నాయి. జనరిక్ మందులనేవి పనిచేయవని, నాణ్యత లేనివని, తగిన మోతాదులో మందు ఉండదని, తయారు చేసే విధానంలో సాంకేతిక నైపుణ్యం పాటించరని.. .అందువల్లే చౌక ధరలకు విక్రయిస్తున్నారని దుష్ప్రచారం సాగుతోంది. ప్రజల్లో కూడా ఈ రకమైన అపోహాలు ఉన్నాయి. పైగా రూ.5 ఖరీదు చేసే టాబ్లెట్‌ను రూ.1కే ఎలా ఇస్తారు? అంత తక్కువ ధరకు ఎలా దొరుకుతుంది? అనే ప్రశ్నలు. 500 మిల్లీ గ్రాముల మందులో 200 మిలీగ్రాముల మందే ఉంటుందని ప్రచారం చేస్తున్నారు. దీంతో ప్రజల్లో కూడా చాలా సందేహాలు వెంటాడుతున్నాయి.

ఎందుకింత తేడా :ఒక జబ్బుకి మందు తయారు చేయాలంటే ఎంతో పరిశోధనవసరం ఉంటుంది. పెద్ద పెద్ద ల్యాబరేటరీలు, వందలాది మంది శాస్త్రవేత్తలు, వారికి జీతభత్యాలు, రీసెర్చ్‌పై భారీగా వ్యయం పెట్టవలసి ఉంటోంది. ఇలా అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించాలి. కానీ ఇంత ఖర్చుపెట్టి కనుగొన్న మందును ప్రైవేట్ సంస్థలు, కంపెనీలే భరిస్తున్నాయి. కొత్తగా కనిపెట్టిన మందులపై పేటెం ట్ రైట్స్(మోథో హక్కులు) ప్రపంచ వ్యాప్తంగా వారికే ఉంటు న్నాయి. సాధారణంగా ఈ పేటెంట్ హక్కులు 15 నుంచి 20 సంవత్సరాలు మందును కనిపెట్టిన సంస్థకే ఉంటాయి. ఈ కాలంలో ఆ మందును ఎంత ధరకైన అమ్ముకునే వెసులుబాటు ఉంటోంది. దీని కారణంగానే ఆయా కంపెనీలు అధిక ధరలను నిర్ణయించి మార్కెట్‌లో మందులను వదులుతున్నారు. ఆ బ్రాండెడ్ కంపెనీకి ఉన్న ఆ కాలపరమితి ముగిసిన తరువాత ఇతర కంపెనీలు ఆ మందును తయారుచేసుకొని విక్రయించవచ్చు. పేటెంట్ ముగిసిన తర్వాత మందును మొదట తయారు చేసిన కంపెనీకు కూడా పోటీలో నిలబడటానికి తాను కూడా జనరిక్ మందులు తయారు చేసి తక్కువ ధరకు అమ్ముతుంది. పేటెంట్ ముగిసిన తర్వాత పరిశోధన, అభివృద్ధి, క్లినికల్, మార్కెటింగ్ ఖర్చులు ఉండవు. అందుకే ఇంతకు ముందు అధిక ధరకు అమ్మిన మందు పేటెంట్ కాలపరిమితి ముగిసినంకా తక్కువ ధరకు దొరుకుతున్నాయని వైద్యవర్గాల ద్వారా తెలుస్తోంది. మరో పక్క జలుబు, దగ్గు, జ్వరం, నొప్పులు ఇతర చిన్న చిన్న జబ్బులకు సంబంధించిన రోగాలకు మందులు జనరిక్ మెడికల్ షాపుల్లో దొరుకుతున్నాయి. కానీ ఖరీదైన మందులు మాత్రం దొరకటం లేదు. జనరిక్ మందుల షాపులు కూడా నగరంలో చాలా తక్కువగా ఉన్నాయి. వీటి సంఖ్య కూడా పెరగాల్సి ఉంది. జనంలో ఈ జనరిక్ మందుల వినియోగంపై అవగాహనను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. గతంలో ప్రధాని నరేంద్రమోడి వైద్యులు జనరిక్ మందులనే రాయాలి అని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇది అమలు అయ్యే విధంగా గట్టి మార్గదర్శకాలను ప్రభుత్వాలే రూపొందిచాల్సిన అవసరం ఉంది.

హక్కులను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం

తెలంగాణ సామాజిక పోరాట సమితి

పంజాగుట్ట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని తెలంగాణ సామాజిక పోరాట సమితి ఆరోపించింది. సామాజికవర్గాలైన బహుజనులను ఏకం చేసేందుకు ఈ నెల 18న బోడుప్పల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సంతోష్ తెలిపారు. ఈ మేరకు గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో ఆయన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, తెలంగాణ మున్నూరు కాపు జేపీసీ చైర్మన్ కొండ దేవయ్య, ఎంబీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు బెక్కం వెంకట్‌లతో కలిసి ఆయన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయమే తమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. బహిరంగ సభకు వివిధ సంఘాల అధ్యక్షులు, మేథావులు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపా రు. అంతే కాకుండా పోరాట యోధుల వంశీకులను కొమురం సోనేరావు, చాకలి రామచంద్రం, దొడ్డి బిక్షపతి, పీడీఎస్‌యూ, గోండు జాతి వారసులను ఈ సభలో సన్మానిస్తున్నట్లు చెప్పారు.

కాళేశ్వరం సందర్శనకు రావాలని కేంద్రమంత్రులు గడ్కరీ,హార్షవర్ధన్లకు ఆహ్వానం

దేవాదులకు రూ.450 కోట్లు, భీమాకు రూ.35 కోట్లు విడుదల చేయాలి

పట్టిసీమలో తెలంగాణ రాష్ట్ర వాక్కు 45 టిఎంసీలని మంత్రిహరీష్ వాదన

బ్రిజేష్ ట్రిబ్యునల్ తుది తీర్పు తర్వాతే కృష్ణా బోర్డు పరిధి ఖరారు

కేంద్ర జలవనరుల సమావేశం అసంపూర్తిగా ముగింపు: మంత్రి అసంతృప్తి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఫిబ్రవరి15: బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ అవార్డు కెఆర్ఎంబీ పరిధిలోకి ప్రాజెక్టులను తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు కోరారు. అప్పుడే రాష్ట్రాలకు కేటాయించిన నీటిని విజయవంతంగా వినియో గించుకోవచ్చునని ఆయన చెప్పారు. గురువారం ఢిల్లీలో కేంద్ర జలవనరుల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్టులో తెలంగాణకు 45 టిఎంసీల హక్కు ఉందని వాదించినట్లు హరీష్‌రావు తెలిపారు. ఈ సమావేశం అసంపూర్తిగా ముగిసిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే సమావేశంలోనైనా స్పష్టత వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు కేంద్ర మంత్రులు గడ్కరీ, హార్షవర్ధన్‌లను ఆహ్వానించానని మంత్రి తెలిపారు. అందుకు వారు సుముఖత చూపారని అన్నారు. అభినందనలతో పాటు ఆర్థిక సహాయం కూడా చేయాలని గడ్కరీని కోరినట్లు హరీష్‌రావు చెప్పారు. ఏఐబిపి కింద తెలంగాణ నుంచి ఎంపికైన 11 ప్రాజెక్టులలో ఇప్పటికే 2 ప్రాజెక్టులు పూర్తయ్యాయని, మరో ఆరు ప్రాజెక్టులు జూన్ 2018 నాటికి పూర్తి కానున్నాయని మంత్రి తెలియజేశారు. 2019 మార్చి టార్గెట్‌గా చేసుకుని మిగిలిన ప్రాజెక్టులను పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. క్యాడ్వామ్ కింద అడిగిన వెయ్యి కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని మంత్రి కోరారు. అందులో దేవాదులకు కేటాయించిన రూ.450ను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని అడిగారు. భీమా ప్రాజెక్టులకు రావాల్సిన రూ.35 కోట్లను కూడా వెంటనే విడుదల చేయాలని కోరినట్లు చెప్పారు. ఎఫ్ఆర్‌బిఎం పరిధిలోకి రాకుండా నాబార్డు ద్వారా రాష్ట్రాలకు నిధులు ఇచ్చినప్పుడే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన లక్ష్యాలను చేరవచ్చని తాను వివరించానని మంత్రి హరీష్‌రావు తెలిపారు. అప్పుడే ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తయి రైతులకు మేలు జరుగుతుందన్నారు. తన అభిప్రాయాలతో కేంద్ర మంత్రి గడ్కరీ సూత్రప్రాయంగా ఏకీభవించారని హరీష్‌రావు చెప్పారు. అని రాష్ట్రాల మంత్రుల అభిప్రాయాలతో నివేదిక సమర్పిస్తే కేబినెట్ ముందు పెడ్తానని గడ్కరీ హామీ ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర అటవీ,పర్యావరణ మంత్రి హార్షవర్ధన్‌తో మంత్రి హరీష్‌రావు సమావేశమయ్యారు. సీతారామ ప్రాజెక్టు పర్యావరణ, వన్యప్రాణి అనుమతులను మంజూరు చేయాలని కేంద్ర మంత్రి హార్షవర్ధన్‌ను అడిగామని చెప్పారు. పాలమూరు రంగారెడ్డి మొదటి దశ అటవీ అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు హరీష్‌రావు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇచ్చినందుకు కేంద్ర మంత్రికి ధన్యవాదాలు చెప్పామని మంత్రి పేర్కొన్నారు.



గురువారం పవన్‌తో భేటీ అయిన యోగేంద్ర యాదవ్

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసిన యోగేంద్ర యాదవ్

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: స్వరాజ్ అభియాస్ నేత, అమ్ ఆద్మీ మాజీ కార్యనిర్వాహఖ సభ్యుడు యోగేందర్ యాదవ్ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను గురువారం సాయంత్రం నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో కలుసుకున్నారు. ఇటీవల అనంతపురం జిల్లాలో జరిపిన పర్యటన వివరాలను యోగేందర్ యాదవ్ పవన్‌కళ్యాణ్‌కు వివరించారు. ఢిల్లీకి చెందిన తాను ఆంధ్రప్రదేశ్ అంటే పచ్చటి పొలాలు, గోదావరి, కృష్ణా నదులతో కళకళ లాడుతుందని మాత్రమే తనకు తెలుసుకునని, కానీ అనంతపురం చూసిన తరువాత తన అభిప్రాయం మారిపోయిందని తెలిపారు. అనంతపురం జిల్లా కరువు, నిరుద్యోగం, ఆకలి బాధలు, నేతన్నల కష్టాలు చూసి తాను చలించిపోయానని చెప్పారు. బునేల్ ఖండ్ మాదిరిగానే అనంతపురం జిల్లా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన కార్యాలయానికి వచ్చిన యోగేందర్‌యాదవ్‌కు పవన్‌కళ్యాన్ సాదరంగా స్వాగతం పలికారు.

పవన్ కళ్యాణ్‌ను కలిసి చలసాని శ్రీనివాసరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాసరావు గురువారం సాయంత్రం జనసేన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను కలుసుకున్నారు. పవన్ కళ్యాణ్ చొరవతో ఏర్పాటైన జాయింట్ ఫాక్ట్స్ ఫైండింగ్ కమిటీకి ఆయన సంఘీభావం ప్రకటించారు. శుక్రవారం జరనున్న జాయింట్ ఫాక్ట్స్ ఫైండింగ్ కమిటీ తొలి సమావేశానికి తమ సమితి ప్రతినిధులతో కలిసి హాజరవుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఎంత ఇచ్చిందో, ఎంత ఖర్చుఅయిందో, ఇంకా ఎంత రావాల్సిందో ఎంత ఉందో లెక్కలు తేల్చవలసి ఉందో తేలాలన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌తో కొంత సమయం ఏకాంతంగా చర్చించారు.

కేంద్రమంత్రులు పురుషోత్తం, రాంవిలాస్ పాశ్వాన్‌లతో దత్తాత్రేయ సమావేశం

రాష్ట్రంలో కంది, ఎర్రజొన్న పంటలకు పరిహారమివ్వాలని, మద్దతు ధరతో వెంటనే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి పురుషోత్తం రూపాలను..కేంద్ర మాజీమంత్రి ఎంపీ బండారు దత్తాత్రేయ గురువారం న్యూఢిల్లీలో కలిశారు. ఈసందర్భంగా ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలతో నిజామాబాద్, నిర్మల్, మంచిరాల్య ప్రాంతాల్లో 4221 హెక్టార్లలో 6710 మంది రైతులు మొక్కజొన్న, కంది, వరిధాన్యం, పసుపు తదితర పంటలను తీవ్రంగా నష్టపోయారని వీరికి పంట నష్టపరిహారం అందించాలని రూపాలను దత్తాత్రేయ కోరారు. ఇందుకు స్పందించిన కేంద్రమంత్రి ఈ పంట నష్టం వెంనటే నివేదిక పంపామని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామని..ఆనివేదిక రాగానే తగు పరిహారం ఆందించే ప్రయత్నం చేస్తామని దత్తాత్రేయకు హామిచ్చారు. అలాగే కేంద్ర పౌర సరపరాల శాఖమంత్ర రాంవిలాస్ పాశ్వన్‌తో కూడా ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో కంది పంటను 1.5 లక్షల టన్నుల్లో ఈసారి గణనీయంగా రైతులు సాగు చేశారని దీంతో టన్నుకు రూ.4 వేలకే కొనుగోలు చేస్తున్నారని..కానీ రైతులకు మద్దతు ధర లభించాలంటే రూ.5450లకు కొనుగోలు చేయాలని కోరారు. ఈవిషయాన్ని పరిశీలించి రైతులకు తగు న్యాయం చేస్తానని పాశ్వన్..దత్తాత్రేయకు హామి ఇచ్చారు

మూసీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన

ఇరువైపుల రహదారులు...ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వే

రెండింటిని కలుపుతూ అనుకూలంగా ప్రణాళిక సిద్ధం చేయండి మంత్రి కెటిఆర్ సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మూసి అభివృద్ధి కోసం ఒక మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేయాలని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ శాఖపై బేగంపేట క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నగరంలోని మూసి రివర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ కార్యక్రమాలపై ప్రధాన చర్చ జరిగింది. మూసి నది అభివృద్ధి, సుందరీకరణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ తయారు చేయాలన్నారు. మూసి మొత్తాన్ని సర్వే చేయాన్నారు. దీని కోసం సుమారు 40కిలోమీటర్లను డ్రోన్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజానంతో సర్వే చేయాలన్నారు. దీంతో పాటు గతంలో ఉన్న సాటిలైట్ మ్యాపులతో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అధ్యయనం చేయాలని, ఇప్పటికే ప్రభుత్వ పరిశీలిస్తున్న మూసినది వెంట ఉన్న రహదారులపై మంత్రి సమీక్షించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుకూలంగా ఉన్న నదికి ఇరువైపుల రహదారులు, నదిపై నుంచి ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ వే, రెండింటిని కలుపుతూ కూడిన ప్రణాళిక రూపొందించాలన్నారు. వీటి కోసం అయ్యేఖర్చు, సాధ్యాసాధ్యాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. దీంతో పాటు ప్రస్తుతం ఉన్న రహదారులకు అనుబంధంగా రూపకల్పన చేస్తున్న బ్రిడ్జిల డిజైన్లు, నిర్మాణం సైతం చారిత్రక, సంస్కృతికి అద్దంపట్టేలా ఉండాలన్నారు. నగర పరిధిలోని చెరువుల అభివృద్ధి ప్రణాళికలను మంత్రి సమీక్షించారు. ఔటర్ రింగ్ రోడ్డులోపల ఉన్న చెరువులను దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించుకుని దశల వారీగా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. ప్రధానంగా ఈ సంవత్సరం వర్షాకాలం నాటికి కనీసం 50 చెరువులను అభివృద్ధి చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. ఇప్పటికే 20 చెరువుల అభివృద్ధి, సుందరీకరణ ప్రణాళికలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. వీటితో పాటు దుర్గం చెరువు సుందరీకరణ వేగంగా జరుగుతుందని, వర్షాకాలం నాటికి ఆయా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగించడంతో పాటు, బండ్‌ను అభివృద్ధి చేయడం లాంటి పనులు ప్రారంభించాలన్నారు. చెరువులను అభివృద్ధి చేసే లోపు అవి కబ్జాలకు కాకుండా ఉంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్‌లతో మాట్లాడాలని అధికారులను మంత్రి ఆదేశించారు

'నైతిక విలువలు పాటించని వైద్యునిపై మెడికల్ కౌన్సిల్ చర్యలు'

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ధనార్జనే ధ్యేయంగా నైతిక విలువలకు తిలోదకాలిస్తున్న వైద్యులపై మెడికల్ కౌన్సిల్ చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ పేరుతో డబ్బులు వసూలు చేసి తగిన ఫలితం చూపించని ఇష్రతుల్లాఖాన్ అనే వైద్యుని రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. సదరు వైద్య చికిత్సలు నిర్వహించడానికి వైద్యుడు ఎలాంటి ప్రత్యేక శిక్షణ తీసుకొనప్పటికీ డబ్బులు వసూలు చేసిన విషయం రుజువు కావడంతో రెండేళ్ల పాటు ఆయన గుర్తింపును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ వైద్యుడు సరైన విద్యార్హతలు లేకుండానే వైద్య చికిత్సలు నిర్వహిస్తున్నాడనీ, రోగికి ఏ తరహా వైద్యం అందించాలో సైతం తెలియకుండా అతనిని అయోమయానికి గురి చేశాడని పేర్కొంది. కాగా, వైద్యుల వైఖరితో మొత్తం పవిత్రమైన వృత్తికే చెడ్డ పేరు వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో కఠిన వైఖరితో వ్యవహరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల కరీనంగర్ జిల్లాలో కడుపునొప్పితో వచ్చిన విద్యార్థులకు అవసరం లేనప్పటికీ ఆపరేషన్లు చేయడంతో పాటు డెలివరీ కోసం వచ్చిన గర్భిణులకు నార్మల్ డెలివరీ అవకాశం ఉన్నప్పటికీ ఎక్కువ మొత్తంలో డబ్బులు లాగే ఉద్దేశ్యంతో సిజేరియన్లు నిర్వహించిన ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. దీనిపై వైద్యులకు వ్యతిరేకంగా మీడియాలో అనేక కథనాలు కూడా వచ్చాయి. దీంతో స్పందించిన ప్రభుత్వం వైద్యుల బాగోతంపై విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ విచారణ ఇలా సాగుతుండగానే ఇద్దరు వైద్యులను పోలీసులు అరెస్టు చేశారు. కాగా, విచారణ పూర్తయి వైద్యులు కేవలం ధనదాహంతోనే అనైతిక చర్యలకు పాల్పడ్డారని నిరూపితమైనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

రైతులకు గిట్టుబాటు ధరల కోసం చట్టం తీసుకురావాలి: ప్రొ.కోదండరాం



గురువారం హైదరాబాద్‌లో జరిగిన రైతు సదస్సులో మాట్లాడుతున్న ప్రొ కోదండరాం

తార్నాక, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: రైతులకు గిటుబాటు ధర కల్పించడం, వారికి రుణవిముక్తుల్ని చేసేందుకు ప్రభుత్వం చట్టం తీసుకురావాలని టి.జే.ఏసీ చైర్మన్ ప్రొ. కోదండరాం డిమాండ్ చేశారు. అకిలభారత రైతాంగ పోరాట సమన్వయ సమితి (ఏఐకెఎస్‌సీ) అద్వర్యంలో తార్నాకలోని మర్రికృష్ణ రెడ్డి పంక్షన్ హాల్లో కిసాన్ ముక్తి సదస్సు నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 190 రైతు సంఘాలు, తెలంగాణ నుంచి 24 రైతు సంఘాలు వివిద ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రొ. కోదండరాం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైతులు అప్పుల పాలు అవ్వడం అందోళన కల్గిస్తుందన్నారు. రైతుకు గిట్టుబాటు ధర, రుణ విముక్తి అనేది ఒక హక్కుగా భావించాలన్నారు. నేడు దేశ వ్యాప్తంగా రైతు సంఘాలు ఒక్కటయ్యాయన్నారు. రైతు సమస్యలు తీవ్రంగా ఉన్నాయనడానికి ఇది నిదర్శణమన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం నుంచి చర్యలు సంతృప్తి కరంగా లేవన్నారు. తెలంగాణ రైతులు దేశానికి అదర్శంగా నిలువాలన్నదే తన అకాంక్ష అన్నారు. నేడు రైతులు వ్యవసాయం చేయలేని పరిస్థితులు నెలకొని సంక్షోభంలోకి వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. అనంతరం ఏఐకెఎస్‌సీ జాతీయ కార్యవర్గ సభ్యులు యోగేంద్ర యాదవ్, డా. సునీలం, అలిండియా కిసాన్ మజ్దూర్ సభ ప్రసిడెంట్ వేముల పల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ ఒకే వేదికపైకి రైతు సంఘాలు రావడం చారిత్రాత్మక పరిణామం అన్నారు. ఇటివల పార్లమెంట్‌లో చర్చజరుగడం తమ దేశ వ్యాప్త ఐక్య పోరాట ఫలితమే అన్నారు. రైతులకు కనీస మద్దతు ధరల గురించి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో మొదటిసారిగా పేర్కోనడం, బిజెపి ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చనున్నట్లు ప్రటించిందన్నారు. ఇదంతా తమ ఉద్యమాల విజయమే అన్నారు. రైతులకు ప్రభుత్వం ఎంతో చేయవలసి ఉంది. కాని ఏమి చేయడంలేదన్నారు. ఇప్పటికి రైతులకు కనీస మద్దతు ధర విషయంలో రైతులను మోసం చేస్తుందన్నారు. తప్పుడు లెక్కలు చూపిస్తుందన్నారు. కిసాన్ ముక్తి బిల్లును పార్లమెంట్‌లో సాధించుకునేందుకు రైతు సంఘాలు ఐక్యంగా పోరాటం చేయాలని కోరారు. ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీల వైకరిని చెప్పేందుకు ఒత్తిడి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. ప్రకాష్, కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, సంస్థ ప్రతినిధులు విస్సా కిరణ్‌కుమార్, కన్నెగంటి రవి, ఉపేందర్‌రెడ్డి, భూతం వీరన్న, కన్నెగంటి రవికుమార్‌తో పాటు వివిద ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏసిబి వలలో పంచాయతీరాజ్ డిఇఇ

రూ.85వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు





మీడియాతో మాట్లాడుతున్న ఎసిబి డిఎస్పీ ప్రతాప్‌కుమార్ వృత్తంలో ఉన్న వ్యక్తి చంద్రప్రకాశ్, స్వాధీనం చేసుకున్న నగదు

చేర్యాల, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డీఈఈ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ప్రధానమంత్రి నిధుల ద్వారా సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రం నుండి నర్సాయపల్లి మెయిన్‌రోడ్డు మధ్య నుండి క్రాస్ రోళ్ళబండ వరకు వేసే తారు రోడ్డు విషయమై కాంట్రాక్టరు ఎండీ రహీం వద్ద డీఈఈ చంద్రప్రకాశ్ డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రూ.74 లక్షలతో ఫిబ్రవరి-2017 వరకు కాంట్రాక్టరు పూర్తి చేయాల్సిన పనిని నాణ్యత లేదని డీఈఈ పదే పదే ఇబ్బందులకు గురి చేసి రూ.లక్ష 10వేలు డిమాండ్ చేయడంతో తన వద్ద అంత డబ్బు లేదని రూ.85వేలు ఇస్తానని చెప్పి రహీం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. గురువారం డీఈఈ చంద్రప్రకాశ్ చేర్యాలలోని తన ఇంట్లోనే ఉన్నాడన్న సమాచారంతో రహీం రూ.85వేలు తీసుకెళ్ళి ఇచ్చాడు. అక్కడే ఉన్నా ఏసీబి అధికారులు రెండ్ హ్యాండ్‌గా అతన్ని పట్టుకున్నారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేసి హైదరాబాద్‌లోని సివిల్ కోర్టుకు తరలించారు. డీఎస్పీతో ఇన్‌స్పెక్టర్లు గంగాధర్, మురళిమోహన్, విజయ్‌కుమార్ సిబ్బంది పాల్గోన్నారు.

లంచం అడిగితే సమాచారం అందించండి: ఎసిబి డిఎస్పీ ప్రతాప్‌కుమార్ ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే అధికారులు లంచం అడిగితే తమకు సమాచారం అందించాలని ఏసీబీ డీఎస్పీ ప్రతాప్ కుమార్ ప్రజలకు సూచించారు. ప్రభుత్వం నుంచి వేలాది రూపాయల వేతనాలు తీసుకుంటున్న ఉద్యోగులు అవినీతికి పాల్పడి జైలుపాలు కావొద్దని తెలిపారు.

స్ఫూర్తి ప్రదాత ధర్మభిక్షం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖ కమ్యునిస్టు, పార్లమెంట మాజీ సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకటరెడ్డి అన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో ఎందరో యువకులను కమ్యునిస్టులుగా తయారు చేశారన్నారు. మూడుసార్లు ఎంఎల్ఏ, రెండుసార్లు ఎంపిగా ప్రజల వాణిని చట్టసభల్లో బలంగా వినిపించాడన్నారు. ధర్మభిక్షం 96వ జయంతి సందర్భంగా గురువారం మఖ్దూంభవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉజ్జని రత్నాకర్‌రావు, సిపిఐ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, టి వెంకటరాములు, ఇ.టి.నర్సింహ, రిటైర్డ్ జడ్జి కాంతయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ కమ్యునిస్టు పార్టీలోనే కాకుండా, ఆయన శిష్యులు ఇతర పార్టీల్లో ఎదిగారన్నారు. ధర్మభిక్షం తనకు రాజకీయ గురువు అని ప్రతాప్‌రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లాలో అనేక మందికి విద్యాబుద్ధలతో పాటు నాయకత్వ లక్షణాలను నేర్పిన వ్యక్తి అంటూ కొనియాడారు.

'ఎన్‌హెచ్‌ల నిర్మాణ పనులు, కొత్త ప్రతిపాదనలపై సమీక్షించిన మంత్రి తుమ్మల'

హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ప్రతిపాదించిన జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు డిపిఆర్ తయారీ, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఎన్‌హెచ్‌ల ప్రస్తుత స్థితి, ఇప్పటివరకు అయిన పురోగతి, ఆలస్యానికి కారణాలు అర్‌అండ్‌బి శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. గురువారం ఆర్‌అండ్‌బి ఈఎన్‌సి కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఎన్‌హెచ్‌ఏఐ ఈఎన్‌సి గణపతిరెడ్డి, అధికారులు, ఇతర రాష్ట్ర ఎన్‌హెచ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎన్‌హెచ్‌ల పనులు, ఇతర భవనాల నిర్మాణాల పనులన్నింటిని ఒక్కొక్క దాన్ని వివరంగా సమీక్షించారు. ఇందులో ప్రధానంగా డిపిఆర్ తయారీ నెపంలో విలువైన పనికాలాన్ని కోల్పోతున్నందున మంత్రి అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేంద్రం నుండి సాధించుకున్న రోడ్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ద్వారా చేపట్టిన పనులను తుమ్మల సమీక్షించారు. అదేవిధంగా భూసేకరణ అడ్డంకులను అధిగమించేందుకు తగిన సూచనలను ఆయన చేశారు. ఇదిలా ఉండగా గత 6వ తేదీన ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ కార్యాలయంలో తమ ప్రతినిధి బృందం కలిసి తెలంగాణ రోడ్ల అభివృద్ధిపై చర్చించామని, అందులో కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న కొన్ని అనుమతుల విషయమై లేఖ అందించారు. ఆ పర్యవసానంగా ఆయా పనులను నాగేశ్వరరావు ఈ సమావేశంలో సమీక్షించారు. దీనిలో ముఖ్యంగా గతంలో కేంద్రం ప్రకటించిన ఎన్‌హెచ్‌లకు నోటిఫికేషన్లు విడుదల చేయాలని మంత్రి కోరారు. అలాగే ఇప్పటికే ఎన్‌హెచ్‌లుగా ఉన్న రోడ్ల నిర్వహణకు కేంద్రం ఇచ్చే నిధులు అరకొరగా ఉండటం సదరు నిర్వహణ భారంగా పరిగణించడం కేంద్రాన్ని నిర్వహణ గ్రాంటును పెంచేందుకు తుమ్మల కోరారు. ఇప్పటి వరకు కేంద్రం ప్రకటించిన 25 నూతన ఎన్‌హెచ్‌కు 3155 కి.మీ. పొడవుకు అదనంగా మరో 1207 కిమి. పొడవు గల 11 రోడ్లను ఎన్‌హెచ్‌లుగా బదలాయించేందుకు మంత్రి అభ్యర్థించారు. అంతరాష్ట్ర అనుసంధాన పథకంలో భాగంగా రాష్ట్రానికి రూ.190.10 కోట్ల వరకు పథకాలు సిద్ధం చేసి కేంద్ర మంత్రికి తుమ్మల సమర్పించారు.

ఐపిఎల్ 2018 షెడ్యూల్

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: ఏప్రిల్ 7న ముంబైవేదికగా ముంబై-చెన్నై జట్ల మధ్య తొలి మ్యాచ్
ఏప్రిల్ 8న ఢిల్లీ వేదికగా ఢిల్లీ-పంజాబ్ జట్ల మధ్య మ్యాచ్..(సాయంత్రం4 గం.లకు)
ఏప్రిల్ 8న కోల్‌కతా వేదికగా కోల్‌కతా-బెంగుళూరు జట్ల మధ్య మ్యాచ్ (రాత్రి8గం.లకు)
ఏప్రిల్ 9న హైదరాబాద్‌లో రాజస్థాన్-హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 10న చెన్నై వేదికగా చెన్నై-కోల్‌కతా జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 11న జైపూర్ వేదికగా ఢిల్లీ-రాజస్థాన్ జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 12న హైదరాబాద్‌లో ముంబై ఇండియన్స్- హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 13న బెంగుళూరు వేదికగా బెంగుళూరు-పంజాబ్ జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 14న ముంబై వేదికగా ముంబై-ఢిల్లీ జట్ల మధ్య మ్యాచ్ (సాయంత్రం 4గం.లకు)
ఏప్రిల్ 14న కోల్‌కతా వేదికగా కోల్‌కతా -హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ (రాత్రి 8గం.లకు)
ఏప్రిల్ 15న బెంగుళూరు వేదికగా బెంగుళూరు- రాజస్థాన్ జట్ల మధ్యమ్యాచ్(సాయంత్రం 4గం.లకు)
ఏప్రిల్ 15న ఇండోర్ వేదికగా పంజాబ్-చెన్నై జట్ల మధ్య మ్యాచ్ (రాత్రి 8గం.లకు)
ఏప్రిల్ 16న కోల్‌కతా వేదికగా కోల్‌కతా-ఢిల్లీ జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 17న ముంబై వేదికగా ముంబై-బెంగుళూరు జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 18న కోల్‌కతా వేదికగా కోల్‌కతా-పంజాబ్ జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 19న ఇండోర్ వేదికగా పంజాబ్-హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 20న చెన్నై వేదికగా చెన్నై-రాజస్థాన్ జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 21న కోల్‌కతా వేదికగా కోల్‌కతా-పంజాబ్ జట్ల మధ్య మ్యాచ్ (సాయంత్రం 4గం.లకు)
ఏప్రిల్ 21న ఢిల్లీ వేదికగా బెంగుళూరు-ఢిల్లీ జట్ల మధ్య మ్యాచ్ (రాత్రి 8గం.లకు)
ఏప్రిల్ 22న హైదరాబాద్ వేదికగా హైదరాబాద్-చెన్నై జట్లమధ్య మ్యాచ్ (సాయంత్రం 4గం.లకు)
ఏప్రిల్ 22న జైపూరు వేదికగా రాజస్థాన్-ముంబై జట్ల మధ్య మ్యాచ్ (రాత్రి 8గం.లకు)
ఏప్రిల్ 23న ఇండోర్ వేదికగా ఢిల్లీ - పంజాబ్ జట్ల మధ్య మా ్యచ్
ఏప్రిల్ 25న బెంగుళూరు వేదికగా బెంగుళూరు-చెన్నై జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 26న ఢిల్లీ వేదికగా హైదరాబాద్-పంజాబ్ జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 28న చెన్నై వేదికగా చెన్నై-ముంబై జట్ల మధ్య మ్యాచ్
ఏప్రిల్ 29న జైపూర్ వేదికగా రాజస్థాన్-హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ (సాయంత్రం 4గం.లకు)
ఏప్రిల్ 29న బెంగుళూరు వేదికగా కోల్‌కతా-బెంగుళూరు జట్ల మధ్య మ్యాచ్ (రాత్రి 8గం.లకు)
ఏప్రిల్ 30న చెన్నై వేదికగా చెన్నై-ఢిల్లీ జట్ల మధ్య మ్యాచ్
మే 1న బెంగుళూరు వేదికగా బెంగుళూరు-ముంబై జట్ల మధ్య మ్యాచ్
మే 2న ఢిల్లీ వేదికగా ఢిల్లీ-రాజస్తాన్ జట్ల మధ్య మ్యాచ్
మే 3న కోల్‌కతా వేదికగా కోల్‌కతా-చెన్నై జట్ల మధ్య మ్యాచ్
మే 4న మొహాలీ వేదికగా పంజాబ్-ముంబై జట్ల మధ్య మ్యాచ్
మే 5న చెన్నై వేదికగా చెన్నై-బెంగుళూరు జట్ల మధ్య మ్యాచ్ (సాయంత్రం4గం.లకు)
మే 5న హైదరాబాద్ వేదికగా హైదరాబాద్ -ఢిల్లీ జట్ల మధ్య మ్యాచ్ (రాత్రి 8గం.లకు)
మే 6న ముంబై వేదికగా ముంబై-కోల్‌కతా జట్ల మధ్య మా ్యచ్ (సాయంత్రం 4గం.లకు)
మే 6న మొహాలీ వేదికగా పంజాబ్-రాజస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ (రాత్రి 8గం.లకు)
మే 7న హైదరాబాద్ వేదికగా హైదరాబాద్-బెంగుళూరు జట్ల మధ్య మ్యాచ్
మే 8న జైపూర్ వేదికగా రాజస్థాన్-పంజాబ్ జట్ల మధ్య మ్యాచ్
మే 9న కోల్‌కతా వేదికగా కోల్‌కతా-ముంబై జట్ల మధ్య మ్యాచ్
మే 10న ఢిల్లీ వేదికగా ఢిల్లీ-హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్
మే 11న జైపూర్ వేదికగా రాజస్థాన్-చెన్నై జట్ల మధ్య మ్యాచ్
మే 12న మొహాలీ వేదికగా పంజాబ్-కోల్‌కతా జట్ల మధ్య మ్యాచ్ (సాయంత్రం 4గం.లకు)
మే 12న బెంగుళూరు వేదికగా బెంగుళూరు-ఢిల్లీ జట్ల మధ్య మ్యాచ్ (రాత్రి 8గం.లకు)
మే 13న చెన్నై వేదికగా చెన్నై-హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ (సాయంత్రం 4గం.లకు)
మే 13న ముంబై వేదికగా ముంబై-రాజస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ (రాత్రి 8గం.లకు)
మే 14న మొహాలీ వేదికగా పంజాబ్-బెంగుళూరు జట్ల మధ్య మ్యాచ్
మే 15న కోల్‌కతా వేదికగా కోల్‌కతా-రాజస్థాన్ జట్ల మధ్య మ్యాచ్
మే 16న ముంబై వేదికగా ముంబై-పంజాబ్ జట్ల మధ్య మ్యాచ్
మే 17న బెంగుళూరు వేదికగా బెంగుళూరు-హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్
మే 18న ఢిల్లీ వేదికగా ఢిల్లీ-చెన్నై జట్ల మధ్య మ్యాచ్
మే 19న జైపూర్ వేదికగా రాజస్థాన్-బెంగుళూరు జట్ల మధ్య మ్యాచ్ (సాయంత్రం 4గం.లకు)
మే 19న హైదరాబాద్ వేదికగా హైదరాబాద్-కోల్‌కతా జట్ల మధ్య మ్యాచ్ (రాత్రి 8గం.లకు)
మే 20న ఢిల్లీ వేదికగా ఢిల్లీ-ముంబై జట్ల మధ్య మ్యాచ్ (సాయంత్రం 4గం.లకు)
మే 20న చెన్నై వేదికగా చెన్నై-పంజాబ్ జట్ల మధ్య మ్యాచ్ (రాత్రి 8గం.లకు) ప్లే ఆఫ్ మ్యాచ్‌లు
మే 22న ముంబైవేదికగామొదటిస్థానంలోనిలిచిన టీమ్-రెండో స్థానంలోనిలిచిన టీమ్‌ల మధ్య మ్యాచ్
మే23న మూడోస్థానంలో నిలిచిన టీమ్-నాలుగోస్థానంలో నిలిచినటీమ్‌ల మధ్య మ్యాచ్ (ఎలిమినేటర్)
మే 25న లూసర్ క్వాలిఫయిర్ - విన్నర్ ఎలిమినేటర్‌ల మధ్య మ్యాచ్
మే 27న ఫైనల్ (విన్నర్ క్వాలిఫయిర్ వన్- విన్నర్ క్వాలిఫయిర్ 2)

కుల్దీప్-ధోనీలు చరిత్ర సృష్టించేనా?

నేడు భారత్-దక్షిణాఫ్రికా చివరి వన్డే
మార్పులతో బరిలోకి కోహ్లిసేన



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: ఆరువన్డేల సిరీస్‌ను మరో వన్డే మిగిలుండగానే కోహ్లిసేన 4-1తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మరో మ్యాచ్ మిగిలుండగానే వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్ సంబరాల్లో మునిగి తేలుతోంది. ఈ సిరీస్‌లో చివరి వన్డే శుక్రవారం సెంచూరియన్‌లోని సూపర్ స్పోర్ట్స్ పార్క్ వేదికగా జరగనుంది. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని, మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అరుదైన ఘనతకు చేరువలో ఉన్నారు. ఆరో వన్డేలో కోహ్లిసేన విజయం సాధిస్తే సఫారీ గడ్డపై అరుదైన ఘనతను సొంతం చేసుకుంటుంది. సఫారీ గడ్డపై దక్షిణాఫ్రికాపై ఓ ద్వైపాక్షిక సిరీస్‌లో ఐదు వన్డేలు గెలిచిన రెండో జట్టుగా అరుదైన ఘనత సాధిస్తుంది. అంతకుముందు ఈ ఘనతను 2001-2002లో ఆస్ట్రేలియా సాధించింది. అయితే, చివరి వన్డేలో టీమిండియా మార్పులతో దిగనుంది.

ఇంకో మూడు వికెట్లు తీస్తే కుల్దీప్ అరుదైన ఘనత...

ఈసిరీస్‌లో ఇప్పటివరకు భారత మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తీసిన వికెట్లు 16. మరో మూడు వికెట్లు తీస్తే ఓ ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో అత్యధిక వికెటుల తీసిన బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. టీమిండియా మాజీ క్రికెటర్లు జవగల్ శ్రీనాథ్, అమిత్ మిశ్రాలు 18 వికెట్లతో ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. వెస్టిండీస్ పేసర్ ప్యాట్రిక్ పాట్రిసన్, సఫారీ మాజీ పేసర్ గ్రెగ్ మాథ్యూస్ 17 వికెట్లతో రెండోస్థానంలో ఉన్నారు.

33 పరుగుల దూరంలో ధోని...





దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందు ధోని వన్డే పరుగులు 9898. పదివేల పరుగుల మైలురాయిని ధోని సునాయాసంగా చేరుకుంటాడని అంతా భావించారు. ఐదు వన్డేలు ముగిసినా పదివేల మైలురాయిని అందుకోలేకపోయాడు. నాలుగో వన్డేలో 42 పరుగులు మినహా ధోని పెద్దగా ఆకట్టుకోలేదు. ఈ సిరీస్‌తో ఇప్పటివరకు ధోని 69 పరుగులు మాత్రమే చేశాడు. ఫలితంగా 10వేల పరుగుల మార్కుకు 33 పరుగుల దూరంలో నిలిచిపోయాడు. ప్రస్తుతాకి ధోని వన్డేల్లో 9967 పరుగులో ఉన్నాడు. ధోని పదివేల పరుగుల మైలురాయిని అందుకుంటే అంతర్జాతీయ క్రికెట్‌లో పదివేల పరుగులు చేసిన రెండో వికెట్ కీపర్‌గా అరుదైన ఘనత సాధిస్తాడు. శ్రీలంకకు చెందిన కుమార సంగక్కర 14,234 పరుగులతో ఈజాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. ధోని పదివేల మార్కును చేరితే ఆ ఘనత సాధించిన నాలుగో భారత ఆటగాడిగా నిలుస్తాడు. అంతేగాకుండా మరో మూడు క్యాచ్‌లు అందుకుంటే వికెట్ కీపర్‌గా 400 డిస్మిసల్స్ మార్కుని అందుకుంటాడు. ప్రస్తుతం ధోని ఖాతాలో 293 క్యాచ్‌లు 104 స్టంపింగ్స్ ఉన్నాయి. శుక్రవారం జరిగే మ్యాచ్‌లో ఈ రెండు ఘనతల్ని సాధించాలని అభిమానులు ఆశిస్తున్నారు.

మార్పులతో దిగనున్న టీమిండియా...

దక్షిణాఫ్రికా గడ్డపై తొలి సిరీస్ కైవసం చేసుకున్న కోహ్లి సేన చివరి వన్డేలో మార్పలతో బరిలోకి దిగనుంది. ఇప్పటివరకు బెంచ్‌కే పరిమితమైన ఆటగాళ్లను ఈ వన్డే ద్వారా అవకాశం కల్పించాలని కోహ్లి భావిస్తున్నారు. ఆరువన్డేల సిరీస్ అనంతరం ఇరు జట్ల మధ్య మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈసిరీస్‌ను దృష్టిలో పెట్టుకున్న కోహ్లి ప్రస్తుత జట్టులోని పలువురు ఆటగాళ్లకు విశ్రాంతి కల్పించి ఇప్పటి వరకు బెంచ్‌కే పరిమితమైన మిగతా ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలన్న ఆలోచనలో ఉన్నాడు. సెంచూరియన్ వన్డేలో ఏ ఆటగాడి స్థానంలో ఎవరు తుది జట్టులో స్థానం దక్కించుకుంటారో తెలియాలంటే శుక్రవారం వరకు వేచి ఉండకతప్పదు. ఇరు జట్ల మధ్య మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఈనెల 18న ప్రారంభం కానుంది.

ఐపిఎల్ సమయ వేళల్లో మార్పుల్లేవ్

న్యూఢిల్లీ: క్రికెట్ అభిమానులు, ఫ్రాంఛైజీలని కంగారుపెట్టిన ఐపిఎల్ మ్యాచ్‌ల సమయ వేళల్లో మార్పుపై బిసిసిఐ తాజాగా వెనక్కితగ్గింది. పదేళ్లుగా కొనసాగుతున్న సమయ వేళల్లోనే ఐపిఎల్ 2018 టోర్నీ కూడా నిర్వహిస్తామని స్పష్టం చేసింది. కొద్దిరోజుల క్రితం జరిగిన ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ఐపిఎల్ మ్యాచ్‌ల సమయ వేళలు మార్చాలని టోర్నీ బ్రాడ్‌కాస్టర్ 'స్టార్ స్పోర్ట్స్' కోరగా...దానికి బిసిసిఐ సమ్మతించింది. గత పదేళ్లుగా ఒక మ్యాచ్ ఉంటే రాత్రి 8గం.లకి...వారాంతాల్లో రెండు మ్యాచ్‌లు ఉంటే ఒకటి సాయంత్రం 4గం.టకి మరొకటి రాత్రి 8గ.ంలకి ప్రారంభమయ్యేది. కానీ...స్టార్ స్పోర్ట్స్ కొత్త ప్రతిపాదనని తీసుకొచ్చే ప్రయత్నం చేసింది. రోజులో ఒక మ్యాచ్ ఉంటే...అది రాత్రి 7గం.లకి అది ప్రారంభంకావాలని...రెండు మ్యాచ్‌లు ఉంటే...మొదటిది సాయంత్రం 5.30గం.లకి, రెండోది రాత్రి 7గం.లకి ఆరంభమవ్వాలని కోరింది. తమకు ఎక్కువ ఛానల్స్ ఉండటంతో...ప్రసారంలో ఎలాంటి ఇబ్బంది ఉండదంటూ అప్పట్లో చెప్పుకొచ్చింది. దీనిపై అప్పట్లో బిసిసిఐ కూడా సానుకూలంగా స్పందించినా...టోర్నీలోని ఎనిమిది ఫ్రాంఛైజీలు, అభిమానులు తీవ్ర విమర్శలు గుప్పించారు. రెండు మ్యాచ్‌లు ఒకేసారి జరుగుతుంటే...ఏ మ్యాచ్‌ని చూడాలంటూ...? సోషల్ మీడియాలో పెద్దఎత్తున విరుచుకుపడ్డారు. పదేళ్లుగా విజయవంతంగా నడుస్తున్న టోర్నీలో ఇప్పుడు మార్పు అవసరమా...? అంటూ ఫ్రాంఛైజీలు కూడా పెదవి విరిచాయి. దీంతో...వెనక్కి తగ్గిన బిసిసిఐ గతంలోలానే మ్యాచ్‌లు ఈ ఏడాది కూడా జరుగుతాయని తాజాగా ప్రకటించింది.

బ్రా డ్ అ బాసిడర్‌గాపా డ్యా

న్యూఢిల్లీ: తొలిసారిగా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎన్నికయ్యాడు పాండ్యా. సౌతాఫ్రికా పర్యటనలో అద్భుతంగా రాణిస్తున్న టీమిండియా ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా ప్రచారకర్తగా నియమించుకునేందుకు ప్రముఖ కంపెనీలు వరుస కడుతున్నాయి. ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీకి ప్రాతినిధ్యం వహిస్తూ...వెలుగులోకి వచ్చిన పాండ్యా ప్రస్తుతం భారత జట్టులో కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. తాజాగా కన్స్యూమర్ అండ్ కార్పోరేట్ ఆఫరింగ్స్‌లో సేవలందిస్తున్న 'జాగల్' సంస్థ యువ క్రికెటరన్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. ప్రచారకర్త ఇదే అతనికి మొదటిది. ఈసందరభంగా పాండ్యా మాట్లాడుతూ...వినూత్న చెల్లింపు పరిష్కారాలను అందిస్తున్న జాగల్‌కు ప్రచారకర్తగా ఎంపిక కావడం సంతోషంగా ఉంది.

ఆసియా అథ్లెటిక్స్‌లో భారత్‌కు 13 స్వర్ణాలు

జకర్తా (డిండోనేషియా), ఫిబ్రవరి 15: ఆసియా ఆహ్వానిత అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్లు ఏకంగా 13 స్వర్ణాలు, ఐదు రజతం, నాలుగు కాంస్య పతకాలను తన ఖాతాలో వేసుకున్నారు. ఎవరు ఊహించని రీతిలో చైనాను వెనక్కు నెట్టి భారత అథ్లెట్లు పతకాలను సాధించి అబ్బుర పరచారు. కేవలం పది దేశాలకు చెందిన జూనియర్ అథ్లెట్లు ఇందులో పాల్గొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.